# జ్ఞాన సింధు

అను

## వేదాంత కీర్తనలు

(5 సంపుటములలో)



**శ్రీశ్రీశ్రీ రెడ్డి వెంకట సుబ్రహ్మణ్య**

గురువర్యులచే రచియింపబడి

శ్రీవారి భక్తబృందముచే సంకలనము చేయబడినవి

శ్రీ సుబ్రహ్మణ్య మహర్షి రాజయోగాశ్రమ సేవా సంఘము

మహేంద్రవాడ





*A publication of*

**Sri Subrahmanya Maharshi Rajayogasrama Seva Sangham**

Mahendrawada
East Godavari Dist.
Andhra Pradesh
India

Feb.2022

**శ్రీ సుబ్రహ్మణ్య మహర్షి రాజయోగాశ్రమ సేవా సంఘము**
**వారి ప్రచురణ**

మూల్యం : భక్తి        విలువ : అమోఘం

All rights are vested in the above Sangham

ఓం శ్రీ గురుభ్యోనమః

# ముందుమాట

**తె**లుగు భాషా సాహిత్యములో అనేకమైన ప్రక్రియలలో కీర్తనలకు ఒక ముఖ్య స్థానమున్నది. కీర్తింపబడునది గాన 'కీర్తన' యనబడినది. ఏది కీర్తింతుము? వేదాంతపరముగను, సంగీతపరముగను, భాషా సౌందర్యముగల కీర్తనలను కీర్తింతుము. ఇచట శ్రీశ్రీశ్రీ రెడ్డి వెంకట సుబ్రహ్మణ్య మహర్షులవారు రచించిన వేదాంత కీర్తనలు సముదాయము నందు మనకు సహజముగ భక్తి, తత్వ, జ్ఞాన మరియు వైరాగ్య బోధల సారాంశము కాన్పించును.

ఈ కీర్తనలు శ్రీమహర్షులవారు తాము శిష్యులకు బోధన సమయమందు, పూజ, ధ్యానము సల్పునపుడు, సమాధిస్థితి యందు గల్గిన అనుభూతులను తెల్పియున్నారు.. అనగా వారి ముఖారవిందము నుండి అనర్గళముగ, ధారావాహికగ, సునాయాసముగను, అతి సహజముగను వెడలిన కీర్తనలుగా మనము చూచుచున్నాము. ఆయా సమయములందు శ్రీవారి చెంతనున్న శిష్య, భక్త సముదాయములో కొందరు శ్రద్ధచేసి, వాటిని అప్పటికప్పుడే వ్రాతపూర్వకముగ పదిలపరచియున్నారు. అట్లు పదిలపరచియున్న కీర్తనల వ్రాతప్రతులు చాలకాలము నుండి అనివార్య కారణముల వలన పుస్తక రూపమున ప్రచురింపబడి యుండలేదు. అట్లు వ్రాసి పదిలపరిచిన శిష్య భక్త గణములలో కీ॥శే॥ శ్రీ కందర్ప సూర్యనారాయణగారు, కీ॥శే॥ శ్రీ లింగాల సూర్యనారాయణగారు, కీ॥శే॥ శ్రీ కామరాజుగెడ్డ పాపరాజుగారు, శ్రీమతి తమిరిశ వెంకట సుబ్బమ్మగారు, కీ॥శే॥ శ్రీ మునుకుట్ల శేషయ్యశాస్త్రి గారు, కీ॥శే॥ శ్రీ మునుకుట్ల వెంకటవాసుదేవ దీక్షితులు గారు, కీ॥శే॥ శ్రీ ఘడియారం భాస్కరమూర్తి గారు, ఇంకను అనేకులు గలరు. వీరెంత ధన్యులో కదా!

ఈ కీర్తనలు సాధారణముగ నిగూఢ జ్ఞాన సంబంధితములైనను, ఏదియో పనిచేసికొనుచు కూడ పాడుకొనుటకు వీలుగా ఉన్నవి. కొన్ని పూజలందును, మంగళహారతులిచ్చు సమయమునను పాడుటకు అనువుగ ఉన్నవి. ఎక్కువగా సంపూర్ణ జ్ఞానము, వేదాంతము, బ్రహ్మతత్వము రీతియు దాని బోధయు, సగుణ నిర్గుణ ఉపాసనా క్రమము లందుండు వివరణలతో మనము వీటిని అనుభవమునకు తెచ్చి కొనగలము.

ఇక, కీర్తనల అద్భుతమేమనగా-యిందు భాష సరళము, వాడుక భాష కూడ మిశ్రితమై – సగుణోపాసనయందు మిళితమై నిర్గుణ తత్త్వో పాసన నిగూఢమై సర్వత్రా కానిపించును.





భాషయు సంస్కృత, తెలుగు పదములు కలసి సరళశైలితో ద్రాక్షారసము వలె సులభముగా సాగుచు, కీర్తనల పారమార్ధ్యమైన భగవత్సాన్నిధ్యమునకు మనస్సును జేర్చుటకున్ను, తన్మయత్వము కలిగించుచూ, పవిత్రమైన శబ్దతరంగ ఘోషతో మారుమ్రోగు విశ్వమయతను వెంటనే స్ఫురింపజేయును. అపారమైన పాండిత్యము, సంగీత శుద్ధియు మిక్కిలి అబ్బురపరచును. ప్రతి కీర్తనలో చివర "శ్రీ రెడ్డి సుబ్బరాయ / సుబ్రహ్మణ్య వినుత, పాపయగురు, విశ్వనాథ గురువర్య" మొదలగు అంత్యమకుటము లుండుట గమనార్హము.

ఇట్టి విశిష్టమైన కీర్తనలను పుస్తక రూపమున శాశ్వతముగ నుండునట్లు అందరికిని లభ్యమగు రీతిలో చేయుటకును శ్రీవారి సేవా సమాజము పూనుకొన్నది. దానికి తగునట్లు తెలుగు లిపిలో టైపు చేయుట, ప్రూఫ్‌రీడింగు, సవరణలు చేసి మనకు లభ్యమైన వాటిని ఎన్నుకొని, అతిముఖ్యమైన కొన్ని కీర్తనలను ప్రచురించుటకు సాహసించుచున్నాము. ఇవి అయిదు సంపుటములలో E-book రూపమున మన గురుదేవుల వెబ్‌సైట్ (www.sanatanasadguru.com) లో ఉంచుటకు సన్నద్ధము చేయుచున్నాము. భక్తవరులందరు వానిని చదివి, పాడుకొని, ఇతరులకు కూడ తెల్పి ఆనందించగలరని మనవి.

**ఈ కీర్తనలు ఇ-బుక్ (e-book) తయారుచేయుటలో పాల్గొన్న సభ్యులు:**

1. శ్రీ మునుకుట్ల శేషాద్రి శాస్త్రి
2. శ్రీ ఘడియారం సూర్యనారాయణ మూర్తి
3. శ్రీ ఘడియారం శ్రీకృష్ణ చైతన్య శేషాచల వాసుదేవానంద్
4. శ్రీ మునుకుట్ల శ్రీరామచంద్ర మూర్తి

మూల్యం : భక్తి
విలువ : అమోఘం





# విన్నపము

**ఈ** అపార విజ్ఞాన, వేదాంత సంపద శ్రీవారు మనకిచ్చిన ఆణిముత్యాలు. ఇవి మనమందరము పాడుకొని ఆనందించుట గల్గు వీలుచే మనము అదృష్టవంతులము. ఇక ఈ కీర్తనలను సరియైన రాగములలో ఆలాపన జేయించి, నిష్ణాతులైన గాయకులచే పాడించి audio files తయారు చేయించుటకు నిర్ణయము జరిగినది. త్వరలో అది కూడ లభ్యమగును. ఇచట ముఖ్యముగ చేయు విన్నపమేమనగా ఈ సంపద ఏవిధముగను, ఇంకెక్కడను, ఎవరును (individuals / institutional agencies) ప్రచురించుటకు మరియు వాణిజ్యపరముగ (Commercially) ఏ మీడియా (media) లోను పెట్టుటకు సాహసించవద్దని మనవి. ఇట్లు సంరక్షింపవలసిన బాధ్యత సేవా సంఘముపై నున్నది గావున తెలియజేయడమైనది.

ఓం తత్సత్

# Preface

This collection of Vedanta Keertanas is presented here in an e-book. These highly spiritual and Vedantic songs were authored by our Gurudev Sri Sri Sri Subrahmanya Maharshi. The Maharshi recited them on various occasions during his teachings, pooja or after an enlightened spiritual experience. The disciples present with him in those days (> 90-100 years ago) noted them carefully.

In course of time, these were collected and preserved by some devotees. They were chanted on various occasions and enjoyed by all. Later they were made in a full manuscript by Late Sri Ghadiyaram Bhaskara Murthy garu under the guidance of Late Sri Kandarpa Suryanarayana garu & Late Sri Lingala Suryanarayana garu who were the frontline direct disciples (Sishyas) of our Gurudev. We can know about them in our "Guru Charitra". Due to their unstinted effort, these great Keerthanas are with us now which are like an ocean of nectar.

These Keertanas deeply reflect the nature of Vedanta in Advaita philosophy as enjoined by a highly spiritual soul having first-hand experience of self-realization obtained through the guidance of his Gurus. The quality of these Keertanas is like that of Bhagavad Gita, made in lucid Telugu language intermingling Sanskrit words. They can be set to tune and sung melodiously. Presently, these are digitized, and an e-book is prepared and will be available at our website dedicated to the Maharshi at

**www.sanatanasadguru.com** by the title **JNANA SINDHU**. We earnestly hope that readers across all ages can enjoy by singing and enlighten themselves.

The following are the members who put their best efforts in preparing this e-Book:

1. Sri Munukutla Seshadri Sastry
2. Sri Ghadiyaram Suryanarayana Murthy
3. Sri Ghadiyaram Srikrishna Chaitanya Seshachala Vasudevanand
4. Sri Munukutla Sri Ramachandra Murthy

Value : Immense Devotion





# An Appeal to the valued Readers

As mentioned in the Preface, these valuable Keertanas were authored by Sri Maharshi and noted down by his disciples, preserved as hand-written notes and are available with us as manuscripts. An e-book is uploaded at www.sanatanasadguru.com

We appeal that none of these Keertanas be copied or published in any way by anyone for commercial purposes. All rights are vested to Guru Seva Sangham, Mahendrawada, West Godavari District, Andhra Pradesh, India. Anyone can refer this website to interested people.

# శ్రీ గురుదేవుల శిష్యులు

శ్రీ కందర్ప సూర్యనారాయణ గారు
శ్రీ లింగాల సూర్యనారాయణ గారు
శ్రీ ముళ్లపూడి గంగరాజు గారు
శ్రీ కంటిపూడి శ్రీరాములు గారు
శ్రీ కంచిపూడి వీరయ్య గారు
శ్రీమతి తమిరిశ వెంకట సుబ్బమ్మ గారు
శ్రీ దెందులూరి సత్యనారాయణమూర్తి గారు
శ్రీ మునుకుట్ల సీతారామయ్య గారు
శ్రీ మునుకుట్ల వీరయ్య గారు
శ్రీ మునుకుట్ల శేషయ్య శాస్త్రి గారు
శ్రీ రెడ్డి రామమూర్తి గారు
శ్రీమతి లింగాల సీతమ్మ గారు
శ్రీ సుసర్ల వెంకటరత్నం గారు
శ్రీ మునుకుట్ల వెంకటవాసుదేవ దీక్షితులు గారు
శ్రీ ఘడియారం సూర్యనారాయణమూర్తి గారు
శ్రీమతి ఘడియారం పేరమ్మ గారు
శ్రీమతి పెద్దాడ కామేశ్వరమ్మ గారు
శ్రీ కర్రి నారయ్య గారు
శ్రీ దేవరభొట్ల సుబ్బారాయుడు గారు
శ్రీమతి దేవరభొట్ల పూర్ణమ్మ గారు
శ్రీ తలువర్తి బుచ్చిరాజు గారు
శ్రీమతి గొలుగూరి మహాలక్ష్మమ్మ గారు
శ్రీ ముంజులూరి నారాయణమూర్తి గారు
శ్రీ గుండు చలపతి గారు
శ్రీ కూచిబ్రహ్మయ్య గారు

శ్రీ శ్రీపాద రామశాస్త్రి గారు
శ్రీ రెడ్డి రామమూర్తి గారు
శ్రీ పల్లేటి వెంకటావధానులు గారు
శ్రీ ముష్టి బాపన్న గారు
శ్రీ ముళ్ళపూడి శ్రీరాములుగారు
శ్రీ ముళ్ళపూడి గంగరాజు గారు
శ్రీమతి కంటిపూడి వీరమ్మ గారు
శ్రీ కోదూరి వెంకయ్య గారు
శ్రీ కొవ్వూరి గంగరాజు గారు
శ్రీ కామరాజుగెడ్డ పాపరాజు గారు
శ్రీ కర్రి పుల్లయ్య గారు
శ్రీమతి చెల్లాయమ్మ గారు
శ్రీ గోదావరి వెంకట శాస్త్రి గారు
శ్రీమతి గోదావరి సుభద్రమ్మ గారు
శ్రీ అనిపెద్ది జగన్నాథశాస్త్రి గారు
శ్రీ రెడ్డి పెదనారాయణమూర్తి గారు *(మహర్షి సోదరులు)*
శ్రీ చాగంటి కామేశ్వరరావు గారు
శ్రీ కేశిరాజు సుబ్బరాయకవి గారు
శ్రీ కూచి సత్యనారాయణశాస్త్రి గారు
శ్రీమతి తాడి అప్పన్న అచ్చాయమ్మ గారు
శ్రీ చిట్టూరి శేషగిరి రావు గారు
శ్రీ దేవరకొండ సూరయ్య గారు
శ్రీ కేశిరాజు సత్యనారాయణ గారు
శ్రీ రావి పద్మనాభ దాసుగారు
శ్రీ మల్లాది వెంకట్రామయ్య గారు





శ్రీరామ

# విషయ సూచిక

## Vol.-I-ప్రథమ సంపుటము


| నెం. | కీర్తన | పుట |
|---|---|---|
| 1. | శ్రీగణపతి ప్రార్థన : కనుగొంటిని వైదేహిని | 1 |
| 2. | గణపతి బ్రార్థింపవే। ఓ మనస సిద్ధగణపతి పూజింపవే॥ | 1 |
| 3. | శ్రీగణపతి మంగళహారతి | 2 |
| 4. | మంగళహారతి- గరుడగమనరారా | 2 |
| 5. | ఆదిమధ్యులులేని | 3 |
| 6. | ఏమీలేని వస్తువెటుల | 3 |
| 7. | నేనే బ్రహ్మంబైతినా హాహా- ఓహెూగురువే-నేనే | 4 |
| 8. | గురుపద్మములే | 5 |
| 9. | పరమపావనభక్త | 6 |
| 10. | శ్రీరామ నామక కీర్తనలు | 7 |
| 11. | రామా నిన్ను నేనమ్మితీ | 7 |
| 12. | ఆరాధనముజేతురామా | 7 |
| 13. | బాధించమీ సీతారామ | 10 |
| 14. | రామయ్య నీకంటె రక్షకులెవరయ్య | 11 |
| 15. | నారాయణా నిన్ను నమ్మీతి బ్రోవుము | 11 |
| 16. | క్షరాక్షారాతాతఖండ రహితరామా | 11 |
| 17. | హరిరామ హరిరామ హరిదివ్యనామా | 11 |
| 18. | నమోస్తుతే జగన్నాథ | 12 |
| 19. | హరిహరి | 12 |
| 20. | శ్రీరామరామయని - శ్రీరామతత్వము | 13 |

| | | |
|---|---|---|
| 21. | శతలక్షఫలి సోమనాథా - శివస్తుతి | 13 |
| 22. | శంకరా ననుబ్రోవరా | 15 |
| 23. | శివశివాయని దలచు (శివస్తుతి) | 16 |
| 24. | మంగళం-మంగళం - మంగళహారతి | 16 |
| 25. | అజపలక్ష్యార్థమౌ తల్లీ | 17 |
| 26. | జయాజయ మంగళం - మంగళహారతి | 17 |
| 27. | జయమంగళంబనరే - మంగళహారతి | 18 |
| 28. | జయాజయ మంగళం - మంగళహారతి | 19 |
| 29. | మంగళం-జయమంగళం-మంగళహారతి | 19 |
| 30. | రామచంద్రులకు - మంగళహారతి | 20 |
| 31. | మంగళం మంగళం - మంగళహారతి | 21 |
| 32. | సోహంసోహం బనుచును | 26 |
| 33. | బ్రహ్మయాత్రకు నేడు | 27 |
| 34. | అంబుజోదరు | 28 |
| 35. | అభిమానము వదలవే | 28 |
| 36. | జన్మమెత్తగనేల | 28 |
| 37. | చోరుడూదొరకేనురా | 29 |
| 38. | హంసోహమని | 29 |
| 39. | చూపున గనవలెను | 30 |
| 40. | పరమపదము | 30 |


## Vol.-II-ద్వితీయ సంపుటము


| | | |
|---|---|---|
| 41. | నిర్వికల్ప యోగనిష్ఠతను | 31 |
| 42. | ఎంతచిత్రమెంత | 31 |
| 43. | మురికిదేహమున | 33 |
| 44. | కనుగొనవలెరా బ్రహ్మము | 33 |
| 45. | ఈషణత్రయము | 34 |






| | | |
|---|---|---|
| 46. | పనికిమాలిన చిత్తమా | 34 |
| 47. | ఆత్మనుజూపుట | 34 |
| 48. | ప్రజ్ఞానరూపమౌచిన్నది | 35 |
| 49. | బ్రహ్మైవాహంబని | 35 |
| 50. | ఎన్నడు నేజూడలేనిది | 36 |
| 51. | ఎరుకకంటే లోకమేదిరా | 36 |
| 52. | బ్రహ్మభావము తెలియనేరక | 36 |
| 53. | ప్రజ్ఞానం బ్రహ్మస్మి | 37 |
| 54. | అంతటను బ్రహ్మయోయన్నా | 37 |
| 55. | ఎరుక ప్రభావంబు | 38 |
| 56. | మానాభిమానములు | 39 |
| 57. | అచల పరబ్రహ్మమాత్మ నిరీక్షించి | 39 |
| 58. | శక్యమగునా-బ్రహ్మముశక్యమగునా | 40 |
| 59. | అజ్ఞానం బనునంధకారమున | 41 |
| 60. | చైతన్యమునకంటె | 42 |
| 61. | అందవలదా - సద్గురుని పాదము | 42 |
| 62. | అచలమందున దృష్టినిల్పిన | 43 |
| 63. | కదపి చూతామంటె | 44 |
| 64. | ఎంతకాలమునకు దొరకెను | 44 |
| 65. | అచలదృష్టి విడువబోకుమా | 44 |
| 66. | ఎందుకే - జన్మావెందుకే | 45 |
| 67. | దీనియర్థం బరసి చూడండీ | 45 |
| 68. | నారాయణుని దివ్యనామమెరుంగని | 45 |
| 69. | అచలబ్రహ్మము గోరువారికి | 46 |
| 70. | ఖండరహితాచలముగన్నా | 46 |
| 71. | నాకంటె బ్రహ్మమునరసిచూడలేదు | 47 |
| 72. | ఇదేమోగాని నీవెంచి చూడుము జీవ | 47 |
| 73. | ఎరుక బ్రహ్మంబనుచు | 48 |

| | | |
|---|---|---|
| 74. | మృత్యువనోట నీమర్త్యులందరు | 48 |
| 75. | నేను పుట్టాలేదు - గిట్టాలేదు | 48 |
| 76. | నేనె విష్ణువు నగుచు జగమున | 49 |
| 77. | నేననే యహమణగినంతెనె | 49 |
| 78. | అంతఃకరణము శూన్యంబైతే | 50 |
| 79. | కోరి సద్గురు కరుణచేతను | 50 |
| 80. | అమృతకలశరా - గురుమూర్తి | 50 |

## Vol.-III-తృతీయ సంపుటము

| | | |
|---|---|---|
| 81. | రక్తమాంసపుముద్ద కింతరక్తి | 52 |
| 82. | ఎందుకే మనసా యీ బాధ | 53 |
| 83. | మానసంబా బ్రహ్మపథమున | 53 |
| 84. | నారాయణ గురురాజమంత్రమే | 54 |
| 85. | ఉన్నదే పరిపూర్ణమని | 55 |
| 86. | శ్రీకరంబుగ గురుని దయతో | 55 |
| 87. | శుద్ధబ్రహ్మోపాస్తి చేత | 56 |
| 88. | మూలములేనట్టి యెరుకకు | 57 |
| 89. | పరమపదమిదె | 57 |
| 90. | అజ్ఞానంబును నణచి | 63 |
| 91. | ఓహో బ్రహ్మచైతన్యమూర్తీ | 64 |
| 92. | గురుగుహ్యమిదిగో | 64 |
| 93. | ఏకాలమునకేమి జరుగునో | 65 |
| 94. | సర్వమూ మాయేసుమీ | 65 |
| 95. | అజ్ఞానంబను అంధకారమున | 66 |
| 96. | పరవస్తు వేదయ్యా - వో గురువే | 67 |
| 97. | ఇదుగోనుచూడు బ్రహ్మము | 67 |
| 98. | ఖం బ్రహ్మమని నమ్మియుండు | 67 |






| | | |
|---|---|---|
| 99. | నారాయణుని దివ్యరూపం | 68 |
| 100. | చల్లా కొనరమ్మా - సతులార | 69 |
| 101. | పెరుగూ కొనరమ్మా - ఓ పణతూలారా | 69 |
| 102. | వెన్నగొనరమ్మా-కమ్మని మంచి వెన్నగొనరమ్మా | 70 |
| 103. | పాలుగొనరమ్మా - వీరభక్తి - పాలుగొనరమ్మా | 70 |
| 104. | రక్తినరకమనుచు దెలియరా | 70 |
| 105. | పరిశుద్ధ బ్రహ్మము పరికించగల్గెను | 72 |
| 106. | బ్రాహ్మణులై నిలపుట్టినందుకు | 72 |
| 107. | అంతా బ్రహ్మమెకాని | 73 |
| 108. | అంతా బ్రహ్మమఖండరూపమిది | 73 |
| 109. | బ్రహ్మవీధిని జూపరయా | 74 |
| 110. | పరావాక్కుచే పరబ్రహ్మ | 79 |
| 111. | గురుమహిమనీ వరయుచుండు మనసా | 79 |
| 112. | పెండ్లామె పెన్‌బూతము | 79 |
| 113. | యోగము - రాజాధిరాజాభోగము | 80 |
| 114. | హరిమర్మ మిదుగో గాంచవే | 80 |
| 115. | తవదాసాను దాసుడను | 80 |
| 116. | నాడి పూర్ణమై యున్నది - బ్రహ్మంబనగా | 81 |
| 117. | లోపాలెంచుకోరా - పరమాత్మారూపుడా | 81 |
| 118. | రాముని నమ్ముకొనవే-ఓ మనసానీవు | 82 |
| 119. | గురుడే పరదైవము | 84 |
| 120. | శివపరమహంస గురుమూర్తీ | 84 |


## Vol.-IV-చతుర్ధ సంపుటము


| | | |
|---|---|---|
| 121. | బోధేబోధరా | 86 |
| 122. | చూడరా బ్రహ్మము నీలో | 86 |
| 123. | జననమరణము లెవరికో | 87 |

| | | |
|---|---|---|
| 124. | అంతారామమయం | 88 |
| 125. | ఇదంతా శ్రీరామమయం | 88 |
| 126. | గురి నిల్పిధ్యానించవే - ఓమనసా | 89 |
| 127. | నారాయణుని దివ్యచరణం | 89 |
| 128. | బ్రహ్మమిదుగో చూడుమీ | 90 |
| 129. | అచలబ్రహ్మముగోరువారికి | 90 |
| 130. | నేగంటినయ్యా శ్రీహరిరూపు | 91 |
| 131. | సోహమే బ్రహ్మంబటంచును | 91 |
| 132. | నేత్రములో సూత్రమరసి | 91 |
| 133. | శ్రీయ - శూన్యమని నమ్మరాదా | 92 |
| 134. | నాదబ్రహ్మంబచల పదవికి | 92 |
| 135. | దేహమేశాశ్వతమటంచును | 92 |
| 136. | ఏకమే వాద్వితీయం బ్రహ్మమను | 93 |
| 137. | అంతటతానేరా | 94 |
| 138. | చూచివత్తమురారమ్మా | 94 |
| 139. | అప్రాకృతమౌ | 95 |
| 140. | ఇదుగో పరమపదంబిదుగో | 95 |
| 141. | లోకులతో మాటలేల | 95 |
| 142. | ఈషణత్రయము | 96 |
| 143. | వృత్తులు పుట్టేటి జూడ | 96 |
| 144. | అచలబ్రహ్మంభజ | 96 |
| 145. | గురుసూత్ర మందరోయన్నా | 97 |
| 146. | హరిహరి గురురాజహంస | 97 |
| 147. | శ్రీరామరామేతిబ్రూహి | 97 |
| 148. | శ్రీరామరామేతి | 98 |
| 149. | హంసోహమని యనరాదా | 98 |
| 150. | తెలిసినట్టి పెద్దలారా | 98 |
| 151. | ఆత్మప్రభావంబు | 99 |

| | | |
|---|---|---|
| 152. | శ్రీమత్సత్యనారాయణ -శ్రీసత్యానారాయణవ్రతము | 99 |
| 153. | ఉందేదే బ్రహ్మమొకటి | 100 |
| 154. | తానే తాననుచు నీవు | 100 |
| 155. | చెందేదీ పరమపథము | 100 |
| 156. | ఖండంబౌ దృశ్యమంత | 100 |
| 157. | శేషంబీ బ్రహ్మపదవి | 101 |
| 158. | అంటుందే అచలమునకు | 101 |
| 159. | బాగానేయుండె | 101 |
| 160. | తత్వమసియనుశ్రుతికి | 101 |


## Vol.-V-పంచమ సంపుటము


| | | |
|---|---|---|
| 161. | మురికి దేహమున కెంతో | 102 |
| 162. | నామము ధరించినాము | 102 |
| 163. | నేనే నేననరా – ఓ జీవమా | 103 |
| 164. | సోహమహం భజరే | 103 |
| 165. | అచలపరబ్రహ్మ | 103 |
| 166. | దాశరథి మంత్రము | 104 |
| 167. | అంతటా పరిపూర్ణమైనది | 105 |
| 168. | చూడరా – బ్రహ్మము బైలని | 105 |
| 169. | అచల గురు చరణారవిందం | 106 |
| 170. | ఎంతకాలమునకు దొరకెనూ | 106 |
| 171. | నేను నేనే నేనే | 107 |
| 172. | ఇదిగో నరీక్షించుమీ | 107 |
| 173. | కల్లసంసారాబ్ధి | 107 |
| 174. | శరణుబొందుకోరా | 108 |
| 175. | ఉన్నదీయున్నట్టుగానే | 108 |
| 176. | చైతన్యమునకంటె చెప్పుటుకు | 109 |

| | | |
|---|---|---|
| 177. | ఎఱుకగుర్తు నాకు దెల్పువే | 109 |
| 178. | ఓంకారమునకంటె | 109 |
| 179. | ఆత్మధ్యానముకంటె నవనిలో | 110 |
| 180. | ఏమీలేని వస్తువెటుల | 110 |
| 181. | అహమణంగిన పిమ్మట | 111 |
| 182. | ఆత్మానాత్మయుగానిది – యిది | 111 |
| 183. | అజ్ఞానమైనను విజ్ఞానమైనను | 111 |
| 184. | సంగరహితంబౌ సరణిదెలిసి | 112 |
| 185. | శంభోహమని బల్కవే | 113 |
| 186. | జో పార్వతీ పుత్ర జోయబ్జ నేత్రా | 113 |
| 187. | యెంత చక్కని బోధ జేసెనే – గురుస్తుతి | 114 |
| 188. | అన్నింటికీ హేతువాత్మే | 116 |
| 189. | ఇదియేమి కృష్ణయ్య | 116 |
| 190. | ఓం నమః శివాయ అని..... | 117 |

శ్రీరస్తు    శుభమస్తు    అవిఘ్నమస్తు

శ్రీమహాగణాధిపతయే నమ:
శ్రీబాపాంబాఖ్య బాలాత్రిపురసుందరీరమణి
శ్రీసుబ్రహ్మణ్యాఖ్య చంద్రమౌళీశ్వర అస్మత్సద్గురుభ్యోనమ:
శ్రీహనుమత్సీతా లక్ష్మణ భరత శతృఘ్న పరీవారసమేత
శ్రీరామనామక అస్మత్సద్గురు వాసుదేవాయనమ:
శ్రీసుబ్రహ్మణ్య అస్మత్సద్గురుభ్యోనమ: ఓం॥

## Vol.-I-ప్రథమ సంపుటము

### 1) శ్రీగణపతి ప్రార్థన : కనుగొంటిని వైదేహిని అనుకీర్తన విధముగా పాడవలెను

పల్లవి॥ గణపతి ప్రార్థింపవే। ఓ మనస సిద్ధగణపతి ప్రార్థింపవే ॥

1. ముసు పార్వతీ వారాముస జననము నొందీ। అనుదినమును భక్తగణమును పోషించు ॥శ్రీగణపతి॥
2. ఎల్లవిద్యలకు దానధిపతియైపుట్టి– ముల్లోకములకాదీ పూజ్యుడైన సిద్ధగణపతి ॥
3. ప్రాకాటంబుగ సర్వ। లోకవాసుల మనోవ్యాకులంబులనెల్ల బోకార్చిబ్రోచు ॥శ్రీగణపతి॥
4. మోదూకహస్తా। నీ పాదారవిందామె। ఆధారమనుచు। సమ్మోదముతో లక్ష్మీగణపతి॥
5. కొక్కువాహనుడై యాముక్కంటీశుని జేరి। మిక్కుటా భక్తితో మ్రొక్కి ధ్యానించు శ్రీలక్ష్మీగణపతి॥
6. అఖిల విద్యలకెల్ల నాధారుడని యెంచి –అకలంక భక్తితో నద్రిజసుతు రాజాగణపతి॥
7. నాలుగు దళముల నలరి నళినామై రాణించు– మూలాధారచక్రమున సంచారించు ॥ శ్రీగణపతి ॥
8. పంచరంగులనాధిష్టించి యీా దృశ్యాప్రపంచ–ముద్ధరించే ఫాలాక్షతనయు ॥ శ్రీగణపతి ॥
9. బాగుగా యారెడ్డిబ్రహ్మన్నసుతు। రాజయోగాత్మరూపమై యొప్పుచున్నట్టీ ॥ శ్రీగణపతి ॥

### 2) పల్లవి ॥ గణపతి బ్రార్థింపవే। ఓ మనస సిద్ధగణపతి పూజింపవే॥

1. ముసు పార్వతీ వారాముస జననమునొందీన ॥గణపతి॥
2. అనుదినమును। భక్తగణమును పోషించు ।యెల్లవిద్యలకు –దానధిపతియై బుట్టి ముల్లోకముల కాదిపూజ్యుండైన సిద్ధగణపతి ॥





3. ప్రాకాటంబుగ సర్వలోకవాసులమాయా -వ్యాకులంబులపట్టి-బోకార్చిబ్రోచు ॥ శ్రీగణపతి ॥
4. మోదుకాహస్త నీపాదారవిందమే- యాధారమనుచు- సమ్మోదముతో ॥లక్ష్మీ గణపతి॥
5. కొక్కువాహనమెక్కి ముక్కంటీశునిజేరి-మిక్కుటభక్తితో మ్రొక్కిధ్యానించే లక్ష్మీగణపతి॥
6. అఖిలవిద్యలకెల్ల యాధారుడని నమ్మి- యకలంక భక్తితో నంబికాసుతురాజ ॥గణపతి॥
7. నాలూగు దళముల నళినామై రాణించు -మూలాధారమునందు మేలుగచరియించు ॥శ్రీగణపతి॥
8. పంచరంగుల నాధిష్టించి - యీ దృశ్యప్రపంచముద్ధరించే ఫాలాక్ష తనయు శ్రీగణపతి॥
9. వాసిగారెడ్డి సుబ్బరాయునకును - మోక్షోపాయముచూపి-వరములొసంగిన ॥శ్రీగణపతి॥

## (3) శ్రీగణపతి మంగళహారతి

**పల్లవి॥ హారతి పళ్ళెములెత్తారమ్మా ॥శ్రీగణపతి కిపుడు ॥హారతి॥**

1. హారతి పళ్ళెములానందముతో - గురిచి సతతము-కొక్కుగమనునకు ॥హారతి॥
2. కరిసురారిమును- హరువరకతమున - గరిముఖుడై తాగల్గిన స్వామికి- ముజ్జగంబులు బొజ్జను దాల్చిన - గుజ్జురూపుడౌ- కుధరజసుతునుకు ॥హారతి॥
3. కాంతలెల్ల నే కాంతభక్తితో -పళ్ళెములుంచుకు - పాటలలరగను -పచ్చకప్పురము దెచ్చి వినాయకుదేవు సన్నిధిని- ఆదిపూజ్యునాధారునకును - వేదవేద్యునకు వేదగమ్యునకు తకధిమి తకిట ధిమిత యనుచు ॥హారతి॥
4. చక్కెలలుండ్రపుముక్కలాదిగా - మెక్కి భుజించెడి చక్కని తండ్రికి ॥హారతి॥
5. అంబతనయ - శశిబింబవదనునకు - లంబోదరునకు -నంబుజాక్షునకు ॥ హారతి॥
6. నిశ్చలాత్మునకు -నిర్వికారునకు - అచ్చపు భక్తి ననాదిదేవునకు -అవనిలో రెడ్డిసుబ్బరాయునకు - శివపద మొసగిన సిద్ధ గణపతికి ॥హారతి॥

## (4) మంగళహారతి- గరుడగమనరారా అనువరుస

**పల్లవి॥ హారతి పళ్ళెములెత్తారమ్మా-శివసుతునకు మంగళహారతి పళ్ళెములెత్తారమ్మా॥**

1. హారతి పళ్ళెములానందముతో గూరిచి సతతము గోర్కె లొసగుమని ॥హారతి॥
2. కరిసురారి-త్రిపురారికి పరమున -గరిముఖుడై దాగల్గిన స్వామికి ॥హారతి॥
3. ముజ్జగములు దాబొజ్జను దాల్చిన - గుజ్జవేల్పునకు కుధరజ సుతునకు ॥హారతి॥
4. కాంతలెల్ల నేకాంతభక్తితో -పరవశమునకు పాటలు బాడుచు ॥హారతి॥
5. పచ్చకప్పురము - పడతులందరును -దెచ్చి వినాయకుదేవు సముఖమున ॥హారతి॥
6. ఆదిదేవునకనాధారునకును - వేదవేద్యునకు - వేదగమ్యునకు ॥హారతి॥
7. తకిటధిమి తకిడ తకతక యనుచును - ప్రకటితముగ మంచి పాటలుపాడుచు ॥హారతి॥

8. చక్కెలలుం(ద్రపుముక్కలు – మెక్కిభజించెటి – చక్కని తం(డ్రికి ॥హారతి॥
9. అండపిండ (బ్రహ్మాండంబుల తానిండి వెల్గు శశిఖండధరజునకు ॥హారతి॥
10. పనిచెరుపుల దొరయని మనమున –నయ వినయముతో శ్రీవిఘ్నరాయునకు ॥హారతి॥
11. అంబతనయ – శశిబింబవదనునకు –లంబోదరునకు –నంబుజాక్షునకు –నిర్మలాత్మునకు, నిర్వికారునకు అచ్చపుభక్తి ననాదిదేవునకు ॥హారతి ॥
12. అవనిలో రెడ్డి సుబ్బరాయునకు –శివపదమొసగెటి సిద్ధగణపతికి ॥హారతి॥

## (5) ఆదిమధ్యలులేని – జాలికాంభోజిరాగము – జంపెతాళము

1. ఆదిమధ్యలులేని –యాపర(బ్రహ్మంబు నాత్మనెటుగాంతునాచార్యా!
2. మోదంబుతో ద్విదళముక్తికాంతనుగనుల – ముఖ్యమేర్పడు శిష్యవర్యా!
3. వేడుకతో కుడియెడమనాడుల –సుషుమ్నమున చేరెనిటు చూపుమాచార్యా!
4. మూఢబుద్ధిని విడచి ముక్తికాంతను – మోదమున గనులగను శిష్యవర్యా!
5. దేహమ్మునకు – మూలదైవమెచ్చటనుండు – దేటదెల్పుమాచార్యా!
6. సోహంబునకుదక్క చూడలేదని యెల్ల(శుతులు బల్కును శిష్యవర్యా!
7. ఆత్మలో జ్యోతులను –నంటిమోక్షము జెందు – నాయుక్తిజూపుమాచార్యా!
8. ఆత్మవృత్తులు చెదర –కాత్మచే షణ్ముఖిని –యఖిలమునుగను శిష్యవర్యా!
9. రక్తసితాసితరమ్యసునీల –రంజితాత్మను జూపుమాచార్యా!
10. రక్తితో జూడు నే(త్రములయందున్నట్టి – రంగులనబడు శిష్యవర్యా!
11. చైతన్యమునకును జెప్పవే మూలంబు –ఖ్యాతిగాబాపయాచార్య!
12. చైతన్యమునకదే చైతన్యమనబడును – చర్చింపకుము శిష్యవర్యా!
13. మూలమేలేక – నదియేలాగుగల్గె– నాకీలకము దెల్పుమాచార్యా!
14. వాలాయముగ నారికేళఫలాంబువుల –కరణిగల్గెను శిష్యవర్యా!
15. ఎరుకకును మూలంబు నెక్కడను లేకున్న –నేను నేమగుదునాచార్యా!
16. ఎరుకచే కేవలానాది(బ్రహ్మముగలసి యికను బుట్టవు శిష్యవర్యా!
17. బాధలన్నియు దీరుబరగ శ్రీ రెడ్డిసు(బ్రహ్మణ్య వరదుడో యాచార్యా!
18. సాధువర్యుడు శ్రీవిశ్వనాథావధూతగురు –నాథునమ్ముము శిష్యవర్యా!

## (6) ఏమీలేని వస్తువెటుల – జాలి కాంభోజిరాగము – ఆటతాళము

ఏమీలేని వస్తువెటుల చూచెదనయ్య గురుదేవా –ఆనీమము తెల్పవే (ప్రేమతోనాకిపుడు గురుదేవా॥

1. భక్తితో –సుగుణమాసక్తితో గొనియాడ శిష్యతిలకా– విరక్తి మార్గముజెంద ముక్తిమార్గమౌ శిష్యతిలకా॥





2. నాదముక్తికి నాధారముగా గురువర్యాదాని-భేదముదెల్పవే -వాదము లుడిగించి గురువర్యా!
3. నాదమే యాత్మగా బోధాచార్యుడు దెల్పుశిష్యతిలకా - చెప్పి నాదములేనట్టి పరపదమంద జేయును శిష్యతిలకా॥
4. పరమ జ్యోతులు వెల్గు పట్టణ మదిజూపు గురువర్యా -చూపి -పరమ బ్రహ్మానందభరితుని జేయవే గురువర్యా॥
5. కన్నులలో పరమకాంతులు గలవో శిష్యవర్యా- నీకు మున్ను జూచిన యద్ధమెన్నక యిచ్చితి శిష్యతిలకా॥
6. కేవలాత్మకు పల్కు భావ మున్నదొలేదో గురువర్యా! నాకు నీవే తెల్పుము స్వామి నినునమ్మి యుంటిని గురువర్యా॥
7. బయలు బ్రహ్మంబని భావింతు రార్యులు శిష్యతిలకా। మున్ను నేనాలాగుతెలిసి- యాయచల మిచ్చితి శిష్యతిలకా!
8. భాసురంబుగను సుబ్రహ్మణ్య వరదుని గురువర్యా- వాసిగాబోధించు వరదాసవరదా - యోగురుదేవా॥
9. భావించి విశ్వనాథావధూతను - నీవు శిష్యతిలకా। దుర్భావము లెడలించి - భక్తితో దేలియుము శిష్యతిలకా॥

### (7) నేనే బ్రహ్మంబైతినా హాహా- ఓహోగురువే-నేనే - నాతండ్రి

గురువే నేనే బ్రహ్మంబైతినా హాహా! నాస్వామి గురువే నేనేబ్రహ్మంబైతినా హాహా ॥

1. నేనేబ్రహ్మంబగుచు నిల్వగ - నేమియును లేకుండ విశ్వము - చిన్మయంబుగ
   నడగి విశ్వము శివపథంబై నిల్చుననిగని ॥నేనే॥
2. రూపనామక్రియలతో -నావృతమునౌ నీవిశ్వమంతయు - పాపలకు
   తుద సూక్ష్మ మౌచు -నపారపారావారమునుగని ॥నేనే॥
3. బ్రహ్మమందున దోచు ప్రకృతిని - భ్రాంతియని పారంగదోలుచు
   బ్రహ్మభావము జెంది నిత్యము - పట్టువిడుపులు లేని శివమై ॥నేనే॥
4. శ్వాసలయమును జెందుచోటనె- శాశ్వత బ్రహ్మంబుగాగని నాసికాగ్రను
   నందుజేర్చి - యనాది వస్తువునరసి తానై ॥నేనే॥
5. అణుగతిని వెల్గేటి తారమాత్మగా పరికించి చూచుచు- ఘనము
   నీచములెన్నరాని యఖండపూర్ణాచలము తానై ॥నేనే॥
6. నాదమును వెండియు కళయును - మోదమున వినిజూచి చూచియు
   బాధ లెన్నడెరుంగరాని - పరమతత్వము నొంది సతతము ॥నేనే॥





7. ఆరుమెట్లపైని యొక్క హద్దులేని మెట్టజేరి - అట్టిదిట్టి దనుట
కలవియు- గాని పరతత్వంబునొందియు ॥నేనే॥

8. దేశికుని సత్కరుణచేతను- భాసురంబుగ రెడ్డి సుబ్బయ - దాసు
దహమణచియు -వచించిన తత్వమిదియని నమ్మిసతతము ॥నేనే॥

## (8) గురుపద్మములే - గురుమానస పూజ

గురుపాద పద్మములే గొల్వవె మనసా! అరమరలేక బ్రహ్మానందమొందించు॥సద్గురు॥

1. నరహరి గురుడని నమ్మవే మనసా। పరవశాభక్తితో మాంపాహి పాహియనుచు ॥సద్గురు॥
2. శ్రద్ధతో జపములు సల్పవే మనసా- బుద్ధిమాలిన్యము బోదోలిసతతము ॥సద్గురు॥
3. నీమనిష్ఠలు నెన్నడు విడువబోకే -నీ మాముతోడుత నిరతము పూజించి ॥సద్గురు॥
4. వైరాగ్య మానీషావదలకే మనసా। సారామైన రామస్వామీ యనుచు నమ్మి ॥సద్గురు॥
5. ఆనందమునను యావాహనముజేసి-స్నానాదికంబుల సద్భక్తిగావించి ॥సద్గురు॥
6. అచితంబుగ పంచామృతజలముచే -అంఘ్రిపద్మంబులు నతిభక్తిగా కడిగి ॥సద్గురు॥
7. కాంచనాంబరములు కడుభక్తి నిచ్చి-అంచితంబుగ జందెమర్పించి సతతము ॥సద్గురు॥
8. పరిమళగంధమర్పణము గావించి- పరిమళపూల సద్భక్తి పూజించి ॥సద్గురు॥
9. కర్పూరదీపము కడుభక్తినిచ్చి -అపరిమిత ఫలము లారగింపజేసి ॥సద్గురు॥
10. సాంబ్రాణియగరు సంయుతము గావించి - ఆ పరమగురునకు ధూపమర్పించి ॥సద్గురు॥
11. వక్కలుజాజి లవంగాదికముతొ-చక్కనివీడెము సమర్పణముజేసి ॥సద్గురు॥
12. సువర్ణమంత్ర సుసుమమునర్పించి - ఆ వాసుదేవునకు ప్రాదక్షిణముజేసి ॥సద్గురు॥
13. సాష్టాంగముగ నమస్కారమర్పించి। అష్టప్రకృతులకు నవ్వల శివమని ॥సద్గురు॥
14. దృష్టులకును పైని దృక్కుతానగుచున్ - వృష్టి సమిష్టుల వ్యాపారములు లేని ॥సద్గురు॥
15. ఇడపింగళ మధ్యనాడి లోపలను - గూఢముగా నున్న గురురాయమని మ్రొక్కిరా ॥సద్గురు॥
16. అణుమహత్తులతోను అంతటనిండి - చిణచిణనణుగతి ననయమునున్న ॥సద్గురు॥
17. ఆదిమధ్యంబులు అంతట నిండి - మోదముతోను ప్రమోధాము నొందించు ॥సద్గురు॥
18. రూపానామక్రియలు రూఢిగలేక -ఆపోజ్యోతులు మాత్ర మాధారమైయున్న ॥సద్గురు॥
19. ఆదిమధ్యలులేని యచలమునొంది - గాధలేమియులేక ఖండమైయున్నట్టి ॥ సద్గురు॥
20. మండలములుమీరి కుండలాగ్రమునన్। పండువెన్నెలరీతి బైలైయున్నట్టి ॥సద్గురు॥
21. దృశ్యాదులకు మిగిలిదృక్కుతానగుచున్ । వశ్యమైనబ్రహ్మము వాసుదేవుండైన ॥ సద్గురు ॥
22. నాల్గు సంపదలను నయముగదెలసి । కీల్గనువారలె క్రియకర్తలన్న ॥సద్గురు॥
23. రెడ్డి సుబ్రహ్మణ్యం రేబవలుదలచు । అడ్డువొడ్డులేని అచలముతానౌ ॥సద్గురు॥





## (9) పరమపావనభక్త - కాంభోజిరాగము - ఆటతాళము

పరమపావనభక్త పారిజాతుడవీవె దేశికేంద్రా - నన్ను కరుణతో
బ్రోవ - శ్రీహరిమూర్తి నీవయ్య దేశికేంద్రా ॥పరమపావన॥

1. మూడునాడులయందు ముక్తి కాంతైయున్న దేశికేంద్రా-
నన్నారూఢ పదము జేర్చి మూఢబుద్ధులు మాన్పు దేశికేంద్రా ॥పరమపావన॥

2. అండాగ్రమున బర - మానుగానున్నట్టి దేశికేంద్రా - దురిత
ఖండనజేసి- నీ యండజేర్చుమయ్య దేశికేంద్రా ॥పరమపావన॥

3. పాపపుణ్య భ్రాంతిబడి తొట్రుబడుచుంటి దేశికేంద్రా -
నాపాప పుణ్యయుగము బాపి రక్షించుమీ దేశికేంద్రా ॥పరమపావన॥

4. కర్మరజ్జువు చేత కట్టబడియుంటిని దేశికేంద్రా- నా కర్మరజ్జువు ద్రెంప
ఖడ్గమై వెలసిన దేశికేంద్రా ॥పరమపావన॥

5. భవబంధమోచనా -పరమాత్మలోచనా దేశికేంద్రా
నా భవబంధములు మాపి వరమిచ్చి రక్షింపు దేశికేంద్రా ॥పరమపావన॥

6. ఎన్నోజన్మములెత్తి - నేను వేసరియుంటి దేశికేంద్రా -
నాకన్ని జన్మలు ద్రుంచి యచలము నొందింపు దేశికేంద్రా ॥పరమపావన॥

7. తపసులలో పరంధామమై యున్నట్టి దేశికేంద్రా -
నా కపటమంతయు బాపి కరుణతో బ్రోవవే దేశికేంద్రా ॥పరమపావన॥

8. రూప నామ వర్ణ రూఢి వర్జితుడవే దేశికేంద్రా నన్ను కాపాడి
రక్షించు కారణాచార్యుడా దేశికేంద్రా ॥పరమపావన॥

9. కుందనపు మేడ గూటిలో నున్నట్టి దేశికేంద్రా- నీవానందముతో
నంతట నిండియుందువు దేశికేంద్రా ॥పరమపావన॥

10. ఆరుచక్రములతో నాడుచున్న హంసదేశికేంద్రా -పరమతీర్థ
త్రయమునందు దిరిగి స్నానము చేయు దేశికేంద్రా ॥పరమపావన॥

11. జీవా భావావృత చిత్తుడ నేనయ్య దేశికేంద్రా- నా జీవాభావము
ద్రుంచి చిన్మయ మొందింపు దేశికేంద్రా ॥పరమపావన॥

12. భక్తులనెల్లను పరమైక్యమొందించు దేశికేంద్రా- నా శక్తికొలదీ
నీదు శరణుజొచ్చితినయ్య దేశికేంద్రా ॥పరమపావన॥

13. అజ్ఞానభ్రాంతులన ణుపకర్తవు నీవె దేశికేంద్రా -నాకు-
సుజ్ఞానతత్వము జూపగురుడవీవె దేశికేంద్రా ॥పరమపావన॥

14. గర్భ నరకములన్ని కడముట్ట ద్రుంచుమీ దేశికేంద్రా -ద్రుంచి
నిర్భయ పదమిచ్చి నేర్పుతో బ్రోవుమీ దేశికేంద్రా ॥పరమపావన॥

15. ఎంతని వేడుదు నేమందునిక మిమ్ము దేశికేంద్రా- నా చింతలు
బాపి- నీచెంత జేర్చగదయ్య దేశికేంద్రా ॥పరమపావన॥

16. భాసురంబుగ రెడ్డి బ్రహ్మన్న సుతునేలు దేశికేంద్రా-
నేజేసిన విన్నపమాశతో వినుమయ్య దేశికేంద్రా ॥పరమపావన॥

## (10) శ్రీరామ నామక కీర్తనలు-నాదనామక్రియరాగము-అటతాళము

పల్లవి॥ శ్రీరామనామక బ్రహ్మమూర్తీ। నన్ను రక్షించు షట్చక్రవర్తీ॥

1. రామనామకబ్రహ్మ రక్షించుమనుచు- నే ప్రేమతోడుతను -సంప్రీతితో దలతు ॥శ్రీరామ॥
2. హంసరూపము దాల్చినావు - లోకమంతటను నివసించినావు । హంస
రూపముచేత నంతటను వసియించి- సంసార రహితులకు -సంప్రాప్తమగుదు ॥శ్రీరామ॥
3. నీలతోయదమధ్య నీవు। నిలచి నిర్గుణబ్రహ్మవైనావు । నీలతోయద
మధ్య-నీవారశూకాగ్ర - మూలస్థమునందు మేలిమిగ వెలుగు ॥శ్రీరామ॥
4. పాతకిని నేననుచు నిన్నూ। నెంతో ఖ్యాతిగా వేడంగమున్ను ।రాతినాతిగజేసి ।
రక్షించినట్టి నెర ।దాత ।హరి గురుండవని తగురీతి గొలుతు ॥శ్రీరామ॥
5. ధర రెడ్డి శ్రీసుబ్బరాయ విమలదాసు నేలవె దైవరాయ ।ఇరువుగా నిజ
భక్త వరులకెప్పుడు నీదు । పరమపదమిచ్చెదవు । ధరణిజాధీశ ॥శ్రీరామనామక॥

## (11) రామా నిన్ను నేనమ్మితీ

1. రామా నిన్ను నేనమ్మితీ । సీతాసమేతా । రామా నిన్ను నే నమ్మితీ ॥రామా॥
2. రామా రఘుకులసోమా- రణరంగభీమా- భద్రాద్రిరామా ॥రామా॥
3. వీరా - కులశైలధీరా -సన్నూతాకారా - భూధారాధారా ॥రామా॥
4. ఏలా - కృపజూడవేలా -కరుణాలవాల -శ్రీభక్తపాల ॥శ్రీరామ॥
5. హారీ - కమలావిహారీ- వేమారుగోరి- నమ్మితిశౌరీ ॥శ్రీరామ॥
6. ధాత - రెడ్డిసుధాత - సూనుసుదాత -పాలితదాత ॥శ్రీరామ॥

## 12. ఆరాధనము జేతురామా- ఆత్మపూజావిధి-రాగము-నాదనామక్రియ-ఆటతాళము

ఆరాధనము జేతురామా-నాయారాధనము లందుకొనుమా -
ఆరాధనము జేతు-నాత్మలోపల పరమ -ధారణావశత- నత్యంతభక్తిని నిల్పి ॥ఆరాధనము॥

1. దేవబృందము ననుదినము పూజించునీ -కావాహనము సేతు నధిక సంప్రీతితో ॥ఆరాధన॥
2. మోదంబుతోడుతను - మ్రొక్కిసేవించు నీపాదపద్మంబులకు-పాద్యములొసగి ॥ఆరాధన॥
3. ఆస్తికజ్ఞప్తితో నభినుతుల్ గావించి- హస్త యోరర్ఘ్యంబు నొసగి ॥నీకారాధనము॥
4. ప్రాచీనబుధులచే ప్రార్థింపబడు నీకు నాచమనంబు -నానందంబుతో నిచ్చి ॥ఆరాధన॥
5. నానా చరాచరా నందితాత్ముడ నీకు -స్నానమర్పించి కడు సంతసంబలరగా ॥ఆరాధన॥





6. గృద్ధ వాహననిన్నుకోరి సేవించి కదు – శుద్ధాచమనమిచ్చి సుస్థిరమతితోడ ॥ఆరాధన॥
7. ధాతజనకుడవంచు తాల్మితో ధ్యానించి–పీతాంబరద్వయంబిచ్చి సంప్రీతితో ॥ఆరాధన॥
8. అజ్ఞానమూఢులకు అందరానట్టి నీకు– యజ్ఞోపవీతంబునిచ్చి సంప్రీతితో ॥ఆరాధన॥
9. కందర్పజనక కదు ఘనమైన మరిమంచి ।గంధమర్పించినన్ కరుణింపుమని వేడి ॥ఆరాధన॥
10. అన్నిరత్నములతో చెన్నొందుచున్న కదు ।నున్నతోన్నత మకుటమొప్పుగా నర్పించి॥ఆరాధన॥
11. రత్నకుండలములు రమణీయపరులు బహు యత్నముతో దెచ్చి యానందముననిచ్చి ॥ఆరాధన॥
12. మకరంద యుక్తమౌ మంచి పుష్పలములతో నికరంబుగా పూజ నిరతంబు గావించి ॥ఆరాధన॥
13. సాంబ్రాణియగరు శ్రీచందన చూర్ణముల్– ధూపమర్పించినేదోసి లొగ్గుచువేడి ॥ఆరాధన॥
14. శ్రీపతివనుచు లోచింతించి కర్పూర–దీపమర్పించి విస్తీర్ణ భక్తిని మించి ॥ఆరాధన॥
15. చూచేటి చూపులో సుస్థిరుడవైననీ– కాచమనంబిచ్చి యత్యంత భక్తితో ॥ఆరాధన॥
16. భక్ష్యభోజ్యాదులును పాయసాన్నాదులును – దెచ్చి యందిచ్చి ఇదేగ్రోలుమనుచూ ॥ఆరాధన॥
17. కరపద్మములు పాదసరసిజములు కడిగి। నిరుపమదేవ నీపరమపదమును గోరి ॥ఆరాధన॥
18. అంబుజేక్షణ నీవనాది మూర్తివటంచు –తాంబూలమర్పించి దయజూడుమని సదా ॥ఆరాధన॥
19. పుష్పాంజలులతోడ బొందుపర్చుచు మంత్ర। పుష్పంబు నొసగి యుప్పొంగి మోదమున ॥ఆరాధన॥
20. మంత్రక్రియాదులున్ మరచిన క్షమతోడ నంది రక్షించు గోవిందయని భక్తితో ॥ఆరాధన॥
21. ఆత్మప్రదక్షిణం బాత్మచే నేజేసి –శుద్ధాత్మ వస్తువటంచు జూచి తానై నిన్ను ॥ఆరాధన॥
22. కర్పూరహారతులు ఘనముగా నీకిపుడు అర్పించుచుంటి నీవాది పురుషుడవంచు ॥ఆరాధన॥
23. అన్నిదేహముల యందంచ రూపముతోడ నున్న –నిన్నెన్ని నేనొప్పుగా మదినిల్పి ॥ఆరాధన॥
24. పంచముద్రలతోను బాగుగా వెలిగేటి– పంచాస్య వినుత మాంపాహిపాహి యటంచు ॥ఆరాధన॥
25. పంచీకృతంబులౌ భవనంబులందునీ –వంచితంబుగ నున్న వాసుదేవుడవంచు ॥ఆరాధన॥
26. ఆరు చక్రములలో నాడుచును బాడుచును తీరత్రయమునను సుస్థిరముగానున్నట్టి నిన్నారధనము
27. అతలాదిలోకముల కాధారమూర్తివని –సతతంబు నినునమ్మి సాగిలి మ్రొక్కి నిన్నారాధనము
28. ప్రణవాక్షరంబులో ననురూపమునుజెంది–మనములకంద కనుదినము రాణించు నిన్నా ॥ఆరా॥
29. రక్తాసిత యుక్తాండ మధ్యమున నునురక్తితోనున్న సన్ముక్తీశ్వరుడవంచు ॥నిన్నారాధన॥





30. సర్వలోకములకును సర్వలోకేశులకును సర్వలోకస్థులకు పూర్వమే నిండున్న ॥నిన్నా॥

31. అన్ని మండలములకు నాధారమై వాని– సందుసందుల వెల్తి నొందకనునున్న నీకారాధనము॥

32. అన్ని రూపములయందన్ని సందులను–సంపూర్ణమై నిండున్న నిన్నారాధనముజేతురామా॥

33. స్థావర జంగమాత్మకమైన విశ్వమున– నేవైపు జూచిన నావైపునిండున్న ॥నిన్నారా॥

34. పల్కులన్నింటి లోపలనుండి సతతంబు। దళ్కు లీనెడు నిన్నుదగ భజించుచు సదా॥ఆరాధన॥

35. నాదకళలందెప్పుడూదుకొని సర్వమున। కాధారమైయందు పాదుకొని యున్న ॥నిన్నారాధన॥

36. బందు పీఠమున నింపొందగా వసియించి– బైందవాబ్జంబులోనందమీ పొందగా ॥నిన్నారాధన॥

37. తృణఖండమును మొదలు కనకాద్రి వఱకనుదినము పూర్ణత జెంది ఘనతపెంపెసగు॥నిన్నా

38. అన్నినక్షత్రముల కన్నిమూర్తులకును– నన్నిసందులనిండి వన్నెకెక్కిన నిన్ను ॥ఆరాధన॥

39. ఊర్ధ్వాధరాశి లోకోద్భవానీకముకు –నూర్ధ్వ మందున్న సర్వోత్తమ పురుష ॥నిన్నా॥

40. ఎడమకుడి నాడులను కడు శ్రద్ధతో గట్టి–నడి నాళమున బ్రహ్మముడి దాటితానమై ॥ఆరాధన॥

41. సప్తమూర్తులకును సారాంశమైన –చిచ్ఛక్తివీవనుచు నాస్వానుభూతిని సదా ॥ఆరాధన॥

42. అనునస్కభావముననంటి తానై నిన్ను–సుమనప్పుచేత నిన్జూచుచును సతతంబు ॥ఆరాధన॥

43. అన్నిదేహంబులకు నాధారమంచయని– యెన్ని పైకన్నులోనున్న వెన్నునిజేరి ॥ఆరాధన॥

44. సమరస బుద్ధిచే సకలమందున శుద్ధామల స్వభావమున నంతటానిండున్న ॥నిన్నారాధన॥

45. ఎరుకకును మూలంబు ఎచ్చటా లేదనుచు పరికించి వీక్షించి బ్రహ్మస్వరూపమై ॥ఆరాధన॥

46. బయలులోపల బయలు బయలు నిర్భయలునై–బయలు బ్రహ్మంబంచు భావించి సేవించి ॥ఆరా॥

47. నీలతోయదమధ్య నీవార శూకాగ్ర–మూలస్థలము నందు మేలిమిగ వెలుగు ॥నిన్నారా॥

48. పదునైదు యక్షరాల్ భాతి యెరుకనుగని –పదిరెండు నిజమని భావించి సేవించి ॥ఆరా॥

49. కంటికిని మింటికిని యంటించి సూత్రంబు–దంట ద్వైతమును నద్వైతమును విడనాడి ॥ఆరా॥

50. ఏకార్ణవమురీతి యచలసంపూర్ణమై –రాకపోకలులేని నిరాకార బ్రహ్మమై ॥ఆరా॥

51. పలుకు కళలేక ఏర్పడియున్ననే –తలప శక్యముగాక తానుతానై యుండి ॥ఆరా॥

52. భూతలంబున నెఱుక పుట్టుటకు మూలంబు– నేతరిని పరికింప నెచ్చటా లేదనుచు ॥ఆరా॥

53. నిర్వికల్ప సమాధినిష్టతో వెలిగేటి– సర్వేశ్వరుడవనుచు సంతోషముప్పొంగి ॥ఆరాధ॥

54. పూర్వమనాదినే పూర్ణమై యున్నట్టి –నిర్వాణ మూర్తివని నిన్ను సేవించిలో ॥నిన్నారాధనము॥

55. చూపులోనున్నట్టి ఆపో సునీలమున ప్రాపగుచు సర్వమున వ్యాపించియున్న ॥నిన్నా॥

56. బట్టబయలున బ్రహ్మభావమరిగట్టుచును –గుట్టుదెలిసియు బ్రహ్మగూడి తుదముట్టి ॥ఆరాధ॥

57. గురుకటాక్షము గల్గు పరమభక్తుల కెప్పుడు రుసంపదల నిచ్చి దరిజేర్చు దొరవని ॥ఆరాధ॥

58. వాసిగా రెడ్డి సుబ్రహ్మణ్యచిత్తాబ్జ। వాసివై రక్షించు వాడవని ప్రేమతో ॥ఆరాధ॥
59. కరుణతో రెడ్డి వెంకట సుబ్బరాయునకు –పరమపదమిచ్చి దరిజేర్చి బ్రోచిన ॥నిన్నారాధ॥
చేతు రామా నాయారాధనము లందుకొనుమా –ఆరాధనము జేతు
నాత్మలోపల పరమ ధారణా వశత నత్యంత భక్తిని నిల్పి ॥ఆరాధనము॥

## (13) బాధించుమీ సీతారామ

1. బాధించుమీ సీతారామ పాపజాత్ములను పరివేధించుమీ రఘురామా॥
సాధుజనులను సంతాప మొందించి గాధలలో బెట్టే ఖలులన ఒట్టికట్టి ॥
2. ఆశాపాశములతోనార్యులదరి కేగి మోసపుచ్చెడి తుమ్మ మొద్దుల గ్రుద్దిగ్రుద్ది ॥బాధి॥
3. అంతర్యభావమా వంతదెలియక –శ్రీకాంతుభక్తులతో కలహించే మూఢుల ॥బాధి॥
4. హరి భక్తవరులను యాక్షేపణముజేసి – కరకు మాటలు బల్కే గార్దభంబుల బట్టి ॥బాధి॥
5. తత్త్వజ్ఞానులతోను తామాసామొందేటి–సత్య మెరుగని గ్రామశ్వానములను బట్టి ॥బాధి॥
6. పెద్దలకన్నను పెద్దనేనని మేటి –బుద్ధిహీనులబట్టి మర్దించి మర్దించి ॥బాధి॥
7. దేహమందున నాశద్రెంపనేరకను –హంసోహమంచును బల్కే సూకరములబట్టి ॥బాధి॥
8. మోహాబ్ధిలోపల మునిగితేలగలేక –దేహమెనేనన్న తెలివిహీనులబట్టి ॥బాధి॥
9. కాముకులై పరకాంతలవీక్షించి– మోసము నొందించే మూఢచిత్తులబట్టి ॥బాధి॥
10. సమచిత్తులయందు సమరస మెరుగక –వేత్తలమని మేటివెఱ్రిపశువులబట్టి ॥బాధి॥
11. గురుపాదమును గురుదీక్షనొంది సద్గురువుల నిందించే దురితాత్ములను బట్టి ॥బాధి॥
12. నీరాకరించుచు నీర్షబూనుచు – సుజ్ఞానులహింసించే కారుదున్నలబట్టి ॥బాధి॥
13. పూతాత్ములకంటె పూతాత్ముడనేనని –ఖ్యాతి కోసము మణికే గ్రామ సింహములను ॥బాధి॥
14. లంచముదిని పెద్దనంచు బయలుదేరి –పక్షపాతము జెప్పెభాజిచిత్తుల బట్టి ॥బాధి॥
15. సాధులపై కోపసరణి జూపుచు పరమ –బోధా తెలియని విషయ పుంఖాత్ములను బట్టి ॥బాధి॥
16. కందర్పజనకుని కన్నులజూడక – మందయానల పొందుమరిగిన వారిని ॥బాధి॥
17. నడమంత్ర సిరిచేత కడుపుంఖమును పొంది – పుడమిసుజ్ఞానినెప్పుడుదిట్టు క్రూరుల॥బాధి॥
18. మాటిమాటికి కోపమార్గము జూపేటి – తీటమర్త్యకోటివేటాడి వేటాడి ॥బాధి॥
19. గురునాజ్ఞ లేకను గురువై శిష్యులతోను – గురువుకెగురువను నరపశువులబట్టి॥బాధి॥
20. సాయిలమాటలు జతగూర్చి చెప్పేటి– ఆయానరనులను అక్కడక్కడ జూచి ॥బాధి॥
21. కోటిమాటలకేల కోవిదులను నింద –పాటుగావించేటి జూటాచిత్తులబట్టి ॥బాధి॥
22. అదివరకు బోధలునందినవారికి– బోధించునన్నట్టి బోడిసన్యాసుల ॥బాధి॥
23. గోవిప్రులకు మేతకూడుబటగొట్టేటి – ధవిడిదుర్మతులను తరిమితరిమి ॥బాధి॥
24. అగ్రజన్ముల మాన్యా లపహరింతామనెడి –దుర్గుణులను బట్టి ధూళి రేగేటట్టు ॥బాధి॥





25. పెద్దాల మీదికి గద్ధరించుచులేచే -కృద్ధుల మెత్తగ కొట్టి కొట్టి కొట్టి ॥బాధి॥
26. ఉపకారాత్ములకు నపకారమొందించు -కృపణచిత్తుల గుండెల వరకొట్టి కొట్టి ॥బాధి॥
27. అకలంకచిత్తుల లకలుకలుపెట్టే - పలుగాకులను నేలపడగొట్టి కొట్టి ॥బాధి॥
28. ధరలో రెడ్డి సుబ్రహ్మణ్యదాసుని -పరిహాసమొనరించే పాపచిత్తులబట్టి ॥బాధి॥

## (14) రామయ్య నీకంటె రక్షకులెవరయ్య

పల్లవి॥ రామయ్య నీకంటె రక్షకులెవరయ్య -వేమారుదలచినా వేంచేయ నేలవో ॥రామయ్య॥

1. శబరియిచ్చిన పండు చవిచూచి దానికి శుభకారమైనట్టి సూరిపథంబిచ్చు ॥రామయ్య॥
2. మకరీ నోటను జిక్కి మరిమరీ కరివేడ నవిమారుముగ జేసి కరికిమోక్షమునిచ్చు ॥రామయ్య॥
3. ఆత్మారాముడవై నీవాపోజ్యోతులకేవలాత్మై క్యామొందించే నాదిరామయ్య ॥రామయ్య॥
4. రెడ్డి సుబ్రహ్మణ్యం రేబవలు చింతింప -అడ్డువొడ్డులేని హరినిన్ను చేర్చావు ॥రామయ్య॥

## (15) నారాయణా నిన్ను నమ్మీతిబ్రోవుము

నారాయణా నిన్న నమ్మీతిబ్రోవుము -సారాములేని సంసారాబ్ధి దాటించి ॥నారాయణా॥

1. కరినిబ్రోచిన రీతిగావుము నాతండ్రి -అరమరలేకనిన్ననిశము దలచుచుండిన దేవ ॥నారాయణా॥
2. ఆపోజ్యోతుల మధ్య నణురూపమును జెంది-వ్యాపించి సకలము వాసుదేవుడవైన॥నారాయ॥
3. భావమునంటక పరిపూర్ణముగ నిండి-ఆవాసుదేవాఖ్య నచలమైన శ్రీమన్నారాయణా॥నారా॥
4. పూతామొరెడ్డి విధాతన్నతనయూనూ -ధాతను నీపరాతత్వమైక్యమొందించు ॥నారాయణా॥

## (16) క్షరాక్షారాతాతఖండ రహితరామా

క్షరాక్షారాతీతఖండ రహితరామా - అరమారలేక నన్నాదరింపుము పరమా ॥క్షరాక్షారా॥

1. నీవే దిక్కని మదినే భావింపుచుంటినీ- భావాభావాతీత బ్రహ్మమైన పరమా ॥క్షరాక్షారా॥
2. కల్యాణరూపా నాభావమేమిర రమా-హల్య శాపముబాపి ఆదరించలేదా ॥క్షరాక్షారా॥
3. కోటిసూర్యులభాతి గురుగుహయనెడిత్రి -కూటములోపల గురుడవై పరగన ॥క్షరాక్షారా॥
4. భాసురంబుగరెడ్డి బ్రహ్మన్న సుతునకూ -శేషించుపథమిచ్చే దేశికేంద్రుడుపరమా॥క్షరాక్షారా॥

## (17) హరిరామ హరిరామ హరిదివ్యనామా

హరిరామ హరిరామ హరిదివ్యనామా -హరిదివ్యనామ అఖిలాభిరామా ॥హరిరామ॥

1. తారాకానామ శ్రీదశరథరామా - దశరథరామా దనుజావిరామా ॥హరిరామ॥
2. పాలావారధి కల్ప భక్తజనకల్పా- భక్తజన కల్పాసుభక్తాజన కల్పా ॥హరిరామ॥
3. నీలాభ్రసంకాశ నిగమాంతవాసా - నిగమాంతావాసాసూ నిజభక్తపోష ॥హరిరామ॥

4. కారుణ్యపాత్రా సత్కమలాకళత్రా - కమలాకళత్రా సతూజాతనేత్ర ॥హరిరామ॥
5. పూర్ణేందువదనా సంపూర్ణాత్మ సదనా। పూర్ణాత్మసదనా సంపూర్ణాత్మసదనా ॥హరిరామ॥
6. శంఖచక్రధర శాత్రావసూరా। శాత్రా వసూరాజలధీ గంభీరా ॥హరిరామ॥
7. ఋతుసౌఖ్య పద్మేశ ఋషిహృదయవాసా। ఋషిహృదయావాసామృతతత్వధీశా ॥హరిరామ॥
8. నీలతోయదమధ్య నిత్యనివాసా నిత్యనివాసా నిఖిలేశ శ్రీశశ్రీ ॥హరిరామ॥
9. పూషావం శాబ్ధిసంపూర్ణా శశాంకా। పూర్ణాశశాంకా సంపూర్ణాకలంకా ॥హరిరామ॥
10. సుషిరాంతరవాససుస్వప్రకాశా । సు స్వప్రకాశాసూనీల వాసశ్రీ ॥హరిరామ॥
11. దృశ్యవిరహిత సద్రృగ్రూపరూప। దృగ్రూపరూపాధ్రువతత్వదీప ॥హరిరామ॥
12. ఆత్మస్వరూపాసౌ అఖిలాత్మదీప -అఖిలాత్మదీప మీయచలస్వరూప ॥హరిరామ॥
13. చాలీతాదు:ఖ సంసారాసుసారా - సారాసుసారా శుభగప్రచారా ॥హరిరామ॥
14. పాలీతరెడ్డి సుబ్రహ్మణ్యదాస - సుబ్రహ్మణ్యదాస -సుజనాంతర్వాస ॥హరిరామ॥

## (18) నమోస్తుతే జగన్నాథ - ఆసావేరి రాగము - ఆటతాళము

1. నమోస్తుతే జగన్నాథ పరాత్పర -నారాయణాచ్యుత వరదా -కమలనాభ
యనాది పూరుష। కంబుకంఠ సురేంద్ర పూజిత- విమల తోయజ పత్రలోచన-
విశ్వరూప సహస్రశీర్ష ॥నమోస్తుతే॥
2. దామోదరానంత -తాపస మందార- వామన సంకర్షణాహ్వాయ।
సామగానవిలోల కృష్ణా। స్వామి నృహరిముకుంద -శ్రీధర-
రామతారకనామ- సుగుణస్తోమ - రణజయభీమచక్రి ॥నమోస్తుతే॥
3. నిగమాంతలోలా - సం- నీలతోయద వర్ణ -నిర్గుణ బ్రహ్మాత్మనె
నగధరా ప్రద్యుమ్న కేశవ నాగతల్పావ్యయ ముకుందా- సగుణ,
నిర్గుణ తత్వసాక్షి - సార్వభౌమ సనాతనాత్మక ॥నమోస్తుతే॥
4. ద్విదళ పంకజమధ్య -ధీసాక్షి కూటస్థ- దివ్యతేజోవిగ్రహా-
బుధజనార్చిత - పాదనీరజ - పూర్ణ పరమపదాత్మ రూపక- నాదబిందు
కళాత్మ రూపావ్యయాచల కేవలాత్మక ॥నమోస్తుతే॥
5. బ్రహ్మ జనకరెడ్డి బ్రహ్మాయాత్మకపాల- నిర్మల తత్వహంసచయ
చిన్మయాత్మ వృషీకపతి శ్రీక్షీరవార్ధి సుతాకళత్రా ॥నమోస్తుతే॥

## (19) హరిహరి - అష్టపది వరుస

1. హరిహరి గురురాజహంస-రాజహంస- లక్ష్మీవిలాస - లక్ష్మీవిలాస ॥హరి॥
2. ఉపనిష దర్థ సల్లాపం -హంసరూపం - అంతస్థదీపం - అంతస్థదీపం ॥హరి॥

3. కర్మయుగజీమూత మారుతం -ఘనసోహం-ఖండితమోహం-ఖండితమోహం॥హరి॥
4. తాపస హృదయజన నివాసం - దైత్యనాశం- ధరణిజాధీశం-ధరణిజాధీశం ॥హరి॥
5. సర్వబ్రహ్మాండాదికారణం - సర్వరక్షణం- సచ్చిదాభాసం ॥హరి॥
6. పాలిత రెడ్డి కులజాతం - జగత్పూజితం- జలరుహనాభం -జలరుహనాభం ॥హరి॥

## (20) శ్రీరామరామయని - శ్రీరామతత్వము

1. శ్రీరామరామయని చిత్తాబ్జమున నిల్పి స్థిరమతిని నుండవే మనసా -
ఆరామచంద్రుడే యఖిలంబునకు నాది దైవమని నమ్ము మనసా ॥శ్రీరామరామ॥
2. కామాది వర్గషట్కాననంబున బడి- కష్టమొందగనేల మనసా -
నీమంబు దప్పకను నీరజాక్షుని పాదనీరజంబులు నమ్ము మనసా ॥శ్రీరామరామ॥
3. ఇంతకాలము బ్రతికి యీశ్వరుని దెలియకను - ఇడుములను బడనేల మనసా- దంతియూధముని
తనదరి జేర్చబ్రోచిన- దైత్యాంతకునిగొల్వు మనసా ॥శ్రీరామరామ॥
4. అడ్డువొడ్డూ లేని యావస్తువే శ్రీహరిరూపకుని నమ్ము మనసా-
రెడ్డి సుధాత యేరేబవలు చింతించి - లెస్సపదవియు నొందుమనసా ॥శ్రీరామరామ॥

## (21) శతలక్షఫలి సోమనాథా - శివస్తుతి (*****)

1. శతలక్షఫలి సోమనాథా - నీ సేవకుడ ననుబ్రోవరాదా -శతలక్షఫలిని నీసేవకల
నందరిని -సతతంబు బ్రోచుచును -సన్నిధినిజేర్తువట ॥శతలక్ష॥
2. నినుదక్క నితరంబులెన్నా -నాకునీవెగతిరక్షించుమన్నా -కన్నతండ్రివలెను
కరుణతో రక్షించు - పన్నగేంద్ర విభూష -భక్తసంతోష ॥శతలక్ష॥
3. కన్నతండ్రి వటంచు నిన్ను - శర్వ కరుణింపవేయంటి నన్ను- కన్నతండ్రి వటంచు
కడుభక్తితో నుంటి - నెన్నశక్యముగాని ఈశ్వరుడవీవంటి ॥శతలక్ష॥
4. ఏకాంతభక్తితో నేను - నిన్ను యేమరక దలచుచున్నాను- నీకేల దయరాదు
నీలకంఠేశ్వరా- రాకార్థ చంద్రధర- రౌప్యాద్రివాసశ్రీ ॥శతలక్ష॥
5. పంతమెందుకు నీకు స్వామీ-నన్ను పాలించి రక్షించవేమీ -స్వాంతరంగము
నందు - సన్నుతుల్‌గావించి సంతతము కాలంబు -జరుపుచుంటినిగదా ॥శతలక్ష॥
6. తప్పులెంచక బ్రోవవయ్యా- నీ దయకు పాత్రుడ గానవయ్యా- సర్పభూషణ
నీకు సాష్టాంగముగ మ్రొక్కి -తప్పకను సద్భక్తి తలచుచుంటినసదా ॥శతలక్ష॥
7. దండి దైవమునీవు కావా-నన్ను దయతోను రక్షించలేవా -దండధరుబాధలను
ఖండించి - మార్కండేయ మునికి -దీర్ఘాయువిచ్చిన తండ్రి ॥శతలక్ష॥
8. అపరిమిత దయాశాలివీవు- సురలనందరిని రక్షించినావు-కపటవృత్తి గైకొని
ఘనులబాధించు -త్రిపురదైత్యాధిపుల -తీటడంచినస్వామి ॥శతలక్ష॥

9. మరిమరీ నిను వేడుచుంటి– శర్వమాంపాహియని వేడుకొంటి –సురలు దానవులు
మందరగిరిని దరువగా– గరళభక్షనజేసి ఘనతకెక్కిన స్వామి ॥శతలక్ష॥

10. రుద్రస్వరూపుడవు నీవు –పంచముద్రలలో వెల్గినావు – క్షుద్రులకెప్పుడౌన
గూడకనుసద్యోగ –నిద్రదెలిసినవారి – నిజపథంబై యున్న ॥శతలక్ష॥

11. ఇంతపంతంబేల స్వామి – రవ్వంతైన దయరాదదేమి – దంతి ముఖరాక్షసు
నికృంతనము జేసి యా–దంతివదనుని –పూజ్య మలయనెటు జేసితివి ॥శతలక్ష॥

12. కాశికాపురియందు నీవు –మోక్షకారకుడవై నిల్చినావు – కాశికాపురిలోను
కాయంబు విడుచు తరి– రామతారకమిచ్చి – రక్షించి బ్రోతువట ॥శతలక్ష॥

13. ఇసుమంతదయరాదదేమి– నేనెంతవేడిన రావదేమి– శశిధరాహరయని–
శివయంతదలచినను –వశపడకయున్నావదేమి కారణమయ్య ॥శతలక్ష॥

14. తారకాసురుని హరియించి పరతత్వమగునట్లు గావించి– తారకాహ్వయ
యోగతత్పరులయినట్టి – ధీరులకు నైక్యంబు తేటపరచిన స్వామి ॥శతలక్ష॥

15. పంచ భూతంబులును నీవై – మరియు పంచ వర్ణంబులు నీవై– పంచ వింశతి తత్వ
భవనాంతరాళమున పంచవింశతి తత్వ భావమున చెన్నొందు ॥శతలక్ష॥

16. శమదమాదులు గల్గియున్నా– యోగసిద్ధులను దరిజేర్తువన్నా –అమనస్క యోగులకు
అంతటా తానగుచు – సతతముందించుచును – సర్వసాక్షై యున్న ॥శతలక్ష॥

17. పంచభూతములతోగలసి – పంచపంచాశ్వములజెందినావు– పంచభూతములతో
పంచపంచలుగలసి – పంచబ్రహ్మలతోడ ఒరగియుంటివి సదా ॥శతలక్ష॥

18. ఆధారచక్రముననీవు – విఘ్ననాధుండవై యొప్పినావు– ఆధారమున విఘ్న
నాధుండవై యొప్పి– ఆర్వందల జపంబు ఆత్మ కర్పించేటి ॥శతలక్ష॥

19. స్వాధిష్ఠచక్రముననీవు –సరసిజాసనుడవై యొప్పినావు– స్వాధిష్ఠచక్రమున
సరసిజాసనుడవై–యార్వేలయజపంబు – నాత్మకర్పించేటి ॥శతలక్ష॥

20. మణిపూరకాబ్జముననీవు –నిలచిమాధవుడవై నెగడినావు –మణిపూర
కాబ్జమున మాధవాఖ్యనుజెంది – ఆర్వేలహంసలను యాత్మకర్పించేటి ॥శతలక్ష॥

21. మరియనాహత మందు నీవు – త్రిపురహరుడవై నివసించినావు –మరి యనాహత మందు
హరుడవై చెన్నొంది– ఆర్వేల హంసలను నాత్మకర్పించేటి ॥శతలక్ష॥

22. అత్యంతశుద్ధాబ్జమునను– జీవాత్మరూపము జెందినావు –అత్యంత శుద్ధాబ్జమునను
జీవాత్మవై – పదినూర్లయజపంబు – బ్రహ్మార్పణము జేయు ॥శతలక్ష॥

23. ఆజ్ఞేయకమలముననీవు – పరమాత్మరూపముజెందినావు –ఆజ్ఞేయకమలము
పరమాత్మ రూపంబవై – పదినూర్లయజపంబు బ్రహ్మార్పణము జేయు ॥శతలక్ష॥

24. పరమగురురూపంబుతోను– సాహస్ర సరసీజంబులోను –స్థిరముగా వసియించి
శ్రీమహాయజపంబు – పదిమార్గ సంఖ్యతో బ్రహ్మార్పణము జేయు ॥శతలక్ష॥
25. పంచాక్షరీ యిరువదైదు నైన భావమంతయు నీవె యగుదు –పంచపంచాద్భుతా
భవనాంతరాళమున – నంచితంబుగను రాయంచవై రాణించు ॥శతలక్ష॥
26. పంచకోణస్థితిని నీవు –జూడపద్మాసనుండవైనావు –కాంచనాక్షాంతరాకాశ
మధ్యనుసదా –పంచవింశకు నైక్యపరచి –పరశివమైన ॥శతలక్ష॥
27. మూడుశక్తులుగూడినావు –మలినమూఢ జీవుండవైనావు – మూడు
శక్తులుదాటి – ముక్తిభావముజెంది – రూఢిపరబ్రహ్మరూపమై చెన్నొందు ॥శతలక్ష॥
28. మండలంబులు మూడుదాటి– ఊర్ధ్వకుండలిని కొనగోట మీటి–
దండిగా వీక్షించు తత్వవేత్తలలోన –పండువెన్నెలరీతి పరికింప గనుపించు ॥శతలక్ష॥
29. ఇష్టదైవము రాముడైనన్– మీరిరువురద్వయబ్రహ్మలనియున్ –నిష్ఠతోద్రుత
మదిని – నెరనమ్మియుంటి నాకష్టముల బరిమార్చి కాపాడి రక్షించు ॥శతలక్ష॥
30. ఆరుపువ్వులుదాటిచూడ – సహస్రారమునకడుపెద్దమేడలో దారి దెలసి
మరియేదారి కరుగనీ –సాధుగణమును బ్రోచు సాంబామహాదేవ ॥శతలక్ష॥
31. సర్వసమభావమునుజెంది– నీవు సర్వరూపంబులను బొంది– సర్వసమభావమున
సర్వేశ్వరుండవై। నిర్వాణపథమందు నిల్చియున్నట్టి శ్రీ ॥శతలక్ష॥
32. హృత్పుండరీకమున నీవు –పరమేశ్వరుడవై నిల్చినావు –హృత్పుండరీకమున
నుపనిషత్సారమై సత్పురుషులను పరమసద్గతిని బొందించు ॥శతలక్ష॥
33. మేను నేనను మాటవిడిచి– మరియునేనాత్ముడని మదిని దెలసియున్న
నన్నును సదా యొప్పుగాదయజూచి – యన్నరానట్టి బ్రహ్మానందమొందించు ॥శతలక్ష॥
34. పాతకములెడలాపవయ్యా – నన్నుపావనునిగా జేయుమయ్య –పాతకము
లెడబాపి పరిపూర్ణకరుణతో యీతరిని నన్నేలు యీశ్వరాశరణంటి ॥శతలక్ష॥
35. ధరరెడ్డిశ్రీసుబ్బరాయ– విమలదాసునేలుము దైవరాయ– హరమహాదేవాయ
అంబికా నాధాయ– పరమాయ ఓం నమోభగవతే రుద్రాయ ॥శతలక్ష॥

## (22) శంకరా నను బ్రోవరా – రేగుప్తిరాగము– ఆటతాళము(శివస్తుతి)

1. శంకరా ననుబ్రోవరా–పార్వతిశంభోశంకరా ననుబ్రోవరా– పంకజాసను వినుతపాదా–
పంకజంబులు గొల్చితిన్ ॥శంభోశంకరా ననుబ్రోవరా॥
2. భావమందున సేవించితీ– ననుబ్రోవుమనుచును– భక్తితోనినువేడితీ –భావజాంతక
పరమపురుషా– నీవేదిక్కనివేడితిని ॥శివశంకరాననుబ్రోవరా॥

3. సతతమును నినుగొల్చితీ - గావున నాసంగతి గాంచుమనివేడితి-అతులిత ముక్తివ్వమని బహుగతులనే ధ్యానించితీ ॥శివశంకరాననుబ్రోవరా॥

4. పామర్తిపురవాసా- దయరాదదేముమేశా -శ్రీమల్లేశా - మామకాహృత్కమలమున కడుప్రేమతోదలచితిని శివ ॥శివశంకరాననుబ్రోవరాపార్వతి శంభోశంకరా॥

5. బ్రహ్మమునీవేకదా -శ్రీరెడ్డిసుబ్రహ్మణ్యవరదా - కర్మములు దెగద్రుంచి నీవు- వర ములిచ్చిగాచిన శివ॥శంకరా ననుబ్రోవరా పార్వతీశంభో ॥శంకరా॥

## (23) శివశివాయని దలచు (శివస్తుతి)

1. శివశివాయని దలచు చుండండీ - జనులార మీరు శివుని మంత్రము జపముసేయండీ ।శివుని మరువక స్మరణసేయుచు శివుని మంత్రముజపము సేయుచు- భవభయంబులుబాపి సతతము -భక్తితో పురహరుని గొల్చుచు ॥శివశివాయని దలచుచుండండీ॥

2. భిన్నభావము వదలియుండండి -జనులార మీరు కన్నదంతా దబ్బరనుకొండీ- కన్నదంతాద బ్బరనుకొని- వున్నదే పరిపూర్ణ శివమని -ఉన్నవారికి జననమరణము లుండబోవని మదిననమ్మి ॥శివశివాయని దలచుచుండండీ॥

3. వర్గషట్కము వదలియుండండీ - జనులారమీరు భర్గునందైక్యంబు నొందండీ- వర్గషట్కము వదలకను నపవర్గ మార్గము దొరకబోదని -దుర్గకును కైలాసముందున ధూర్జటియును వచియించె గావున ॥శివశివాయని దలచుచుండండీ॥

4. తాపముల మూడింటననచండీ - ఆపైని మీరు పాపయుగకర్మములు మానండీ -పాపయుగ కర్మములు మాని- చూపులకుపైగాను సతతము వ్యాపకంబైయున్న దానిని జ్ఞాపకము విడువంగ బోవక ॥శివశివాయని దలచుచుండండీ॥

5. బాయకను శివలోకమందండి -శ్రీరెడ్డిసుబ్బరాయ గురుమర్మంబు వెదకండీ- కాయజుని వలలోన జిక్కి - మాయసంసారాబ్ధిలోబడి - కాయమున మదమెక్కిస్మరణ శాయకను చెడిపోవనేటికి ॥శివశివాయని దలచుచుండండీ॥

## (24) మంగళం-మంగళం - మంగళహారతి - సురటిరాగము- ఏకతాళము

మంగళం -మంగళం -మాసీతమ్మా- మంగళం -మంగళం

1. జనకభూపతిముఖస్తవినిదున్నుచునుండ -వనజాయతాక్షినీవందుండగాను -మనమున సంతోషమును బొందుచున్నట్టి -జనకునిచే పెంచబడినట్టిమా తల్లి ॥మంగళం॥

2. గాధితనూభవుక్రతువు రక్షించ-సమ్మోదంబుతోడుతమృడుని విల్లు -శిథిలముగావించి చెన్నొందుచున్నయా శ్రీరామమూర్తిని చేకొన్నమాతల్లి ॥మంగళం॥





3. భూతంబున కదుపుంఖేపించుచును –విధాతేంద్రాదులనెల్ల –దర్పమణచే– శతకంధరాదుల సమయించి
రాముని – సేదతీర్చిబ్రోచు –చిచ్ఛక్తి సీతమ్మ ॥మంగళం॥
4. వనజాక్షికైకమ్మ వరముచే –సారమౌ– వనవాసమునకును –దనుజునితో–
వినయంబుతోడుత వెళ్ళి వచ్చెదనన్న –మనమునదోచక –మరివెంటాడినతల్లీ ॥మంగళం॥
5. అవనిలో రెడ్డి సుబ్రహ్మణ్యదాసుని – అవగుణంబులు మాన్పి– ఆదరించేవనజాక్షి–
మదినిన్నాశ్రయించుకునుంటి –దాసుడను నీదరి జేర్చునాతల్లి ॥మంగళం॥

## (25) అజపలక్ష్యార్థమౌ తల్లీ – దేవీకీర్తన

అజపలక్ష్యార్థమౌతల్లీ – నన్నాదరింపుము కల్పవల్లీ!

1. అజపలక్ష్యార్థమై అందరిని నడిపించు దేవివని నిన్నునేతెలిసి ధ్యానించితిని ॥అజపలక్ష్యా॥
2. మూడుమూర్తులు నీవెయగుచూ –మరిమూడు నాడులు నీవెయగుచు గూఢంబుగా
గురుని గుహయందు నివశించి – అందరిని ఆడించు– అనాదిమాతవటంటి ॥అజపలక్ష్యా॥
3. సకలమందున నీవు సాక్షివై నివసించి –నీయందుసకలంబు నిండియుండిన మాత
॥అజపలక్ష్యా॥
4. అన్నిదేహములకు ఆధారభూతమై – అంబుకాంతులకూర్ధ్వమందు స్థాయిగానున్న
యోశివునిపట్టపురాణి –శివపదంబొసగి పోషించి బ్రోచిన ఓకల్పవల్లీ ॥అజపలక్ష్యా॥
5. పాపయార్యుల కరుణతల్లీ – నిన్నుగనుగొంటినో కల్పవల్లీ –కరుణించి
కాపాడుతల్లీ నీపాదసేవకుడనో కల్పవల్లీ ॥అజపలక్ష్యా॥
6. బ్రహ్మన్నసుతుడనో తల్లీ – నీదాసానుదాసుండనో కల్పవల్లీ – దరిజేర్చి
బ్రోవుమో తల్లీ – తల్లికంటే దైవమెచ్చటను లేదు – నిన్నునే
గట్టిగా పట్టి –పలుమారు వేడితిని తల్లీ ॥అపజలక్ష్యా॥

## (26) జయాజయ మంగళం – మంగళహారతి

1. ఆకసమురీతి దానంతటా నిండుకుని –లోకులకు చూడ దుర్లోక్యమగుచు
ఏకార్ణవము భాతి యెంచ శక్యముగాక రాకపోకలు లేని బ్రహ్మమునకు
॥జయాజయ మంగళం నిత్య శుభమంగళం॥
2. ఆపోసునీలమున నణురూపమును జెంది ప్రాపుగా పరిపూర్ణ జలధిగలసి
వ్యాపారశూన్యతావ్యయ రూపమును బొంది రూపాదికము లూడ్చు శ్రీహరికిని
॥జయాజయ మంగళం నిత్య శుభమంగళం॥
3. మూడారు వాకిళ్ళుముకుళించి భ్రూమధ్యమేడలో నున్నట్టి చేడికలసి –
క్రోడగుణపుంజములు రూఢిగా దెగద్రుంచి నాడెంబుగా వెల్గు నచలునకును
॥జయాజయ మంగళం నిత్య శుభమంగళం॥

4. పదినూరు గంజాల బంగారుమేడ -పదిలముగ జూడరే పగడాలవాడ-
యిదిమునులు గొలిచేటి వేదముల జాడ- యింపుతో జూడరే యినకులుని జాడ
॥జయాజయ మంగళం నిత్య శుభమంగళం॥
5. భాసురంబుగ రెడ్డి బ్రహ్మన్నసుతుడు తాజేసి నాయఘ పుణ్యజాల
ఫలము - వీసమును జేరనీ కీశ్వరునిజేసినా దేశికుండిచ్చునుపదేశమునకున్
॥జయాజయ మంగళం నిత్య శుభమంగళం॥

## (27) జయమంగళంబనరే - మంగళహారతి

1. మంగళంబని పాడుచును - జయమంగళంబనరే - శుభమంగళంబని పాడుచును
జయమంగళంబనరే॥
2. అంగనామణులందరును -శ్రీరంగనాథునకున్ జయమంగళంబని పాడుచును
శుభమంగళంబని పాడుచును జయమంగళంబనరే ॥
3. కుందరదనలందరును ముచికుందవరదునకున్ - మందరగిరి ధరునకున్మహనీయ మూర్తికి
॥జయ॥
4. కోటిసూర్యుల మించు రత్నకిరీట ధారునకున్- హాటకాంబరధారునకున్ -
అమరవందితునకున్ ॥జయ॥
5. పక్షివాహనునకున్- పరమపురుషునకున్ - వక్షమున సిరిమెరయుచున్న
వాసుదేవమూర్తికిని ॥జయ॥
6. మున్నదానవాత్మజుండాపన్నుడై వేడన్ - కన్నతండ్రినణచి సుతుగాచి
నట్టి నృహరికిన్ ॥జయ॥
7. ఇనకులక్ష్మీరాబ్ధికిని రాలేందు దోయనగన్ - జననమొంది సీతను
పరిణయ మొందినవానికిన్ ॥జయ॥
8. పాతకిని నేననుచు బ్రఖ్యాతిగా వేడన్ -రాతినాతిగ జేసి బ్రోచిన
రామభద్రునకును ॥జయ॥
9. శ్వాసకుంభకయోగమున సచ్చక్షురాగ్రమునన్ - భాసమానమగుచు -
పరబ్రహ్మమైనవానికిన్ ॥జయ॥
10. బయలులోబయలు నిర్బయలు తానగుచున్ - అయమాత్మయను
శృతికర్థంబై - అఖిలమయిన వానికిన్ ॥జయ॥
11. ఆరుచక్రములందుదిరిగే - హంసబంధముతో తీరత్రయము
దాటి - సహస్రారాధీశునకు ॥జయ॥

12. పచ్చకర్పూరంబు కనకపళ్ళెరముననుంచి -అంచితంబుగ వెల్గించుచును।
అతివలందరు కంఠములెత్తి ॥జయ॥
13. పరిమళహారతులచేతను -పణతులందరును - భాసమానమగుచును
శ్రీపద్మనాభునకును ॥జయ॥
14. భాసురంబుగ రెడ్డిసుబ్రహ్మణ్య దాసునకున్ - దేశికేంద్రుడగుచు
నుపదేశమిచ్చిన దానికిన్ ॥జయ॥

## (28) జయాజయ మంగళం - మంగళహారతి (*****)

1. అయమిదంబను శృతులకర్థస్వరూపమై -బయలు లోబయలు నిర్బయులు నగుచు
-స్వయముగా నిండుకుని-
సద్రూపమై సర్వ- భయములణగించేటి పార్వతికిని ॥జయాజయ॥
2. నాల్గురంగులు గల నవరత్న కోటలో -జిల్గు వెల్గులుగల్గు చిద్గృహములో
వెలుగుచును నఖిలంబు వెలిగింపజేయుచును - సకలంబుతానయౌ
స్వామినికినీ ॥జయాజయ మంగళం మహోత్సవ మంగళం॥
3. ఆరుచక్రములలో ననిశంబుచరియించి తీరములమూట సుస్థిరము
గాంచి -ధీరతతో సహస్రారంబులో గురు -నారాయణుని గలియు నాతి కిపుడు
॥జయాజయ మంగళం మహోత్సవ మంగళం॥
4. పూతంబునౌ రెడ్డి ధాతన్న తనయు - సుధాతాత్మాయోగ సంజాత
మగుచు -ఖ్యాతిగా మునిజన వ్రాతంబునకు మోక్షదాయనగా
నొప్పు మాత కిపుడు ॥జయాజయ మంగళం మహోత్సవ మంగళం॥

## (29) మంగళం-జయమంగళం-మంగళహారతి- ఆనందభైరవిరాగము-అటతాళము (*****)

1. మంగళం - జయమంగళం- మాగురుస్వామికి -మంగళం -శుభమంగళం॥
2. పొంగుచును హృదయాబ్జమందున -రంగుమీరగమెరసి కరుణా సంగుడగు
హంసతోడ నభంగగతి క్రీడించు గురునకు ॥మంగళం॥
3. ఆరుపూవులయందుమేలగు నజపమంత్రార్థము జపించుచు -తీరముల మూటికిని
-మిక్కిలి తేజమందిన దేశికునకిదె ॥మంగళం॥
4. ప్రాణమును వెండియు నపానము మానితంబుగ నొకటి చేసియు - ధ్యాన
గమ్యంబైన వస్తునిధానమై తెలివొందు స్వామికి ॥మంగళం॥
5. వాదభేదములేక యెప్పుడు నాదబిందు కళాత్మకంబై-
సాధుసేవితమైన యాత్మసమ్మోదమునబోధించు స్వామికి ॥మంగళం॥

6. పంచవింశతి రూపమగు నీభవన గర్భాంతరమునందును – బొంది
వర్గసమూహమును వేద్రుంచి తానైయున్న జ్యోతికి ॥మంగళం॥
7. చాలగా వెలుగొందునిర్మల – నీలతోయదమధ్య మందున–
నోలలాడుచునున్న పరమను బాలగూడి సుఖించు వానికి ॥మంగళం॥
8. రాజయోగముచేత మోక్ష శ్రీజయోన్నతి । బొందిసతతము –
నీజగత్రయమంతనిండుచు నింపుగా వెలుగొందునాత్మకు ॥మంగళం॥
9. నాల్గుహద్దులు గల్గి యెప్పుడు నాడెమై –రతనములు జెక్కిన –జిల్గు
బంగరుమేడలోపల వెల్గుమాదేశికస్వామికి ॥మంగళం॥
10. పదియు నాలుగులోకజాలము ప్రాభవంబున గలుగజేయుచు
విదితముగ ద్విదళాబ్జమందున వేగుచుక్కైయున్నవానికి ॥మంగళం॥
11. ఆదిమధ్యాంతములనంతట – నచలరూపముతోడ నిండియు।
వేదవేదాంతముల సాక్షిగ – వెలుగుచుండెడి నిర్గుణున కిదె ॥మంగళం॥
12. అవనిలో శ్రీరెడ్డిసుబ్రహ్మణ్య హృత్పద్మమున వెలయుచు–
వివిధమగులీలలమెలంగెడు – విశ్వనాథాఖ్యావధూతకు ॥మంగళం॥

## (30) రామచంద్రులకు – మంగళహారతి– ముఖారిరాగం

రామచంద్రులకు – జయమంగళం–సీతారాఘవేంద్రులకు – శుభమంగళం ॥

1. గంగాధరుని సర్వ –మంగళదేవి స్వాంత –రంగములోపల వెలంగుచునున్న శ్రీ॥రామ॥
2. శంకరుని హృదయ పంకజమందు నేకళంకములేక యున్న శ్రీ॥రామ ॥
3. మిత్రవంశం బతిపవిత్రం బటంచును – పుత్రుడై కౌసల్యాకు –బుట్టినట్టి సీతా ॥రామ॥
4. తాటకితనతో యెంతో– ధాటీగబల్కనొక్క మాటలోపలదాని –తీటడంచినట్టి ॥రామ॥
5. గాధీతనూభవుని –క్రతువేలుకొరకు బుధ–బాధాకుడైనట్టి సు–బాహునిసంహరించిన॥రామ॥
6. పాతకినేనని ప్రఖ్యాతిగవేడినట్టి –రాతినాతిగజేసి –రక్షించినట్టి సీతా ॥రామ॥
7. కుండలీభూషణుకో – దండముద్రుంచి –దేవబృందమున నుతియింప–
ధరణీజ పరిణయమొంది ॥రామ॥
8. నరపతులను మున్న –నురుముగ జేసినట్టి –పరశురాముని బలం –బాక్రమించినట్టి ॥రామ॥
9. జనకవాక్యమ్మునదా– వనమునకరిగి యందు– ఘనులైన వాల్మీకాది – మునులతొగూడి
యుండిన ॥రామచంద్రులకు జయమంగళం॥
10. శూర్పణఖను ముక్కుచెవులు సౌమిత్రితోను – జెప్పిగోయించినట్టి –జగదేకవీరుడైన ॥రామ॥
11. పరమాసాధుజనుల – భక్షణజేయుచున్న –ఖరదూషణాదులను –ఖండించివేసినట్టి ॥రామ॥
12. మాయాలమారీచుతో –బాయక నరిగియొక్క –సాయకము చేదాని– సమయింప జేసినట్టి
॥రామ॥

13. సందేహముడిగి- లోకమందరిని భక్షించు క-బంధూవి సంహరించి- పరమందజేసినట్టి ॥రామ॥
14. శబరీయిచ్చినపండ్లు- చవిజూచి మరియు దానికి -అభయప్రదానమిచ్చి - ఆత్మైక్య మొందించిన ॥రామ॥
15. పక్షీంద్రువలన తనదు -పడతిజాడలు నెరిగిసద్యో-మోక్షప్రదాతయైన మునిరాజ సన్నుతుండగు ॥రామ॥
16. అర్కనందనునితో -సఖ్యముజేసి వావి -నొక్కబాణంబుచేత -సృక్కాడగించినట్టి ॥రామ॥
17. వాతూలపుత్రకునితొ- సీతాజాడలునెరిగి -సేతువుగట్టిదనుజ- శేఖరుపురికినేగిన ॥రామ॥
18. రావణకుంభ కర్ణేం-ద్రాదిప్రముఖులను -భూమిపాలుగజేసి -భూమీజచేకొన్నట్టి ॥రామ॥
19. ఈషణత్రయమును -యిలనడంచినయావి-భీషణునకు రాజ్యాభిషేకమొనరించిన ॥రామ॥
20. కుతవీపుత్రికతో తాకాబేరపుష్పకమెక్కి అతులీతభాగ్యావృత -యయోధ్యా పురము జేరిన ॥రామ॥
21. శిష్టజనులైనయా-వశిష్టాది ఋషులచే -పట్టాభిషిక్తుడై భూ-భారమువహించిన ॥రామ॥
22. అంతట హనుమంతుని -ఆంతర్యభక్తిగాంచి- భ్రాంతివిరహితస- ద్బ్రహ్మా పాస్తియు జెప్పిన ॥రామ॥
23. ఆరుపువ్వులతోను -అనిశముదిరిగి సహస్రారచక్రములోను -సద్గురుమూర్తియైన ॥రామ॥
24. దేహాంత:పాతిగసు-తేజో పుంజములతో-సోహంభావముజెంది - సూక్ష్మదృక్కైనిల్చిన॥రామ॥
25. దృక్కూలపైనిపూర్ణ -దృక్కుతానేతానై - యెక్కడజూచినతా -నచలమైనిండియుండి ॥రామ॥
26. సద్యోగదృక్కులచేని -స్సతతముజూచుచున్న -ఆదిమునీంద్రులకు అవ్యయపథమిచ్చి॥రామ॥
27. దేహికిముక్తిగల్గు -తెరవును -జూపుటకై -మాహేంద్రవాడనెంతొ -మహిమాతొ వెలసినట్టి ॥రామ॥
28. అమలాంతర్యభక్తుల-ననిశముబ్రోచుటకై - పామర్తిపురములోన -పట్టాభిరాములైన॥రామ॥
29. భద్రాచలమున - సద్భక్తులనేలుటకై -భద్రగుణాన్వితుండై -బాగుగ వెలసినట్టి ॥రామ॥
30. పూతమౌశ్రీరెడ్డివి-ధాతన్నాఖ్యుచనకుబ్ర-సూతమౌసు- ధాతాంతర్జ్యోతియై ॥రామ॥
31. భాసురంబుగరెడ్డి- బ్రహ్మానాత్మజునకు -దేశికేంద్రుడగుచు -నుపదేశమిచ్చి బ్రోచిన॥రామ॥

## (31) మంగళం మంగళం - మంగళహారతి (*****)

1. మంగళం మంగళం సహజానందామంగళమ్ మంగళమ్ -శ్రీకాంతుడైనట్టి
   శ్రీహరితత్త్వము -శ్రీమద్దేశికు పాదాశ్రయుడనగుచు - అర్చించి మంగళ
   హారతికృతితో - నీకర్పింతు గైకొనుము అచలవాసుదేవ ॥మంగళం॥
2. శ్రీహరితత్త్వము చిన్మయాక్షంతర -యెరుకరూపంబని యేర్పరించి - మరి
   దానిచేతనే -పరమపదమును జూపి- స్థిరముగాదని మెరుకతీసివేసిన దేవా ॥మంగళం॥

3. నాదములోపల నాటి యున్నదిజ్యోతి – జ్యోతి కావలశుద్ధచేతముండు –
చేతోలయంబైతె శ్రీహరిపథమని –బోధాపరచిన పుణ్యపురుషోత్తమాహ్వాయ ॥మంగళం॥
4. ముక్కుకన్నుచెవులు ముకుళించి భ్రూమధ్య –దేశమందున దృష్టి ద్రిప్పిచూడ షణ్ముఖి
యనుచును చాటిచెప్పిరి బుధు–లనుచు బోధించి మాకభయమిచ్చినతండ్రి ॥మంగళం॥
5. అక్షులచే విశ్వమీక్షించు రీతిని –దర్పణంబును జూడ తన్నుగాంచు– ఆత్మతత్వ
మార్గమారీతి గనవలె– ఆర్యదర్పణమందునన్న మహాదేవ
॥మంగళం॥
6. నేననేభ్రమలోన –లేనిదె ప్రభవించి –మేనుజగమై తామెలగుచునుందే – గానదానిని –
వంధ్యాసూనునిగా గన్న – వెనుకముందు జన్మ గనక వినకయుండు
॥మంగళం॥
7. ఫాలభాగాబ్ధిలో నోలలాడుచునున్న –బాలను గన్న సద్భక్తులకు – నీలజ్యోతులసందు
నిర్గుణమునుజూపి – చాలామేలొనరించీ కీలుదెల్పిన తండ్రి ॥మంగళం॥
8. ఖండఖండముగాక – కారణమునుగాక –మండలత్రయమనెడి మాటలేక
వుండులేదనుమాట ఊహింపరహితమై –దండిగసంపూర్ణ తత్వమైనస్వామి ॥మంగళం॥
9. గుర్తే సృష్టియుజేసి –గుర్తెస్థితియునుజేసి – గుర్తేలయమునుజేసి –
గుర్తెగాగ –గుర్తులేనిగుర్తు– గురుగుహ్యమిదియని – ఆర్తులసుఖదు:ఖ మణిచి బ్రోచిన తండ్రి
॥మంగళం॥
10. అయమాత్మయను శ్రుతి కర్ధమీక్షింపగ –బయలుబయలున గలసి
బరగురీతి –యెరుకలొయెరుకను –యరసివర్జింపగ –తరుగుపెరుగులేని నచల బ్రహ్మంబన్న
॥మంగళం॥
11. విజనస్థలమునందు –విడువకకూర్చుండి –అజప గాయత్రి సప్తాబ్జములన్
గజముఖాది దేవగణమున కర్పించి –భజియించు నాత్మపరమైవెల్గెడుదేవ ॥మంగళం॥
12. కొద్దియుతానాయె –గొప్పయుతానాయె – కొద్ది గొప్పలు యెరుక గుణములాయె – కొద్దిగొప్పలు
యెరుకగుణమని తెలిసేటి – పద్ధతిగైకొన్న పైజన్మమికసున్న ॥మంగళం॥
13. క్రిందుమీదాయె – మీదుక్రిందాయె – క్రిందుమీదులసందుక్రియ లేనిదాయె క్రిందుమీదుల
సందుక్రియలేమితాగంటె – పొందశక్యముగాని పూర్ణబ్రహ్మంబాయె ॥మంగళం॥
14. చూపులేదాయె –రూపులేదాయె – చూపురూపులు నేత్రసూక్ష్మమాయె– చూపుచూపులు
నేత్రసూక్ష్మముగా గంటె– నేవైపుగనుగొన్న నావైపు మేలాయె ॥మంగళం॥
15. పంచదశాక్షరి భావమురీతిగా। నంచితముగ షోడశాక్షరాయ –అంచితంబుగ
షోడశాక్షరి దెలిసితె । నెంచద్వాదశమంత్ర మేర్పడె పూర్ణమై ॥మంగళం॥
16. అంగము మర్కటశృంగము విధమాయె –లింగమారీతిని లేనిదాయె ।
అంగలింగంబులు ఆరీతి లేకుంటె భంగమెన్నడుగాని పదవి తానాయె ॥మంగళం॥

17. తనువభావదృష్టి, తనకేలభ్యంబైతె – తనువునజాండముల్ తరలిపోవు –
తనువు నజాండముల్ తరలిపోవగానే –యున్నదె పరిపూర్ణమన్న మహాప్రభో ॥మంగళం॥
18. అప్రాకృతంబైన ఆత్మవస్తువచేత । ప్రప్రథమున సద్బ్రహ్మతత్వ సిద్ధి నొందించి
మాశ్రమలెల్లద్రుంచి, ఈధాత్రిలోబ్రోచిన దైవశిఖామణి ॥మంగళం॥
19. కనువిచ్చియైనను కనుమూసియైనను –సూక్ష్మదృక్కులరెంటి –సౌషుమ్నకున్
జేర్చి చిత్తమును వీక్షించిన – ఖేచరియనెడి ముద్రౌనని,ఎరుకపరచిన తండ్రి ॥మంగళం॥
20. ముక్కుమధ్యను లక్ష్యమూనినిల్పిన చూపు –మెల్లమెల్లన –నుదుట మెలగజేసి–
మరియువీక్షింపగ –మధ్యముద్రౌనని –దయతోను బోధించు – దైవశిఖామణి॥మంగళం॥
21. ధీరతతోడుత దేశికునాజ్ఞచే –నాసికాగ్రదృష్టి నాటించి వీక్షించిన
పాపముల్ శిధిలమైపోనని – ఉపదేశమచ్చి –మమ్ముద్ధరించిన దేవ ॥మంగళం॥
22. కలలో వచ్చినట్టి పలువిధరాజ్యముల్ – మేల్కొంచి చూడ,నేమియు లేనట్లే–ఎరుకచే
పరిపూర్ణ మెరిగిన పిమ్మట–ఎరుకవిశ్వము స్వప్నమైపోయెనా హాహా ॥మంగళం॥
23. ఆత్మతానాయె ననాత్మతానాయె – ఆత్మనాత్మలు రెండణగిపోయె ఆత్మానాత్మలు
రెండణగిపోవగానె –కేవలాత్ముడు తానై క్రియకవాచ్యంబాయె ॥మంగళం॥
24. క్షరమువర్జించి– యక్షరమునార్జించి – యక్షరముచే పరిపూర్ణమరసితానై –క్షరము
యక్షరముల సంగతి యోచింప–నయమాత్మ యనుశృతికర్థమై రాణించే ॥మంగళం॥
25. అహమణంచి బ్రహ్మోహమస్మియను శ్రుతి విహితముగానెంచి విడచి – విడక–
అహమహమనుపల్కు లణగించి పిమ్మట –బహువిశాలంబైన పదవి తానాయె ॥మంగళం॥
26. ప్రజ్ఞానమను శ్రుతిబట్టి మధింపగ – పెరుగుదరచిన వెన్నదొరకినట్లు – ఎరుకదొరకు
నయ్యెరుక బయలును గాంచిన ఎరుకనిర్మూలమౌ –నేమౌనాపైమాట ॥మంగళం॥
27. సామవేదంబులో –సారాంశమరయగ –యాత్మలక్ష్యార్థమై యలరుచుండె–
యలరుచున్న యాత్మ – కావలయోచింప– నిర్లక్ష్య లక్ష్యమై నిలచియున్నదేవ ॥మంగళం॥
28. ఉర్విలో వెండి యాథర్వణ శ్రుతిలోను –అయమాత్మబ్రహ్మ మంచజునియందు
ఉత్పన్నమైనది నూహించిజూడగ బయలే బ్రహ్మంబైయాపైమాట లేదన్న ॥మంగళం॥
29. ఏకమేవాద్వితీయంబ్రహ్మమనెడియా –యుపనిషదర్థము నూహింపగా – ఏకమై
పరమై నిరాకారమైయున్న –రాకపోకలులేని రామబ్రహ్మంబాయే ॥మంగళం॥
30. వాచామగోచర బ్రహ్మమిదియే యని – ప్రాచీన బుధులిట్లు బలుకుచుండ –నరసియతో
వాచాయనుశ్రుతి భళియని వచియించి –నదిదిట్ట పరచిన గురుదేవా ॥మంగళం॥
31. పంచభూతంబులు –పంచీకరణంబయ్యా– పంచపంచాద్భుత భవనమాయె – పంచ
పంచాద్భుత భవనాంతరాత్మను –ఎంచియెరిగిన యెరుకయచలనున్న దేవ ॥మంగళం॥





32. కంటినిమింటికి నంటించి దృక్కొక్క గంటసేపై ననుగాంచగానే - దృశ్యమంతయు లేక
దృక్కెనాగానట్టి బ్రహ్మమొక్కటియే - యేపలుకులు లేకుండుచోటు చూపిన దేవ ॥మంగళం॥

33. ఆత్మ మధ్యంబున యాకాశముగజేయ- ఆకాశమధ్యమున నాత్మజేయన్
అర్చించుటకు దైవమెచ్చుటగల్గునో -దానియనుభవమంతదయతో చెప్పినతండ్రి ॥మంగళం॥

34. మరియునభంబున మానసమున గవియ -మనమున కాస్పదమును లేకను -నిశ్చలమైశుద్ధ
నిర్గుణమై యుండు- ననుచు బోధించి సద్ఘనతకెక్కిన తండ్రి ॥మంగళం॥

35. ఏమియు లేని చోటెరుకను జూడగ -నెరుకయేగిపోయె నేమిలేక -ఎరుకయేగిపోతె
ఎవరున్నారటుమీద -నాస్తియాస్తికమున నమరియుండిన దేవా ॥మంగళం॥

36. శివుడు విష్ణువాయె - విష్ణువు శివుడాయె -శివుడు విష్ణువునొక్క చిత్కళాయె
శివుడు విష్ణువునొక్క చిత్కళరూపైతె -భవబంధములు లేని పరముతానాయె ॥మంగళం॥

37. కన్నుమిన్నాయె మిన్నుకన్నాయె- కన్నుమిన్ను నభిన్న కళరూపాయె -కన్నుమిన్ను
నభిన్న కళరూపమని గంటే -నెన్నరాని కేవలాత్మ తానాయె ॥మంగళం॥

38. యోగములేదాయె భోగములేదాయె -యోగభోగములు వియోగమాయె।
యోగభోగములు వియోగమైపోవగ -రాగవిరహిత నిర్లక్ష్య పథంబాయె ॥మంగళం॥

39. ప్రకృతిరజ్జు సర్పభ్రాంతి రూపకమాయె -వికృతిజూడగ దాని విధమైపోయె। ప్రకృతి వికృతులు రెండు
భ్రాంతిరూపకమనే- నిరుకుతాగనుగొన్ననిక జన్మలేదన్న ॥మంగళం॥

40. ఎరుక తానాయె మరపుతానాయె - ఎరుకమరపులు యేకస్ఫురణాయెను -ఎరుక
మరుపులు ఏక స్ఫురణజూచితె- పెరుగు తరుగు లేని బ్రహ్మ పథంబాయె ॥మంగళం॥

41. నీవు యెరుకైతివి- నేను యెరుకైతిని -నానీయెరుకలు రెండు నేనైతిని -నానీ
యెరుకులు రెండునేనైన పిదపను జ్ఞానాజ్ఞానాతీత ఖండరహితమాయె ॥మంగళం॥

42. మానసమాత్మాయె- నాత్మమానసమాయె -మానసాత్మలు భూరిమహత్తాయె।
మానసాత్మలు భూరిమహత్తుగాగన్న -నేనునీవులేని నిజముతానాయె ॥మంగళం॥

43. పుట్టుటలేదాయె గిట్టుటలేదాయె -పుట్టుగిట్టులు ప్రకృతిమూలమాయె।
పుట్టుగిట్టులు ప్రకృతిమూలముగాగన్న - నట్టిట్టి దనరాని గుట్టుతానాయె ॥మంగళం॥

44. ఇహముతానాయె పరమతానాయె -ఇహపరంబులు బ్రహ్మైవాహంబాయె
ఇహపరంబులు బ్రహ్మైవాహంబుగాగన్న - బహువిశాలంబైన పదవితానాయె॥మంగళం॥

45. బంధములేదాయె -ముక్తియులేదాయె -బంధముక్తులు రెండభావమాయె। బంధ
ముక్తులు రెండభావముగాగన్న -ఎందెందుజూచిననందందె బ్రహ్మంబాయె ॥మంగళం॥

46. నిద్రలేదాయె -నిర్నిద్రలేదాయె- నిద్రనిర్నిద్ర సునీలమాయె -నిద్రనిర్నిద్ర
సునీలమంచెరిగితే - భద్రాచలంబైతాపరశివ మాయె ॥మంగళం॥

47. బాగుతానాయె- నోగుతానాయె -బాగునోగులు రిక్త భ్రమరూపమాయె-
బాగునోగులు రిక్తభ్రమరూపుగాగన్న -రాగవర్జిత పూర్ణతత్వ రూపంబాయె ॥మంగళం॥
48. సగుణముతానాయె - నగుణము తానాయె- సగుణమగుణము -వంధ్యాసూనుడాయె
సగుణమగుణము వంధ్యా సూనుడైపోవగ-మిగులుతగులు లేని మేలుతానాయె ॥మంగళం॥
49. దేహముతానాయె -దేహితానాయె - దేహిదేహములాపోతేజమాయె -దేహి
దేహములా పోతేజమంచనిగన్న -మహాకాశాతీతమనెడి పథంబాయె ॥మంగళం॥
50. క్షరుడాత్ముడాయె- నక్షరుడాత్ముడాయె - క్షరున కక్షరుడు సుసారమాయె - క్షరుని
కక్షరుడుసు -సారమంచెరిగితె -మోక్ష బంధములకు మూలము లేదాయె ॥మంగళం॥
51. రాకలేదాయె- పోకలేదాయె- రాకపోకలు నొక్క లక్ష్యమాయె-రాకపోకలు
నొక్క లక్ష్మమేననిగన్న -నాకాశబ్జమురీతి -నసలులేదాయె ॥మంగళం॥
52. ఎరుకస్వప్నమురీతి - నేమీలేదనిగంటె- మరపుయారీతిని మాయమాయె
ఎరుకమరపులు రెండుయెరిగిన పిమ్మట-పరమాత్మరూపము -బట్టబయలాయె ॥మంగళం॥
53. మొదటముద్రలైదు- ముదముతొబోధించి -ద్విదళాబ్జ మందొక్కదీప్తిజూపి।
విదితంబుగ దానివేదవేద్యంబంద్రు -యదిదాటిచూడ శుద్ధాచలబ్రహ్మంబన్న ॥మంగళం॥
54. పదునైదు కళలు తాబాగుగశోధించి- పదియారవకళతా బ్రహ్మమగును।
పదిమారవకళ తా న భావముజెందగ- కదలికలేని యఖండ బ్రహ్మంబాయె ॥మంగళం॥
55. ఏడేడులోకములీ మేనులోపలజూడజూడ -నెరుకజాడదొరుకు-జాడజూచియు
దానిగూడక వీడితె - ఏడేడజూచిన యచల బ్రహ్మంబన్న ॥మంగళం॥
56. సుప్తిలొమేల్క ప్రసూతమైనరీతి - ప్రస్తుతమీ సద్బ్రహ్మములోన్ -ఆస్తిక్య
బుద్ధిచే నభిమతి జేసి యుపాస్తి జేయుటకై నుద్భవమైన గురుదేవా ॥మంగళం॥
57. ఉన్మనిపథము- మనోన్మనియేగాంచి -కర్మద్వయంబును కడకుజిమ్మి- ధర్మాధర్మముల
సందడియెల్లబోకార్చి- చిన్మయాతీతసచ్ఛివమైన గురుదేవా ॥మంగళం॥
58. ఇరుమూడు సమాధులింపుతొ శోధింప -నెరుకేశేషించునుఏమిలేక -ఎరుకమిగిలిన
పద్ధతరసిశోధింపగ -నెరుకే నిర్మూలమౌనే మౌనాపైమాట ॥మంగళం॥
59. అడ్డులేదాయె, వొడ్డులేదాయె - అడ్డువొడ్డులు రెండు ఆత్ముడాయె -అడ్డువొడ్డులు
రెండు ఆత్మగ దెలిసితె-రెడ్డిసుబ్రహ్మణ్య లీనపథంబాయె ॥మంగళం॥
60. మొదటముద్ర లైదు ముదముతో బోధించి ద్విదళాబ్జమందొక్క దీప్తిజూపి।
విదితంబుగదాని వేదవేద్య మంద్రు యదిదాటిజూడ శుద్ధాచల బ్రహ్మంబన్న ॥మంగళం॥
61. కంటిని మింటికి అంటించి దృక్కొక్కగంటస్నేపైనను గాంచగానే। తొంటి
ప్రపంచవృత్తులు। శూన్యమైయేక పూర్ణమైయున్న అచలమైనదేవ ॥మంగళం॥

62. మాయాకు లోనాయె, మాయాకుమీదాయె। మాయిరువై అయిదు మర్మాలాయే।
మాయా యిరువైఅయిదు మర్మము దెలిసితే మాయాలోనగుట్టు మరినిల్వదాయె॥మంగళం॥

63. అంగలింగమాయె, లింగఅంగమాయె। అంగలింగమునందు అనుభవమాయె।
అంగలింగము నందు అనుభవమెరిగితే -లింగములేనిదాయె నిరంజనమాయె ॥మంగళం॥

64. నాదు బిందాయె, బిందునాదాయె, బిందు బీజమునందు భేదములాయె
బిందు బీజమునందు భేదము దెలిపితే। సందేహములేదాయె సంబంధమాయె ॥మంగళం॥

65. ఎంతో వింతలాయె, చింతాలులేదాయె ।అంతరంగమునందు అనుభవమాయె।
అంతరంగమునందు అనుభావమెరిగితే। చింతాలు లేదాయె సంతోషమాయె ॥మంగళం॥

66. చూపురూపాయె, రూపుచూపాయె, చూపురూపులసందు పాపతానాయె
చూపురూపుల సందుపాపతానైతేను। పాపములేదాయె పరమపదమాయె ॥మంగళం॥

67. అండపిండమాయె। పిండఅండమాయె। అండపిండమునందు అనుభవమాయె।
అండపిండమునందు అనుభవమెరిగితే। పిండములేదాయె । బ్రహ్మాండమాయె ॥మంగళం॥

68. సత్తు చిత్తాయె చిత్తుసత్తాయె। సత్తుచిత్తు నందు సారములాయె।
సత్తుచిత్తుల సందు సారముదెలిసితే, వత్తిలేని జ్యోతి వెలుగుతానాయె ॥మంగళం॥

69. గురువు శిష్యుడాయె । శిష్యుడుగురువాయె। గురువు శిష్యులసందు గుర్తొక్కటాయె।
గురువుశిష్యులనందు గురుతుగదెలిసితే ఎరుకే నిజమాయె ఏమియులేదాయె ॥మంగళం॥

70. ఆకాశమధ్య చిదాత్మగజేసియు। ఆకాశ ఆత్మమధ్యంబున యాకాశముగజేయ।
ఆకాశమధ్యమున నాత్మజేయనీ। అర్చించుటకు దైవమెచ్చుట గల్గునో
దాని యనుభవమంత దయతో తెల్పిన తండ్రి ॥మంగళం॥

71. అడ్డుఒడ్డులేక। ఆద్యంతములులేక ।మడ్డితనువులనే మాటలేక।
చెడ్డదొడ్డలనేటి చర్చలేమియు లేక శ్రీరెడ్డిసుబ్రహ్మణ్యలీన పథంబాయె ॥మంగళం॥

72. శ్రీకరకరుడౌ శ్రీదేశకుని పాదపంకజ యుగళము భక్తితోనే। నర్చించి
మంగళహారతి కృతితో నీకర్పింతు గైకొను। మచలవాసుదేవ॥
మంగళం॥మంగళం॥ సహజానందమంగళం॥మంగళం॥ సద్గురురాయ ॥మంగళం॥

**(32) సోహంసోహం బనుచును- ప్రజాసంబోధనకీర్తనలు-ఆసావేరిరాగము- అటతాళము (*****)**

1. సోహంసోహం బనుచును నడచెడు - చోద్యము గనరో జనులారా - దేహము
పైని మోహము ద్రుంచియు- తేజమొందరో జనులారా ॥సోహం॥

2. ఆరుచక్రముల లోపల దిరిగెడు - నజపమరయుడీజనులారా- అందరి
యందును సంచరించు గురుహంసనెంచుడీ జనులారా ॥సోహం॥

3. సప్తమూర్తులకు సంచరించుటకు -సాక్షిరూపమోజనులారా -స్వప్న
జాగ్రతల సుప్తిలోపలను సంచరించునో జనులారా ॥సోహం॥

4. మూడుమూర్తులకు – మూడుశక్తులకు –మూలమంత్ర మోజనులారా–
నాడీత్రయమున – నడచుచుండు– దానాటి చూడరో జనులారా ॥సోహం॥
5. అండపిండ బ్రహ్మాండంబులకిది – యాధారంభో జనులారా – మండల
త్రయీమధ్యను వెలిగెడు – మర్మమెరుగరో జనులారా ॥సోహం॥
6. రెడ్డి వెంకటసుబ్బరాయగురు – లెస్సమంత్రమో జనులారా – ఒడ్డు
లేక తానొప్పుచున్నది యోంకారంబగు నరులారా ॥సోహం॥

## (33) బ్రహ్మయాత్రకు – అసావేరిరాగము – అటతాళము (*****)

(ప్రమాదకరమైన జబ్బు స్థితిలో చెప్పిన కీర్తన)

పల్లవి॥ బ్రహ్మయాత్రకు నేడు పయనముగనుకయో ప్రజలారా –దయయుంచుడీ।

1. కర్మయుగమ్మభ్రాంతిరహిత జ్ఞానులతో గలసిమెలసి –నిర్మలాక్షాంత:
పురములో నతినిర్వికారపు త్రోవబట్టి ॥బ్రహ్మయాత్ర॥
2. ప్రణవనాదములెల్ల –పరికించియందులో ప్రభవలెల్లవీక్షింపుచు – అణు
మహత్తులతోడవెల్గెడు – ఆత్మకళలను ప్రాపుగొనుచును –
మనములయమును జెందియుండెడి మార్గమును విడువకను నడచి ॥బ్రహ్మయాత్ర॥
3. లోకజాలములెల్ల లోనే వీక్షించి నాలోనె మోదము జెందుచు– ఆకృతులన్నింటికిని – నాయాత్మ
శేషించినదనిగని రాకపోకలు శూన్యమైన రాజవీధినిబట్టిశుద్ధ ॥బ్రహ్మయాత్ర॥
4. ఈషణత్రయములు – నెనసిన చిత్తమిలలోనె దిగనాడుచు – వాసనత్రయమనెడు ప్రకృతి వాసనచే
మోసపోవక – దేశికేంద్రుడొసంగి నట్టి– దివ్యపథమునుబట్టి శుద్ధ ॥బ్రహ్మయాత్ర॥
5. సదసత్తులకు పైని–సారమై మిగిలిన –స్వానుభూతిని జెందుచు –పదములు
మూడింటికినిపై –బయలురీతిని బరగుచుండెడి –మదమణంచిన యోగులకు
సమ్ముదమునై భాసిల్లుచుండెడి ॥బ్రహ్మయాత్ర॥
6. ఆరుపువ్వులయందు –అజపమంత్రము –హంసోహంభావము జెందుచు
తీరముల మూడింటపైని –తేజరిల్లెడు పరమహంసను – జేరిగురుగుహ
యందు జేర్చి – చిత్స్వరూపాబ్ధిని తరించి – యా ॥బ్రహ్మయాత్ర॥
7. పరమపావన మౌలోబయలందు చిత్తము పట్టుచెదరక నిల్చుచున్
గురుడొసంగిన పరమమంత్రము – గోప్యముగలోనుంచి యెన్నడు
–మరువకను దలచేటివారలు– మగిడిజన్మలు చూడనట్టి ॥బ్రహ్మయాత్ర॥
8. బాగుగారెడ్డి సుబ్రహ్మణ్య వరదుడౌ –పాపయార్యులచేరిన –రాగ
విరహితులయిన మునులకు – లక్ష్యమునకును దోచుచుండెడి –ఆగమాంత
వాక్యములతో ననుదినము నుతియింపబడ్డ ॥బ్రహ్మయాత్ర॥





## (34) అంబుజోదరు - అసావేరిరాగము - అటతాళము

అంబుజోదరు దివ్య పాదారవిందమే- ఆధారమని నమ్మవే మానసా ॥అంబు॥

1. స్తంభమందున వెడలి - సురరిపు డింభకుని - రక్షణమొనర్చిన -
కుంభినీధవుడైన నరహరిగూర్చి సతతంబాత్మ నిలుపుచు ॥అంబు॥

2. చటులమౌ దేహ జంఝాటము నమ్మక- సరసీజాక్షుని నమ్మవే-కటకటా
నను(బోవుమనుచును -కపివరుడు మొరలిడగవినితా -చిటికలోపల
(బోచినట్టి -శ్రీహరిని నెడబాయకెప్పుడు ॥అంబు॥

3. దేహాభిమానము దెగ(దుంచివైచుచు నీదు స్వాహంకారము విడువవే-
సోహమే (బహ్మాస్మియనుచా - శృతికినర్థము తెలియలేకను - మోహ
వారధిలో మునుంగుచు -మోసపోవక (ప్రోడతనమున ॥అంబు॥

4. పూతమౌరెడ్డివిధాతన్నతనయు - సుధాతను రక్షించియు-
పాతకిని నేననుచు (బఖ్యాతిగా వేడగనె రాతిని -నాతిజేసినట్టి
సీతానాథునిన్ మరువంగ నేటికి ॥అంబు॥

## (35) అభిమానము వదలవే - సారంగరాగము - అటతాళము

అభిమానము వదలవే మానసా నీవభిమానము వదలవే ॥మానసా॥అభిమానము॥

1. అభిమానమెడలి నీవాత్మ పథమునుజేరి - యిభరాజవరద - నాకభయ మిమ్మని వేడి ॥అభిమానము॥
2. లోకవాసన జెందిలోమర్మమెరుగక -రాకపోకలుగల్గి -చీకుజెందగనేల ॥అభిమానము॥
3. తల్లిదం(డులుకూర్మి తనయదారాదులు-తర్లిపోయెడువేళ తనకెవరు లేరని॥అభిమానము॥
4. తనువునాదనుచు-సంతసమందనేటికి వనబుద్బుదాకారవైభవమున కింత ॥అభిమానము॥
5. కాయములో (ప్రాణికదలిపోవగనె-హేయమనుచుదీని-నీడ్చివేయుదురకటా॥అభిమానము॥
6. కట్టియలకు దోడుగాజేసి యగ్నిలో-బెట్టి భస్మముజేసి -(ప్రేతయంచు బలికెద॥రభిమానము॥
7. కాయముండగనె కనులనిండ నాత్మ ఛాయనుజూడక సత్యమెటులగాంతు॥వభిమానము॥
8. అదరక- చెదరక-బెదరక-వదరక-కుదురనద్వయమైన గురుతబయలుగదెలసి॥అభిమాన॥
9. భాసురంబుగ రెడ్డి (బహ్మన్నసుతయోగ- వాసనచే దేహ(భాంతులెల్లనువీడి ॥అభిమానము॥

## (36) జన్మమెత్తగనేల - శహనరాగము - ఆదితాళము (*****)

జన్మమెత్తగనేల సన్మార్గయుక్తితోడ -చిన్మయరూపమై తానున్మనియోగం బెరుంగని ॥జన్మమె॥

1. సారవిరహిత సంసారాంబుధిబడి- యూరకేమునుంగుచు సద్గురూత్తమునెరుంగని॥జన్మమె॥
2. ఖండమువీక్షించుచు అఖండస్వరూపమంచు దండిగనమ్మి యనుదండననొందెదు ॥జన్మమె॥





3. తల్లిదండ్రులు దారలెల్ల బాంధవులంచు-నల్లిబల్లిగగూడి -శ్రీవల్లభునెరుంగని ॥జన్మమె॥
4. అక్షిపద్మమునందు సాక్షిగవెల్గుచున్న -రక్షకునెరగ కథను దీక్షలొందెడి
మాయజన్మమెత్తగనేల ॥జన్మమె॥
5. పంచాకాశంబులకు మించిన యాత్మపథము నెంచక కర్మద్వయ -సంచితార్థంబైన ॥జన్మమె॥
6. డాసిసుబ్రహ్మణ్యదాసుని -నేలినట్టి దేశికేంద్రుని మంత్రోపాసన తెలియని వ్యర్థ॥జన్మమె॥

## (37) చోరుడూదొరకేనురా - సారంగరాగము - అటతాళము (*****)

చోరుడూదొరకేనురా ఇన్నాళ్ళ కాత్మాకారుడు దొరకేనురా ॥చోరుడూ దొరకేను తన్ను - జేరనీక పరోక్షమందాధారుడున్నాడతని - చేరుమనితాగాననెడు దృక్చోరుడు దొరకేనురా॥

1. వీడెతానను వాడురా మరివీని కంటెను -వేరులేదని యరయరా వీడె
సృష్టిస్థితిలయములకు -విధిరమేశోమేశుడై - తన జాడనేరికి
తెలియనీయక - మూధుతెరగుననుండు అచ్చపుచోరుడూ దొరకేనురా ॥
2. సతతమచలుని గాంచరా -గాంచుచును నీవత్యంత భక్తిని నిలుపరా-
సతతమచలుండనుచు మదిలో -కుతుకమును బుట్టించుచును - దుష్కృతము
సుకృతము నంట కాగమ తతుల స్మృతులందెపుడు చెప్పిన ॥చోరుడూ దొరికేనూ॥
3. అక్షరుడు తానేసుమా -మరివీనికంటెను దీక్షలేదని నమ్ముమా అక్షరుడు
తానగుచు యందరి -అక్షిపద్మములందుమెలగుచు -సాక్షిగా పరమందు
దగఫాలాక్షుడున్నాడనుచు చెప్పిన ॥చోరుడూ దొరకేనురా॥
4. బట్టబయలుగ దొరకెరా - యికమీదవదలిన -పట్టుపడడని చూడరా-
బట్టబయలుగ దొరకెనీతని - గుట్టుసర్వము దెలిసిపోయెను- మిట్టిపడి
పోనీక మనసున గట్టివైచిన తొట్రుపరచడి ॥చోరుడూ దొరికేనురా॥
5. మోసపోవకుమెప్పుడును -ప్రకృతిద్వయమునం దాసచేయకుమెన్నడు-
వాసిగా శ్రీరెడ్డిసుబ్బయ దాస హృదయనివాసియై। సువిలాసుడై
పరిపూర్ణుడై - తగ దేశికేంద్రుని చెంతడాగిన ॥చోరుడూ దొరకేనురా॥

## (38) హంసోహమని - కేదారగౌళరాగము - అటతాళము

హంసోహమనియనరాదా- మాయసంసారవృత్తులు సడిరోయరాదా -సంశయములు
వీడరాదా - అల్ల కంసారిపాదమేగతి యనరాదా ॥హంసోహ॥

1. పంచవింశతి గుర్తులెంచ -అల్లపంచవన్నెలుగల పక్షి యోచించి -సంచిత
కర్మముల్రుంచి -నీవంచిత భక్తిని - ననాత్మవర్జించి ॥హంసోహ॥
2. ఈషణత్రయమును రోసి -దుర్వాసనత్రయమును -వలనంటగోసి -దేశికేంద్ర
పూజచేసి - మనస- దోషాదోషములెల్ల తొలగించివేసి ॥హంసోహ॥

3. అండమధ్యమునందుజేరి - యాత్మ కుండలాగ్రస్థితి గురినొందగోరి-
చెండి గుణములనెల్లజేరి - యచలాఖండమందిన వారి ఘనత బెంపారి ॥హంసోహ॥
4. రెడ్డి సుబ్రహ్మణ్యుడనుచు - నీమడ్డిదేహము కెంత మర్యాదలనుచు దొడ్డ
పదవి నొందగనుచు - నీ - కడ్డమేటికి - నాత్మయట్టేతాగనుచు ॥హంసోహ॥

## (39) చూపున గనవలెను - నాదనామక్రియరాగము - అటతాళము

చూపున గనవలెను - బ్రహ్మము - చూపున గనవలెను॥

1. చూపున గనవలె బాపలలోదా బ్రాపుగనిండిన శ్రీపతిరూపము ॥చూపున॥
2. తలుపగ -లోవెలి దాపల వెలుపట -పలువిధములుగా వెలిగెటి బ్రహ్మము ॥చూపున॥
3. సగుణయుక్తమై- సగుణరహితమై నిగనిగవెలుగుచు -మిగిలిన బ్రహ్మము ॥చూపున॥
4. తళతళమెరసెడి కళరూపములో పలువిధముల కలిగిన బ్రహ్మము ॥చూపున॥
5. వాసిగరెడ్డి సుబ్రహ్మణ్యము సదుపాసనజేసెడి దేశికుమర్మము ॥చూపున॥

## (40) పరమపదము - వరాళిరాగము - చాపుతాళము

పరమపదముజూడగల్గెను -శ్రీగురుని కరుణ చలముగాని తలపుగల్గెను ॥

1. పరమపదము జూచినంతనె -చలముగాని తలపుగల్గె -తలపుగలుగగానె
యొక్క పలుకైనను నచటలేని ॥పరమపదము॥
2. వింతప్రకృతులేమి లేకి సుమంత కళయునయిన లేకానంత వస్తువగచును
వేదాంతములను బొందదగిన ॥పరమపదము॥
3. వాసిగానురెడ్డి వెంకటదాసహృదయ విమలపద్మ -వాసమగుచునిండి
యున్న - దేశికేంద్రుడాగి - ముఖ్య పరమపదము జూడగల్గెను ॥పరమపదము॥

## Vol.-II-ద్వితీయ సంపుటము

### (41) నిర్వికల్ప యోగనిష్ఠతను - అసావేరిరాగము - అటతాళము

నిర్వికల్ప యోగనిష్ఠను బొందుచు - నిరసింపవే ప్రకృతిని॥

1. స్వరమును తానైన నిర్మల-సారమును మదిలోన గాంచి - యధర్వగోన్నత
వాక్యపద్ధతి -నంతటను బ్రహ్మంబుతానై ॥నిర్వికల్ప॥

2. కమల సంభవాది సురలెల్ల- భ్రమరూపమని దెలియవే -మమతలుడిగిన
మర్మమదిగో - యమలమై పరిపూర్ణ మగుచును ॥నిర్వికల్ప॥

3. పదిరెండక్షరములు భావించి చూచిన- పదియారు పదియేనునౌ -
విదితము నారీతిగాంచిన వింతయే మొకింతలేక -నంతటను
పరిపూర్ణ బ్రహ్మానందమైనదిదిగో ॥నిర్వికల్ప॥

4. వదలకరెడ్డి సుబ్రహ్మణ్యదాసుని -సదయుడై రక్షించిన - బుధులచే
పొగడబడు -పరిపూర్ణ పాపయదేశికేంద్రుని -పదయుగంబులు-
పూజసేయుచు - బొందదగు నానందమిదుగో ॥నిర్వికల్ప॥

### (42) ఎంతచిత్రమెంత - వరాళిరాగము - ఏకతాళము

ఎంతచిత్రమెంత చిత్రమౌనుజూడు - మంతరాత్మయైన ముక్తికాంతమహిమలు ॥ఎంతచిత్ర॥

1. కోటికోటి సూర్యులొక్కచోట నిలచినట్లు వెలిగి నాటికొని త్రికూటమునను
నటన సల్పెను ॥ఎంత॥

2. శోణశుక్లకృష్ణ నీలశుభగపీతవర్ణములకు దానె సూక్ష్మమగుచు పరమ తత్త్వమాయెను ॥ఎంత॥

3. మహదాది పంచతన్మాత్రసంయుతంబునగుచు - నహహచారుషోడశాత్మ
కళాత్మకమైనది ॥ఎంత॥

4. నాటియిడాపింగళలను -నాడెమౌసుషుమ్నమునకు - నాటపాట
సల్పునవవధూటి సుగుణము ॥ఎంత॥

5. ఆరుపూలయందు దిరుగు - హంసతోడమూడునదుల తీరము
జరించు నబల చారుగుణములు ॥ఎంత॥

6. పంచముద్రాంతరమున -సంచితప్రభాసమగుచు -నంచితముగ
యొప్పుచున్న యతివచరితము ॥ఎంత॥

7. అయిదు భూతములనుగూడి - యైదునైదులగుచునొప్పి-రయము
తోడ స్థూలరూపమై తనర్చెను ॥ఎంత॥

8. పదియునేడు తత్వములను – బాగుమీరనెపుడుగలసి –విదితముగను
సూక్ష్మదేహవిభవమయ్యెను ॥ఎంత॥

9. మరియు రెండుదేహములకు మాయకారణంబు గనుక – యరయగా
నదియె కారణాంగమయ్యెను ॥ఎంత॥

10. ఇపుడు చెప్పినట్టి మూటినింపుతోడగూడి యెరుక –యపుడు
కారణాత్మయ దేహమనగజెల్లెను ॥ఎంత॥

11. అట్టి యెరుకద్రష్టయగుచు –నంతటాదా నిండివెల్లి – సృష్టిస్థితి
లయము లెపుడుజేయసాగెను ॥ఎంత॥

12. అట్టి యెరుక కంటెమాయ –అవనియందులేదటంచు –నిష్ఠ
తోడనున్న యోగనిపుణులందరు ॥ఎంత॥

13. ఎరుకకంటె నింద్రియంబులెచటలేక – సకలజగము –లెరుకయగుచుజూడ
నొప్పెనేమిలేకను ॥ఎంత॥

14. యెలమి యెరుకమూల మెవరి –కెరుకబడదు – నారికేళఫలమునందు
వెలయు శుద్ధజలము భంగిని ॥ఎంత॥

15. తనకుదానెవచ్చి హెచ్చి తనకుదానె పోవుచుండు– తనకుదా తెలిసినట్టి
తపసివరునకు ॥ఎంత॥

16. కన్నుచివర సూక్ష్మమయిన సన్నదిద్దిలోన నుండి – వన్నెలయిదు మీరి
వెలుగుచున్న దదియును ॥ఎంత॥

17. మేనేనేను నేనటంచు – జ్ఞానాజ్ఞానములను పూని తిరుగుచున్న సంపూర్ణ
కాంతిది ॥ఎంత॥

18. అచలపరమ పదముజూచి– యాత్మ భావమంతరోసి – ప్రచురముగను–
బట్టబయలు బరగుచున్నది ॥ఎంత॥

19. బట్టబయలెబ్రహ్మమనుచు భ్రాంతిపొంది చూచితాను –ద్రష్టయనెడు
పేరులేక దగ్ధమయినది ॥ఎంత॥

20. ఎరుకయేమిలేక – యచలమే ప్రధానమనుచు నిలచి –యరుగుపెరుగులేక
కేవలాత్మ యైనది ॥ఎంత॥

21. ఎరుకచేసినట్టిలోక –మెరుక చేసినట్టి మేలు – యెరుకచేసినట్టి విద్య
లెన్న శక్యమే ॥ఎంత॥

22. ఎరుక బట్టబయలులోను – యేకమై పోయినంత – ఏమిలేక బయలు
రూపమెపుడు నిలచెను ॥ఎంత॥





23. ఎంతసేపు చెప్పుచుందు – నెరుకరూపు ప్రాపుదాపు –యంతటదా
నిండిపండి –యదియె యున్నది ॥ఎంత॥

24. దీనిరూపుదలచ బోక –దీనిసాక్షి రూపమనక –జ్ఞానమజ్ఞానమణచి
ఘనత నొందుము ॥ఎంత॥

25. పదియునైదు నక్షరముల భాతి పదియునారు చూచి – పదియురెండక్షరముల
బ్రహ్మమైనది ॥ఎంత॥

26. అవనిలోన రెడ్డి బ్రహ్మయాత్మభవుని బ్రోచుచున్న –భవభయంబు
లణుచు పరమపదమమైనది ॥ఎంత॥

## (43) మురికిదేహమున – శుద్ధకాంభోజిరాగము – అటతాళము

మురికిదేహమునకెంతొ –మురిపెమొందుచును – శ్రీహరిని మరచెదవే మనసా।
గురుకటాక్షముచేత – గురుమంత్రమునుబొంది –పరమందరాదటవె మనసా॥

1. సారవిరహితమైన సంసారమునజిక్కి –సాక్షినెడబాయకే మనసా– కారు
గుణములచేత మారజనకుని మరచినీరు గలయగనేల మనసా ॥మురికి॥

2. అంతటను దానయిన యాయుక్తి దెలసియా – యచల మందగరాదె మనసా
కాంతలకుజిక్కి – మోక్షములేక గతిదక్కి – కాలుపురినుందువే మనసా ॥మురికి॥

3. షడ్వర్గయుక్తిచే షడ్భ్రమలలోన బడి – చచ్చిపుట్టగనేల మనసా – షడ్వారిజము
లందు –సారాంశమై యున్న –షడ్వింశకుని బొందు మనసా ॥మురికి॥

4. దృశ్యమై యుండునది –నశ్యమౌనను శ్రుతిని –దృఢబుద్ధి నెరుగవే మనసా–
దృశ్యమునకు మరియు –దృక్కునకు శేషించు దృష్టిదాగనరాదె మనసా ॥మురికి॥

5. భాసురంబుగ రెడ్డి బ్రహ్మన్న తనయు –సుబ్రహ్మణ్యగురునెంచు మనసా
బ్రహ్మమును గని పరబ్రహ్మంబునీవెయై బరగుచుండవె యిలను మనసా ॥మురికి॥

## (44) కనుగొనవలెరా బ్రహ్మము – శుద్ధకాంభోజిరాగము – జంపెతాళము

కనుగొనవలెరా బ్రహ్మము నీలో కనుగొనవలెరా – కనుగొనవేమిర – ఘన
నాళికమును – చిణచిణనణుగతి –చిణికిన బ్రహ్మము ॥కనుగొన॥

1. అరమరలేరా బ్రహ్మము జూచి– పరమందవేరా–పరమాత్మ కూటస్థ
దురితసంహారాయని – నిరతముధ్యానించి – యురుతరభక్తితో ॥కనుగొన॥

2. కాయముపైన – భ్రాంతులు రోసి – కనుగొనవేమి – పాయకెప్పుడును–
సుబ్బరాయునేలిన గురురాయు మర్మము, చాయదప్పక నీవు ॥కనుగొన॥





## (45) ఈషణత్రయము - శంకరాభరణరాగము - అటతాళము

ఈషణత్రయము నీవిల నణంచిన జాలు - నిక నుపాసన లేలమనసా-
దేశికుని కరుణచే - దృక్కుబ్రహ్మంబనుచు - దృఢముగా నమ్మవేమనసా ॥ఈషణ॥

1. కౌమాది షడ్వర్గ- కాలాగ్నిలోబడి - కాలిపోవగనేల మనసా। నీమంబు
దప్పక సునీలాంతరములోన -నిజముగను గొనవేమె మనసా ॥ఈషణ॥

2. తనువునాదనుచు సంతసమందనేటికిది -తరలిపోవుట నిజము మనసా
ఘనముగా గురుపాద కమలములు నమ్మినను - కైవల్యమబ్బునే మనసా ॥ఈషణ॥

3. పుట్టుగిట్టులు లేని పూర్ణమేదోదాని- గట్టిగా బట్టవే మనసా -గట్టిగా బట్టి
ఇది కడజన్మమని - హృదయకమలమందున నిల్పుమనసా ॥ఈషణ॥

4. పంచదశిరూఢిగా -బరికించి షోడశిని - దృంచి యచలమునొందు మనసా।
అంచితంబుగ ద్వాదశాక్షరిని నిల్పుకొని - యాశలనుదెగద్రుంచు మనసా ॥ఈషణ॥

5. భాసురంబుగ రెడ్డిబ్రహ్మన్న సుతుని - సుబ్రహ్మణ్య గురునెంచు మనసా।
దాసానుదాసగతి ధరణి ప్రకృతి ద్వయము - రోసి బ్రహ్మమునొందు మనసా ॥ఈషణ॥

## (46) పనికిమాలిన చిత్తమా - ముఖారిరాగము - ఆదితాళము

పనికిమాలిన చిత్తమా -ఈ పరమపదమును బొందవే- ఘనతనొందిన
దాననేనని -గర్వమునచెడనేలనే ॥పనికి॥

1. హెచ్చువంశమునాదని - నీవెందువెంచెదవూరకే - హెచ్చుతగ్గులనేర్పరించిన
జచ్చి పుట్టుచునుందువే ॥పనికి॥

2. ఎదుటివారల నింద జేయుట కేమిహేతువు దెల్పవే -కదలకను నీ
మానసమున - నఖండమును యోచించవే ॥పనికి॥

3. ఎక్కడో గలదాత్మ యని - నీవెందుకీ భ్రమ జెందెదే - చక్కగా
శ్రీగురునిచే -సారమచలము చేయవే ॥పనికి॥

4. అవనిలో శ్రీరెడ్డి సుబ్రహ్మణ్య గురువులచేరవే - భువినితాపత్రయము
నొందుచు పుట్టుగిట్టుటలెందుకే ॥పనికి॥

## (47) ఆత్మనుజూపుట - ఆనందభైరవిరాగము - అటతాళము

ఆత్మనుజూపుట కాధారుడు గురుడనుచు గాంచరయ్యా -ఆత్మనుజూచుట
కాత్మయె కారణమనుచు దెలియరయ్యా ॥ఆత్మను॥

1. అరిషడ్వర్గము నణచియంబు ప్రభనడచియుండరయ్యా -అరయుచు
నలమేరుగిరికేగియట నాయెరుక బట్టరయ్యా ॥ఆత్మను॥

2. పదమూడుగుణములు -పొరగవెలిజిమ్మి-పరమంది మనరయ్యా-
విదితముగా శ్రుతి వేదాంతంబుల -వివరముగనరయ్యా ॥ఆత్మను॥
3. పంచదశాక్షరివలె షోడశినెంచి బ్రతికి యుండరయ్యా -అంచితముగ
శుద్ధమచలమే ద్వాదశి నెంచుచుండరయ్యా ॥ఆత్మను॥
4. వాసిగరెడ్డి సుబ్రహ్మణ్య దాసుని -వచనము వినరయ్యా -భాసురముగ
శ్రీపాపయార్యులను భక్తినంచరయ్యా ॥ఆత్మను॥

## (48) ప్రజ్ఞానరూపమౌచిన్నది - ఆనందభైరవిరాగము - అటతాళము

ప్రజ్ఞానరూపమౌచిన్నది -పరమసుజ్ఞానుల యొద్దనున్నది
1. అజ్ఞానములేని యాత్మని గన్నది -విజ్ఞానరూపియౌవిమలుని గన్నది -
తజ్ఞులకెప్పుడుతత్త్వమై యున్నది - అజ్ఞానమడగింప నచలమై యున్నది ॥ప్రజ్ఞా॥
2. పాపపుణ్యభ్రాంతి లేనిది -పరమ-భక్తులకవలంబమైనది- రూప
నామ క్రియలు రూపించుచున్నది -తాపసులకు హృదయధామమై యున్నది ॥ప్రజ్ఞా॥
3. మంచిచెడ్డలు లేకయున్నది - గురు మర్మముగనుమనుచున్నది-పంచదశాక్షరిభావ
ముగన్నది -అంచితంబుగ షోడశాక్షరియైనది - ఎంచిద్వాదశిలోన పూర్ణమై
యున్నది -అంచయానపాపయార్యులనన్నది - ప్రజ్ఞనుచూచేటి చూపులో
నున్నది - నన్నుజూచినజన్మలేదని యన్నది -వాచాబ్రహ్మములబల్కవద్దను
చున్నది- నీచకృత్యములెల్ల నిరసించుచున్నది- స్వేచ్ఛానందోక్తిచే -వెలయుచు
నున్నది -వెలయుచు సుబ్రహ్మణ్యవేద్యమైయున్నది ॥ప్రజ్ఞా॥

## (49) బ్రహ్మైవాహంబని - అసావేరిరాగము - అటతాళము

బ్రహ్మైవాహంబని పలికి -దేహేంద్రియ - భ్రాంతులనెగజిమ్మవే॥
1. కర్మబంధము గురుని కృపయను -ఖడ్గమును చేబూని ద్రుంచుచు -నిర్మలాచల
బ్రహ్మ పథమున - నీవయై నిండుకొని నిత్యం ॥బ్రహ్మైవాహం॥
2. నీవు నేనను మాట నిరసించి -సతతము నిర్గుణమును బొందవే - నీవు
నేనను మాటకెప్పుడు - యెరుకనైనను నిలుపబోవక -తీవరంబయి
వెలయు నచ్చపు తెలివినైనను బొందకచల ॥బ్రహ్మైవాహం॥
3. నామరూపక్రియానటనలెరుగని దివ్యధామ తత్త్వము నొందవే-
నామరూప క్రియలు కల్గు ననాత్మనిక వర్జించి సతతము -నామరూప
క్రియలు లేని యనాది శుద్ధ బ్రహ్మమారసి ॥బ్రహ్మైవాహం॥
4. పంచదశాక్షరి భావించి -షోడశి -ద్రుంచి ద్వాదశి నొందవే -అంచి
తంబుగ రెడ్డి సుబ్రహ్మణ్యగురుకృపనొంది సతతము -బొంది
పరమపదంబు గాంచియు - పూర్ణమగు తత్పదముతానై ॥బ్రహ్మైవాహం॥

## (50) ఎన్నడు నేజూడలేనిది - కేదారగౌళరాగము - అటతాళము

ఎన్నడు నేజూడలేనిది ఏమిచిత్రమొ చెప్పవే -ఎన్నశక్యముగాని
కేవలాత్మ రూపము దెలియవే ॥ఎన్నడును॥
1. స్వామి కన్నులలో వెలింగెడి సారమేమొ దెల్పవే -నామరూపమేలేర్పరించిన
నాతిని దెలియవే ॥ఎన్నడును॥
2. చక్కగా గురుతునకు మూలం బెక్కడున్నది జెప్పవే -అక్కటామరి
యేమిలేదా - యనుభవమునను జూడవే ॥ఎన్నడును॥
3. మూలమూలేకుండు దానికి పుట్టువేదో జెప్పవే- కరిమెసంగిన
వెలగపండు కరణిగా వీక్షింపవే ॥ఎన్నడును॥
4. ఇట్లు హరియించిన పదంపడి యేమియున్నది జెప్పవే- అట్టులైనను
జాడ దొరకని అచలమున్నది జూడవే ॥ఎన్నడును॥
5. అట్టి యచలము పట్టునాకను బట్టుటెట్లొజెప్పవే - గట్టిగా
శ్రీవిశ్వనాథుని కరుణతో నిదిపొందవే ॥ఎన్నడును॥
6. విశ్వనాథుని పట్టువిధమును విశదముగ బోధింపవే -అవనిలో
శ్రీరెడ్డి సుబ్రహ్మణ్యమూర్తిని దెలియవే ॥ఎన్నడును॥

## (51) ఎరుకకంటే లోకమేదిరా - రేగుప్తిరాగము - అటతాళము

1. ఎరుకకంటె లోకమేదిరా- ఓజీవా- యచలము- మరుపు కంటెను-
నరకమేదిరా - యెరుకకంటెను లోకమీయిల - నేమిలేదని యంచు
దెలిసియు -పరమపదమిది కాని యెరుకను -పారజిమ్మగలేని మాయ ॥ఎరుక॥
2. ఘనముగాకను -నణువురీతిని - గనుల తుదను వెలుంగుచుండియు-
తనువులేనని నమ్మి పల్కుచు -దగ్ధమైచనుచుండునీ గతి ॥ఎరుక॥
3. పదియునైదు విధంబుగైకొని -పదియునారును గాంచి తుదకా - పదియు
రెండగుపట్టుదెలియక -పుట్టుగిట్టుచు పోవునట్టి ॥ఎరుక॥
4. ధరణిలోపల రెడ్డిసుబ్బయదాసవర్యుని బ్రోచుచుండెడి - గురువరోత్తము
కృపనెరింగిన గుట్టెరింగియు వట్టి దగునీ ॥ఎరుక॥

## (52) బ్రహ్మభావము తెలియనేరక - ఆనందభైరవిరాగము - అటతాళము

1. బ్రహ్మభావము తెలియనేరక బ్రాహ్మణులు -మేమనగ నేటికి - నిర్మలంబైనట్టి
కేవల నిత్యసుఖమును -బొందరాదె -మనసా- వెర్రి మనసా ॥బ్రహ్మ॥
2. అరయగా బ్రహ్మాస్మియని శ్రుతిబల్కుచుండగ - యెరుగనేరక -
వాసవత్రయ - దురిత పాశములంటనేటికి ॥బ్రహ్మభావము॥చిత్తమా- మూఢచిత్తమా॥

3. సాక్షిగా తత్వమసియంచును -సామవేదము పల్కుచుండగ - మోక్ష
మెచ్చటనుండునో యని దీక్షతో దిరిగేదవేటికి జీవమా-దుష్కృతభావమా ॥బ్రహ్మా॥

4. మరియు నయమాత్మాయటంచును - మహినధర్వణ శ్రుతివచింపగ-
గురుతెరుంగక -కువలయంబున -కూర్మితో నీవెపుడు పుట్టగనేటికే- గిట్టగనేటికే ॥బ్రహ్మా॥

5. అరయగా బ్రహ్మాస్మియనుచును - నాయజుర్వేదంబు పలుకగ-
పరమపద భావంబు నొందక - ప్రకృతిలోపల జిక్కిపోవగనేటికే- పోవగ నేటికే ॥బ్రహ్మా॥

6. అవనిలో శ్రీరెడ్డిసుబ్రహ్మణ్యమును -దరిజేర్చి కృపతో - భవ
భయంబులు ద్రుంచి బ్రోచిన పాపయార్యుల శరణు పొందవేటికే-
యచలము నొందవేటికే ॥బ్రహ్మా॥

## (53) ప్రజ్ఞానం బ్రహ్మాస్మి - నాదనామక్రియరాగము - అటతాళము

1. ప్రజ్ఞానం బ్రహ్మాస్మి యనరా- నీలో -నజ్ఞానవృత్తులు నడగింపవేరా -
సుజ్ఞానపథమందవేరా - అదిసూరులరిగే త్రోవచూరగొన వేరా ॥ప్రజ్ఞానం॥

2. అహమస్మి యని పలుకవేరా- భక్తసహవాసములు విడచి -పాడైపోనేల
దేహభ్రాంతులు చీరవేరా -హంసోహమనెడు పల్కు శోధించవేరా ॥ప్రజ్ఞానం॥

3. తత్వమసి బ్రహ్మమనరా -నీలో తత్వపంచక -పంచతత్వము -గనరా-
నిత్యానందము బొందవేరా - శుద్ధప్రత్యగాత్మాతీత బ్రహ్మముగనరా ॥ప్రజ్ఞానం॥

4. అయమాత్మ బ్రహ్మాస్మియనరా -'పాపయదేశికేంద్రుని -పాలనుబడరా-
రయముతో నామాటవినరా -సుబ్బరాయునేలిన -గురురాయు డితడనరా ॥ప్రజ్ఞానం॥

## (54) అంతటను బ్రహ్మాయోయన్నా - నాదనామక్రియరాగము - అటతాళము

1. అంతటను బ్రహ్మామోయన్నా - రవ్వంతయును కొరతలేదన్నా ॥

పల్లవి: అంతటను బ్రహ్మామని - యానంద మందుచును చింతలడగించి-
వేదాంత లక్ష్యముసేయ ॥అంతటను బ్రహ్మామోయన్నా॥

1. తాను తానని యెరుగుమన్న - పరమ తత్వసిద్ధిని జెందుమన్న - తాను తానని
పరమ తత్వసిద్ధిని బొంది -మానాభిమానముల్ మహిలోన ద్రుంపుమిదె ॥అంతటను॥

2. వేయి మాటలకేమియన్న- యొక్క విన్నప మాలింపుమన్నా- న్యాయముగ-
నిల- సుబ్బరాయహృత్పద్మమున -బాయకుండిన యట్టి - పాపయార్యుని జేరుమన్న
॥అంతటను॥





## (55) ఎరుక ప్రభావంబు - జాలికాంభోజిరాగము

ఎరుక ప్రభావంబు -నెరుకెరుంగును గాని -యింకెవ్వరెరుగరే మనసా।

పల్లవి॥ యెరుకయే యీలోకమెల్ల దాబుట్టించి- యేపడంగగ చూచు మనసా॥

1. అయిదుభూతంబులై -అయిదైదులైతాను -నాపైన యచలమే మనసా।
ఆపైన తానయై - అచలరూపముజూచి- యచలమై నిలుచునే మనసా ॥ఎరుక॥

2. మూడుమూర్తులటంచు - మూడుశక్తులటంచు - రూఢిగాగనిపించు
మనసా। మూడుమూర్తులులేక- మూడుశక్తులులేక -ముక్తత్వమును
బొందుమనసా ॥ఎరుక॥

3. సప్తావరణములును - సప్తధాతువులగుచు -సప్తచక్రములాయెమనసా-
సప్తభూమికలలో సారాంశమై యెరుక -సాక్షియై నిల్చునే మనసా ॥ఎరుక॥

4. గురుశిష్యభావంబు గురుతుగా ధరియించి- గురుతుగనుగొన్నదే మనసా -
గురుశిష్య భావంబు గురుతుగాదానయై- గురునిపదమును బొందును మనసా ॥ఎరుక॥

5. అయిదురంగుల మధ్య -నంబుపూరములోన -నంటికొనియున్నదే మనసా
అయిదురంగులు దాటి -యావలసునీలమై -యచలమైయున్నదే మనసా ॥ఎరుక॥

6. దేహమే నేననెడు మోహంబుచేత -నీయూహ చెడనేటికే మనసా-
అహమదంచుచు -పరమహంసరూపముజెంది- యాత్మతానై యున్నదే మనసా ॥ఎరుక॥

7. తేటమీరగనాత్రికూటమధ్యను - దివ్యతేజంబన్నదే యెరుకా - ఆట
పాటలచేత -నానందమొందుచు -నాడుకొనుచున్నదే యెరుకా ॥ఎరుక॥

8. వేదప్రమాణమే యాధారమని దాని విడువవద్దన్నదే యెరుకా - వేద
వేదాంతములు వెలుగులన్నియుమీరి - వేగుచుక్కైయున్నదే యెరుకా ॥ఎరుక॥

9. ఇన్నిజెప్పగలనే అన్నిరూపములగుచు - యీమాయయున్నదే యెరుకా।
వన్నెలును చిన్నెలును -వరుసతో గూడుకొని - వాటమైయున్నదీ యెరుకా ॥ఎరుక॥

10. ఎరుకపంచదశాక్షరీ భావమునుజెంది- ఏమిలేదాయనే యెరుకా-అరయగా
షోడశియు-నాపంచదశివలెనె - యెనలేని దాయెనే యెరుకా ॥ఎరుక॥

11. ద్వాదశాక్షరి మంత్ర తాత్పర్యమగుచు -పరతంత్రమై యున్నదే
యెరుకా -బాధలను బాపు శ్రీపాపయార్యుల కృపను - పరమపదమై
యున్నదే యెరుకా ॥ఎరుక॥

12. వాసిగారెడ్డి సుబ్రహ్మణ్యవాక్కులను -వసియించి పలికించు నెరుకా-
దేశికేంద్రుని కృపను - తెలివిరూపమునొంది -తేటగానున్నదే యెరుకా॥
ఎరుక ప్రభావంబు -నెరుకెరుంగునుగాని - యింకెవ్వరెరుగరే మనసా॥





## (56) మానాభిమానములు - జాలికాంభోజిరాగము - ఝంపతాళము

మానాభిమానములు - మహినొక్కటిగ జేసి- మహిమలన్నియు విడువుమనసా॥

పల్లవి॥మానాభిమానములె - మహిజనించుటకెందు - మాతృకలుగా దలచు మనసా।

1. కులమదంబును బూని- గుట్టుచెడదీసుకుని - కుమతివైచెడిపోకు మనసా।
అలదేశికు నిపదార్చన - యవిద్యకుభంగమనుచు- సుస్థితి నెందు మనసా॥
2. పరమందునెచ్చటో ప్రభువు గలడని యెదవు -పరము నీలోనిదే మనసా
ఆపరాత్పరునినీ యక్షి పద్మమునందె- యరసిశోధింపవే మనసా ॥మానాభి॥
3. ఆపరాత్పరు శివుని -నాత్మచే జూచుచును - నలపరమ పదమందు మనసా-
శ్రీశ -వాణీశ -గౌరీశులంచును మదిని- చిక్కులొందగనేల మనసా ॥మానాభి॥
4. అంతటాతానైన -యాకీలుగని -పాపయార్యులను గనుగొనుము మనసా॥
చింతలను బాపి తనుజేర్చి రక్షించెడిని చెంత జేరుము వేగమనసా ॥మానాభి॥
5. పదియారు వర్ణములు -పదియేనుగాజూడ -బదిరెండు నిలుచునే-మనసా-
పదిరెండు నిల్చునని - భావించి యీబట్టబయలు బ్రహ్మమునమ్ము మనసా ॥మానాభి॥
6. హద్దేమిటికి నీకు - అచలపదమును బొంది -యానందమొందవే-మనసా-
రెడ్డిసుబ్బయగురుడు -రేబవలు ధ్యానించు -లీనదశ నెరుగుమా మనసా ॥మానాభి॥
7. ఈయుత్తబట్ట బయలేమి లేదని యంచి -ఎరుకచే బరికించు మనసా-
ఎరుక సయితము విడచి ఏ సంశయములేక - యేకాత్మకత నుండు మనసా॥మానాభి॥
8. ప్రకృతి వికృతులు రెండు - భ్రమరూపుగాగాంచి -భ్రాంతివర్జించవే మనసా॥
భ్రాంతి వర్జించి- యాపరిపూర్ణ బ్రహ్మమును బట్టుకొని యుండవే మనసా ॥మానాభి॥
9. మృగతృష్ణలో జలంబేమియును లేనట్లు -యెలమినచలాబ్ధిలో మనసా।
జగములేదని యెంచి- చంచలంబులడంచి -సంచరింపుమునీవు మనసా ॥మానాభి॥

## (57) అచల పరబ్రహ్మమాత్మ నిరీక్షించి - అసావేరిరాగము - ఆటతాళము

అచల పరబ్రహ్మమాత్మనిరీక్షించి -యనిశమును సుఖియింపవే॥

పల్లవి॥అచల పరబ్రహ్మంబునెప్పుడు -ననుదినంబును
మరుపునెందక -ఖచరవిజ్ఞానంబుచేత -నఖండతత్వమునొంది కేవల ॥అచల॥

1. దినదినంబును భక్తి దెలియుచు ధీరత దేవదేవుని నమ్మవే-
అనుదినంబును భక్తిచే పరమాత్మతత్వమున కొలుచుచు-
ఘనముగా నేత్రద్వయంబున-గళలలోపల నిల్పి మనసా ॥అచల॥
2. మూడారువాకిళ్ళు ముకులించిభ్రూమధ్య- మేడలోపల జూడవే॥
జూడగా నాత్రికూట మధ్యను -తేజ స్వరూపుని జాడ నెమ్మది
లోనగాంచియు -రూఢిగా పరతత్వమిదియని ॥అచల॥

3. పదునాల్గు లోకముల కధిపతియైనట్టి- పరమాత్మనీక్షింపవే-
పదియునాలుగు లోకములకును - ప్రభువుతానై యొప్పుచుండియు
పదియు బదియారింట బదిటను పరమమై వర్తించునట్టి ॥అచల॥
4. సగుణ నిర్గుణముల సారముగ్రోలియా -సర్వేశ్వరుని నమ్మవే
సగుణ నిర్గుణరూపముల హృత్సరసిజంబున బూజసేయుచు
సగుణ నిర్గుణములకు సాక్షిగ -మిగిలినది చైతన్యమేయని యచల ॥అచల॥
5. తారకజ్యోతుల ధామము - జూచుచు తత్వసిద్ధిని బొందవే-
తారకజ్యోతులకు నడుమను - ధామమీక్షించుచును
తత్వసారము మదిలోనెరుంగుచు-సత్స్వరూపము -తానై ॥అచల॥
6. దేహమేతానన్న తెలివిని దృంచుచు -సోహంభావము నొందవే
దేహమేనేనడి పల్కులను ద్రెంచదుర్బుద్ధిచేతను- మో
హవారధిలో మునుంగుచు -మోసపోవకయాత్మతానై ॥అచల॥
7. కోటివిద్యలపైయిని -కోరికదృంచుచు కోలాటమున నిల్వవే
కోటివిద్యలు నేర్చుటలు తన కూటికొరకే గాని మేలగు-
బాటజూపగజాలవికనా- మాటనమ్మి హరిందలచుచు ॥అచల॥
8. వాసిగారెడ్డి సుబ్రహ్మణ్య దాసహృ -ద్వారిజమునను
భాసురంబుగ బరగు పదవి- కధీశుడై రాణించుకేవల -
దేశికునిచే - పరమ పద ము-పదేశమొంది పరంబుతానై ॥అచల॥

## (58) శక్యమగునా-బ్రహ్మముశక్యమగునా-ధనాసరిరాగము - అటతాళము

శక్యమగునా - బ్రహ్మముశక్యమగునా - బ్రహ్మాదిబ్రహ్మము శక్యమగునా॥
1. బ్రహ్మము శక్యమగునా- శక్యమగునా - పరమగురుపదసరశిజేరక -శాస్త్రమందలి
వాక్యములు మరికొన్నిజేర్చియు - వాదభేదముసలుపువారికి ॥శక్యమగునా॥
2. దేహములపై - మోహపాశముద్రెంచి వైచుచు -బరమహంసయె-సోహమను
గురుమర్మమెరుగక - శ్రుతులు జదివిన వారికైనను ॥శక్యమగునా॥
3. శత్రుషట్కము ద్రుంచలేకను దాపత్రయాగ్నిని గూలివేగుచు -
గాత్రములపై యాసవదలని - కర్మఠులకెన్నాళ్ళ కైనను ॥శక్యమగునా॥
4. భక్తిభావము దెలియకను- సద్భక్తిపరులమటంచుదెల్పుచు -చిత్త
విలయస్థానమున బరశివుని దెలియని మందమతులకు ॥శక్యమగునా॥
5. కాటుకపువిహగములలో నిష్కళము దానని బుధులు చెప్పగ-సూటి
నీక్షించకను - శాస్త్రపు మాటజెప్పెడు మానవులకును ॥శక్యమగునా॥

6. అంతరము లేనట్టి యాత్మనిరంతరము నీక్షింపనేరక -చింతయను
కాంతారమందున జిక్కిస్రుక్కెడు మూఢజనులకు ॥శక్యమగునా॥

7. అమలమతితో బ్రహ్మగను హృత్కమలమందున నిలుపకెప్పుడు -విమల
మతులమటంచు తిండికి - సమరసలుగావించు వారికి ॥శక్యమగునా॥

8. పరమపదమైనట్టి కేవల బ్రహ్మభావంబరయనేరక - గురుతు నెరిగెడు
ప్రకృతియుగమను నరకమున జరియించు వారికి ॥శక్యమగునా॥

9. శుక్తిరజితభ్రాంతియుగమని -యుక్తిగనజాలకను -దెలియక -
శక్తిమాయలలోనజిక్కుచు చంచలంబును బొందువారికి ॥శక్యమగునా॥

10. దండిగా నీబట్టబయలే తత్వమంచును నెరుగజాలక -
నెండమావుల వంటిలోకం బుండునని నెరనమ్మువారికి ॥శక్యమగునా॥

11. ఎల్లకాలము నచలనిష్టను - నింపుతో సాధింపనేరక -
కల్లజగమును నమ్మి కాలునగరము కేగువారికి ॥శక్యమగునా॥

12. కుందనంపు మేడలోపల గురుని పదమును జూడనేరక
బంధమోక్షము లనెడి ప్రకృతి బంధముల జరియించు వారికి ॥శక్యమగునా॥

13. గురునితో గలహించి సతతము -పరమపదవికి దూరులై -యమనరక
కూపమునిల్లుగా సుస్థిరత గైకొనిపోవుశఠులకు ॥శక్యమగునా॥

14. పంచదశివలెషోడసి నిదానెంచి ద్వాదశిసిద్ధిగాంచుచు -నంచితంబుగ
నచల పరమానందమెరుగని దుర్మతులకిది ॥శక్యమగునా॥

15. అవనిలో శ్రీరెడ్డిసుబ్రహ్మణ్యదాసుని కెప్పుడాత్మను వివిధ
గతులను బోధజేసిన విశ్వనాథుని గననివారికి ॥శక్యమగునా॥

## (59) అజ్ఞానం బనునంధకారమున - నాదనామక్రియరాగము - ఆదితాళము

అజ్ఞానం బనునంధకారమున -కాత్మసూర్యుడెపొడిచెగదా - పొడచి
నంతలొ వృత్తులెల్లను -పుంజపుంజములు లేచెగదా

1. లేచినవృత్తులు లేచివేయగా -రేబవలేకంబాయె గదా -రేబవ
లేకం బయిన యంతలో లేని బ్రాహ్మణుడు నిలిచెగదా ॥అజ్ఞానం॥

2. లేని బ్రాహ్మణుడు నిలిచినంతటను రెక్కల పక్షియుబోయెగదా
పోయినంతలో మొద్దునందునే పురుషుడు లేకపోయెగదా ॥అజ్ఞానం॥

3. త్రాటియందు నలత్రాచుపాములిక -తరచిచూడలేవాయెగదా
గొడ్డురాలి గర్భంబున పిల్లలు గూడిజనుట కల్లాయెగదా ॥అజ్ఞానం॥

4. అంబరమందున నరవిందంబులు నసలె శూన్యమైపోయె గదా
కుక్క సింహమును గుతలింగూర్చుట - యెక్కడైన లేదాయెగదా ॥అజ్ఞానం॥





5. దేవుడుపుట్టియు -పోయినాడనెడు - తెర్రమాటలేపోయెగదా

నీమము దప్పక నిజము దెలిసినను -నిర్వికల్పమై నిలచెగదా ॥అజ్ఞానం॥

6. విశ్వనాథుని బోధచేత సద్విమలవస్తువే తానుగాదా- సుబ్రహ్మ

ణ్యుని స్వానుభూతి - యతిసూరులైనచో దెలియుగదా ॥అజ్ఞానం॥

**(60) చైతన్యమునకంటె - కాంభోజిరాగము - అటతాళము**

చైతన్యమునకంటె జెప్పనేమియులేదు చర్చించి చూడుమో యన్నా-

భూతలంబున నదియు పూర్ణతత్వంబనుచు - పూర్వఋషులందురోయన్నా ॥చైతన్య॥

2. నీలజ్యోతుల రెంటి నిల్పి చూచినదియె -నిర్గుణ బ్రహ్మమోయన్నా

ఫాలభాగమునందు కీలుగని యీ ప్రకృతి జోలివర్జించుమోయన్నా ॥చైతన్య॥

3. ఆరుచక్రములున్నతీరుగని -యద్భుత సహస్రారమును జేరుమోయన్నా

ధీరతను యా పైని -తెలివిబ్రహ్మంబనుచు - దెలిసికొని బ్రతుకుమోయన్నా ॥చైతన్య॥

4. రేచక పూరక కుంభక మొకలెస్స - ప్రణవమంత్రము దెలియుమన్నా-

సూచికాగ్రపు దృష్టి జూచి తానగుచు -మరియు - నేచలనమొందకోయన్నా ॥చైతన్య॥

5. అంతటా తానైన అచలమునుగని - విడకనందు వర్తించుమోయన్నా

భ్రాంతులెల్లను గోసి ప్రకృతి ద్వయమురోసి పరిపూర్ణ మరయుమోయన్నా ॥చైతన్య॥

6. పదిహేనురీతిగా పదహారు బోవగను -పడిరెండు నిల్చునోయన్నా

పదియు రెండనగ నీబయలు కేనర్థమని -భావించి యుండుమో యన్నా ॥చైతన్య॥

7. పూతమౌ విశ్వనాథావధూతాచార్య- పూర్ణవాక్యమునమ్ముమో యన్నా

ఖ్యాతిగా రెడ్డి విధాతసంభవుడు- సుధాతవరదుని బ్రోచెను నమ్ముమోయన్నా ॥చైతన్య॥

**(61) అందవలదా - సద్గురుని పాదము -నాదనామక్రియరాగము - అటతాళము**

అందవలదా -సద్గురుని పాదము నొందవలదా- అందవలదా సద్గురుని పదమందు దృష్టియునిల్పి

లోచన బిందుపీఠాంతరము నందానందముగ నిల్చుచును వేగమె ॥అందు॥

1. మూడు గుణము లణంచుచును నిరుమూడు శత్రులదునిమిలోపల

మూఢమానస మెల్లవదలుచు -రూఢిగాపరమాత్మ పదమిది ॥అందు॥

2. అంతటను తానైన బ్రహ్మము స్వాంతమందున దెలసిలోక భ్రాంతులెల్లను

విడుచుచును వేదాంతమార్గము దప్పకను పరమందవలదా ॥అందు॥

3. నేను నీవనుమాట వదలియు- నిర్వికల్పసమాధియోగ -

ధ్యాన లక్ష్యార్థమును జెందుచు -తానుతానై నిలచి బ్రహ్మము ॥అందు॥

4. సారవిరహితమైన సుస్మృతి పారి తురగాంతర సుకాంతల తీరు

ననుచును దెలసినమ్మిక కోరి గురుగుహయందు నిలచి ॥అందు॥





5. తల్లిదండ్రులు నన్నదమ్ములు దారపుత్రులు మిత్రులైనను
వెళ్ళిపోయెడునాడు తనదువెంటరారని దెలసి సతతము ॥అంద॥
6. మూడురోజులు బ్రతుకునకు నతిమోహవార్ధిని గృంకనేటికి
రూఢిగా దుర్మోహములను రోసి సతతారూఢముగ నిది ॥అంద॥
7. పంచదశ షోడశియు -నంచితంబుగ నేమిలేదని -గాంచిబయ
లాసించి ద్వాదశినెంచి సతతము మరువకిలలో ॥అంద॥
8. అవనిలో శ్రీరెడ్డి సుబ్రహ్మణ్యమును రక్షించుచును -నే
యవగుణంబులు జేర నియ్యక - నాత్మ పదమందించిన గురుపద ॥అంద॥

## (62) అచలమందున దృష్టినిల్పిన - ముఖారిరాగము - అటతాళము

1. అచలమందున దృష్టినిల్పిన - అదియె సుమి బ్రహ్మైక్యము -
నిజముగా జెప్పితిని దానను -నిలచియుండుము సతతము ॥అచల॥
2. కర్మయుగ్మ భ్రాంతిలోబడి కష్టమొందగ నేలరా -
కర్మరహితంబైన రూపమఖండతత్వము బొందరా ॥అచల॥
3. ముద్ర పంచకవార్ధిలోబడి మునిగిపోవగనేలరా...
భద్రమై యున్నట్టిదీ పరిపూర్ణమేనని దెలియరా ॥అచల॥
4. నిర్వికల్ప సమాధియోగము నెరుకచే గ్రహింపరా -సర్వమును
దెల్పెడి వినిర్మల సాక్షినైనను విడువరా ॥అచల॥
5. భూతపంచకమునకు పూర్వము -పూర్ణమై రాణించురా -సాధు
సేవితమైనదియు - నతిసత్యమైనది చూడరా ॥అచల॥
6. మారుపుంతను బట్టకను నీమర్మమెరిగిన చాలురా -కోరి
నిగమపురాణములు బలుమారు చదువగనేలరా ॥అచల॥
7. ప్రకృతి జూచెడు దృష్టియే ఖం బ్రహ్మమందున ద్రిప్పగా
ప్రకృతి విరహితమైన వస్తువు బరగుచో నదేనురా ॥అచల॥
8. భ్రాంతి రహితంబయిన చాలిక -బరము వెదుకగ నేలరా
అంతటను పరిపూర్ణమై యీ అచలమే శేషించురా ॥అచల॥
9. వాసిమీరగ దేశికుల కృపవడసి ధన్యతనొందరా -
ఆశలు తెగద్రుంచి బ్రహ్మోపాస్తి నెప్పుడు చేయరా ॥అచల॥
10. సాంఖ్య తారకమున కమనస్కమునకిది శేషించురా -
రాకపోకలు లేని కేవలాత్మ తానైయుండురా ॥అచల॥
11. ఆత్మ తానై రెడ్డి సుబ్రహ్మణ్యమూదిన తెరగురా -
చింతలెల్ల హరించు నిదినీ చిత్తమందున నుంచరా ॥అచల॥

## (63) కదపి చూతామంటె - అటతాళము

1. కదపి చూతామంటె కదలదు మెదలదు అదియేమొ -
అదరక చెదరక అంతటా నున్నది ॥కదపి॥
2. ఇంత అంతని చెప్పనలవిగాకున్నది -
సంతతమొకరీతి చట్టబోలునుడి ॥కదపి॥
3. యెట్టివారలకైన పట్టుబడకున్నది -
గుట్టుతెలిసినట్టి గురుశిష్యులకు గాక ॥కదపి॥
4. ఆరుపువ్వులపైన - ఏడుపువ్వులు
మీరి కోరి చూతామంటె గుట్టు బ్రహ్మంబైతా ॥కదపి॥
5. పదిహేనురీతిగా పదహారు జూచితె-
పదిరెండు సారమై- బట్టబయలగు దీని ॥కదపి॥
6. భాసురంబుగ రెడ్డిబ్రహ్మన్న సుతుని-
సుబ్రహ్మణ్య బ్రోచెడి పరమదేశికు గుట్టు ॥కదపి॥

## (64) ఎంతకాలమునకు దొరకెను - తత్వకీర్తన

1. ఎంతకాలమునకు దొరకెను -పరమాత్ముని సేవ ॥ఎంత॥
2. యింతకాలమునకు నాకు- అంతరంగమునను నేను-
సుపీఠాంతరమందునున్న - నంతుగొల్చు -దివ్యధనము ॥ఎంత॥
3. ఆరుచక్రములకు పైని - దారిలోను చిన్మయమును - జేరి
నిర్వికల్పమునను - సిద్ధులొందునట్టి విభవ ॥ఎంత॥
4. శోణశుక్లకృష్ణనీల - శుభగమౌ పీతమునను
నాణెముగను వెల్గుచున్న -నచలరూపమైన శివ ॥ఎంత॥
5. సర్వరూపములను మిగుల - సాధుమతిని దరచిచూచి
నిర్వికల్ప తత్వమందు - నిండిపండి - యున్నయోగ ॥ఎంత॥
6. వాసిగాను రెడ్డి సుబ్బయ - దాసవరుని బ్రోచు పాపయ- దేశికేంద్రు కృపను -నుపదేశమొంది
పొందు భాగ్యమెంతకాలమునకు దొరకెను ॥ఎంత॥

## (65) అచలదృష్టి విడువబోకుమా

అచలదృష్టి విడువబోకుమా -మానసా నీవు అచలదృష్టి విడువబోకుమా॥

1. అచలదృష్టిమానినంత- అనాదియైన మాయ నిన్ను
శుచి విరహిత మొందజేసి - శూన్యతనొందించుగాన ॥అచల॥




2. ప్రకృతిసమితి నమ్మబోవకు– ఓమనస నీవే వికృతులైన గూడబోవకు
ప్రకృతి వికృతులెల్ల – మానిబ్రహ్మ మరసిలోన బూని
ఆకృతేమిలేనియట్టి – ఆదిపరమ రూపమైన ॥అచల॥
3. వాసిగాను రెడ్డిసుబ్బయ –దాసునకును గురుడొసంగిన – హరి
విశాలతత్వమెరిగి – ఐక్యభావమొంది నిత్యము ॥అచల॥
4. కుంభినిలో రెడ్డి సుబ్బయ– గురునికృపను వడసినట్టి–
అంబుప్రభల కూర్ధ్వమునను – అశిపదాతీతమయిన ॥అచల॥

## (66) ఎందుకే – జన్మావెందుకే – ఆనందభైరవిరాగము

ఎందుకే –జన్మావెందుకే –ఈ వ్యర్థ జన్మలెందుకే – పాపపు కర్మాలెందుకే
1. చలనరహితంబైన సద్గతి –కలనునైననుగాననేరక – పలువిధ
ప్రకృతి ద్వయములోపలను జిక్కి –సృక్కు జన్మాలెందుకే
ఈ పాపపు కర్మాలెందుకే ॥ఎందుకే॥
2. వాసిగా శ్రీరెడ్డిసుబ్బయ– దాసునిచే బట్ట బ్రోచెడి
దేశికుని పరమోపదేశ– వాసనెరుగని మూఢ జన్మాలెందుకే
పాపపు కర్మాలెందుకే ॥ఎందుకే॥

## (67) దీనియర్థం బరసి చూడండీ – తత్వము

1. దీనియర్థంబరసి చూడండి – జనులార మీరు – దీనికర్థంబేమొ దెలియండీ॥
కనులు లేక నెపుడుచూచును. కాళ్ళు లేక నెనెపుడు నడచును దినును
జిహ్వాలేకనే మరివినును శ్రోత్రద్వయము లేకనె ॥దీనియర్థం బరసి చూడండీ॥
2. బాహువులు లేకున్న పనులు –సాహసంబున జేయుచుండును
దేహము లేకుండ వెండియు సోహ మనితా బల్కుచుండును ॥దీనియర్థం బరసి చూడండీ॥
3. నీటి ఘట యుగళంబు మధ్య – నాటుకున్న మర్కటముపై–
కోటి కోటిభాస్కరభాతి – ధాటి మించి వెలుంగుచుండును ॥దీనియర్థం బరసి చూడండీ॥
4. మొదలు తుదిమధ్యములు లేక –విదితముగ లేకున్న పురుషుడు
కదలకను గిరి భాతి నెప్పుడు విదితము గదా వెల్గుచుండును ॥దీనియర్థం బరసి చూడండీ॥

## (68) నారాయణుని దివ్యనామమెరుంగని

1. నారాయణుని దివ్యనామమెరుంగని నరుండున్న లాభంబేమి మనసా
ఘోరకాంతారమున గుంపుగుంపులు గూడి గొరగేదులుండవే మనసా ॥నారాయణుని॥
2. పీతాంబరుని యందు– ప్రీతిలేని నరుండు బ్రతికున్న ఫలమేమి మనసా
కోతి సంఘములు వృక్షకుధరాదులందున కూడి చరియింపవే మనసా ॥నారాయణుని॥

3. పరమహంసల పంథబడయకుండెడి నరులు బ్రతికున్న ఫలమేమి మనసా
ఆరామమున తరులు నవనిపాదుగగొని- అచలమై యుండవే మనసా ॥నారాయణుని॥
4. వారి ప్రభలలోను వాసుదేవునిగనని -వాడున్న ఫలమేమి మనసా-
నీళ్ళలో పీతలెన్నెన్నొ గలవందు -నేమిఫలము గలుగునో మనసా ॥నారాయణుని॥
5. శేషశయను భక్తి చేయనేరని నరులు -జన్మింపఫలమేమి మనసా
మూషకంబులు గోడ - మూలకన్నాలలోపుట్టి మృతినొందవే మనసా ॥నారాయణుని॥
6. సంపూర్ణుడైయున్న సాక్షినెరుగని వ్యర్థ జన్మమెత్తగనేల మనసా
చేపలు మొదలయిన జలచరంబులంబుధిని జన్మించి చావవే మనసా ॥నారాయణుని॥
7. నిర్వికల్ప సమాధినెరపుచుండని మర్త్యునియమంబులవి యేల మనసా
నిర్వాణమెరుగకను నీటిగట్లను బకములు నిలుచున్న ఫలమౌన మనసా ॥నారాయణుని॥
8. ఏడేడు లోకంబులీమేనగనలేని - యాచదువులెందుకే మనసా
మూఢజంబూకము -మోరలుపైకెత్తి - మొరగుచుండదె రాత్రి మనసా ॥నారాయణుని॥
9. చూపులో చూపుగా చూడనేరని - వానిచూపేమి ఫలమిచ్చు మనసా।
పాపలందు ననతి- ప్రజ్వరిల్లెడు - గుడ్లగూబలకేమి ఫలమందు మనసా ॥నారాయణుని॥
10. పరము తెలియక రెడ్డి బ్రహ్మయాత్ముని జూడ- ఫలమేమిగనియెదవు మనసా-
తరచుగా శ్రీరామతత్వ మచలంబనక తనువులైతిదేమి మనసా ॥నారాయణుని॥

## (69) అచలబ్రహ్మము గోరువారికి - సావేరి రాగం

1. అచలబ్రహ్మము గోరువారికి- అతీత మిదుగో గనరయ్యా -
అహమనువృత్తి నణించి - వేసితే - అంతా అచలముగనరయ్యా
॥అచల॥
2. మహదాదులై- మంచిచెడ్డలై- బహువిచిత్రమై - బహురూపములై బహువిధంబులై- యీశభావమై-
సహజగుణమునై -సద్రూపంబై-నున్నద్వంద్వములు -సున్నజేసిలో ॥అచల॥
3. వాసిగా సుబ్బయదాసునేలు - సద్దేశికు కృప నుపదేశమొంది -
తాజేసిన కర్మవినాశము జేసి - సునాశికాగ్ర గుహవాసుడవగుచు-
యాత్మేశునొంది- మరి యీషణత్రయము బాసి- అష్టవిధపాశములెల్లను
గోసి- మరి దోషమదోషముల నణచివేసిలో -అచలబ్రహ్మము గోరువారికి॥

## (70) ఖండరహితాచలముగన్నా - నాదనామక్రియరాగము - అటతాళము

ఖండరహితాచలముగన్నా -జన్మకర్మంబులటుపైని సున్నా॥
1. ఖండరహితాచలము కనుగొనన్ గనుచు -
లోపండువెన్నెల బయట పరికించి లెస్సగా ॥ఖండ॥

2. నిన్ను నీవే తెలియుమన్నా- దెలియనీ జగములన్నియును సున్న- సున్నగుచు బోవగా - శూన్యంబుగాకతా - నున్న తత్వం బెప్పుడూహించి బాగుగా ॥ఖండ॥

3. అండమధ్యను వెల్గుచుండు - ఆదియు బ్రహ్మాండంబు పొర్లెక్కి యుండు-
యుండు దానిని - యెప్పుదూహించి మదిలోన యండ
మానవుల వంటి యెరుక చేతను సదా ॥ఖండ॥

4. రెడ్డిసుబ్రహ్మణ్యమన్నా - పల్కుచెవులార లెస్సగావిన్నా-
దొడ్డ గురుకృపగలిగి - దృక్కుకావలనిలిచి - అడ్డులేనట్టి
సహజానందులౌదురట ॥ఖండ॥

5. పదహారు వీక్షించుచున్న - మరియు పదిహేనురీతి యౌనన్న-
పదిహేను నీభావమై పోవగా -పదిరెండు శాశ్వతబ్రహ్మమై రాణించు ॥ఖండ॥

## (71) నాకంటె బ్రహ్మమునరసిచూడలేదు - జావళీవరుస

1. నాకంటె బ్రహ్మమునరసిచూడగలేదు - యీకంట జూడకరోకంటజూచితి ॥నాకంటె॥
2. యిడాపింగళలానే - నాడులకును- జోడుగుండ్ల మధ్య మేడలోనున్న మరి ॥నాకంటె॥
3. పంచాపంచాద్భూత భవనములోనున్న -అంబానేత్రములను -ఆపేచూచేమరి॥నాకంటె॥
4. భూమ్యాది పంచాభూతములకు పూర్వమే యేమహద్వస్తువై ఏకమై నాడున్నా ॥నాకంటె॥
5. క్షరమాక్షరముగాక ఎరుకమరపులులేక-అరుగుపెరుగులేక స్థిరమైపరమైయున్నా ॥నాకంటె॥
6. భావముగాక నాభావముగాకను - ఏవైపు జూచినా- నావైపనే నాడున్నా ॥నాకంటె॥
7. పదిహేనురీతిగా -పదహారుబోవగా -పదిరెండుపరమై తాపరగియుండిన మరి ॥నాకంటె॥
8. భాసురంబుగ రెడ్డిబ్రహ్మన్న సుతుని సుబ్రహ్మణ్య గురునిచే పరమైయుండినమరి ॥నాకంటె॥

## (72) ఇదేమోగాని నీవెంచి చూడుము జీవ - జావళీవరుస

1. ఇదేమోగాని నీవెంచి చూడుము జీవ- ఆవంతలేకున్నదిదియేమో
కానీ నీవెంచి జూడుము జీవా ॥ఇదేమో॥

2. పట్టుకుందామంటే పట్టుబడకున్నది- అట్టిట్టిదనరాక-
నంతటా నిండున్నాదిదేమో॥

3. చూపులకందక శోధింపదొరకక -పాపలకును చివర
వ్యాపించి నిండున్నాదిదేమో కాని॥

4. జీవేశులును గాక- భావాతీతముగాక -నీవునేననుమాట
నెన్నడు లేకున్న ॥ఇదేమో॥

5. అంబుజ్యోతులు రెండు - ఆధారమని గంటె - అంబుజ్యోతులు
దానంద్యైక్యమై పోయెను ॥ఇదేమో॥

6. ద్వాదశాక్షరములు దగదీరభజియింప -పదియేను పదియారు
పరికింపలేవు నీ ॥ఇదేమో॥
7. రెడ్డిసుబ్రహమణ్యం రేబవలు తరచగా - అడ్డువొడ్డులేక
అంతటా నిండున్నదిదేమో కానీ॥

## (73) ఎరుక బ్రహ్మంబనుచు

1. ఎరుక బ్రహ్మంబనుచు ఏలాబల్కెదరయ్యో - ఎరుక తనువుతో తానేగేది చూచుచు
2. ఎన్నో చిత్రాలీ యెరుకచేతలువింటె -
అన్నిటలందెన్నో వన్నెలైతోచేటి ॥ఎరుక॥
3. బ్రహ్మమెన్నడు ఎరుక పరికింపకున్నది- ఎరుక విశ్వము
మాత్రమెరిగి పొయ్యేదయ్యో ॥ఎరుక॥
4. గురుకటాక్షముచే యీా - యెరుకే బ్రహ్మంబెరిగి-
మరివిశ్వమెరుగక మాయమై పొయ్యే యీా ॥ఎరుక॥
5. రెడ్డిసుబ్రహ్మణ్యం లేక నూదినదీది - యే- అడ్డువొడ్డులు
లేనిదది యెన్నడెరుగని ॥ఎరుక॥

## (74) మృత్యువనోట నీమర్త్యులందరు

1. మృత్యువనోట నీమర్త్యులందరు జిక్కి ప్రత్యక్షమై యున్న బ్రహ్మమెరుగరయ్యో ॥మృత్యువు॥
2. ఈషణత్రయ మత్తేభంబులను జిక్కి దోషాదోషాతీత దృక్కునెరుగరయ్యో ॥మృత్యువు॥
3. వాసనత్రయమనే వనముల చరియించి -దేశికుడుంటేటి తెరుగెరుగరయ్యయ్యో ॥మృత్యు॥
4. తనకంటె ముందర తర్లేవారలజూచి- తనరీతింతేయని తెలియకున్నారయ్యో ॥మృత్యువు॥
5. మున్ను భూపతులైన మన్నుగలయుటవిని -ఎప్పుడొ చావని ఏలాదలాదలచరయ్యో॥మృత్యు॥
6. చావురాకముందె సద్గురువులజేరి- ఆవిభుదయనొంది హరినిజూడరయ్యో ॥మృత్యువు॥
7. ఈతనువులో పరంజ్యోతియున్నట్టి -యాతెరగెల్లగురువుచే -తెలియాకున్నారయ్యో ॥మృత్యు॥
8. రెడ్డిసుబ్రహ్మణ్యం రేబవలు చెవునిల్లు కట్టి చెప్పినదానికాస్తయిన వినరయ్యో ॥మృత్యువు॥

## (75) నేను పుట్టాలేదు - గిట్టాలేదు - తత్వము

1. నేను పుట్టాలేదు -గిట్టాలేదు-నేను నేనురా- పైన చెప్పేవారు
లేకను పరమపదమై యుంటిరా॥
2. ఏమి చేయుదు -నేమియందును అనుటకేమియు లేదురా- ఏమిలేనిదె
ఉండితానై యెరుక శూన్యంబాయెరా ॥నేను॥

3. ద్వాదశాక్షరిమంత్రతాత్పర్య మిదియని నమ్మరా – ఆ రెండుయేమై
పోయెనో అది ఎరుగుటకు యెఱుకేదిరా ॥నేను॥

4. భాసురంబుగ రెడ్డిసుబ్రహ్మణ్య మనుభవమిదియరా – దేశికేంద్రుల
కరుణచేతను – దెలిసికొని ఊర్కుండరా ॥నేను॥

## (76) నేనె విష్ణువు నగుచు జగమున – తత్వము

1. నేనె విష్ణువు నగుచు జగమున నూనముగ వ్యాపించితిన్ –నేనెమహావిష్ణు
వగుచును –నిశ్చలాచల మొందితిన్ ॥నేనె॥

2. నేననేయహమేమి లేకను నేదియో యదియున్నదీ –పూర్వ
ఋషుల స్వానుభూతిది పొందనలవియుగానిది ॥నేనె॥

3. గురుకటాక్షము చేతనదియె కోరిచూడందగినదీ – ఆదిమధ్యాంతములు
లేకను ఆదివిష్ణుండైనదీ ॥నేనె॥

4. పంచదశివలె షోడశీయాభావమై యుంచున్నది – అంచితంబుగా
ద్వాదశీ మంత్రార్థమే నిజమైనదీ ॥నేనె॥

5. మరియు సుబ్రహ్మణ్య గురువుల మర్మమిదియై యున్నదీ– యెరుగకను
యెరిగేటి వారికి యేర్పడుచు తానున్నది ॥నేనె॥

## (77) నేననే యహమణగినంతెనె – తత్వము

1. నేననే యహమణగినంతెనె–నిశ్చలత్వము నొందురా –నిశ్చలత్వము
బొందినంతనె –నిజపథంబది యేనురా ॥నేననే॥

2. నేననేయహమేనునరయగ – నీజగంబులాయెరా– యింతకన్న మాయ
లేదని యెరుగచును వర్జించరా ॥నేననే॥

3. భ్రమకు మూలమహమటంచును పట్టిపట్టి చూడరా– పట్టిపట్టి
చూచినంతనె భ్రాంతిసున్నై పోవురా ॥నేననే॥

4. భ్రాంతిసున్నైపోవగానే బ్రహ్మమే తానౌనురా – తాను నరసిచూచి
నంతనె –తాను తానై నిల్చురా ॥నేననే॥

5. రెడ్డిసుబ్రహ్మణ్య గురువులు రేబవలు వీక్షింపగా – అడ్డువొడ్డులేని
కేవలాత్మయై నిల్చుండరా ॥నేననే॥





## (78) అంతఃకరణము శూన్యంబైతే - తత్వము

అంత:కరణము శూన్యంబైతే - ఆత్మయొక్కటేనుండుగదా!

1. ఆత్మయొక్కటే నుండినంతలో - ఆత్మతానైయుండుగదా ॥అంత:॥
2. ఆత్మతానై యుండినంతలో - అచలసూచనే నిజముగదా ॥అంత:॥
3. ఆపై గురువులచేత దెలిసితే - బ్రహ్మవస్తువై నిల్చుగదా ॥అంత:॥
4. సుబ్రహ్మణ్యం అనుభవమిది - అతి సూరులైనచో దెలియుగదా ॥అంత:॥

## (79) కోరి సద్గురు కరుణచేతను - తత్వము

1. కోరి సద్గురు కరుణచేతను -పరమపదమీక్షించరా - అరమరలు
   విడనాడి యెప్పుడు హరిని విడువక యుండరా ॥కోరి॥
2. స్వాత్మయందే భూతపంచక సంభవంబని తెలియరా- స్వాత్మయే
   సత్యంబు తెలియ- న-సంభవంబని తెలియరా ॥కోరి॥
3. బ్రహ్మవిష్ణుశివాదికంబును - భ్రాంతిరూపని తెలియరా - భ్రాంతి
   రూపని తెలిసినంతనె- బ్రహ్మమేబయలవునురా ॥కోరి॥
4. ఆదిమధ్యాంతములు లేక ననాది బ్రహ్మంబవునురా - వేయిమాట
   లికేల బ్రహ్మవేద్యమని యోచించరా ॥కోరి॥
5. పుట్టుగట్టులు లేని బ్రహ్మము - ముఖ్యముగ యోచించరా - అట్టిదట్టిది
   యనుటకును సామాన్యులకు వశపడదురా ॥కోరి॥
6. పంచదశివలె షోడశియును నభావమైనది చూడరా- అంచితంబుగ
   ద్వాదశాక్షరి నరసిలోపల నుంచరా ॥కోరి।
7. అడ్డువొడ్డులేకయెప్పుడనంతమై భాసిల్లురా -
   రెడ్డిసుబ్రహ్మణ్య గురువుల రీతి యనుభవమిదియరా ॥కోరి॥

## (80) అమృతకలశరా - గురుమూర్తి - తత్వము

అమృతకలశరా - గురుమూర్తి - రూపమమృతకలశరా ॥

1. పరిపరీవిధములచె బ్రస్తుతించరా -తరముగాని యమృతమెపుడు త్రాగుచుండరా ॥అమృత॥
2. సర్వమునను గురుడు సద్వస్తువగునురా- అరమరా లేక ఎపుడు అంటియుండరా ॥అమృత॥
3. పరవశాభక్తితోను పట్టిచూడరా- దేశికుని కరుణచేత తెలిసి బ్రతుకరా ॥అమృత॥
4. దాసవర్యులకును నెపుడు దగ్గరుండురా - దోషద్వయా
   యుతులకెపుడు దొరకబోదురా ॥అమృత॥





5. దోషద్వయమునణగినంత దొరకబడునురా – వాసనత్రయా
వృతులకు నిదివశముగాదురా ॥అమృత॥
6. వాసనత్రయంబు వదలినంత వశమునగునురా –
దేశికేంద్రుకరుణచేత తెలియబడునురా ॥అమృత॥
7. నిరుపమానమైన వస్తువు నిండియుండురా – పరవశమును
జెందు భక్తులకు పట్టుబడునురా ॥అమృత॥
8. ధరణిలోన రెడ్డిసుబ్బయ దాసగురువునిన్ – అరమరాలేక
యెపుడు ఆశ్రయించరా ॥అమృత॥

# Vol.-III-తృతీయ సంపుటము

## (81) రక్తమాంసపుముద్ద కింతరక్తి - తత్వము- ముఖారిరాగము-అటతాళము

రక్తమాంసపుముద్ద కింతరక్తి యెందుకుజెప్పరా -రక్తియు విరక్తిజెందగ ముక్తిమార్గంబౌనురా॥

1. చర్మమజ్జాస్థులను గూడిన కర్మతనువని నమ్మరా - మర్మము జూడంగ
వట్టి మట్టికుండని దెలియరా ॥రక్త॥
2. మూత్రపతన స్థలము కింత మోహమెందుకు జెప్పరా - గాత్రమందున
ఆశద్రుంచి యఖండతత్వము నొందరా ॥రక్త॥
3. తనువునేనని తలచితే యమదండన తప్పదురా - తనువు నేననబోక
పరమతత్వము యోచింపరా ॥రక్త॥
4. తోలుకడుపులోననున్న దొడ్డవానిని గాంచరా - తోలుతిత్తి పైని
మోహము తోసి వేసి వేయరా ॥రక్త॥
5. ఇంద్రియంబుల సమితిద్రుంచి - యీశ్వరుని మదిగాంచరా
చంద్రపురమున తోయజాక్షుని చెట్టబట్టియుండరా ॥రక్త॥
6. కాయములో ప్రాణిబోతే గవ్వశాయదునమ్మరా - కాయము యుండంగ
మోక్షోపాయము యోచించరా ॥రక్త॥
7. ఆరుపువ్వులలోననున్న అజపసారము దెలియరా- తెలిసి సాహస్రార
పురమున సద్గురుని యోచించరా ॥రక్త॥
8. దేహములపై యాసలేటికి ద్రుంచివేసి వేయరా - సోహమహమస్మి
యటంచును సుస్థిరతగాంచి యుండరా ॥రక్త॥
9. చందమామ పురము లోపల సాక్షిని కనిపెట్టరా -సాక్షిని కనిపెట్టి
నిత్యము సత్యమందే నిల్వరా ॥రక్త॥
10. కోటి భాస్కర కాంతిని త్రికూటమందున జూడరా -మాటలు
వెయ్యేటికి గురుమర్మ మెరిగి బ్రతుకరా ॥రక్త॥
11. గురుడు మూర్తిత్రయము -సాక్షాత్పరముడని యోచించరా - తరముగాని
పరమవస్తువు తానెతానై యుండరా ॥రక్త॥
12. నీవునేనని మాటవదలి నిత్యమేదో తెలియరా - భావమందున
పరమపురుషుని పద్ధతేదో చూడరా ॥ ॥రక్త॥

13. పంచపంచాద్భుత శరీరపణితి మాయను దెలియరా -అంచితంబుగ దాని
కూర్ధ్వమచల శివమని గాంచరా ॥రక్త॥
14. మూలము అన్నిటికిని సునీలమని కనిపెట్టరా -చాలగాకనిపెట్టి
బ్రహ్మ సముద్రమై మోదించరా॥ ॥రక్త॥
15. రామభక్తిని విడువకను శ్రీరామతత్వము దెలియరా - కామవర్గము
నణచినీలో కామజనకుని నమ్మరా ॥రక్త॥
16. ఇంతయంత యనగరాని యనంతరాముని జూడరా - కంతువలలో
జిక్కబోవక యఖండ తత్వము నొందరా ॥ ॥రక్త॥
17. వాసిగా శ్రీరెడ్డిసుబ్బయ దేశికులనుడాయరా - డాసిసత్కృప
వడసి ముక్తిశావుజేరి సుఖించరా ॥ ॥రక్త॥

## (82) ఎందుకే మనసా యీ బాధ - తత్వము (*****)

ఎందుకే మనసా యీ బాధ- తన్నెరుగ జేయని శాస్త్రములతోటి గాథ
1. కారణ గురుపాదసేవ - భవకడలి తరింపసేయను గట్టినావ ॥ఎందుకే॥
2. తనలోను వెలుగొందుజ్యోతి దాని దెలియనేర్చినదే బ్రహ్మజాతి
తనకేల ఇతర విభూతి - ఈ తనువుపై మానము తరలుటె నీతి ॥ఎందుకే॥
3. వాయువు నిల్పితే యోగం -దానివశము జేసి చూదామంటె రోగం ॥ఎందుకే॥
4. కను హృదయములోని రూపం - యదిఘనమైన హైరణ్య కాంతిప్రతాపం ॥ఎందుకే॥
5. అక్షరద్వయమే పవిత్రం- దాని యనుసంధానమే భవలతాలవిత్రం
పక్షివాహనుని చరిత్రం -దాని పఠియించుచుండేదె పరిశుద్ధగాత్రం ॥ఎందుకే॥

## (83) మానసంబా బ్రహ్మపథమున - తత్వము

1. మానసంబా బ్రహ్మపథమున మరిగి మరిగి చరింపవే
మరిగి మరిగి చరింపవే సన్మార్గమున వర్తింపవే ॥మానసంబా॥
2. బ్రహ్మవిష్ణుమహేశ్వరాదులు బ్రహ్మమనుచును జూడవే-
చూచుచును తానగుచు నెప్పుడు శూన్యమై చెడిపోవకే ॥మానసంబా॥
3. అపరిమితమైనట్టి పథమును ఆనుకొని బ్రతికుండవే
పుట్టుగిట్టురహితమైన పూర్ణపథమది బొందవే ॥మానసంబా॥
4. అట్టిదిట్టిదనుట కేరికినలవిగాకనె యున్నది- పాపయార్యుల
కరుణచే నది బడయవచ్చే ధనమది ॥మానసంబా॥
5. వ్యాపకంబై సర్వదిక్కుల ప్రాపకంబైయున్నది
చూపులకు నందకను గురునకు సూక్ష్మమై తానున్నది ॥మానసంబా॥

6. రెడ్డిసుబ్రహ్మణ్యుడిదియును – లెస్సగా వచియించెను –
అడ్డువొడ్డులేని గురుకరుణంచు నీవై యుండవే ॥మానసంబా॥

## (84) నారాయణ గురురాజమంత్రమే

1. నారాయణ గురురాజమంత్రమే నమ్మి భజించవే ఓ మనసా।
సారమైన శ్రీరామ నామమే స్మరించవే ఓ మనసా॥ ॥నారాయణ॥
2. కేశవ మాధవ గోవిందా శ్రీకృష్ణాయనవే ఓ మనసా।
దేశికేంద్రుకృప నుపదేశమొంది శ్రీశ్వరుని గాంచవే ఓ మనసా॥ ॥నారాయణ॥
3. ఆరుపువ్వుల సంచరించు రాయంచదెలియవే ఓ మనసా।
తీరములను మూడింటదాటి – సహస్రార మొందవే ఓ మనసా॥ ॥నారాయణ॥
4. దేవకినందన దేవదేవయని ధ్యానము చేయవె ఓ మనసా।
నీవనీవెయై నిండుకు నుండి సునీల మొందవే ఓ మనసా ॥ ॥నారాయణ॥
5. అచ్యుతమాధవ యనాదిపురుషా హరిహరియనవే ఓ మనసా।
కుత్సిత గుణములు వదలివేసి గురుగుహను జేరవే ఓ మనసా॥ ॥నారాయణ॥
6. అపారపాపారణ్యంబులకును అగ్నివంటిదే ఓమనసా। గాఢాగ్నివంటిదే ఓమనసా॥
ఆ పాపములకును చివరభాగమున నంటి యుండవే ఓ మనసా॥ ॥నారాయణ॥
7. చూపుల కూర్ధ్వవ్యాపకమైన జ్యోతిని చూడవె ఓ మనసా–
వ్యాపకమైనదాని యందునే – జ్ఞాపకముంచవో ఓ మనసా॥ ॥నారాయణ॥
8. ఆదిమధ్య బహిరంతరమందున అచలమొందవే ఓ మనసా।
మోదముతో నది చూచిచూచి ప్రమోదమొందవే ఓ మనసా॥ ॥నారాయణ॥
9. శ్వాసబంధమును జేసి సుషిరమున జేరి ప్రాకవే ఓమనసా।
దేశికులే అదిమోక్షమార్గమని తెలిపియుండిరే ఓ మనసా॥ ॥నారాయణ॥
10. భక్తిమార్గమును విడువబోక హరిభజన చేయవే ఓ మనసా–
శుక్తి కరచిత్రభ్రాంతి జగంబుల చిక్కబోవకే ఓ మనసా॥ ॥నారాయణ॥
11. రక్తితోను గురురాయుని కృపచే లక్ష్యమొందవే ఓ మనసా।
వేదార్థంబులు ఉపనిషత్తులు వెదకి చూడగా ఆదిజ్యోతియె
ఆపోజ్యోతియై ఆడుచున్నదే ఓ మనసా ॥ ॥నారాయణ॥
12. హరిహర బ్రహ్మాదులకిదె యాటపట్టుగదె ఓమనసా।
తరుగు పెరుగును. నరుగు– వెలరుగను కరుగులేనిదే ఓ మనసా॥ ॥నారాయణ॥
13. మండలముల మూడింటిపైని కడుమర్మమైనదే ఓ మనసా–
అండపిండ బ్రహ్మాండంబంతట నిండి యున్నదే ఓ మనసా॥ ॥నారాయణ॥

14. ఏడుపువ్వులకు మిగులుచు నాపై -యచలమైనదే ఓ మనసా।
ఇడాపింగళా నాడులపై నొకమేడయున్నదే ఓ మనసా ॥ ॥నారాయణ॥
15. మేడలోను సునీలమేఘమున మెరయుచున్నదే ఓ మనసా।
పంచదశాక్షరిరీతి షోడశి యభావమైనదే ఓ మనసా -
అభావమైననూ ద్వాదశాక్షరీ అచల సారమే ఓ మనసా॥ ॥నారాయణ॥
16. పుట్టుగిట్టులు గాంచరాని మేల్‌మెట్ట దెలియవే ఓ మనసా ।
మెట్టు జేరితే పుట్టు గిట్టులిక పొందకుందువే ఓ మనసా॥ ॥నారాయణ॥
17. సాధులు పొందే సత్యమిదేయని సన్నుతించవే ఓ మనసా।
బాధలుగాథలు లేనిదిదే యని - ప్రమోదమొందవే ఓ మనసా ॥ ॥నారాయణ॥
18. కదలిని ముంచిన కడవకులోవెలి - గంగవిధంబౌ ఓ మనసా।
తడయక నావిధితత్వముండునని తరచి చూడవే ఓ మనసా॥ ॥నారాయణ॥
19. అడ్డువొడ్డు విరహితమౌ పరమాత్మయౌదువే ఓ మనసా।
రెడ్డిసుబ్బరాయుండు బల్కెనిది - లెస్సగవినవే ఓమనసా॥ ॥నారాయణ॥

## (85) ఉన్నదే పరిపూర్ణమని - తత్వము

1. ఉన్నదే పరిపూర్ణమని నీయూహచే కనిపెట్టరా - యెన్నశక్యము
గాని బ్రహ్మైక్యమును - పొంది యుండరా ॥ ॥ఉన్నదే॥
2. తాను తానై యున్న శుద్ధతత్వ మొందుచునుండరా - నీలతో
యదమధ్య నిలచి నిర్గుణంబును నొందరా ॥ఉన్నదే॥
3. చాలగాన చలాబ్ధియందు స్తబ్ధమై నిలుచుండరా - కోటి
సూర్యులమించి వెల్గు త్రికూటమందు జేరరా ॥ఉన్నదే॥
4. మాటిమాటికి ప్రణవనాద ధ్వనులమర్మము యోచించరా-
పాపయార్యుల కరుణచేతను బడసినది ఇదియేనురా ॥ఉన్నదే॥
5. వాసిగా శ్రీరెడ్డిసుబ్రహ్మణ్య వాక్కుల వచ్చిన ధనమిదియెరా-
ఉన్నదే పరిపూర్ణమనినీ - యూహచే కనిపెట్టరా॥ ॥ఉన్నదే॥

## (86) శ్రీకరంబుగ గురుని దయతో - శ్రీరామతత్వము

1. శ్రీకరంబుగ గురుని దయతో చెప్ప బూనితి రామతత్వం ॥
2. ఆంజనేయుని హృదయ గుహలో అంటియున్నది రామతత్వం॥
3. వల్మికోద్భవు హృదయిగుహని వాసమైనది రామతత్వం
4. విష్ణుభక్తుల హృదయమందున విడువకున్నది రామతత్వం
5. పరమ మహాఋషి జనాళి కెప్పుడు పరమ మైనది రామతత్వం

6. ఆరు పూలయందు దిరిగే హంసయే శ్రీరామతత్వం
7. కుండలాగ్రమునందు వెలుగు పండువెన్నెల రామతత్వం
8. మండలంబులు మూడు దాటితే -అఖండ వెల్గేరామతత్వం
9. వెండికొండ దొరకు నెప్పుడు వేద్యమైనది రామతత్వం
10. దేహములు తానన్నవారికి దెలియబడదీ రామతత్వం
11. సోహమే బ్రహ్మంబటంచును చూడతగినది రామతత్వం
12. గణపతికి ఆధారభూతముగాను వెల్గును రామతత్వం
13. బ్రహ్మకును నాధారభూతమగుచు నుండును రామతత్వం
14. హరికి నాధారభూతంబగు నీరామతత్వం
15. రుద్రునకు ఆధారభూతమై కడుభద్రమైనది రామతత్వం
16. జీవాత్మతత్వము తానయై సచ్చివము నైనది రామతత్వం
17. మరియు ఆజ్ఞేయమున పరమాత్మయైనది రామతత్వం
18. నిత్యశివమై సత్యమై సునీలమైనది రామతత్వం

## (87) శుద్ధబ్రహ్మోపాస్తి చేత - తత్వము

1. శుద్ధబ్రహ్మోపాస్తి చేత తొలిసూరులరుగు పథమందవలెన్ - ఇత్థాత్రిని
పరబుద్ధి మాని - గురుబుద్ధి బూనికన్ గృడ్డుమధ్య సత్కళలు మించి
సద్వస్తు వగుచు - పరిశుద్ధ ॥శుద్ధబ్రహ్మో॥
2. ఆరు పువ్వులను, మీరి వారి ప్రభలారసి సద్గురు- వారిజ
గుహలో- జేరిద్వైతమును - మీరి పరాత్పరశుద్ధ ॥శుద్ధబ్రహ్మో॥
3. అన్నికళలు సత్సన్నపు దిడ్డిని - వన్నెకెక్కి య-త్యున్నత
సత్పుల వన్నెల పగిదిని- నున్నబయలులో -కన్నుదెరచిదా-
నన్న యాత్మలో తత్వమెరిగి- పరిశుద్ధ - ॥శుద్ధబ్రహ్మో॥
4. వేదచతుష్టయ వాక్యార్థంబను - భూతినొంది- సుజ్ఞాతము
నాను స్యూతమనుచు- తనచేతో వీధిని సంతసించి
జల- జ్యోతిరసోమృత- మాది భూతసంభూతంనుగని ॥శుద్ధబ్రహ్మో॥
5. పంచిదశివలెను- నెంచి షోడశిని -ద్రుంచిద్వాదశిని
నుంచిలోన - ధ్యానించి నిష్టతో గాంచి యచలమును
ఖండరహిత పరిశుద్ధ ॥శుద్ధబ్రహ్మో॥
6. బాయక రెడ్డిసుబ్బయ గురుకృపను - మాయ సంస్కృతిని
కాయజాలములు - హేయమనుచు మదిలో నెంచు
య్యచల శివము నారాయణుడనిగని ॥శుద్ధబ్రహ్మో॥





## (88) మూలములేనట్టి యెరుకకు - తత్త్వము (*****)

1. మూలములేనట్టి యెరుకకు - మూలమేమియులేదంటంచును - కీలకముగ్గురు
కృపనుదెలిసీ - కేవలాత్మను జెంది సతతము -మేలుకొనవే। జీవా। మేలుకొనవే॥
2. దేహమాత్మలరెంటినీ యీ తెలివిచే కలరీతిదెలిసియు -కుహకపు
విద్యలను జెందక -గురుని కృపచే నచలపథమున మేలుకొనవే। జీవా।మేలుకొనవే॥
3. కర్మయుగ్మ భ్రాంతిరహితాఖండమచల మనంతమనిగని -చిన్మయాత్మ
కతీతమని నీచిత్తవికసిత పద్మమందున -మేలుకొనవే - జీవా। మేలుకొనవే॥
4. నీవు నేనను భ్రాంతియును నీ భావమందున దగులనీయక- భావమును-
నభావమును గానీ బ్రహ్మమచలంబనుచు మదిలో। మేలుకొనవే- జీవా। మేలుకొనవే॥
5. భూతపంచకమునకు పూర్వమై- పూర్ణమై రాణింపుచున్నది- విదితమముగను
నిల్పిచూడగ ప్రథమదర్శనమైన దిదుగో॥మేలుకొనవే- జీవా। మేలుకొనవే॥
6. బొత్తిగాలేనట్టి గురుతు పూర్ణలక్ష్యంబనుచు దెలిసియు - సత్తుచిత్తులు
రెండుగానే నీ సారమచలంబనుచు మదిలో మేలుకొనవే -జీవా। మేలుకొనవే॥
7. పరమపదమనగాను నిదిగో -నరుగుపెరుగులేక -సప్తావరణములకును -మీరియున్నది
వాసుదేవుని తత్త్వమిదియని ॥ మేలుకొనవే । జీవా । మేలుకొనవే॥
8. పంచదశివలె షోడశనిగని -నంచితంబుగ ద్వాదశిని లోనుంచి యనవరతంబు
మరువక - ద్రుంచిప్రకృతియుగంబు నిరతము -మేలుకొనవే । జీవా। మేలుకొనవే॥
9. క్షరమునకును -నక్షరమునకును పరముగా నెలకొన్న శివమును - గురుకటాక్షము
చేతగని-సద్గురు పథంబున నిల్చిసతతము - మేలుకొనవే -జీవా। మేలుకొనవే॥
10. భాసురంబుగ రెడ్డిసుబ్బయ దాసుని చేపట్టి బ్రోచెడి - దేశికేంద్రుని కరుణచే
నుపదేశమొందీ పథమున - మేలుకొనవే జీవా। మేలుకొనవే॥

## (89) పరమపదమిదె - తత్త్వము (*****)

1. పరమపదమిదె బయలటంచును పరమఋషులనుకొన్నదీ-
గురుతునిల్పక చూచువారికి గుట్టుతానై యున్నది ॥పరమపదమిదె॥
2. మూడుమూర్తులు - మూడుశక్తులు- మూడుగుణములుగాని దీ-
మూడవస్తలు యాదిగాగల త్రిపుటిముక్తంబయినది ॥పరమపదమిదె॥
3. పంచభూతములకును పూర్వమై భద్రమైతానున్నది -
ఎంచశక్యముగాదు ఇదిగో యచల పరమపదంబిదీ ॥పరమపదమిదె॥
4. ఎల్లకాలములందు మరియును - ఎల్లదేశములందునా
ఎల్లకాలమునొక్క రీతిని - ఏకముగనిండున్నది ॥పరమపదమిదె॥

5. వేదవేదాంతములు చదివియు వెదకినా గనరానిదీ -
వాద భేదములేక సద్గురువరుని గనగ వచ్చినదీ - ॥పరమపదమిదె॥
6. అంటుముట్టూలేకనెకప్పుడు -దంటబాసీ యున్నది -
కంటికీ కనరానిదృష్టీ ఖండవర్జితమైనది ॥పరమపదమిదె॥
7. మద్య - సుర-భంగు-పానమత్తులకిది గనరానిదీ
సాధుబోధితమగుచు నెప్పుడు -సాక్షియైనాగానిదీ ॥పరమపదమిదె॥
8. సూక్ష్మసూకము గుచ్చుటకును - సందులేకనుయున్నదీ
వన్నెలన్నీ మీరి కేవల బ్రహ్మరూపంబైనదీ ॥పరమపదమిదె॥
9. తానుతానను నీవునేనను తత్వము గాకున్నదీ -
మానమభిమానములు లేకను- మర్మమీబయలయినదీ ॥పరమపదమిదె॥
10. ముప్పది ఆరింటిపైని ముఖ్యమై తానున్నదీ చెప్పశక్యముగాదు
ఇదుగో చలనరహితంబైనది ॥పరమపదమిదె॥
11. ఎరుకబ్రహ్మంబన్నవారికి యెన్నడూగనరానిదీ-
నిరుకుగనుగొన్నట్టి భక్తనిపుణులకు దోచుచున్నది ॥పరమపదమిదె॥
12. అహమాత్మా భ్రాంతి గలయా దీనులకు వశపడనిదీ - సోహ
మాత్మలు మీరి యెవరికి జూడశక్యముగానిదీ ॥పరమపదమిదె॥
13. కంటిపాపలచేతనెప్పుడు గానవచ్చే నెరుకిదీ-
అంటకను నిలుచుండు దేనికినైన నవవరతంబిదీ ॥పరమపదమిదె॥
14. తనువు నేననువారికెప్పుడు తలచనలవియుగానిదీ
తనువురోసిన తత్వవేత్తల తెలివియైననుగానిదీ ॥పరమపదమిదె॥
15. ఇంత అంతనిజెప్పుటకునిది-నలవియును గాకున్నదీ-
అంతటా సంపూర్ణకేవల ఆత్మ పరమైయున్నదీ ॥పరమపదమిదె॥
16. మూలరహితంబైన యెరుకా- జోలిదలచకయున్నదీ-
ఫాలభాగపు దృష్టికైనా బట్ట నలవియుగానిదీ ॥పరమపదమిదె॥
17. ఆత్మలోకాలైనవని బయలెన్న డెరుగకయున్నదీ ఆత్మచే
పరమాత్మ జూచితే- ఆవలీబైలయినదీ ॥పరమపదమిదె॥
18. శ్వాస చక్షూ- మనసు నిలిచితె- శేషము తెలివైనది-
శేషమా - తెలివీని - దెలిసితె -చలనరహితంబైనదీ ॥పరమపదమిదె॥
19. తలలు బెంచియు తపస్సులైనను దలచ నలవియు గానిది కలక
వృత్తులు దృంచ గురు నీకభ ముఖంబై యున్నది. ॥పరమపదమిదె॥





20. బాహ్యసన్యాసంబు జేసేవారి కలవియు గానిదీ –
భావరహితంబయిన గురువుల భాగ్యమై తానున్నదీ ॥పరమపదమిదె॥
21. నారికేళఫలంబునుండిన నీరు రీతెరుకైనదీ –
సోముగనుగొన్నవారికి సాక్షియై నాగానిదీ ॥పరమపదమిదె॥
22. కల్ల సంసారాబ్ధి ములిగిన కల్మషులకు గనరానిదీ–
ముల్లు గుచ్చను సందులేకను ముక్తియే తుది యైనది ॥పరమపదమిదె॥
23. మాయలోపల జిక్కువారికి మర్మగోప్యంబైనదీ–
మయా మాయముగాను జేసిన మర్మమచలంబైనదీ ॥పరమపదమిదె॥
24. సాంఖ్యతారకాతీత సాధన జనులలో బడకున్నదీ–
పంకరహితంబైన పరమా– భాగవత పరమైనదీ ॥పరమపదమిదె॥
25. మాటిమాటికి సంశయించే మూర్ఖులకు గనరానిదీ–
మాటలకు యుక్తులకు జిక్కక మర్మమీబయలయినదీ ॥పరమపదమిదె॥
26. ఆరుమతముల సంహరించే ధీరులకు పరమైనదీ –
ఆరుమతముల జిక్కు వారి కలవియు గాకున్నదీ ॥పరమపదమిదె॥
27. యెన్ని చదువులు చదివినా –నొక ఎరుకరూపంబయినదీ–
ఎరుకబాసిన – ఎరుకదెలసిన – యేమియనరాకున్నదీ ॥పరమపదమిదె॥
28. అష్టసిద్ధులు గోరువారికి – కష్టతరమై యున్నదీ
దిట్టమౌ సద్గురుని బోధచె – బట్టబయలై యున్నదీ ॥పరమపదమిదె॥
29. పంచభూతా భూతగుణముల బో– నరయగను తానున్నదీ।
అంచితంబుగ చలికి ఎండకు అలసటేమియులేనిది ॥పరమపదమిదె॥
30. నిగమశాస్త్ర పురాణయుక్తులు నెరుకకే వినసొంపవి–
నెరుకబాసిన మానవుల కిది నిండు పూర్ణంబైనదీ ॥పరమపదమిదె॥
31. కోటిప్రళయంబులకు నైనా – కందకనుబైలున్నదీ–
మాటలూ వేయేల నింకా – మర్మమచలంబైనదీ ॥పరమపదమిదె॥
32. విష్ణుబ్రహ్మేశులకు నైనా– విమలపదమనదగినదీ–
కట్టబడకను యముని చేతను– పట్టియుండందగినదీ ॥పరమపదమిదె॥
33. బట్టబయలై బ్రహ్మమెప్పుడు– బాగుగానుంచున్నదీ –గుట్టు
దెలియక – యమునిచేతను పట్టుపడిచనుచున్నదీ ॥పరమపదమిదె॥
34. ఆరుపదవుల గోరువారికి అంటకెప్పుడునున్నదీ
ధీరువీషట్కంబు ద్రుంపగ తెలివియు లేకున్నదీ ॥పరమపదమిదె॥

35. శివునికీ - కేశవునికైనా - సిద్ధపదమైయున్నది
భవము మృత్యువులనెడి - లతలకు బరివా-రూపకమైనది ॥పరమపదమిదె॥
36. వాసనత్రయయుక్తునకు నిదివశము పడకనెయున్నదీ-
దేశికేంద్రుని కభిముఖంబుగ తెరిపితె దీటైనదీ ॥పరమపదమిదె॥
37. మూడుమతములవారలకునీ - మొదలుగనరాకున్నదీ-
సాధుసేవితమగుచు నిది సంపూర్ణవస్తువైనది ॥పరమపదమిదె॥
38. ఆదిమధ్యా తుదియులేక ననాది రూపంబైనదీ - పలుకు,
బుద్ధికి నంటదిదుగో - పరమపదమనదగినదీ ॥పరమపదమిదె॥
39. చూపు - రూపూ- ప్రాపులేకను చూడశక్యముగానిదీ-
ఏమి లేకను నిండియున్నది - యచలపదమనదగినదీ ॥పరమపదమిదె॥
40. కావి కోకలు జడలు దాల్చే కర్ములకు గనరాని దీ।
పటకు చిత్తంబు నకు నంటని పరబ్రహ్మము రూపిది ॥పరమపదమిదె॥
41. సందు సందున పిక్కటిల్లి - పొందశక్యముగానిదీ
అందరూ దానందు దిరిగిన - అదియునెరుగక యున్నదీ ॥పరమపదమిదె॥
42. ముందువెనుకిరుప్రక్కలందున పూర్ణమై తానున్నదీ-
సందియంబులు మానిచూడగ సాక్షియూగాకున్నదీ ॥పరమపదమిదె॥
43. నూరుక్రతువుల జేసినయిది -నూహకంటక యున్నదీ
మారుబల్కదు. చూడుడింకా- మర్మమెందుకుబైలిదే ॥పరమపదమిదె॥
44. కాటుకాపిట్టలకు నావలనీవలాఖంబైనది
సూటిరహితంబైన చూపే- సూరి- సేవితమైనదీ ॥పరమపదమిదె॥
45. పంచముద్రలలోను జిక్కే పరులకును గనరానిదీ-
అంచితంబుగ వెతుకనేటికి అంతటా బైలైనదీ ॥పరమపదమిదె॥
46. కర్కసీతర్కములచేతను కదపనలవియుగానిదీ -
నిక్కముగ గురుభక్తి చేతను నిజము గనుపడుచున్నదీ ॥పరమపదమిదె॥
47. పాపపుణ్యభ్రాంతి జిక్కిన పరులకిది గనరానిదీ-
తపము జపములు చేయువారికి తరముగాకనుయున్నదీ ॥పరమపదమిదె॥
48. మోక్షభ్రాంతియు గల్గువారికి మొదటికే గనరానిదీ-
దీక్షబోవకయున్నవారికి దిక్కుగనరాకున్నది ॥పరమపదమిదె॥
49. మూడువేళల సంధ్యవార్చే మూఢులకు గనరానిదీ
జూడనూ గనవచ్చు-సద్గురురూఢితానైయున్నది ॥పరమపదమిదె॥

50. ఎన్ని యాత్రలు జేసినాయిది, అరయ నలవియు గానిదీ-
తన్నుదా దెలసిన తెలివియై -సున్న బయలైయున్నది ॥పరమపదమిదె॥
51. శిలలు -ప్రతిమలు దైవమనియెడు -చనయిలకు
గనరానిదీ తలపులేమియు లేక పరమా తత్వ రహితంబైనది ॥పరమపదమిదె॥
52. అన్నివెలుగులు దీనియందే నంటి యుంటక యున్నవీ-
అంటినంటని బుద్ధి నీదీ -ననిశము - గనదగినది ॥పరమపదమిదె॥
53. ఇల్లువాకిలి రోసియుండే యతులకు లోబడినది -
పతితులై ప్రకృతికి జిక్కిన -బడయుటకు తరమవనిదీ ॥పరమపదమిదె॥
54. పుణ్యతీర్థములందు మునిగే మూర్ఖులకు గనరానిదీ
నాణ్యమౌ పరమాత్మకావల నచలమై పరమైయున్నదీ ॥పరమపదమిదె॥
55. అష్టగయలుజేయు ఆత్మభ్రష్టులకు గనరానిదీ-
నిష్టరహితంబైన వస్తువ నిండి-పండీయున్నదీ ॥పరమపదమిదె॥
56. కల్ల సంసృతి నమ్మియుండే-ఖురములకు గనరానిదీ
యెల్లకాలము యేకరీతిగ నిండిబైలై యున్నదీ ॥పరమపదమిదె॥
57. మాయ ఎరుకే విశ్వమౌనని -మర్మమెరుగకయున్నది
హేయగుణము - లహేయగుణముల అంటకంతట యున్నది ॥పరమపదమిదె॥
58. యంత్రములు - మంత్రములు నమ్మే- ఎరుకకూ గనరానిది
వింతలేమియు లేకయున్నది - విమలపదమనదగినది ॥పరమపదమిదె॥
59. ఎరుకజేసిన వేదశాస్త్రము లెరుకకే వినసొంపది
ఎరుక బాసిన పిమ్మటను -యికమేమియుగాకున్నదీ ॥పరమపదమిదె॥
60. భక్తియుక్తి రక్తిగల్గెడు పామరులు గనరానిదీ-
శక్తిపూజలకైన లొంగదు-చంచలంబులు లేనిది ॥పరమపదమిదె॥
61. పరమపదకైలాస మనబడు గురువరేణ్యులచే నిది -
మరియు వైకుంఠాత్మపురమున - బడును విష్ణువు చేనిది ॥పరమపదమిదె॥
62. అరుగుపెరుగు కరుగులేకను - అజునివాసంబైనది
ఇదియు మూర్తిత్రయము - మర్మము నింతకంటెను లేనిదీ ॥పరమపదమిదె॥
63. రజ్జువందహిలేని యట్లనెయిజ్జగంబచలంబున
నొజ్జులాజ్ఞను నిజముగాంచితె -రజ్జువయినారీతిదీ ॥పరమపదమిదె॥
64. ఎండమావుల యందు వుదకంబేమిలేని రీతిగా
ఖండమందున జగము లేదని గాంచుచుండే విధమిది ॥పరమపదమిదె॥

65. వంధ్యపుత్రుడు పుట్టిపోయిన –విధమునాయీ ప్రకృతియు
బ్రహ్మమందున – బుట్టలేదన – భ్రాంతిజిత జ్ఞానంబిది ॥పరమపదమిదె॥

66. నేనుపుట్టనేలదటంచన –నచలయనుభవరూపిదీ –
నేను పుట్టీపోదునని నను నెరుకకే రూపంబిదీ ॥పరమపదమిదె॥

67. అచలపరమపదంబిదెప్పుడు – అరుగుపెరుగులు లేనిదీ
ప్రకృతి యుగ్మభ్రాంతి జిక్కిన –నరులకిది గనరానిదీ ॥పరమపదమిదె॥

68. మూలమూలేనట్టి యెరుకకు – మూలమేలేకున్నదీ
కీలకము బయలనుచు దెలిసిన కేవలయాత్మెయున్నదీ ॥పరమపదమిదె॥

69. లక్ష్య రహితం బయలటంచును – దక్షిణామూర్తియన్నది
దీక్షగనియా దీక్షవదలిన –దివ్యతత్వము బయలిదీ ॥పరమపదమిదె॥

70. శేషపరమపదంబు బయలని వృషభుడు పలికిందిదీ
పశువులై చెడిపోకగాంచు డీ బ్రహ్మభావము బైలిదీ ॥పరమపదమిదె॥

71. మున్నుఖట్వాంగుడను భూపతి – మోక్షమును పొందిందిదీ –
మరియు శుకుడుత్తర సుతునకు –మర్మమని దెల్పిందిదీ ॥పరమపదమిదె॥

72. యాజ్ఞవల్క్యుడు జనకభూపతికిచ్చిన –పరమపదంబిది
మరియు సాందీపుండు చక్రికి మర్మమని దెల్పిందిదీ ॥పరమపదమిదె॥

73. వెండియును కృష్ణుండు రుక్మిణి సమ్మతించిన పరమిదీ
మరియు భీష్ములు ధర్మరాజుకు మర్మమని తెల్పిందిదీ ॥పరమపదమిదె॥

74. చిత్తమలరగ దత్తగురుడూ– శిద్ధులకు తెలిపిందిదీ
మత్తులై చెడిపోకదీని మర్మము గనదగినదీ ॥పరమపదమిదె॥

75. వ్యాస నారద రుంధతీశుల వాక్సుధారసబోధిదీ –
మరియు ప్రాచేతసుల –సిద్ధుల మహిమ ఇదియై యున్నదీ ॥పరమపదమిదె॥

76. ఏమి చెప్పుదు సర్వఋషుల కనుమతంబై యున్నదీ–
మనువసూదిక్రతులకైనా మర్మమీ బయిలయినదీ ॥పరమపదమిదె॥

77. ఇంతకంటెను దెలియుటకును – నింకరయను నేమున్నదీ –
యున్నదని వాదించుకు మతుల యూహకు గనరానిదీ ॥పరమపదమిదె॥

78. మూలమూ లేనట్టి యెరుకకు మూలమూ లేకున్నదీ–
కీలకము బయలనుచు దెలసిన కేవలాత్మె యున్నదీ ॥పరమపదమిదె॥

79. నమ్మకము లేనట్టి వారికి నమ్మకము లేకున్నది–
నమ్మకము గల్గిన భక్తుల కంటితానైయున్నదీ ॥పరమపదమిదె॥

80. షోడసియును -పంచదశివలె శూన్యమైపోచున్నది
ద్వాదశాక్షరిక కదలకెప్పుడు- తరగకను నిలుచున్నది ॥పరమపదమిదె॥

81. గురువులకు గురుడైన -జగద్గురు విశ్వనాథుడూ
పరమపదమిది - యింతకంటెను పరమికను లేకున్నదీ ॥పరమపదమిదె॥

82. పాపయార్యుల బోధచేతను - భక్తులాపరమైనదీ
ఆమహామహుబోధ లేకను- నిదియంటదెవ్వరికైనను ॥పరమపదమిదె॥

83. శాశ్వతంబీయచలమని - గురువిశ్వనాథుడన్నది
పాపయార్యుని బోధచేతను -బడయవచ్చు నిజమిది ॥పరమపదమిదె॥

84. బ్రహ్మముతానగుచు రెడ్డిసుబ్రహ్మణ్య మూబలికిందిదీ
నమ్మకంబుగ జదివినను - ననుభవంబగుచున్నది ॥పరమపదమిదె॥

85. బ్రహ్మమూతానగుచు సుబ్రహ్మణ్యము పలికిందిది
నమ్మకంబు బూనలేకనరులు నరకమును గూలేరిదీ ॥పరమపదమిదె॥

## (90) అజ్ఞానంబును నణచి - నాదనామక్రియ రాగం

1. అజ్ఞానంబును - నణచి వేసిలోనాత్మ వెదుకుట నయంనయం ॥అజ్ఞానం॥
2. అజ్ఞానంబును నణచివేయకను - అజ్ఞత నొందుట భయంభయం ॥అజ్ఞానం॥
3. దేహమునందు అభిమానము ద్రుంచి -తెలివినొందుటేనయంనయం ॥అజ్ఞానం॥
4. దేహములందున మోహముచేతను- ద్రెళ్ళుచుండుటే భయంభయం ॥అజ్ఞానం॥
5. రోతకూటి బ్రతుకులు జూచి -యిదిరోసియుండుటే నయంనయం ॥అజ్ఞానం॥
6. పాతకములకును వెరువకెప్పుడును -పణతికిచిక్కుట భయంభయం ॥అజ్ఞానం॥
7. చెలులమాటలు చెవిబెట్టక నిశ్చలనమొందుటే నయం నయం ॥అజ్ఞానం॥
8. మరిచెలుల మాటలకు జిక్కిన -ముందుచేటువచ్చునది భయంభయం ॥అజ్ఞానం॥
9. సుఖదు:ఖంబుల కతీతమైన శుభముగాంచుటే నయం నయం ॥అజ్ఞానం॥
10. సుఖదు:ఖంబుల గూడుకుయుండి -శూన్యమొందుటే భయంభయం ॥అజ్ఞానం॥
11. తనువులేనని తలచబోవక పరతత్వమొందుటే నయం నయం ॥అజ్ఞానం॥
12. తుది తనువునేనని తలచుచుండి- మరితరలిపోవుటే భయంభయం ॥అజ్ఞానం॥
13. అపరోక్షంబున కతీతకేవల ఆత్మగాంచుటే నయం నయం ॥అజ్ఞానం॥
14. పరోక్షమందున భవుడు గలండని - పట్టియుండుటే భయంభయం ॥అజ్ఞానం॥
15. శ్వాసలయంబును -బిందుపరంబును- సిద్ధిగాంచుటే నయంనయం ॥అజ్ఞానం॥
16. శ్రీశైలంబును -చిదంబరంబును - శ్రమపడిన జూచుట భయంభయం ॥అజ్ఞానం॥
17. గంగాయమున సరస్వతులను కన్నుల గాంచుట నయం నయం ॥అజ్ఞానం॥

18. ఆ గంగాయమున సరస్వతులకునై కాశికిపోవుట భయంభయం ॥అజ్ఞానం॥
19. వాసిగ రెడ్డిసుబ్రహ్మణ్యవరదు నెరుగుట నయం నయం ॥అజ్ఞానం॥
20. భాసురముగ శ్రీపాపయశాస్త్రుల బోధమరచుటే భయం భయం ॥అజ్ఞానం॥

## (91) ఓహెూ బ్రహ్మచైతన్యమూర్తీ - తత్త్వము

1. ఓహెూ బ్రహ్మచైతన్యమూర్తీ - నిన్ను యేమని వర్ణింతునో బ్రహ్మమూర్తీ ॥ఓహెూ॥
2. సోహంభావము జెందినావు -జెంది దేహమూగానట్టి తెల్వియున్నావు ॥ఓహెూ॥
3. ప్రకృతి మాయంబైయున్నావు - వికృతిభావము నిరాకృతైనావు ॥ఓహెూ॥
4. బ్రహ్మాండములు నిండినావు-నిండి అండాతర్గతమందు నణువై యున్నావు ॥ఓహెూ॥
5. నీవెనీవై యుండినావు- యుండి భావముగూడి ప్రకృతైయున్నావు ॥ఓహెూ॥
6. మాయలోకము జేసినావు- జేసిమాయకూడా బ్రహ్మమని జెప్పినావు ॥ఓహెూ॥
7. మున్ను విద్యకలదన్నావు అని మన్నించకది మాయేనన్నావు ॥ఓహెూ॥
8. ఒకమాటు భక్తినన్నావు- మరియొకమాటు భక్తికాదచలమన్నావు ॥ఓహెూ॥
9. పదిహేను పదహార్లైనావు- మరియు పదిరెండుపాపయ్యగురుడే నన్నావు ॥ఓహెూ॥

## (92) గురుగుహ్యమిదిగో - శంకరాభరణ రాగం-అటతాళం

1. గురుగుహ్యమిదిగో - దత్తాత్రేయ వరగమ్య మిదిగో॥
2. గురుగుహ్యమిదుగో -సత్పరమాపదంబై సుస్థిరమై -
   గడుపూర్ణమై చలనారహితంబౌ ॥గురుగుహ్య॥
3. అతులిత వైరాగ్య స్థితిజెందుదానవ సుతుడు విష్ణునిభక్తి
   సుగతి జెందిన పరమ ॥గురుగుహ్య॥
4. సాంబమూర్తి మున్ను సత్యముఖంబాని-
   కాత్యాయినికి నమ్మకముజేసి బోధించు ॥గురుగుహ్య॥
5. సాందీపుడను ఋషిజలజాలోచనునకు -
   సందేహరాహిత్య సత్యమచలంబన్న ॥గురుగుహ్య॥
6. ఉత్తారసుతునకు - వ్యాసపుత్రుడుమున్ను -
   చిత్తచలన ముడుపుస్థిరమీ పూర్ణంబన్న ॥గురుగుహ్య॥
7. మన్ననతో బ్రహ్మకన్నబిడ్డడు తొల్లి- విన్నవించిన
   ధృవుడు మన్నించి తానైనా ॥గురుగుహ్య॥
8. అష్టదం శ్వేద్రదాహస్కర మనువులు -
   నిష్టలతోడ నుత్కృష్ట మచలంబన్న ॥గురుగుహ్య॥

9. సూతూడు ద్విజులాకు –నీతితోడుత
పరంజ్యోతిని మీరు నవనీతా పరంబన్నా ॥గురుగుహ్యా॥
10. వాసిగ రెడ్డిసుబ్రహ్మణ్యమూర్తికి –
పాపయార్యులు బోధపరచిన పరతత్వ ॥గురుగుహ్యా॥

## (93) ఏకాలమునకేమి జరుగునో–తత్వకీర్తన–బిళహరి రాగం–అటతాళం

1. ఏకాలమునకేమి జరుగునో–ఎవరికి తెలుసు–ఏకాలమనకేమి జరుగునో॥
2. విధిని గడుపంగవిధికినే –దుర్ఘటితమని బుధులంద్రు అయ్యో ॥ఏకాలమున॥
3. దాశరథి లిపినములకరుగగ– దశరథుడు మృతుడయ్యె గాననేకాలమున ॥కేమి॥
4. భావజాంతకురాణి – మఖమున భంగమొందెను గానకటకటా ॥ఏకాలమున॥
5. నరుడు కూబరుడునూ మద్దితరువులై జన్మించిరయ్యో ॥ఏకాలమున॥
6. చిత్రకేతుడు వృత్రుడాయెను– శర్వునీ సతిశాపమున అయ్యో ॥ఏకాలమున॥
7. కృష్ణుడే శంబరుని చేతను కూలిగతుండయ్యె నయ్యో ॥ఏకాలమున॥
8. కాళిదాసుండమితతేజుడు –గణికచే మృతుడయ్యె కట్టా ॥ఏకాలమున॥
9. పరశురామునిజనకు –హయహయ నరపతులు ధరగూల్చిరయ్యో ॥ఏకాలమున॥
10. అంగనాంగనలు గూడి– ఋష్యశృంగుతపము జెరిచి నారయ్యో ॥ఏకాలమున॥
11. సాధువుల శాపమున మరియు యాదవులు నసియించిరయ్యో ॥ఏకాలమున॥
12. జలజసంభవుసోదరుడు –మునుజలధరునిచే నీల్గెనయ్యో ॥ఏకాలమున॥
13. జాతితప్పి పాండవులు నజ్ఞాతవాసము జెందిరయ్యో ॥ఏకాలమున॥
14. ధాతవంశజులయిన దనుజుల –కోతులూహింసించెనయ్యో ॥ఏకాలమున॥
15. మాన్యుడౌయభిమాన్యుడు సామాన్యుడై పోయెనయ్యో ॥ఏకాలమున॥
16. అర్కకులజుని చేత తొల్లియజ్ఞదత్తుండీల్గెనయ్యో ॥ఏకాలమున॥
17. మాగధుడు వాయజునిచేతను –మరచిపోయెను గానకట్టా ॥ఏకాలమున॥
18. శాశ్వతంబుగ విశ్వనాథుని చెంతను –నెడబాసితయ్యో ॥ఏకాలమున॥
19. బ్రహ్మముతాననక – రెడ్డి బ్రహ్మమేనని మోసపోతిని ॥ఏకాలమున॥

## (94) సర్వమూ మాయేసుమీ – తత్వము–సారంగ రాగం

1. సర్వమూ మాయేసుమీ– పరికించితే నీసర్వము మాయేసుమీ ॥సర్వమూ॥
2. సర్వమునూ దెలసియున్నా– సాక్షియైనా మాయేసుమీ – యాపూర్వ
ఋషి సేవితమునౌ– సంపూర్ణయచలం బొకటి దక్క ॥సర్వమూ॥
3. నేను నేననబోకుమీ– నీలోనతానైనాను నేననబోకుమీ–
మేను తానులు రెండునూ సజ్ఞానరూపభ్రమలు సుమీ –
యామేను తానును బోవును విజ్ఞానరహితంబొకటి దక్క ॥సర్వమూ॥





4. సూటియావిద్యేసుమీ - ముమ్మాటికిని యేసాధనామరిచుండుమీ
సూటిలు మీటీటలు -నమ్మియు సూనృతంబులు గావు నొక్కటియునై
నిండున్న బ్రహ్మాఖండరూపంబొకటి దక్క ॥సర్వమూ॥

5. స్మరణలు ప్రకృతేసుమీ- యీ దృశ్యబింబస్ఫురణలు -మాయే
సుమీ- ప్రకృతి దృశ్యములన్ని తుదకు ప్రళయకాలము నందు
బోవును- ప్రకృతి వికృతులు లేని బ్రహ్మము బట్టబయలొక్కటియుదక్క ॥సర్వమూ॥

6. మడ్డియవిద్యేసుమీ- ఓ వెర్రిమనసా జిడ్డుదేహము విడువుమీ
గొడ్డురాలికి పిల్లలుట్టి- కూలిపోయిన విధము ప్రకృతిది -
రెడ్డిసుబ్రహ్మణ్య గురుని లెస్సబోధొక్కటియు దక్క ॥సర్వమూ॥

## (95) అజ్ఞానంబను అంధకారమున - అసావేరిరాగం

1. అజ్ఞానంబను అంధకారమున -అణగియుండమనకేలనయా ॥అజ్ఞానం॥
2. విజ్ఞానంబను కౌస్తుభమణినీ -విడచియుండ మనకేలన యా ॥అజ్ఞానం॥
3. సారరహిత సంసారగహనమున -సంచరించుట మనకేలనయా ॥అజ్ఞానం॥
4. ధైర్యము చెడి మాయ కార్యములెప్పుడు-తలచుచుండ మనకేలనయా ॥అజ్ఞానం॥
5. తలచుచుండి వైతరణియందున -తగుల పడిపో మనకేలనయా ॥అజ్ఞానం॥
6. గర్భనరకముల ననుభవించుచును -ముక్తికి విడమనకేలనయ ॥అజ్ఞానం॥
7. కష్టమొంది నుత్కృష్టము వదలి కలవరించమన కేలనయా ॥అజ్ఞానం॥
8. మూత్రగుంటకేముచ్చటించుచును - ముక్తిని విడమనకేలనయా ॥అజ్ఞానం॥
9. సూత్రధారి నొక్కప్పుడు నైనా చూడకుండ మనకేలనయా ॥అజ్ఞానం॥
10. యేహ్య గుణములకు తనువు మూలమని-యెరుగకుండ మనకేలనయా ॥అజ్ఞానం॥
11. బాహ్యంబులకును బంధువులని లోబడి యుండుట మనకేలనయా ॥అజ్ఞానం॥
12. సూటిదప్పి-పొట్టకూటికి బ్రతికి- కాటికేగ మనకేలనయా ॥అజ్ఞానం॥
13. వోటిమాటలకు హుంకరించుచును -బాటమరువ మనకేలనయా ॥అజ్ఞానం॥
14. భద్రంబుగ యోగనిద్రమరచి - మాయనిద్ర జెంద మనకేలనయా ॥అజ్ఞానం॥
15. క్షుద్రదైవములె సూరిమూర్తులని -చూచుచుండ మనకేలనయా ॥అజ్ఞానం॥
16. శౌచయుక్తమగు పాచతనవుకు శోభనములు మనకేలనయా ॥అజ్ఞానం॥
17. నీచజనులతో నిశ్చయార్థముల నిజము జెప్ప మనకేలనయా ॥అజ్ఞానం॥
18. వాచాబ్రహ్మం పలికేవారితో -వలపుజెంద మనకేలనయా ॥అజ్ఞానం॥
19. గోచీపాతకు చాలని తనువుల గోరుచుండ మనకేలనయా ॥అజ్ఞానం॥
20. తనువస్థిరమని తలచబోక తుదితరలిపోవ మనకేలనయా ॥అజ్ఞానం॥

21. అనుమానంబను అడవిలోపలను నిడుమల బడ మనకేలనయా ॥అజ్ఞానం॥
22. కడగానక మాయాకారంబులోకమని -కట్టుబడుట మనకేలనయా ॥అజ్ఞానం॥
23. వాసిగా రెడ్డిసుబ్రహ్మణ్యవరదుని -విడ మనకేలనయా ॥అజ్ఞానం॥
24. భాసురముగ పాపయశాస్త్రుల - పాదమువిడ మనకేలనయా ॥అజ్ఞానం॥

## (96) పరవస్తు వేదయ్యా - వో గురువే - జాలికాంభోజిరాగము - అటతాళము

1. పరవస్తు వేదయ్యా- వో- గురవే- పరవస్తువేదోనా -కరమారసేయక -
   కరుణాతో దెల్పు - వేగమె నాకు యచలమౌ ॥పరవస్తు॥
2. అరుగుపెరుగు- కరుగు- తరుగులు లేకను వెరువాకుమని
   జెప్పి వరమైన పదమునౌ ॥పరవస్తు॥
3. మాయలన్నిటి ద్రుంచు నుపాయముగా నాకిమ్ము -
   వేయివిధంబుల వేసరితి నయ్యయ్యో ॥పరవస్తు॥
4. తనువస్థిరంబని తలచనేరకమాయ -
   వనధిలోపల గ్రుంకి నినుగానసైతిని ॥పరవస్తు॥
5. భాసురంబుగ రెడ్డిబ్రహ్మన్న సుతుని - సుబ్రహ్మణ్యు బ్రోచే-
   పాపయార్యుల కృప ॥పరవస్తు॥

## (97) ఇదుగోనుచూడు బ్రహ్మము - శంకరాభరణం రాగం - అటతాళము

1. ఇదుగోనుచూడు- బ్రహ్మము బట్ట బయలంచు వాడూ ॥బ్రహ్మము॥
2. మదములణంచుచూ- మౌనిరాజులు మున్ను- ముదము
   తోడు తాశుద్ధ మోక్షమన్న వస్తు ॥ఇదిగో॥
3. ఖంబే బ్రహ్మమురా - నీక్షింపను సు-ఖంచేతానదిరా- ఖంబు
   బ్రహ్మంబని కనుగొన్నవారికి- దంబరహిత పరమతత్వమైన-సత్య ॥మిదిగో॥
4. వాదంబుమాను సంపూర్ణపరమంబే -ఖంబంచు బూను- వాదభేదంబులు -
   సాధూసజ్జనులకు గాథగానుండును- గనుక బుద్ధినివీడి ॥ఇదిగో॥
5. దేశికుగనుమీ - సుబ్రహ్మణ్యాధీశుని గనుమీ- భాసురంబుగ
   పాపయ్యేశుని మరువక- దాసుడవై- భక్తిజేసి పరాత్పరం ॥ఇదిగో॥

## (98) ఖం బ్రహ్మమని నమ్మియుండు - బిళహరిరాగం - అటతాళం

1. ఖం బ్రహ్మమని నమ్మియుండు- ప్రకృతీ -కారణంబులు బుద్ధిబెండు ॥
2. ఖం బ్రహ్మమనుచూను -కన్నులాతాబూని - నిర్మలాంత:కరణ నిజమునూ సేవించి ॥ఖం॥

3. అంతాతానని మదినమ్మా- మూలయజ్ఞానవృత్తులు జిమ్మా యింతఅంత
జెప్పుటలవీకాని వస్తుమంతనంబును జూచి - మధురము గ్రోలుచు ॥ఖం॥
4. యెన్నివిధములనైన నీవు- ప్రకృతిని నమ్మాకుయిక నీవులేవు- మన్ననతోడుతా
సన్నపు దిడ్డిలొ పున్నమ చంద్రుని పొడగాంచితానైనా ॥ఖం॥
5. మడ్డీవారల నమ్మబోకు- నల్లాగుడ్డాకు నావలరేఖా- ఒడ్డూలేని
వస్తు వంతట జూచుచు- రెడ్డిసుబ్రహ్మణ్య లెస్సైన పరమునౌ ॥ఖం॥

## (99) నారాయణుని దివ్యరూపం

1. నారాయణుని దివ్యరూపం - బ్రహ్మశంకరాదుల కాత్మదీపం ॥
2. నారాయణుని దివ్య- నాత్మచిద్రూపము -
కోరికాతోడుతా గొలుచూట విధి ॥శ్రీమన్నారాయణుని॥
3. మున్ను ప్రహ్లాదుడు - ఆపన్నుడైవేడగా -కన్నతండ్రిని
దునిమి కరుణించు ॥శ్రీమన్నారాయణుని॥
4. లంకేశు తమ్మునీ రాజుగా జేసినా-
పంకజాప్తకులజు పరమ పూరుషు ॥శ్రీమన్నారాయణుని॥
5. పాంచాలి సభలో నాపన్నత మొందగా -
కాంచనాంబరము కరుణాతో నొసగిన ॥శ్రీమన్నారాయణుని॥
6. దంతియూధవునిమున్ దరిజేర్చి బ్రోచిన
కంతునిగన్న శ్రీకాంతుని ఓంనమో ॥శ్రీమన్నారాయణుని॥
7. ధృవుడనేబాలుడు దృఢమయిన భక్తిచే -
నభయమిమ్మనగాను -నవ్యయపదమొసగిన ॥శ్రీమన్నారాయణుని॥
8. సురలు దైతేయులు సుధకూనై- క్షీరాబ్ధి దరువాగా
మందారగిరి మోయు ఓం నమో ॥శ్రీమన్నారాయణుని॥
9. పాల వారాశిబెన్ - పాము పైబవళించి -కీలకాము-
మునిజనాళికి దెల్పు ॥శ్రీమన్నారాయణుని॥
10. అలనాడు బలిని మూడడుగులడిగి - భువిలోపలికి
ద్రొక్కి -త్రివిక్రముడౌ నమో ॥శ్రీమన్నారాయణుని॥
11. చూపులలోపల - పాపలనడుమాను - ఆపోజ్యోతై
యంతా వ్యాపించు ఓం నమో ॥శ్రీమన్నారాయణుని॥
12. అచలమవ్యయ కేవలాత్మరూపము - తో
యేభజనైనా లేక సంపూర్ణమునౌ ॥శ్రీమన్నారాయణుని॥




13. పృథివిలో రెడ్డిసుబ్రహ్మణ్య మదిలో సత్-
చిద్విలాసాముతోనూ, నద్వైత బ్రహ్మమౌ ॥శ్రీమన్నారాయణుని॥

## (100) చల్లా కొనరమ్మా - సతులార - శంకారభరణ రాగం

1. చల్లా కొనరమ్మా -సతులార- కమ్మని చల్లా కొనరమ్మా॥
2. సఖియలారా మీరు -చల్లా కొనరమ్మా- మీయుల్లాములో శాంతిపల్లవించును ॥చల్లా॥
3. బ్రహ్మదేముడు యోగా-పరబ్రహ్మనిష్ఠాచే -నిర్మలుడై కడుప, నిండాత్రావిన ॥చల్లా॥
4. పాలసాగరమునందు - నీలదేహుడు తొల్లి- చాలయోగా సుప్తిచాలించిద్రావిన ॥చల్లా॥
5. వెండికొండ దొరవేదాంతమును జెంది- తమిదీరగను కడుపునిండాగ్రోలినమంచి ॥చల్లా॥
6. అమరూలుదనుజూలు -అంబూధి తరువగ శ్రమదీర్చ బ్రోచిన- చలనరహితంబౌయా ॥చల్లా॥
7. వసువులు మనుసప్తఋషులూ బ్రాహ్మణులూను -వాసిమీరగద్రావి-వలసిరిబ్రహ్మమీ ॥చల్లా॥
8. ఆరుచక్రములలో హంసమర్మము దెల్పి- తీరత్రయమున -సుస్థిరుని జేసెడుమంచి ॥చల్లా॥
9. ఆదిమధ్యాంతము లసలూలేక దెల్గే- పాదుజూపి- బ్రహ్మమోదము జేయు యీ ॥చల్లా॥
10. ధరణిలోపల ముప్పదారోతత్వము మీరి- వేరేమిలేనట్టి వేదాంత మునుజేయు ॥చల్లా॥
11. కరుణాతో రెడ్డిసుబ్రహ్మణ్య -సద్గురుకటాక్షము నాత్మగుట్టు గనుగొన్నయీ ॥చల్లా॥

## (101) పెరుగూ కొనరమ్మా - ఓ పణతూలారా - శంకారభరణ రాగం

1. పెరుగూ కొనరమ్మా- ఓపణతూలారా మీరు - పెరుగూ కొనరమ్మా॥
2. పెరుగు కొనరమ్మా- పెరుగుకొన్న ప్రకృతీ-
విరిగి సచ్చిచ్ఛుఖాకరమూ జేర్చి పరమా కైవల్యమిచ్చుయీ ॥పెరుగు॥
3. పెరుగు కొనరమ్మా- తొలుత పంచభూతా -తత్వాము జూపి
యే పలుకైనా లేనంచా పరమొసగు ॥పెరుగు॥
4. ఊర్ధ్వకుండలిజేర్చి ఉభయప్రకృతులుద్రుంచి
సార్థక్యమొనరించు సద్గురు కృపబట్టి ॥పెరుగు॥
5. ముద్రపంచకమందు- మోక్షకాంతనుజూపి -
నిద్రావిజితాయోగ నిద్రా నొందించు యీ ॥పెరుగు॥
6. పదిహేనక్షరముల -పరికించి జూచితె -
పదియారునారీత్రై పదిరెండు బైలౌయీ ॥పెరుగు॥
7. భాసురంబుగ రెడ్డిబ్రహ్మన్నాత్మజు హృదయా-
తోషముగ విరించు దోషారహితంబౌ ॥పెరుగు॥

## (102) వెన్నగొనరమ్మా-కమ్మని మంచి వెన్నగొనరమ్మా - శంకరాభరణ రాగం

1. వెన్నగొనరమ్మా- కమ్మని మంచి వెన్నగొనరమ్మా - వెలదులారా మీరు ॥వెన్న॥
2. వెన్నగొనరమ్మా - కన్నులనల్కమను - సన్నంపుదిడ్డిలో
   నెన్నుచూ యోగులు నెరిగి సేవించే యీ ॥వెన్న॥
3. ఆగమోపనిషత్సుధాంబుధి- అరసి బాగుగా మధియించి
   పట్టుకొచ్చితి వెడి ॥వెన్న॥
4. నల్లపక్షులు తమకు - నిల్లుజేసుకురోజు -
   నెల్లఋషులు ఆత్మ- నారగించు విమల ॥వెన్న॥
5. బట్టబయలుగ మంచి భాగ్యముగనుగొని -
   నిష్టమీరుచు - నూపద్రష్టలై సతతమీ ॥వెన్న॥
6. ధరణిలో రెడ్డివీధాతన్నతనయు సుధాత -
   నుపనిషదుక్తి -దరచి తెచ్చిన శుద్ధ ॥వెన్న॥

## (103) పాలుగొనరమ్మా - వీరభక్తి - పాలుగొనరమ్మా

1. పాలుగొనరమ్మా- వీరభక్తి సుధాకీలుగనరమ్మా -పాలుగొనరమ్మా ॥
2. ఓపణతులారా మీకు -వాలాయముగ ముక్తివనిత చేకురును ॥పాలుగొనర॥
3. ప్రహ్లాదనారద పరమభాగవతులు- ఆహ్లాదమున కడునభిరుచిని కనుగొన్న ॥పాలుగొనర॥
4. మూడారువాకిళ్ళు- ముకిళించి భ్రూమధ్య
   మేడలోపలమెలగె మెళకువనిచ్చునీ ॥పాలుగొనర॥
5. పంచవింశతి గురుతులెంచి -పరతత్వము -
   పొంచి వర్గములను ద్రుంచి-గాంచుచు మీరై ॥పాలుగొనర॥
6. పుండరీకాక్షుని భ్రూమధ్యమున నిల్పి- నందాంతర్గతజ్యోతి కావలపరమౌ ॥పాలుగొనర॥
7. కరుణతో రెడ్డిసుబ్రహ్మణ్య గురునాకుశరణని - భక్తితో సేవించి సతతమీ ॥పాలుగొనర॥

## (104) రక్తినరకమనుచు దెలియరా - కేదారగౌళరాగము

1. రక్తినరకమనుచు దెలియరా- ఓ జీవమా - విరక్తి సర్గమనుచు జూడరా ॥రక్తి॥
2. రక్తి నరమనుచు గనక - రాజసాత్మ బుద్ధిచేత -కర్తనేను -
   భోక్తనేను -కర్మ నేననకు ఛీఛీ ॥రక్తి॥
3. రక్తికంటె నరకమే- తల్లిదండ్రి- సుతులు సుతులు -
   దాతలు చిన్మాతలైన తర్లిపోవు వేళ తనదు దరికి నెవరు రారు ఛీఛీ ॥రక్తి॥
4. శుక్లరుధిర యుక్తమౌ - శుద్ధతనువు నేననుట- అక్రమంబెగాని
   పరమాత్మ గనుటకాదు అబ్బే ॥రక్తి॥




5. గర్భనరకమందు నిలవిగాని కష్టమొందినెపుడు
దుర్భరోగ్రసంస్కృతమున దు:ఖ మొందనేల ధూధూ ॥రక్తి॥

6. మూత్రసంయుతంబు -మే-నపవిత్రమనుచు తెలియలేక -గాత్ర
మందు నాశచేత కామము వర్జింపకున్న ॥రక్తి॥

7. అన్నియోనులందు నీవు - నవతరించిపెరిగి తుదకు- మన్నుగలయు
టెంత ఘూతో మర్మము కనవేమి అయ్యో ॥రక్తి॥

8. ఎల్లబాంధవులును తనకు - యముని భటులుగా నెరుంగలేక -
యిళ్ళు వాకిళ్ళు నమ్మి నెరుకను విడనాడియుండే ॥రక్తి॥

9. పంచభూతయుతము దుర్బలమునైన తనువుదీని నెంచ నేహ్యములకు
పుట్టినిల్లు - ఛాత్తేరీ - ఛీఛీ ॥రక్తి॥

10. యోగరాజమైన - రాజయోగభావమెరిగి నెపుడు -
రాగలోభపుంజముల నిరాకరించలేకయున్న ॥రక్తి॥

11. భక్తితోను హరికి పూజ రక్తిమీర శాయకెపుడు -
శక్తిమాయలకును జిక్కి చలనము నొందించుమాయ ॥రక్తి॥

12. శివుని హృదయపద్మమందు స్థిరముగాను పూజచేసి
భవహరోం హరాయటంచు బట్టి యుండనేరనట్టి ॥రక్తి॥

13. హరిని -శివుని- ననవరతము ఆత్మ పీఠమందు నిల్పి -
స్మరణజేసి మేనుమరచి -పరవశమెరుగనట్టి ॥రక్తి॥

14. దేహమందు దిరుగుచున్న -సోహంభావమెరుగలేక
మోహవార్థిలోన మునిగి మూర్ఖత చెడిపోవునట్టి ॥రక్తి॥

15. మాయలోన బుట్టి పెరిగి -మాయమర్మమెరుగలేక -
నన్యాయకృత్యములనుజేసి- నవ్యయునీక్షింపనట్టి ॥రక్తి॥

16. అంబుకళల రెంటిజూచి - ఆత్ముడనుచు దలచియా -
కుంభిలోన పరమశివోహం బటంచు దలచకున్న ॥రక్తి॥

17. నిరంజనంబచలమంచు - నిగమచయము బల్క దాని -
తలపుమరచి శుద్ధ పరమతత్వరూప మెరుగనట్టి ॥రక్తి॥

18. ఖంబ్రహ్మమనుచు శ్రుతియకల్మషముగబల్కను-
సూఖంబునొందలేక - భూరి దు:ఖంబు నొందునట్టి ॥రక్తి॥

19. మూడుమూడు పూలయందు - నాడుచున్న హంసగనక-
నాడనాడ తిరిగి దిరిగి నజ్ఞత చెడిపోవునట్టి ॥రక్తి॥

20. వెయ్యి రేకులావృతంబునౌ – వేదపుష్పమునకు
శేషశయ్య గలుగ – నాదిగురుని చర్చచేసి చూడనట్టి ॥రక్తి॥
21. పంచముద్రలందు – విష్ణు– భవుని కళలు చూడలేక కంచి
కాళహస్తి కాశికరిగి శివుని హరిని గనని ॥రక్తి॥
22. పదియునేనక్షరముల భాతి పదియునారు జూచి –
పదియురెండక్షరముల పట్టి గుట్టెరుగకున్న ॥రక్తి॥
23. బ్రహ్మరూపుడగుచు రెడ్డి సుబ్రహ్మణ్యమునకు – బోధసేయు
పరమపురుషుడైన పాపయ్యవరుని– హరిని నెరుగనట్టి ॥రక్తి॥

## (105) పరిశుద్ధ బ్రహ్మము పరికించగల్గెను – అసావేరి రాగము

1. పరిశుద్ధ బ్రహ్మము పరికించగల్గెను –పరమ సద్గురుకరుణచే
పరిశుద్ధ బ్రహ్మము పరికించగల్గెను ॥
2. పరమ పరిపూర్ణం బవాచ్య మభేద్య మక్షర మప్రతర్క్యము
నిరతిశయ నిజస్వప్రకాశ నిరామయాచల నిర్గుణంబౌ ॥పరిశుద్ధ బ్రహ్మము॥
3. ధర్మాధర్మములు లేక కర్మాకర్మములు లేకను – నిర్మలంబుగ
నిశ్చలంబుగ నిండుకొని నిర్ద్వంద్వమైన ॥పరిశుద్ధ బ్రహ్మము॥
4. ఖండాఖండములు గాకను నిండినిశ్చలనాదియయ్యి–
ఎండమావుల వంటి లోకమెన్నడూ ఎరుగంగలేని ॥పరిశుద్ధ బ్రహ్మము॥
5. ఉదకజ్యోతులమధ్య నెప్పుడు – నూహరూపముతోడ వెల్గుచు
విదితముగ భువనత్రయంబుల కదలకను సృష్టించుచున్న ॥పరిశుద్ధ బ్రహ్మము॥
6. మౌనమే ధరియించి పిమ్మట – మాటలేకను తాను యుండిది–
ఔను కాదను శబ్దజితమై – యంతటా తానగుచునున్న ॥పరిశుద్ధ బ్రహ్మము॥
7. మాన్యనుత శ్రీరెడ్డిసుబ్రహ్మణ్య హృదబ్జమందున శూన్య
పరిపూర్ణ వివర్జితంబై సూనృతంబుగ వెల్గుచున్న ॥పరిశుద్ధ బ్రహ్మము॥

## (106) బ్రాహ్మణులై నిలపుట్టినందుకు – శంకరాభరణ రాగం

1. బ్రాహ్మణులై నిలపుట్టినందుకు – బ్రహ్మజ్ఞానము నెరుగవలెన్–
నిర్మలమైన బ్రాహ్మణులయితే నిశ్చల తత్వము జూపవలెన్ –
సన్మార్గముననుసార మెరిగితే చిన్మయరూపము – దెలుపవలెన్ ॥బ్రాహ్మణులై॥

2. యజ్ఞములందు నయజముల జంపి -అగ్నిహోత్రముకు
ఆహుతిజేయుదు రజ్ఞత చేనిది యమరులకని ఋత్విక్కుల
మంత్రము ఋజువులటంచును. సిగ్గులేక ఇది సిద్ధంబనయా-
"ప్రజ్ఞానంబ్రహ్మేస్మి"యని శృతి పరాకునొందిన॥ ॥బ్రాహ్మణులై॥
3. ఓంభూర్భు వస్వాహా యనుచును- ఓంకారంచే ప్రణవంబనుచును
ఓ మితి యక్షరంబనుచును - ఓంతత్సతు బ్రహ్మము- ఓంతత్సదితి-
మరుతని -ఓంతత్సత్యము. ఓమితి ఓం- ఓమాపోజ్యోతీరసోమృతం -
బ్రహ్మేభూర్భువస్సవరితియనుచు- చదువుచునుండే ॥బ్రాహ్మణులై॥
4. అన్ని చదువులును ననిశము చదువుచు మంత్రంబై యలరిన వాని
నెరుగక -తన్ను బొగడుకుంటూ తానేదో తెలియక పూర్ణ భావమును
పొడగాంచలేక - "పూర్ణమనంత: పూర్ణ: కుంభ
జలార్ణవే"యను శృతి నెరుగుచు నయ్యే ॥బ్రాహ్మణులై॥
5. బ్రహ్మైతా రెడ్డి సుబ్రహ్మణ్యదాస వరదు దేశిక కృప నుపదేశ మొంది
యే యుపాసనలయినను గోసివేసి - శుభ సదుపాయ
ముక్తీశుడు తానై "అనంతపూర్ణమిదం - పూర్ణాచల
సముద్ర మనంత" మని నెరుగుచునయ్యే ॥బ్రాహ్మణులై॥

## (107) అంతా బ్రహ్మమెకాని

1. అంతా బ్రహ్మమెకాని సుమంతాయినా కొదవా వేదాత్మాచే పరికించినా ॥అంతా॥
2. మంతానామందున్న మహిమముల్ -మంత్రాముల్ ఖమాఖ్యండారూపంబూ ॥అంతా॥
3. అపరోక్షపారోక్ష- యజపాజపంబూలు- కపటనిష్కపటా- సుకర్మాకర్మంబులూ ॥అంతా॥
4. పంచాభూతంబులు -పంచావస్థలు మరి -పంచబ్రహ్మలునూ -
ప్రాపంచమంతయు జూడ ॥అంతా॥
5. ముక్తిత్రయంబును శక్తిత్రయంబును. భక్తిత్రయంబును వృత్తిత్రయంబును ॥అంతా॥
6. పంచదశషోడశి. పరమపదద్వాదశి-అంచితంబుగ ఘటమూ కావాలనీ వాల ॥అంతా॥
7. భాసురంబుగ రెడ్డిబ్రహ్మన్న సుతునకు -పాపయార్యులు మెసగు
పరమపదమును జూడు ॥అంతా॥

## (108) అంతా బ్రహ్మమఖండరూపమిది - అసావేరి రాగం- అటతాళము

1. అంతా బ్రహ్మమఖండరూపమిది - అచలముగనవే ఓ మనసా॥ ॥అంతా॥
2. చింతసరిత్పతి లోపల మునిగి శ్రమలజెందకే ఓ మనసా-
కాంతలు రెంటికి నావలనుండే ఘనుని గాంచవే ఓ మనసా ॥అంతా॥
3. ఈషణత్రయవలన నిలలో జిక్కి ఇడుములొందకే ఓ మనసా-
దేశికేంద్రు వరఅంఘ్రి పద్మములు తెలివిని గనవే ఓ మనసా- ॥అంతా॥

4. తాపత్రయమున నిలలో జిక్కి మోసమొందకే ఓ మనసా-
దాసబుద్ధి తద్దాసత్యమునను దోసిలొగ్గవే ఓ మనసా- ॥అంతా॥
5. కాటుక పిట్టల చోటనున్న - వధూటిని గనవే ఓ మనసా-
ముమ్మాటికిదే గురుముక్తి పథంబని మ్రొక్కుచుండవే ఓ మనసా ॥అంతా॥
6. వాసిగ రెడ్డిసుబ్రహ్మణ్య వరదుని గనవే ఓమనసా-
దోషరహిత సంతోష వార్థిలోనోలలాడవే ఓమనసా ॥అంతా॥

## (109) బ్రహ్మవీధిని జూపరయా - తత్త్వము (*****)

1. బ్రహ్మవీధిని జూపరయా - ఓబ్రాహ్మణులార - బ్రహ్మవీధిని జూపరయా
బ్రహ్మవీధిని జూపకనే - సుబ్రహ్మణులమనగా నేటికి - ఓంత్వమేవ
ప్రత్యక్షం బ్రహ్మాసియను శ్రుత్యుక్తెరిగినందులకు ॥బ్రహ్మవీధిని॥
2. పద్మమేదో దెలుపరయా- సహస్రవికసిత పద్మమేదో జూపరయా -పద్మ
మేదో జూపనేరక ప్రముఖులమని జెప్పనేటికి -"ఓం పద్మకోశ ప్రతీకాశగ్ం
హృదయం చాప్యధోముఖం" బనుశ్రుతి మీరెరిగినందులకు ॥బ్రహ్మవీధిని॥
3. జన్మమేదో దెలుపరయా - ఉత్తమ విప్రజన్మమేదో దెలుపరయా - జన్మ
మేదో తెలియకను -జనశ్రేష్ఠులమని బలుకనేటికి - జన్మశుక్లశోణిత
యుక్తం - సర్వజన్మనాం" -అనుశ్రుతి మీరెరిగినందులకు ॥బ్రహ్మవీధిని॥
4. మూలమేదో దెలుపరయా - చైతన్యజాత మూలమేదో జూపరయా-
మూలమేదో దెలియక మీరు - మోక్షమే మాదనగనేటికిల "ఓంనమూలం
నాస్తి - ప్రజ్ఞానం - శరీరం కారణం నచ -కార్యకారణ రూపాణాం ప్రపంచం
నాస్తి సర్వదా" యనుశ్రుతి మది నెరిగినందులకు ॥బ్రహ్మవీధిని॥
5. విశ్వమేదో దెలుపరయా- తత్సంభవస్థిత విలయమేదో జూపరయా-
విశ్వమేదో దెలియకను - సువిప్రజనుల మనగనేటికి - ఓం విశ్వతశ్చక్షురుత
విశ్వతోముఖో - విశ్వతోబాహురుత విశ్వతస్పాత
అనుశ్రుతి మీరెరిగినందులకు ॥బ్రహ్మవీధిని॥
6. ప్రణవభాసము - జూపరయా- ఆప్రణవమందున ఆత్మయేదో దెలుపరయా-
ప్రణవభాసము తెలియనేరకను- ఘనులమేమని బల్కనేటికి - "ఆపోజ్యోతీరసోమృతం
బ్రహ్మ- భూర్భువస్సువరోం" -అనుశ్రుతి మీరెరిగి నందులకు ॥బ్రహ్మవీధిని॥
7. పురుషుడెవరో జూపరయా - ఆపురుషునిలో హృత్పుండరీకము
దెలుపరయా- పురుషుడెవరో దెలుపకనే -పరిపూర్ణులము మేమనగా
నేటికిల- "క:పురుష:స్వయం భూర్విష్ణురితి- అంగుష్ఠమాత్ర:

పురుష: సార్థాంగుష్ఠ:- పర్వాంగుష్ఠ:- పర్వతదర్ధ -అణుమాత్ర:
ప్రమాణం - ధ్యాయంతివిష్ణుం-పురుషం పురాణం" -
అను శ్రుతి మీరెరిగినందులకు ॥బ్రహ్మవీధిని॥

8. హంసనెలవును జూపరయా - జూపుచు పరమహంస నడకను
దెలుపరయా - హంసనడకను దెలుపకనే -పరిశుద్ధార్యులమని
పలుకనేటికి - హంసహంస: పరమహంస స్సోహం హంస:సోహం
హంస:- హంసహంసాయవిద్మహే పరమహంసాయధీమహి - తన్నో
హంస: ప్రచోదయాత్ - హంసహంసేతియో బ్రూయాత్ - హంసో
నామసదాశివ: అనుశ్రుతిమీరెరిగినందులకు ॥బ్రహ్మవీధిని॥

9. మూడుమూర్తులను జూపరయా - వారికిపైనా - మోక్షలక్ష్మిని దెలుపరయా
మూడుమూర్తులను దెలుపనేరక- ముఖ్యులమేమనగనేటికిల- ముదముతో
సబ్రహ్మ సశివస్సహరిస్సేంద్రస్సోక్షర: పరమస్స్వరాట్ - అనుశ్రుతి
మీరెరిగినందులకు ॥బ్రహ్మవీధిని॥

10. మోక్షమార్గము జూపరయా - చూపుచుజన్మమమృత భావము సేయరయా-
మోక్షమార్గంబేదో జూపక -దీక్షితులమని బల్క నేటికి ముఖ్యముగా - ఊర్ధ్వకుండలీ
మార్గవశాత్ - విస్ఫురచ్ఛందరహితాగ్ని మండల శిఖాస్థానోగ్రసేవితమహోగ్ర-
పరంజ్యోతి బడబానలంబను శ్రుతిమీరెరిగినందులకు ।బ్రహ్మవీధిని॥

11. ఆలయంబును జూపరయా- అందులో ఆత్మలింగమేదో దెలుపరయా
ఆలయంబేదో దెలియక -దేవాలయంబున కరుగనేటికి -దేహోదేవాలయ:
ప్రోక్తోజీవోదేవస్సనాతన: త్యజేదజ్ఞాన నిర్మాల్యం సోహం భావేన పూజయేత్-
అనుశ్రుతి మీరెరిగినందులకు ॥బ్రహ్మవీధిని॥

12. సత్పదార్థము దెలుపరయా -దానందుమెలగెడు స్వామియెవరో
జూపరయా -సత్పదార్థము దెలుపకనే -జగత్సాక్షిరూపుల- మనగా
నేటికిల- సారాంశమునౌ - ఓం తత్సదితి బ్రహ్మం- ఓంపరం-
పదమితి పరం పదం -ఓమితి-ఓం - అనుశ్రుతి మీరెరిగినందులకు ॥బ్రహ్మవీధిని। 7

13. తారకంబును దెలుపరయా- దానందుపరమతత్వమేదో జూపరయా-
తారకమును దెలుపనేరకను - తత్వసిద్ధుల మనగనేటికి- ప్రథమం
తారకాకారం- ద్వితీయందండ ముచ్యతే- తృతీయం కుండల్యాకారం-
చతుర్థం అర్థచంద్రికం- పంచమం బిందు సంయుక్తం- ప్రణవం
పంచలక్షణం- బనుశ్రుతి మీరెరిగినందులకు ॥బ్రహ్మవీధిని॥





14. మూలస్థానము దెలుపరయా - దానందుమెలగే కీలకమును జూపరయా-
మూలస్థానము దెలుపగ నేరక - సంపూర్ణులమని జెప్పనేటికి- నీలతోయద మధ్యస్థా
ద్విద్యుల్లేఖేవ భాస్వరా - నీవారశూకవత్తన్వీ పీతాభాస్వత్యణూపమా తస్యా శ్శిఖాయా మధ్యే పరమాత్మాత
వ్యవస్థిత: యను సూత్రం బెరిగినందులకు ॥బ్రహ్మావీధిని॥

15. జ్ఞానమేదో దెలుపరయా- దానందు సుప్రజ్ఞానమేదో జూపరయా జ్ఞానమేదో
దెలియక -నజ్ఞాన వార్థిని మునుగనేటికి - 'జ్ఞానానందమయం దేవం-నిర్మల
స్ఫటికాకృతిం - మేనేక్షతతేశృణోతీదం - జిఘ్రతివ్యాకరోతిచ -సాధ్యాసాధ్యం
విజానియ్యా త్తత్ప్రజ్ఞానముదీరితం - అను సూత్రం బెరిగినందులకు ॥బ్రహ్మావీధిని॥

16. సూత్రమేదో జూపరయా- గాయత్రీదేవికి గాత్రమేదో దెలుపరయా-
సూత్రమేదో తెలియకను - శ్రుతులను మరిజదువ నేటికి -
ఓం శుభ్రం నీలవిద్రుమయుక్తం హేమాదికళానిబద్ధ రత్నమకుటమ్"
అని గాయత్రీధ్యాన శ్రుతిమీరెరింగినందులకు ॥బ్రహ్మావీధిని॥

17. త్రిపుటినవకము దెలుపరయా- అందున దిరిగి తేజమేదో జూపరయా-
త్రిపుటి నవకము దెలియనేరకను - ధీరులామని బల్కనేటికి - ఓం
బ్రహ్మాంతర్గత బ్రహ్మ - బ్రహ్మాంతర్గతద్విష్ణు: బ్రహ్మాంతర్గత శ్శివస్తథా-
శివాంతర్గత శ్శివోం॥ అను సూత్రంబెరిగినందులకు ॥బ్రహ్మావీధిని॥

18. సూత్రమేదో దెలుపరయా - గాయత్రీ సూక్ష్మగాత్రమేదో దెలుపరయా-
సూత్రమేదో దెలుపజాలకను - భూసురులమేమని బల్కనేటికి- సశిఖాం
వపనం కృత్వా బహిస్సూత్రం త్యజే ద్బుధ: -బ్రహ్మసూత్రమిదం జ్ఞేయం-
సూత్రం నామపరంపదం - తత్సూత్రం ధారయేద్యోగీ సవిప్రోవేదపారగ:॥
అను శ్రుతి మీరెరిగినందులకు ॥బ్రహ్మావీధిని॥

19. స్వరమున కర్థము దెలుపరయా- దెలుపుచు అందున సారమేదో జూపరయా
స్వరమునకర్థము దెలుపనేరకను- సద్బ్రాహ్మణుల మనగా నేటికి - యోవేదా
జౌస్వర: ప్రోక్తోవేదాంతేచ ప్రతిష్ఠిత: తస్య ప్రకృతి వీనస్యయ: పరస్సగుహేశ్వర:
అను శ్రుతి మీరెరిగినందులకు ॥బ్రహ్మావీధిని॥

20. యజ్ఞమేదో దెలపరయా- ఆయజ్ఞమునకు నధిష్ఠుదెవరో జూపరయా- యజ్ఞమేదో దెలుపకను -
మీరజములను హింసించనేటికి - దేహాంతర అరిషడ్వర్గాది పశుచ్ఛేద: అనాహత ఓంకార నాదమంత్రం
-సుషుమ్నాంతర్గత కుండం బుద్ధి వృత్యాదిసమిధ -
చతురీవ్రీహిహోమ: తచ్ఛేషం స్వానుభూతి సోమపాన మహాపానం- త్రివేణీసాగర సంగమావ
భృతస్నానం ఇతిఆత్మ యజ్ఞంచ కర్తవ్య - బాహ్యాయజ్ఞం నకారయేత్
అను శ్రుతి మీరెరిగినందులకు ॥బ్రహ్మావీధిని॥

21. ఏకవస్తువు దెలుపరయా– అది దెల్పినాదగు– ఆత్మమవినము బాపరయా
ఏక వస్తువ దెలుపక –పరమాత్మ రూపులమనగా నేటికి– ఏకమేవా ద్వితీయం
బ్రహ్మ –అసౌ ఆదిత్యో బ్రహ్మ– సయశ్చాయం పురుషేయశ్చాసా వాదిత్యేస ఏక:
అను శ్రుతి మీరెరిగినందులకు ॥బ్రహ్మవీధిని॥
22. సమాధిలక్షణ దెలుపరయా – అసమానక యోగస్వాను భూతిని జూపరయా–
సమాధిలక్షణ దెలుపక– సచ్చారిత భూతుల మనగా నేటికి– ఆకాశం మానసం కృత్వా
మన: కృత్వా నిరాస్పదం –నిశ్చలంతం విజానీయాత – సమాధి మమృతాశనం –
అను శ్రుతి మీరెరిగినందులకు ॥బ్రహ్మవీధిని॥
23. అజపమేదో దెలుపరయా – దెలుపుచు అది నేననెడి కీలుజూపరయా–
అజపమేదో దెలుపక మేమాచార్యుల మని బల్క నేటికి– ఆత్మమంత్రస్య హంసస్య
పరస్పర సమన్వయాత్. యోగేన గతకామానాం– భావనా బ్రహ్మచక్షుతే
అను శ్రుతి మీరెరిగినందులకు ॥బ్రహ్మవీధిని॥
24. నిరంజనాత్మను దెలుపరయా –దెలుపుచు నాకు పరంపరాత్మను గూర్పరయా
నిరంజనాత్మను దెలుపనేరకను – నిగమము జదువ నేటికి– నిరంజనాయ విద్మహే
నిరాభాసయధీమహి– తన్నో సూక్ష్మ: ప్రచోదయాత్ – నిరంజనో నిర్వికల్పో – నిరాఖ్యాత
శుద్ధోదేవ ఏకో నారాయణ: – ఓం నమో నారాయణాయేతి మంత్రోపాసక:
అను శ్రుతి మీరెరిగినందులకు ॥బ్రహ్మవీధిని॥
25. తల్లిదండ్రుల జూపరయా– అది జూపి సంసృతి తారకంబును చేయరయా
తల్లిదండ్రుల మర్మము నరయక – ధాతముఖజుల మనగా నేటికి–యస్మిన్‌జాతే
భగేరమ్యే తస్మిన్నేవ భగేరమే– యామాతాసా పునర్భార్యా– యాభార్యా సా
జననీ తథా– య:పితాసపున:పుత్ర: య:పుత్ర: స్సపున: పితా–ఏవం సంసార చక్రేణ
మాపయంత్ర ఘటాదివ॥యనుశ్రుతి మీరెరిగినందులకు ॥బ్రహ్మవీధిని॥
26. కేవలాత్మను జూపరయా– అది తాననేటి కీలకమును దెలుపరయా–
కేవలాత్మకను దెలుపనేరక సేవనీయులమనగ నేటికి– ఆది మధ్యాంత శూన్యాయ–
అమలానంత మవ్యయం అచలాత్మాయ వాచ్యాయ – గురవే కేవలాత్మనే
అను శ్రుతి మీరెరిగినందులకు ॥బ్రహ్మవీధిని॥
27. దేశికార్థము దెలుపరయా – దెలుపుచు దేవాదిదేవుడెవరో జూపరయా–
దేశికార్థము దెలియక భూదేవతలమనగ నేటికి – గుకారశ్చాంధకార–
రుకారస్తేజ ఉచ్యతే – అజ్ఞానగ్రాసకం బ్రహ్మ గురుదేవ నసంశయ:
గుకారశ్చాంధకారస్తు– రుకారస్తన్నిరోధకృత అంధకారవినాశిత్వా–ద్గురురిత్య
భిధీయతే – అను శ్రుతి మీరెరిగినందులకు ॥బ్రహ్మవీధిని॥

28. అవాఙ్మాన సాత్మను జూపరయా –జూపుచు నాకు అదియు తానని జెప్పరయా–
అవాఙ్మాన సగోచరము జూపక – ఆత్మవేత్తల మనగా నేటికి– యతోవాచోని
వర్తంతే అప్రాప్య మనసాసహ – సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ
అనుశ్రుతి మీరెరిగినందులకు ॥బ్రహ్మవీధిని॥

29. తత్వమసిని జూపరయా– జూపుచు పరమతత్వ సిద్ధిని మనుపరయా –
తత్వమసియను శ్రుత్యుక్తిని దెలియక– తత్వవేత్తల మనగానేటికి– ఓం
భూతపంచక భువన చతుర్దశ చతుర్వింశతి తత్వాత్మక విలక్షణో ఉభయ
లక్ష్యార్ధాత్మ నీలతోయద మధ్యస్థ శిఖాస్థానమేవ అసిపదార్థ:
అను శ్రుతి మీరెరిగినందులకు ॥బ్రహ్మవీధిని॥

30. పంచదశిని దెలుపరయా – దెలుపుచు షోడశి భావమేదో జూపరయా–
పంచదశి షోడశిని దెలియక– ప్రకృతి పోకల జిక్కనేటికి –అంచితంబుగ
అమీ అంతర్బాహ్య దృశ్యప్రపంచం– స్వప్నవత్ –నిర్మూలనమేతత్ వియత:
జ్ఞానాచ్చరీరం నాస్తి॥ ఇత్యుపనిషత్తెరిగినందులకు ॥బ్రహ్మవీధిని॥

31. ద్వాదశాక్షరి దెలుపరయా– దానందుమెలగెడు ధన్యు లెవరోజూపరయా–
ద్వాదశాక్షరి దెలియనేరకను– ధన్యులము మేమనగ నేటికి –ఓం నమోభగవతే
వాసుదేవాయ– అమీ శూన్యాంబరశూన్యం సర్వంనాస్తి అమీరిక్తాంబర– ఆత్మ
పూర్ణమస్తి అను ఉపనిషత్తెరింగి నందులకు ॥బ్రహ్మవీధిని॥

32. పాపయార్యుని జూపరయా రెడ్డిధాతజ ప్రాపుయెవరో దెలుపరయా–
పాపయార్యుల దెలియకను– తాపసుల మేమనగా నేటికి – చిదాత్మా సర్వదేవేషు
వ్యాపితం జ్యోతి రూపకం సాజ్యోతిశ్చక్షురగ్రేచ గురునేత్రేచ పశ్యతి
అను శ్రుతి మీరెరిగినందులకు ॥బ్రహ్మవీధిని॥

33. మాన్యులెవరో జూపరయా– ఈలోకమున సామాన్యులెవరో దెలుపరయా–
మాన్యులెవరో దెలియక – సామాన్యవచనము లాడనేటికి– నాణ్యమౌ
శ్రీరెడ్డి సుబ్రహ్మణ్య గురుకృప పరబ్రహ్మంబు నొంది– ఓంసుబ్రహ్మణ్యమితి సుబ్రహ్మణ్యో
భవతు భవతు అనుశ్రుతి మీరెరిగినందులకు ॥బ్రహ్మవీధిని॥

34. కర్మమెవరికొ దెలుపరయా– యీలోకమున కర్మయేదో
జూపరయా – కర్మలెవరికొ దెలుపనేరక – కర్మఋుద్దైయుండ
నేటికి – నకర్మణా న ప్రజయాధనేనత్యాగేనైకే అమృతత్వమానసు:
అను శ్రుతి మీరెరిగినందులకు ॥బ్రహ్మవీధిని॥

35. విశ్వనాథుని జూపరయా– యీలోకమున విశ్వరూపుని దెలుపరయా–
విశ్వనాథ గురుని జూపకను – విద్వాంసుల మని బల్క నేటికి –

విశ్వరూపంచ విశ్వేశం సర్వాతీతం సదాశివం – సముక్త స్సర్వలోకేషు –
వేదవేదాంత నిశ్చితం కాశీపుర నివాసస్తు విశ్వనాధోజగద్గురు:
అను ఉపనిషత్తెరిగినందులకు ॥బ్రహ్మావీధిని॥

## (110) పరావాక్కుచే పరబ్రహ్మ

1. పరావాక్కుచే పరబ్రహ్మ మాంపాహిపాహి యనరాదా –పరావాక్కుచే
పరబ్రహ్మమును పరాకు నొందక మరీ మరీ ॥పరావాక్కుచే॥
2. పశ్యంతి వాక్కుతొ ఒరగేటి వృత్తులు– నశ్యంబలుమయం యవశ్యంబు
నూహను నాదియ మహమని మధ్యమ వాక్కును – మౌనంబుగా గని
విద్యావిద్యలకు మిగులాద్యంబు తానై ॥పరావాక్కుచే॥
3. వైఖరివాక్కున వాక్ర్కుచ్చుమాటలు – ఏకాకృతిగ గనియా
యెరుకేడలాయక– ధరను శ్రీరెడ్డిసుబ్బరాయునకు వరపరం
బొసంగ సద్గురుం భజించుచు ॥పరావాక్కుచే॥

## (111) గురుమహిమనీ వరయుచుండు మనసా

1. గురు మహిమనీ వరయుచుండు మనసా–
కరుణాకర కరుడగు శ్రీగురు లోమరువకు మనసా ॥గురు॥
2. గురుమహిమ లోనెరనమ్ముకుని – పరాకుపడ –కేమరక నిరతము
ధీరతతో నీ వారు పువ్వులమీరిన సహస్రారములోపల గూడి
సర్వంబునకు మీరి పూర్వంబుననుండి నిర్వాణ పథమున నిండి వెలింగెడి ॥గురు॥
3. అన్నింటికాధారము –నా మహాత్ముని గన్నవారి మేలెన్నడు విడువక మరువక –సప్తావరణము లొక
లిప్తలో బుహుగాఢ సుప్తినడంగగ చూచి సుఖించెడి ॥గురు॥
4. ఇడాపింగళానాడుల మధ్యను మేడను నుండి నీవాడాత్ముడని గని –
మోక్షమునకు సుషిరార్థరంబులోపల దీక్షితులగు మూముక్షువుల విడువక ॥గురు॥
5. క్షరంబునకు యక్షరంబునకును –మరి–బరంబు ముక్తికరంబటంచును
అంతా దరువగనంతా వెల్తిలేక విశాలమనంత మజంబగు ॥గురు॥
6. పూతమౌ రెడ్డి ధాతన్నసుతు – సుతానుభూతి కతీతము నౌ
సద్గురు మహిమ నీ వరయుచుండు మనసా ॥గురు॥

## (112) పెండ్లామె పెన్‌బూతము – (కనుగొంటిని వైదేహిని అనువరుస)

1. పెండ్లామె పెన్‌భూతము– గట్టుగగండు పెండ్లామెపెన్ భూతము॥
2. భుక్తికై యాచించి తెచ్చిన ధాన్యము – కళ్ళబడ్డను డబ్బు కాసుల కమ్మేటి॥ ॥పెండ్లామె॥

3. నాధుడింటలేక నవ్వుచూ పకపక- వీధి గుమ్మములోను - వేశ్యారీతిని నిల్చు ॥పెండ్లామె॥
4. ముందుగ మగనిని గొట్టి- మొత్తుకుంటూ పైగా-
నందరూ వచ్చు నట్లార్చేటి గయ్యాళి ॥పెండ్లామె॥
5. పతికంటే ముందుగ- పాన్పుపై శయనించి
మితిలేని నిద్రాతో మెలగుచూ నున్నట్టి గయ్యాళి ॥పెండ్లామె॥
6. ముఖమున నెపుడూ మోదమింతయు లేక- వికలాముబూనుమీ
యెక్కి యెక్కి యేడ్చే ॥పెండ్లామె॥
7. వాసిగా రెడ్డిసుబ్రహ్మణ్య వరదూడా- శేషాతల్పకు చింతాలేనట్టి ॥పెండ్లామె॥

## (113) యోగము - రాజాధిరాజాభోగము

1. యోగము - రాజాధిరాజాభోగము -
సహజా మనస్కా యోగము- రాజాధిరాజా భోగము ॥యోగము॥
2. రాగవర్జితమైన రామబ్రహ్మతత్వములో నొందగోరీ - జూచి-
వేగమున వైదళసరోరుహ వేగుచుక్కల మీరితానౌ ॥యోగము॥
3. యెల్లదిక్కుల నిండియుండిన -మచల భావ మహంబటంచును-
కల్ల ప్రకృతి ద్వయము నమ్మక ఖండ పరమపథంబు నొందెడి ॥యోగము॥
4. కన్న మనసును పవనమును లోహృత్సన్న దిడ్డిని జొనుపలో
బయలెన్నరాని - మత్పథంబై -యున్నదానిని - యెన్ని బొందిన ॥యోగము॥
5. మర్మమెరిగిన రెడ్డిసుబ్రహ్మణ్యమూదిన - భావమెరిగి-
చిన్మయాత్మకతీతమైన -పరశివము నొంది పలుకులుడిగిన ॥యోగము॥

## (114) హరిమర్మ మిదుగో గాంచవే

1. హరిమర్మ మిదుగో గాంచవే- మానసమా శ్రీహరి మర్మమిదుగో గాంచవే ॥హరిమర్మ॥
2. సార విరహిత సంసారములో జిక్కి వూరికే జడకాత్మదారిని తెలసితానై ॥హరిమర్మ॥
3. ఆత్మానాత్మలరెంటి కావలారాణించు ఆత్మతత్వం బేదో- ననిశముతానై ॥హరిమర్మ॥
4. కరుణాతో రెడ్డి వెంకట సుబ్రహ్మణ్యని -దరిజేర్చి బ్రోచు భద్రాచలేశుడౌ ॥హరిమర్మ॥

## (115) తవదాసాను దాసుడను

1. తవదాసాను దాసుడను -రామయ్యతండ్రీ- తనదాసాను దాసుడను॥
2. అవగుణంబులు మాన్పి. యాదరింపుము మరి. భువిలో నీవే నేనౌ
బోధాము నొందించు ॥తవదాసాను॥

3. శివకరమును జేర్పరావె – ఆవెనుక యెరుక భ్రమలెల్ల తెకటార్చవె–
ఆపై నీరావరణబ్రహ్మ జూపవే చూపుచు యెరుక స్వప్నమనిదెల్పవె
॥తవదాసాను॥

4. అభవము పూర్ణ మచలమచ్యుత మనవె – నీవే యారీతిగా నిజముగా బోధిస్తె –కావరగుణముల కాటపట్టె నట్టి– ఆ భావమణంచనీశ్వర భావమదు గంటాదిగ
ద్రొక్కినా – నీవిచ్చిన ద్వాదశిమరచుందునా –ఆపైన కల షోడశి మరచుందునా – శ్రీకారాకారుడా
శ్రీరెడ్డి సుధాతాంబు –గతిలేదో యేలీకా వాడానీ
॥తవదాసాను॥

## (116) నాడి పూర్ణమై యున్నది – బ్రహ్మంబనగా

నాడి పూర్ణమై యున్నది –బ్రహ్మంబనగా – నిశ్చలమై నిలచి యున్నది ॥నాడి॥

1. నాడి సంపూర్ణంబై– తొలి నిశ్చలమై యొప్పుచుండియు–
యెండమావుల వంటిలోకముండినను మృతి నొందిననుతా ॥నాడి॥

2. తానే సర్వజ్యోతులైనదీ– యింక తనకంటె వేరేమిలేనిది – తానె
సర్వజ్యోతులై– తత్వసారామృతమునౌ సుజ్ఞానామే విమలాత్మలై వెలిగి ॥నాడి॥

3. గగనముగ పరిపూర్ణమైతా – ఎరుకచేత దొరకుచున్నది
పరికించితేనేమీ లేకనె తానున్నది. యెరుకమరపులు లేక – నెప్పుడు
నచలముగ బయలగుచు బ్రహ్మం ॥నాడి॥

4. బ్రహ్మనాత్మజుండైనది. వేంకట సుబ్రహ్మణ్యం బ్రహ్మమైయున్నది
బ్రహ్మయ్యాత్మోదితమైనది ॥నాడి॥

5. సుబ్రహ్మైక్యాత్మ స్వరూపై– ధర్మాధర్మములను రెంటిని దగులక సర్వంబు
తానై – కర్మనిష్కర్మలను నెప్పుడు కలయిక స్వయంభూతానై ॥నాడి॥

## (117) లోపాలెంచుకోరా – పరమాత్మారూపుడా

1. లోపాలెంచుకోరా– పరమాత్మారూపుడా– బ్రహ్మస్వరూపుడా ॥నీలోపాలె॥

2. కాపట్యరహిత చిత్తం బ్రహ్మమరసి నీలోపల నాదము లాలింపరా ॥నీలోపాలె॥

3. దశవిధముల తోడ దనదిన. ప్రణవ నాదము లాలింపరా
వేదో ప్రభలెల్ల వివరించి తానై ॥నీలోపాలె॥

4. పరమాత్మరూపుడౌ బ్రహ్మస్వరూపా – కలకాల మొకరీతి
కళలంటి చూచి నిష్కళతానై యుండీ ॥నీలోపాలె॥

5. పలువిధంబుల తోడవెలిగేటి బ్రహ్మము –
కంసారి సద్బోధ క్రమమింతేయని నమ్మి ॥నీలోపాలె॥

6. మూలంబు గనుచుండరా – నీలంపు కళలో–
సునీలాము తానై – బ్రహ్మస్వరూపుడ ॥నీలోపాలె॥
7. కాలకంతుని బోధక్రమ మిదేయని నమ్మి– మెట్లారు లంఘించరా–
ఎట్లాగైనాను – గురుగుట్టెల్ల వివరించి– బ్రహ్మస్వరూపుడ ॥నీలోపాలె॥
8. మాట్లాడదది – శుద్ధమౌ నులంధనమయని – క్షరమును
వర్జించరా– అక్షారాతత్వము కావల పరమై ॥నీలోపాలె॥
9. అక్షయదీక్షతొ– అరివర్గమణచి– షణ్ముఖి విడనాడకన్–
చిన్మయకళలెల్ల శివమునగల్పి ॥నీలోపాలె॥
10. తన్మయ సిద్ధుల ధనమౌధ్యేయము – అట్లిట్టి దనరాకనూ,
గుట్టుతానై యున్న గురుకృప– చేత బ్రహ్మస్వరూపుడ ॥నీలోపాలె॥
11. లోకములేమీ లేకన్. ఏకా కారంబౌ– నిరాకార బ్రహ్మము–
పాకారి ప్రముఖులా – పరమధనంబని బ్రహ్మస్వరూపుడ ॥నీలోపాలె॥
12. కంటికి మింటికిని. అంటుంచిగుర్తును. నంటకయచలమై జంట
ప్రకృతి యుగ్మమంటకపరమై – బ్రహ్మస్వరూపుడ ॥నీలోపాలె॥
13. ఇహపరమను భ్రాంతిచే –బహుకష్టపడనేల – బయలు
బ్రహ్మంబని – బ్రహ్మస్వరూపుడ ॥నీలోపాలె॥
14. మహానుభావులమర్మమిదేయని – దేహద్వయముపైని–
మోహమించుకమాని – క్షారాతీతం బూని – బ్రహ్మస్వరూపుడా ॥నీలోపాలె॥
15. సోహమహమస్మింబాను శ్రుతివర్గమెరిగినీ – యజ్ఞాన
మణగించి బ్రహ్మస్వరూపుడా ॥నీలోపాలె॥
16. బాయక రెడ్డిసుబ్బారాయుని గాంచూ – రాముని మహిమెల్ల
లోపాలెల్ల దృంచి యా విద్యాలదాటి– మౌనాత్మ దానై– బ్రహ్మస్వరూపుడా ॥నీలోపాలె॥
17. పది యేనురీతిగా – పదహారు పోవగా –పదిరెండగూ దాని–
లోపాలె చూచి – బ్రహ్మస్వరూపుడా– నీలోపాలె చూచుకోరా ॥నీలోపాలె॥
18. పదములా నాల్గింట పైని పరమంబౌ– బయలు లోపల
గలిసి– బ్రహ్మస్వరూపంబగుదువు ॥నీలోపాలె॥

## (118) రాముని నమ్ముకొనవే–ఓ మనసానీవు

1. రాముని నమ్ముకొనవే–ఓ మానసానీవు –నుచితభక్తిని–నిల్పిరాముని నమ్ముకొనవే॥రాముని॥
2. కాముని గన్నట్టి కమలాక్షుదుని నమ్మి శ్రీరామచంద్రులను చిత్తాబ్జమున నిల్పి ॥రాముని॥
3. పుత్రకామేష్టి జేయన్ ఆర్తరక్షణకొరకు అవతారమొందిన
ఆదివిష్ణుండని ఆత్మను నిల్పి ॥రాముని॥

4. గాధిసూనుని క్రతువు గాచి రక్షించుటకై గాధీజు తోడను -
కాననాంతరమున కరగిన ॥రాముని॥
5. పాదరజముచేత - గౌతమమునిసతిని-
రాతినాతిగ జేసి రక్షించినట్టి ॥రాముని॥
6. హరుని కార్ముక మణిచిధరణి సంభూతను -
పరిణయమొంది జనకభూపతికి సంతుష్టి చేసిన ॥రాముని॥
7. పరశురాముని బలము నాక్రమించి - తల్లిదండ్రుల
తాపమణచిరక్షించిన దశరథాత్మజుడగు ॥రాముని॥
8. జనకువాక్యముచే వనమునకేగి - సన్మునులను సేవించి
-ఘనతపెంపెసగిన ఘనుడగు ॥రాముని॥
9. శూర్పణఖానూ - నాశికకర్ణముల్ - నతిశీఘ్రముగ
గోయించి - జనకాత్మజాకు జంకుబాపిన ॥రాముని॥
10. ఖరదూషణాదులతో - బొరగొని యుద్ధమున ఘనముగా
వారిని సమయింపజేసిన ॥రాముని॥
11. మాయమారీచు మోసాము నొందింప - మాయహరిణంబై- మాయలు
జేయన్- మాటలోపల నొక్క సాయకంబున దాని-సమయింపజేసిన ॥రాముని॥
12. సీతావియోగమున - వేదనతోగూడి అనుజానితో -నన్వేషణ చేసిన ॥రాముని॥
13. అక్షయభక్తుడైన పక్షిరాజునకూ - సద్యామోక్షమిచ్చి రక్షించిన ॥రాముని॥
14. కబంధ శబరి స్వయంప్రభలాకు కైవల్యమిచ్చి ఘనముగా
బ్రోచిన రఘుకుల మణియగు ॥రాముని॥
15. అర్కసూనినితోను సఖ్యము నొనరించి -
శక్రనందానూని -సంహరించినయట్టి ॥రాముని॥
16. సీతాదేవిజాడ వాతూలతనయుచే వాస్తవముగ నెరిగి
శుభవార్త పంపించిన ॥రాముని॥
17. వానరవ్రాతముచే - వనధిని బంధించి- వడిలంకకేగిన భరతాగ్రజుండగు ॥రాముని॥
18. రావణ కుంభకర్ణేంద్రా చిత్తాదులను -రణమున గూల్చిన దశరథాత్మజుడగు ॥రాముని॥
19. దశముఖానుజుడౌ -విభీషాణూనాకు రాజ్యామిప్పించిన ధరణీజాపతియగు ॥రాముని॥
20. విభీషణ దత్తంబౌ -పుష్పాకారూఢుడగుచూ -
పుష్కారాక్షితోడ పురమూనకరిగిన ॥రాముని॥
21. ముగ్గురు తల్లులకున్ మ్రొక్కి దీవనగొనుచు-
మునులపోషించుచు మౌనీంద్ర నుతుడౌ ॥రాముని॥

22. గురువులచరణాములాకును -ఉరమాదిగాను -యీధరణీ నంటి మ్రొక్కిన ॥రాముని॥
23. శిష్టులాశీర్వాదములతో పట్టాభిషిక్తుడౌ పరమాత్మ రూపుడగు ॥రాముని॥
24. సీతామహాదేవితోన్ ఖ్యాతీగా అంజనాసుతునకు -తారాకబోధాను జేయు ॥రాముని॥
25. తన్మయసిద్ధినొందన్ షణ్ముఖి ముద్రెంతొ సదుపాయమని బోధించి ప్రోచినట్టి ॥రాముని॥
26. తారాకాయోగం తెలియనివారికి సారము లేదని దయతోబోధించిన ॥రాముని॥
27. ఆపోజ్యోతుల చేతన్వ్యాపించియున్న- నాశ్రీచేతనేనన్న శ్రీరమాపతియగు ॥రాముని॥
28. ఇరువది నాల్గింటితోన్ మరి గలిసియున్నట్టి క్షరముదేహంబని దయతోచెప్పిన ॥రాముని॥
29. అక్షరతత్వంబనగా అక్షయమని అనుభూతినొందు ఆదినారాయణుడగు ॥రాముని॥
30. గాలీనిగట్టి – ఆరుపూలానుదాటిన – సహస్రారమందున సహస్ర శీర్షుండగు ॥రాముని॥
31. దహరాకాశము దాటి యహరాహమరుగాగ యచట బ్రహ్మంబన్న యాదిదేవుండగు ॥రాముని॥
32. అవధూత విశ్వనాథుని కరుణ అడ్డువొడ్డులేని అచలము నొందించి నాదిదేవుండగు ॥రాముని॥
33. రెడ్డిసుబ్రహ్మణ్య హృదయాబ్జమందున -అనిశమువశించి
ఆదరించుచున్న ఆదివిష్ణుండగు ॥రాముని॥

## (119) గురుడే పరదైవము – సారంగరాగము- అటతాళము

1. గురుడే పరదైవము- గట్టిగగురుడే పరదైవము- గురుడూ దైవంబని
గురిగల్గి యున్నట్టి- వరదాసులను బ్రోచే – వరదుడైన సద్గురుడే ॥గురుడే॥
2. మూడింటిచేతనే -మూడారు బంధించి -మూటికితుదనున్న-ముక్తి బోధించేటి ॥గురుడే॥
3. సాంఖ్యతారకముల సరళిబోధించుచు- అమనస్కభావము అనుభవమొసగిన ॥గురుడే॥
4. దేహములోదిరిగే సోహమేజూపించి- మోహపాశములెల్ల మొదటీకి ద్రుంచేటి ॥గురుడే॥
5. కాటుకపక్షుల చోటనే నిర్మల సూటిని జూపించి నాటించుమని మేటి ॥గురుడే॥
6. తెలివిలో తెలివిని తెలియజూపించుచు – తెలిసిన తెలివిని తీసివేసినట్టి ॥గురుడే॥
7. ఏమిలేని యుత్త పరిపూర్ణమును జూపి- ఏకాకారములో నీరాకారమును జూపే ॥గురుడే॥
8. పదిహేనురీతిగా -పదహారు జూచితె- పదిరెండుసారబది పరికించుమనియేటి ॥గురుడే॥
9. ధరణిలో రెడ్డిసుబ్రహ్మణ్యదాసుని దరిజేర్చి బ్రోచిన శ్రీహరిని జూపించేటి ॥గురుడే॥

## (120) శివపరమహంస గురుమూర్తీ – నాదనామ క్రియరాగము- అటతాళము

1. శివపరమహంస గురుమూర్తీ- మిమ్ము సేవింప భువనసత్కీర్తి ॥శివపరము॥
2. శివపరమహంసలై చిన్మాత్రలైయున్న -శివయోగులకునెల్ల సిద్ధినొందించెదవు ॥శివపరము॥
3. మూడునాడులయందు- మూడుమండలములై-
మూడుతీరములందు – ముదముతో నడిచెదవు ॥శివపరము॥





4. ఆరుచక్రములందు– అంచమంత్రజపము చేయుచును
పరమందు జేరి వర్తించెదవు ॥శివపరము॥

5. తత్పదం రవ్వర్ణ హవ్యర్ణమై యుండి –
త్వంపదము సవ్వర్ణ మవ్వర్ణమౌగదా ॥శివపరము॥

6. అశియనగ చిన్మయాక్షర పద్మమందెపుడు–
శశికోటితేజమై సుషిరమౌదువుగదా ॥శివపరము॥

7. ధరణిలో రెడ్డిబ్రహ్మన్న తనయు సుబ్రహ్మణ్య
నేత్ర హృద్బ్రహ్మ మౌదువు సదా ॥శివపరము॥

# Vol.-IV-చతుర్ధ సంపుటము

## (121) బోధేబోధరా - ఆనందభైరవి రాగము- అటతాళము

1. బోధేబోధరా యీ అచలబోధేబోధరా- ఇదికానిదేదో బాధరా వట్టీగాధరా ॥బోధే॥
2. ఆదిపరమును జూచి కామక్రోధలోభాదులను ద్రుంచియు
సాధుసేవితమైన శాస్త్రసమ్మతిగను గన్న ॥బోధే॥
3. పైనికుండలి తావునకును- నయముగా క్రిందుండు
కుండలి మయమునకు హత్తించి జగన్మయమునై నిండుండు ॥బోధే॥
4. ఎరుకచే విశ్వమును దేహము నెరిగి దానిని స్వప్నముగను
మరిమరీ గురి గాంచినట్టి గుర్తుబోవుచు నున్న ॥బోధే॥
5. ఆత్మభావమనాత్మ భావము - ఆత్మచే పరికించుచు - శుద్ధాత్మచే
మరికేవలాత్మైక్య మను నొందించేటి ॥బోధే॥
6. కలనుమేలుకొన్న కరణి - పలువిధప్రకృతి ద్వయంబిల
నిలకడేమియు లేదటంచును ఎరిగి ఎరుకను నణచు ॥బోధే॥
7. షణ్మతంబులలోనునున్న సారమును గని రోయుచూ
హిరణ్యయాంతర్వర్తి యౌ -శ్రీరామ తత్వమునందు ॥బోధే॥
8. భాషరహితంబైన వస్తువుపదేశమొంది- సుదేశికులచే
శేషమెప్పుడు నొందునట్టి విశేషభావమునందు ॥బోధే॥
9. లేనివిశ్వము లేని యెరుకచె- లేకనేకనిపెట్టి -
గుణములు లేకయున్నా పరమపదములెస్సగా శోధించు ॥బోధే॥
10. వంధ్యతనయుని రీతిసకల ప్రకృతి సంఘముజూచి పిమ్మట
నింద్య నింద్యములేని శుద్ధ శ్రీనిర్గుణం బెరిగించు ॥బోధే॥
11. అవనిలో శ్రీరెడ్డిసుబ్రహ్మణ్య వరదుని పాదములకు నవనవా
వికసించు పూలానందముగ నర్చించనేర్చిన ॥బోధే॥

## (122) చూడరా బ్రహ్మము నీలో - ఆనందభైరవి రాగము- అటతాళము

1. చూడరా బ్రహ్మము నీలో చూడరా- చూడరా నీలోన బ్రహ్మము
వీడరా యావిద్యకంబును - గూడరా విజ్ఞానయోగారూఢ మానస
వృత్తితోడను - రూఢిగా పరతత్వమిదియని ॥చూడరా॥
2. సర్వదృశ్యచయంబు జూచి సత్యమిది గాదనుచునమ్మి - సర్వమును
దానైన దృక్కుకు సాక్షియై రాణించుదేవుని ॥చూడరా॥





3. ఆరుపువ్వుల యందుదిరిగే సారముగాంచూచు -సాహస్రార
పద్మమునందు వెలిగే సాక్షిని జూచుచు తానై ॥చూడరా॥
4. కలువరేకుల మధ్య నున్న కాంతను జేపట్టుచు- నిశ్చలము తానై
సతతమును సుస్వానుభూతిని జెంది నీలో ॥చూడరా॥
5. అడ్డువొడ్డు లేనిది -యనాదిమౌనిసేవితంబిది -
రెడ్డిసుబ్రహ్మణ్య వరదుని లెస్సగా సేవించి దెలుసుకు ॥చూడరా॥

## (123) జననమరణము లెవరికో - ముఖారి రాగము (అటతాళము)

1. జననమరణము లెవరికో మరిచర్చచేసి చూడుమీ- ఘనము నీచము నొందరాని
అఖండతత్వము నొందినన్ ॥జనన॥
2. తనువునాత్మలు రెండునేనని తలచుటయు నీ కెందుకే -
తనువునాత్మలు పోవునని తధ్యముగ శ్రుతిబల్కదె ॥జనన॥
3. సతిసుతాదులు దేహసంపద స్వప్నవతుగా చూడుమీ-
సతతమును సర్గాదులట్లా సత్యమని యోచించుమీ ॥జనన॥
4. పుట్టుటలు గిట్టుటలు యెవరికో - పూర్ణబోధానొందినన్-
గట్టిగా నామాట నమ్మి గుట్టు గురుకృపనొందినన్ ॥జనన॥
5. క్షత్రియులు -సైనికులు గజతురంగాదులు స్వప్నంబు
నందరుగుదెంచిన రీతియగున్- యెరుకజాడలుచూడగన్ ॥జనన॥
6. యెరుక యెట్లు జనించెనో - మరియేర్పరించి జూడగన్ -
నారికేళ ఫలాంబువుల గతినవతరించెను నహహా ॥జనన॥
7. వాసనలు సూచనలు- మంత్రోపాసనలు నీ కేటికే-
కాసులైనను పనికిరావీ కారణంబున జూడగన్ ॥జనన॥
8. మూలమూలేనట్టి యెరుకకు - మూలమేమియు లేదనే
కీలుగాంచుచు కేవలాత్మా మూలమెరిగియున్నచో ॥జనన॥
9. పదియురెండక్షరములావతె - పదియునారును పోవగా-
పదియు రెండు పరంపదంబై భావరహితంబాయెను ॥జనన॥
10. రెడ్డి సుబ్రహ్మణ్య కవిచే లిఖితమైనదిదే సుమీ - వొడ్డులేని
గురుకటాక్షము నొంది పరిశీలించినన్ ॥జనక॥

## (124) అంతారామమయం

1. దానంబులును – శివధ్యానంబులును – గీతాగానంబులాదిగా ॥అంతారామమయం॥
2. పురంబులును – భూధరంబులును – భూమిచరంబులును – దివిచరంబులాదిగా ॥అంతా॥
3. వనంబులును – జనంబులును – వనగజంబులును –భూమిరజంబులును –
   మాయత్యజంబులాదిగా ॥అంతా॥
4. నగంబులును – దివ్యసుఖంబులును –
   శతమఖంబులును ఘోరయఘంబులును ॥అంతా॥
5. మృగంబులును సర్వఖగంబులును –
   పద్మరాగాదులును చంద్రముఖాదులాదిగా ॥అంతా॥
6. క్షరంబులును – మరియక్షరంబులును
   అతి సుధీరంబులును – జగదాకారంబులాదిగా ॥అంతా॥

## (125) ఇదంతా శ్రీరామమయం

1. ఇదంతా శ్రీరామమయం –పరికించిచూడ – ఈజగమంతా శ్రీరామమయం॥
2. వింతావింతలు –రూపారూపము విశ్వమంతయు – వివిధవేదభాష్యాదులొగిగ ॥అంతా॥
3. వేదంబులును తర్కవాదంబులు – వర్ణభేదంబులును –నతిమోదంబులాదిగా ॥అంతా॥
4. బ్రహ్మాదులును యజ్ఞకర్మాదులును –సకలధర్మాదులును – యోగమర్మాదులాదిగా ॥అంతా॥
5. యాదులను – సర్వగాత్రాదులు – యనుమాత్రాదులు – సూత్రాదులాదిగా ॥అంతా॥
6. అండాదులును –వెండిపిండాదులును –ఊర్ధ్వకుండలాదులును –
   భూమండలాదులాదిగా ॥అంతా॥
7. పంచభూతాది ప్రపంచమంతయు – దేహపంచీకరణాది –
   పంచపంచలెంచు తెల్వి ॥అంతా॥
8. నీత్యాదులును – లెస్సవ్రాతాదులును – దనమాతాదులును –
   పంచభూతాదులును జగత్పూతాదులును ॥అంతా॥
9. సూర్యాదులును –సర్వకార్యాదులును –యోగవర్యాదులును – యాచార్యులాదిగా ॥అంతా॥
10. స్ఫురణంబులును – రామస్మరణంబులును –
    అంత:కరణంబులును – జననమరణంబులాదిగా ॥అంతా॥
11. రుద్రాదులును – పంచముద్రాదులును – యోగనిద్రాదులును –నిర్నిద్రాదులాదిగా ॥అంతా॥
12. స్నానాదులును –ఆత్మధ్యానాదులును – సర్వదానాదులును – అభిమానాదులాదిగా ॥అంతా॥
13. కోపాదులును పాపాదులును – మరితాపాదులును – ఆత్మదీపాదులాదిగా ॥అంతా॥
14. భక్త్యాదులును – ముక్త్యాదులును – పంచశక్త్యాదులును –విరక్త్యాదులును ॥అంతా॥

15. బ్రహ్మాదులును -యజ్ఞకర్మాదులును- యోగమర్మాదులును- జ్ఞానకర్మాదులును ॥అంతా॥
16. కల్పాదులును-సర్వశిల్పాదులును -స్వల్పాదులును- శిద్ధకల్పాదులాదిగా ॥అంతా॥
17. సారంబులును-సర్వసాగరంబులును - సంసారంబులును- పుణ్యతీరంబులాదిగా ॥అంతా॥
18. న్యాయాన్యాయంబులును - మోక్షోపాయంబులును-
ఆత్మధ్యేయంబులును సర్వకాయంబులాదిగా ॥అంతా॥
19. దేహాదులును- పుత్రమోదాదులును- గృహారామంబులును-
బ్రహ్మైవాహంబు లాదిగా ॥అంతా॥
20. సూత్రాదులును - మాత్రాదులును- జ్ఞాననేత్రాదులును- షట్ఛాస్త్రాదులాదిగా ॥అంతా॥
21. యంత్రాదులును- సర్వమంత్రాదులును- భూరితంత్రాదులును-స్వతంత్రాదులును ॥అంతా॥
22. గార్గ్యాదులును- శివభర్గాదులును- ఇంద్రస్వర్గాదులును- ఇంద్రజాలాదులును ॥అంతా॥
23. కాలంబులును- ఇంద్రనీలంబులును-
ఆత్మమూలంబులును- దివ్యధామంబులాదిగా? ॥అంతా॥
24. దు:ఖంబులును - నతిసుఖంబులును ఈరేడులోకంబులును-ఎల్లలోకేశులాదిగా ॥అంతా॥
25. డాశి శ్రీవేంకటేశు శ్రీసుబ్రహ్మణ్య దాసునీ బ్రోచినా శ్రీదేశికేంద్రుడాదిగా ॥అంతా॥

## (126) గురి నిల్పిధ్యానించవే - ఓమనసా

1. గురి నిల్పిధ్యానించవే- ఓమనసా-నీలో గురి నిల్పిధ్యానించవే॥
2. కరిరాజవరదు- నకల్మషభక్తితో మరిమరిదలచుచు- మర్మముదెలిసిలో ॥గురినిల్పి॥
3. మోహవార్ధిని దాటవే-మానసా-నీదుస్వాహంకారము విడువవే-
మోహవార్ధినిదాటి ముక్తిపథమునుగోరి- దేహిదేహములోనే -తెరదాటియావల ॥గురినిల్పి॥
4. కన్నులచెదరకనిల్పవే- నిల్చుచు- ఆత్మమిన్ను ముట్టుచు వెళ్ళవె- కన్నుచెదరక
నిలచి- కలువరేకులమధ్య -సన్నుతాంగినిగలసి-సాక్షివినీవగుచు ॥గురినిల్పి॥
5. దేశికేంద్రుని జేరవే- మానసా నీలో సంశయంబులు వీడవే-
వాశిగ రెడ్డిసుబ్రహ్మణ్యదాసు నుపాస్తిజేయుచు శుద్ధ బ్రహ్మామారసిదాని ॥గురినిల్పి॥

## (127) నారాయణుని దివ్యచరణం - అష్టపదివరుస

1. నారాయణుని దివ్యచరణం- హేమనసా- పారాయణ భవహరణం ॥నారాయణుని॥
2. సారవిరహిత సంసారవిదూరం-ఘోరదు:ఖాటవీగంద్ర కుఠారం ॥నారాయణుని॥
3. జననామారణ భూరివననిధితరణం- వనజానాభా కృష్ణావతారస్ఫురణం ॥నారాయణుని॥
4. మోహాదివర్గజీమూతమారుతం- ఆహా-తాపత్రయానలానలాసుసీతం ॥నారాయణుని॥
5. శీర్షాంభోరుహ మధ్యజ్యోతిస్వరూపం- పరమామౌహృత్పద్మయసూదీపంతం ॥నారాయణుని॥





6. శతకోటిసారసస్వప్రకాశం– పతితదానవకోటివంశవిదాహం–మాయామానవరూపం
॥నారాయణుని॥
7. నీలతోయదమధ్య నిలయరమేశం– మూలస్థాన సుషుమ్నాంతరవాసం ॥నారాయణుని॥
8. గతప్రకృతిద్వయ అఖండస్వరూపం– మునీంద్రహృత్పద్మ
విజృంభితమత్త భృంగం శ్రీకేశవం ॥నారాయణుని॥
9. పాలిత రెడ్డిసుబ్రహ్మణ్యదాసం –చాలిత దుష్కృతశ్రేణీ
లక్ష్మీనివాసం శ్రీహృషీకేశం ॥నారాయణుని॥

## (128) బ్రహ్మమిదుగో చూడుమీ

1. బ్రహ్మమిదుగో చూడుమీ–ఓ…మానస– బ్రహ్మమిదుగో చూడుమీ॥
2. బ్రహ్మమిదుగో చూచిసకల…భ్రాంతులెల్లను వదలివేయుము–
నిర్మలాంత: కరణ వృత్తితో నిండుకుని యున్నట్టి శుద్ధ ॥బ్రహ్మమిదుగో॥
3. పట్టువిడుపులు లేనిది మరుగింత లేకను బట్టబయలై యున్నది– పట్టు
విడుపులులేక యెప్పుడు బట్టబయలై నిండియు – యేనిష్టలకు నైనాను
లొంగక– నెరుకరహితంబైన –పూర్ణ ॥బ్రహ్మమిదుగో॥
4. వాదభేదములేనిది మరిపూర్ణ సద్గురు– బోధరూపకమయినది–
వాద భేదములేక సద్గురు బోధరూపకమగుచు –నెన్నడు– ఆది
మధ్యాంతములు లేకననంత రూపకమైన విమల ॥బ్రహ్మమిదుగో॥
5. అడ్డుఒడ్డులేనిది ఇదియేను యోగులు దొడ్డ పదవని
గన్నది –రెడ్డిసుబ్రహ్మణ్య యోగియు రేపవలు చింతించు పరమై
మడ్డి గుణములు గల్గువారికి మరుగుపడి కనపడని శుద్ధ ॥బ్రహ్మమిదుగో॥

## (129) అచలబ్రహ్మముగోరువారికి – తత్వకీర్తన

1. అచలబ్రహ్మముగోరువారికి అతీత మిదుగో గనరయ్య– అహమను
వృత్తి నణంచివేసితే అంతా అచలము గనరయ్య ॥అచల॥
2. మహదాదులై– మంచిచెడ్డలై– బహువిచిత్రమై– బహు
రూపములై– ఇహపరంబులై –ఈశుభావమై– సహజగుణమునై
సద్రూపంబై– చిద్రూపంబై– వహ్వా– తమాషాగా
నున్న –ద్వంద్వములు సున్నచేసి –లో ॥అచల॥
3. వాసిగా రెడ్డివేంకటేశ సుబ్బరాద్దాసుని బ్రోచు సద్దేశికుకృప
నుపదేశమొంది– తాజేసిన కర్మ– వినాశము నొంది–

తన శ్వాసనంటి సు- నాశికాగ్ర గుహవాసుడగుచు- నుపవాస
మంది పాశములెల్లను గోసివేసి- యాభాసాభాసలణచి -యాత్మలో ॥అచల॥

## (130) నేగంటినయ్యా శ్రీహరిరూపు

నివసించుమయ్యా- నా హృదయమందున- నివసించుమయ్యా అనువరుస

1. నేగంటినయ్యా-శ్రీహరిరూపు నేగంటినయ్యా శ్రీనెలతాయుతుండై-
నాగేంద్రశైల- మందుననున్న -నందనందనునిలో ॥నేగంటి॥
2. స్థంభమందున వెడలి- దైత్యుని వధియించి-డింభాకురక్షించు దివ్యనరసింహ్వుని॥నేగంటి॥
3. శరణన్న మాత్రాన-నమరవైరితమ్ముని -కరుణించినట్టి శ్రీహరిదివ్యరూపము ॥నేగంటి॥
4. కరుణతో రెడ్డివెంకట సుబ్రహ్మణ్యుని- దరిచేర్చి బ్రోచేటి ధరణిధవునిలో ॥నేగంటి॥
5. శంఖచక్రంబులు -చేబూనిదైత్యుల -పుంఖామణచే- ఉత్పుల్లకంజాక్షుని ॥నేగంటి॥
6. మకరిచేకదు దుఃఖమందీ-శ్రీహరిహరి యని వేడగా-చిక్కుబాపిన చక్రిన్ ॥నేగంటి॥

## (131) సోహమే బ్రహ్మంబటంచును

1. సోహమే బ్రహ్మంబటంచును. జూచుచుండవే. మదీ - -॥సోహమే॥
2. స్వాహంభావమణచి నీలో -యహమస్మి. యహమస్మిశివ ॥సోహమే॥
3. అంతరాదృక్కుల బట్టి యవిద్యదాటవే -
మదీ స్వాంతరాదృక్కులబట్టి యవిద్యాదాటవే ॥సోహమే॥
4. అండాంతర త్రిపుటీదాటి - ఆవాలసునీలమై -శివ ॥సోహమే॥
5. కోరి సాహస్రారపురగుహను చేరావే -మదీ - జేరీ-
వారిజాసనబిలము- జేరీ- శివుని గలిసి ॥సోహమే॥
6. భ్రాంతులెల్ల విడచి- ద్వంద్వ సమితిని ద్రుంచి-
పూర్ణాచల బ్రహ్మతత్వము నొందవే ॥సోహమే॥
7. వాసిమీరగ రెడ్డివెంకటేశ సుబ్రహ్మణ్యేశు గాచి
బ్రోచినట్టి- దేశికూకృప - శివ ॥సోహమే॥

## (132) నేత్రములో సూత్రమరసి

1. నేత్రమూలో సూత్రమరసి- నేనె శివమనరా జీవా ॥
2. గాత్రమందూ యాశయణు మాత్రమై నా నిల్పకెప్పుడు-
మండల త్రయమూను చూచి కుండవీరాదాటి -పండువెన్నెల
బయలుగలసి - భద్రాచలమంది జీవా ॥నేత్రమూలో॥

3. కామగుణముల వదలి - వైదళ కమలమందారా -
రామనామక బ్రహ్మగురి లక్ష్యముంచి-చించిప్రకృతీ-
పంచదశివలె షోడశిని నెంచి ద్వాదశీలోనుంచి
సతతామెంచి -హరిని గాంచి నిర్మల విశుద్ధ జ్ఞాన
నేత్రమున- అడ్డులేని పరమపదంబు ననిశము జూచి
రెడ్డివెంకట సుబ్రహ్మణ్యం రేబవలు చింతించిన విమల॥ ॥నేత్రమూలో॥

## (133) శ్రీయ - శూన్యమని నమ్మరాదా

1. శ్రీయ - శూన్య మని నమ్మరాదా- సర్వమయుని.వీక్షింపరాదా ॥శ్రీయ॥
2. అయమాత్మా యనుశ్రుతి కర్థానుభూతుడై- భయవిరహిత శుద్ధ-
బైలైన యాపైని. క్రియ- యద్ద్రుశ్యం తన్నశ్య మనెడి - సుశ్రుతి గాంచి ॥శ్రీయ॥
3. మద్రహితాపరిపూర్ణమను. నాయాగమము లాచే -
సర్వమైన వస్తు సారామునకు గూరి గాంచుచూ ॥శ్రీయ॥
4. నిర్వికల్పమనెడి నిగమాంత రూఢిచే- యామూలమూ లేని-
యీ ఎరుకేమీ లేదనే - ఆ మూలాగ్రముగాను -ఆలోచనము సేయ ॥శ్రీయ॥
5. భవమరణములు లేని బట్టబయలును గాంచి - శివమచలామనెడి -
సుశ్రుతి స్వానుభవమంది అడ్డమూ లేక శ్రీరెడ్డి సుబ్రహ్మణ్యమెడ్డి
కృత్యము మాని - మేలు పొందిన వెనుక ॥శ్రీయ॥

## (134) నాదబ్రహ్మంబచల పదవికి

1. నాదబ్రహ్మంబచల పదవికి -నాస్పదమనవే ఓ మనసా-
నాదాంతర్గత జ్యోతిని జూచి నాటుకుండవే ఓ మనసా ॥నాదబ్రహ్మ॥
2. మోదముతోడుత నందుండెడి యా మర్మమరయవే ఓ మనసా-
గాథలు గాక డెందలయంబు - కైవల్యంచే ఓ మనసా ॥నాదబ్రహ్మ॥
3. కైవల్యంబనక -రహితంబని కారణ గురువనె ఓ మనసా-
అవనిలొ రెడ్డిసుబ్రహ్మణ్య మనుభవమిదియే ఓ మనసా ॥నాదబ్రహ్మ॥
4. శివవిష్ణ్వాదులకైనను యింతే చిక్కును ఓ మనసా-
శివ- జీవులనే చిక్కులొందవద్దని సిద్ధులంటిరే ఓ మనసా ॥నాదబ్రహ్మ॥

## (135) దేహమేశాశ్వతమటంచును

1. దేహమేశాశ్వతమటంచును - తెలియకను చెడిపోవకెప్పుడు- సోహమే
బ్రహ్మంబటంచు నుండువారు- మిక్కిలి ధీరులూ- జ్ఞానాసూరులూ ॥దేహమే॥





2. వాయుభక్షణయోగముచే- కాయముకొన్నాళ్ళు నిలిపి- చాయ కాత్మను
తానెయగుచును- న్యాయముగ వర్తించువారే బ్రహ్మలూ- విజితకర్మలు ॥దేహమే॥
3. రెప్పలార్పక రెంటిసందున- సర్పపుచ్ఛము త్రోవతప్పకను సాధించి
పరమా-తత్వసిద్ధిని పొందువారె ధన్యులూ- బహుమాన్యులు ॥దేహమే॥
4. జాగ్రత్స్వప్నముల రెంటిని -బాగుగా సుషుప్తియందుగల్పి- విరాగరహితంబైన
తూర్యా-రాజ్యలక్ష్మిని పొందువారలె- భోగులూ- రాజయోగులూ ॥దేహమే॥
5. పంచపంచలగురుతులాలో -నెంచి శాస్త్రవషట్క సమితిని-
దృంచి చెన్‌బయలందు, మానస- ముంచి యూరకనుండు
వారలె- హంసలూ- పరమాహంసలూ ॥దేహమే॥
6. మూలములేనట్టి ప్రకృతీ-కీలుగురువుల చేతదెలసి- చాలగా
నచలార్ణవంబున - నోలలాడుచుండు వారలేద్రష్ఠలూ సర్వోత్కృష్ఠులు ॥దేహమే॥
7. బాయకను శ్రీరెడ్డిసుబ్బారాయ సద్దేశికునిచే తాను తానై తెలియు-
జ్ఞానోపాయము - తెలిసేటి వారె- భక్తులూ - సద్యోముక్తులూ ॥దేహమే॥
8. పదియునే నక్షరము లూదలె - పదియునారును గాంచి పిమ్మట- పదియురెండును వదలకెప్పుడు
విదితముగ వర్తించు వారలె- వేత్తలూ- జీవన్ముక్తులు ॥దేహమే॥

### (136) ఏకమే వాద్వితీయం బ్రహ్మమను (*****)

1. ఏకమే వాద్వితీయం బ్రహ్మమను శ్రుతికర్థము - వే గాంచవే-
రాకపోకలు లేకయెప్పుడు ప్రాకటంబుగ బట్టబయలై-
ఏకముగ నొకరీతిగా తా-నీలోకమంతయు నిండియున్నది ॥ఏకమే॥
2. సర్వంఖల్విదమను శృతిసారమరసీ- యీ సత్యమచలము నొందవే
సర్వము తానైన శుద్ధాసార్థమును దేశికుని కరుణచే- నిర్వహించి
పరమయోగులు - నిపుణులై-దొరకొన్నదిదిగో ॥ఏకమే॥
3. అరసినేహనేనాస్త్యను శృతికర్థము నాలోచనము చేయవే-
అరసి ఆలోచనము చేయగ సద్రూపము తోడను నిండుకుని
పరమపదమనదగినది- యొక పల్కుయైనను లేదు చూడగ ॥ఏకమే॥
4. వాలాయముగ నాల్గువేద వాక్యములకును. నర్థకీలుగాంచి బ్రతుకవే-
మూలరహితంబైన ఆత్మా.ముఖ్యముగ శేషించుచును. నీలతోయద
మధ్యమందున - నిలచి చూడుము బ్రహ్మమిదుగో ॥ఏకమై॥
5. పంచదశ- నీరీతిగా భావించి- షోడశినెంచి ద్వాదశీగాంచవే-
అంచితంబుగ విశ్వనాథాచార్య కృపగన్నట్టు- సుబ్బరాయుని
బ్రోచు జగత్సూరిసేవిత సిద్ధమిదిగో ॥ఏకమై॥

## (137) అంతటతానేరా - అసావేరిరాగం

1. అంతటతానేరా- బ్రహ్మంబంతటతానేరా- అంతట తానని ఆనందించుచు.
భ్రాంతి భూరుహ- నికృంతన జేసితె- అంతటతానేరా- సుస్థిరాయకురా ॥అంతట॥
2. బాగుగా చూడుమురా- ప్రస్తుతవస్తుభ్రాంతి నిరసించితె- బ్రహ్మంబరయగ నేటికి
యిలలో. నీవునేను, యనుమాటను దునిమితె- నిర్వికారమై నిల్చియున్నదిది
॥అంతట॥
3. మోహము ద్రుంచుమురా- నీలోముక్తిని గాంచుమురా- మోహము ద్రుంచితె-
మోక్షంబదుగో -సోహంభావమై- శూన్యముగానిది- లోపములేనిదిరా- బ్రహ్మము-
చూపునగనవలెరా ప్రాపుదాపునీ బయలేనగుచును తాపసాళికిది-తత్వంబైనది ॥అంతట॥
4. గురుకరుణచె - రెడ్డిసుబ్రహ్మణ్యుని - గురుకరుణచె దొరకొనుతత్వము ॥అంతట॥

## (138) చూచివత్తమురారమ్మా

చూచివత్తమురారమ్మా- శ్రీచెంచరాజ గురుని ॥చూచివత్తము రారమ్మా॥

1. చూచివత్తమురారే సుదతులందరము- శ్రీకాంతుడయిన -
సహస్రారమందు శయనించియున్న సద్గురుని ॥చూచివత్తము॥
2. పరమహంసుడట-పరమాత్ముండట -ప్రణవస్వరూపుడట -ప్రణవమే పలుకట
బ్రహ్మంబతడట -పరమగురుండట -పరమపదంబట- పలుకుల కందడట
వరయోగులకట - వరములిచ్చునట ॥చూచివత్తము॥
3. ఆత్మారాముండట - అఖిలాత్ముండట-ఆనందుడట అంతటుండునట-
ఆదిమూలమట - అద్వయబ్రహ్మమట అష్టాక్షరుండట -అందరిసముడట
హరిహరాదుల కందనివాడట ॥చూచివత్తము॥
4. వేదాంతుండట- వేదసారుడట- వేదవేద్యుడట- విశ్వేశ్వరుడట-
విశ్వగర్భుడట- విమలపరుండట- వేదాతీతుడట- వేరుచేయడట-
వేణునాదుడట - వీనులకింపట ॥చూచివత్తము॥
5. నిర్వికల్పుడట-నిరంజనుండట -నిరాకారుడట- నిరుపాధికుడట-
నిగమవేద్యుడట- నిర్మలుడట- నీరజాక్షుడట- నిర్గుణుండట-
నిటలమందెయట - నాసికవీధియట ॥చూచివత్తము॥
6. వరదుండట- సుభక్తకోటి- సుబ్రహ్మణ్య వరదుండట- విశ్వ
రూపుడట- విశ్వనాథుడట -పాపయార్యులట- పరమపదంబట
బ్రహ్మమట- పరబ్రహ్మమట- సుబ్రహ్మణ్యమట ॥చూచివత్తము॥





## (139) అప్రాకృతమౌ

1. అప్రాకృతమౌ అనాది బ్రహ్మంబచలంబిదుగో చూడరయా-
చూచుచును ప్రజ్ఞానామృతమను సుధను తృప్తిగా త్రాగరయా ॥అప్రాకృతమౌ॥
2. త్రాగినవారికి రాగములెల్ల విరాగమొందునని యెరుగరయా-
యెరిగినవారలు యనాత్మజితులని -అభినుతిసేయుచు నుండరయా ॥అప్రాకృతమౌ॥
3. ఉండినవారలె అఖండమూర్తులని -బుధులు శ్రుతులు- బలువిధముల
బల్కెనయా॥ ఆత్మదర్శన వారికఖండమై మేను పరవశమౌనిది తరచితరచి ॥అప్రాకృతమౌ॥
4. తరచిన వారలు తత్వసిద్ధి పూర్ణతాపసులని గురునెరుగరయా- యెరిగిన
వారలె పాప-యార్యుల ఆత్మరూపులని గాంచరయా- గాంచి రెడ్డిసుబ్రహ్మణ్య
కవితా సారమిది సుధగ్రోలరయా ॥అప్రాకృతమౌ॥

## (140) ఇదుగో పరమపదంబిదుగో

1. ఇదుగో పరమపదంబిదుగో - బ్రహ్మంబిదుగో - యచలం బిదుగో-నిర్గుణం
బిదుగో- ఇదుగో ఇదుగో ఇదుగో చూచుచు పదేపదే స్మరణ చేయండీ ॥ఇదుగో॥
2. ఇతర దేశాటనములు మాని కర్మలెల్ల కడద్రుంచండీ ఇంక నిర్మల జ్ఞానము
పొందండీ॥ కర్మలెల్ల కడద్రుంచుచు మీలో చిన్మయాక్షరుని చింతించుచు॥ ॥ఇదుగో॥
3. పాపయార్యులను గొలువండీ- ఇక పాప పుణ్య భ్రమలుడగండీ- ప్రాపుగాను
సుబ్బరాయుని బ్రోచెటి- తాపసోత్తముడు - ధన్యపఅప- దాసజనులకు-
సుధాముద్రై లక్ష్మీశు- దోష వినాశపరేశుడౌ ॥ఇదుగో॥

## (141) లోకులతో మాటలేల

1. లోకులతో మాటలేల-మాయావాసన జిక్కనేల- లోకనడకలు నడువనేలా-
రాకపోకడలేని -నిరాకారాబ్రహ్మమునకూ- నేనైయుండేనటన గన్న వెనుక-
లో- అభిమానమును జెందనేలా-స్వాభావిక గుణసంబద్ధులగుచు-
శ్రీయిభరాజ వరదుని -నెరుకా నెరుంగని ॥లోకులతో॥
2. కాయమునాదననేలా - ఇంకమాయా వాదులతోటి- మాటలేలా-
న్యాయాన్యాయములకు నెరుగసాక్షై యుండగ- ఏహ్యాయేహ్యములని
ఇడుములు చెందేటి ॥లోకులతో॥
3. కపటాత్ములను గలయనేలా- గలసిలోపము చెంది చెడనేల - పాప
పుణ్యములణచే- శ్రీపతియైనట్టి- పాపయార్యులు నాదు పాలిట నుండగ ॥లోకులతో॥

## (142) ఈషణత్రయము

1. ఈషణత్రయము -నిలనడంచితె చాలు- ఇక ఉపాసన లేలమనసా-
దోషగుణములడంచి దృక్కు బ్రహ్మంబనుచు -దృఢముగానమ్మవే మనసా ॥ఈషణత్రయ॥
2. కామాది షడ్వర్గ కామాగ్నిలోబడి కాలిపోవగనేల మనసా-
నీమంబు దప్పకను- సునీలాంతరములో -నిజముగనుగొనవేమి మనసా ॥ఈషణత్రయ॥
3. తనువునాదనుచు సంతసమొందనేటికిది- తరలిపోవును నిజము మనసా-
ఘనముగా గురుపాదకమలములు నమ్మితే- కైవల్యమబ్బునే మనసా
॥ఈషణత్రయ॥
4. పుట్టుగిట్టులు లేనిపూర్ణమేదోదాని- గట్టిగా బట్టవే మనసా గట్టిగా పట్టితే
పుట్టుగిట్టులు లేకపూర్ణమై యుందువిది పూర్వఋషిభావమూ మనసా ॥ఈషణత్రయ॥
5. పంచదశిరీతి పరికింపషోడశిని దృంచితే మేలొందుమనసా -అంచితంబుగ
ద్వాదశాత్మలో నిల్పుకొని అచలమై యుండవే మనసా ॥ఈషణత్రయ॥
6. రెడ్డిబ్రహ్మన్న సుతుని - సుబ్రహ్మణ్య గురినొందు మనసా- దాసుడై
రోసి ప్రకృతిద్వయము- చూచి బ్రహ్మము నొందు మనసా ॥ఈషణత్రయ॥

## (143) వృత్తులు పుట్టేటి జూడ

1. వృత్తులు పుట్టేటి జాడ నీ యూహచే కనిపెట్టరా- ఊహను కనిపెట్టినంతనె
దేహమేమియు లేదురా- దేహమేమియు లేకయుంటే -సోహమైతా
నిల్చురా- సోహమైతానిల్వగా -చిత్సూక్ష్మమే శేషించురా ॥వృత్తులు॥
2. ప్రాణమును వెండినపానము- ప్రజ్ఞచే కుంభించరా- ప్రజ్ఞచే
కుంభించినంతనె- బ్రహ్మమే చిత్ఘంబురా ॥వృత్తులు॥
3. ఆరుపువ్వులలోన దిరిగే హంసనేకము శాయరా- హంసను యేకంబు
శాయగ సంశయములు హరించురా- సంశయములు నశించినంతనె
సారమై సాక్షౌనురా-సారమేసాక్షైన పిమ్మట సత్యమే బ్రహ్మంబురా ॥వృత్తులు॥
4. ఆత్మతానై రెడ్డి సుబ్రహ్మణ్య మూదిన తెరగురా - దీని కీలకమును
నీవు దేశికులచే తెలియరా ॥వృత్తులు॥

## (144) అచలబ్రహ్మంభజ

1. అచలబ్రహ్మంభజ- హేచేతో త్వం- అచలబ్రహ్మోహంభజ
2. జితకామక్రోధా -జితలోభమోహా- వృతమైన పరబ్రహ్మామృతమైవెల్గినశుద్ధ ॥అచల॥
3. అతులిత యోగామృతమౌ- నీ హృదయాబ్జస్థితమై -యనాత్మకు
బరమై సహస్రారపురమై- సచ్చిత్సుఖకరమై యొప్పు విమల ॥అచల॥





4. త్రయనాడి కాంతస్థ -మయమయి-స్వాయంజ్యోతి-కయమాత్మయను
శ్రుతి కర్థ మహమస్మియయి ॥అచల॥
5. అక్షీణవిజ్ఞాన సాక్షిస్వరూపా- నిర్లక్ష్యా ముద్రాంతస్థా వీక్ష ణేక్షిత రూపా ॥అచల॥
6. పాలిత రెడ్డిసుబ్రహ్మణ్య భక్తా- బాలితాద్భుత సంసార- పరాత్పర ॥అచల॥

## (145) గురుసూత్ర మందరోయన్నా - నాదనామక్రియరాగం- అటతాళం

1. గురుసూత్ర మందరోయన్నా- దానిగుట్టుగని బ్రతుకరోయన్నా ॥గురు॥
2. గురుసూత్రముననున్న గుట్టుగని - జగమంత -
హరిమయంబని చూచి అంతటను నిండున్న ॥గురు॥
3. ప్రణవమంత్రము జూడుమన్నా- దీని పరికించితే జన్మసున్నా-ప్రణవ మంత్రమె- విమలపరమాత్మ
రూపమై -అణుగతి చరాచరము లంతమయి వర్తించు ॥గురు॥
4. అన్నివస్తువులంటిజూడు - జూచియది యున్నదని ప్రకృతివీడు అన్ని వస్తువులును
అన్ని శబ్దములును -నన్నిరూపములొక్క హంసేగదా యనుచు ॥గురు॥
5. గురుపాదపద్మములయందు భక్తిగురి నిల్పియాబ్రహ్మ మొందూ- కరుణతో
రెడ్డిసుబ్రహ్మణ్య గురుపాద సరసిజంబులె సర్వంబు సోహమహమస్మియని ॥గురు॥

## (146) హరిహరి గురురాజహంస

1. హరిహరి గురురాజహంస -రాజహంస -లక్ష్మీవిలాసా- లక్ష్మీవిలాస ॥హరిహరి॥
2. ఉపనిషదర్థ సల్లాపం హంస రూపం -అంతస్థదీపం అంతస్థదీపం ॥హరిహరి॥
3. కర్మయుగజీమూత మారుతం-ఘనసోహం-ఖండితమోహం ఖండితమోహం ॥హరిహరి॥
4. తాపసహృదయ నివాసం - దైత్యనాశం ధరణిజాధీశం- ధరణిజాధీశం ॥హరిహరి॥
5. సర్వబ్రహ్మాండాదికారణం- సర్వరక్షణం -సచ్చిదాభాసం- సచ్చిదాభాసం ॥హరిహరి॥
6. పాలితరెడ్డి కులజాతం - జగత్పూతం -జలరూహనాభం జలరుహనాభం ॥హరిహరి॥

## (147) శ్రీరామరామేతిబ్రూహి - నాదనామక్రియరాగం - అటతాళం

1. శ్రీరామరామేతిబ్రూహి - హేచేతో- శ్రీరామరామేతి బ్రూహి
2. శ్రీరామరామేతి -చిన్నయానందేతి -నారాయణాచ్యుతానంద బ్రహ్మేత్మేతి ॥శ్రీరామ॥
3. కరిప్రహ్లాదహల్య- సురవైరి అనుజాది- వరదసన్నుత దివ్యచరణపంకేరుహేతి ॥శ్రీరామ॥
4. మూర్తిత్రయాత్మక - మునిజనహంసేతి- కీర్తివిస్తారిత కేశవాచ్యుతశౌరి ॥శ్రీరామ॥
5. నందితామరబృంద నవనీతచోరేతి - నందతనూజ గోవింద ముకుందేతి ॥శ్రీరామ॥
6. పాలిత రెడ్డి సుబ్రహ్మణ్యదాసేతి -బాలిత దు:ఖసంసార సమూహేతి ॥శ్రీరామ॥





## (148) శ్రీరామరామేతి - శుద్ధసావేరి రాగం - అటతాళం

1. శ్రీరామరామేతి బ్రూహి- హేచేతోత్వం - శ్రీరామరామేతి బ్రూహి॥
2. శ్రీరామరామేతి -చిన్మయానందేతి - క్షీరాబ్ధిశయనేతి చిద్రూపనాథేతి ॥శ్రీరామ॥
3. ప్రహ్లాదాది భక్త వరదేతి - బ్రూహిహేచేతో సప్తాబ్జవాసేతి
సప్తాక్షరీసేతి - సప్తాబ్జాతీతేతి -సత్యానందాత్మేతి ॥శ్రీరామ॥
4. ఫాలలోచన హృద్వసేతి- హేచేతో బ్రూహి-ఫాలమధ్య పరమేతి-
పాలిత రెడ్డిసుబ్రహ్మణ్యదాసేతి -బాలితదు:ఖ సంసార సమూహేతి ॥శ్రీరామ॥

## (149) హంసోహమని యనరాదా - అటతాళము

1. హంసోహమని యనరాదా- మాయాసంసారావృత బుద్ధిమళ్ళింపరాదా-
సంశయజితమొందరాదా- అల్లకంసారిపాదముల్ గతియనరాదా ॥హంసోహమని॥
2. పంచవింశతి గురుతులెంచి - అల్ల పంచవన్నెలు గల పక్షియోచించి
సంచితకర్మముల్ ద్రుంచి- నీవంచిత బుద్ధిననాత్మ వర్జించి ॥హంసోహమని॥
3. ఈషణత్రయములరోసి- దుర్వ్యసనత్రయమనెడు వలలంట గోసి
దేశికేంద్రులసేవజేసి- సర్వదోషాదోషములనెల్లతొలగించి వేసి ॥హంసోహమని॥
4. అండమధ్యమునందుజేరి - ఆత్మకుండలాగ్రస్థితగుఱినొందగోరి-
చెడ్డగుణములెల్లజీరి- అచలాఖండమొందిన వారిఘనత పెంపారి ॥హంసోహమని॥
5. రెడ్డిసుబ్రహ్మణ్యమనుచు - నీమడ్డిదేహముకెంతో మర్యాదదలంచు
దొడ్డ పదవిని నందగనుచూ- నీకడ్డమేటికి నాత్మకడముట్టగనుచు ॥హంసోహమని॥

## (150) తెలిసినట్టీ పెద్దలారా

1. తెలిసినట్టీ పెద్దలారా- తెల్పుడీ - యేకాంతము॥
2. మొదట తల్లికి వందనం- బాతుదిని తండ్రికి వందనం -బదియు
నేవిధిజేసెనో - యా విధిని నాకు జూపుడీ ॥తెలిసినట్టి॥
3. కనియు పెంచి కష్టపడునది - కాంతయేగద జగతిలో- కష్టసుఖముల
చలనమొందదు - కారణంబగు తండ్రియున్ ॥తెలిసినట్టి॥
4. తల్లిపాలను పెరుగుబిడ్డడు తల్లినే ప్రేమించుగా - తండ్రి చెంతకు
చేరబోడు- తప్పుచేసిన భయమునన్ ॥తెలిసినట్టి॥
5. పట్టిచూతామంటె యెవరికి- పట్టుబడ డిసుమంతయున్ - పట్టు
బడునేమోను గురుకృప - బడసినట్టి వారికిన్ ॥తెలిసినట్టి॥
6. ఇంత యంతని చెప్పుటకనును- ఏరికలవియుగాకనూ - భ్రాంతిలేని
దేశికులచే బడయవచ్చును బాగుగా ॥తెలిసినట్టి॥

7. కదసిచూతామంటె కదలక - ఖండరహితంబైనది
ఆదిమధ్యాంతములు లేకను- అచలమై తానున్నది ॥తెలిసినట్టి॥
8. మూడురంగుల గృహములోపల ముక్తికాంతై యున్నదీ
రూఢిగానది తెలియబడకను - రూపరహితంబైనది ॥తెలిసినట్టి॥
9. ధరణిలోపల రెడ్డి సుబ్బరాయ ధనమని -తెలియుడీ
పాపయార్యుల కరుణబడసిన -బ్రహ్మమంచును నమ్ముడీ ॥తెలిసినట్టి॥

## (151) ఆత్మప్రభావంబు

1. ఆత్మ ప్రభావంబు - ఆత్మయెరుగునుగాని - అచలమే మెరుగునో యన్నా-
ఆత్మకీ సూచన - ఆచార్యకృపలేక- అందదని యెరుగుమోయన్నా ॥ఆత్మ॥
2. ఆత్మచేసిన విశ్వమాత్మకే యెఱుకగును- ఆవలేమున్నదో యన్నా-
ఆవలన్నామాట ఆచార్యులకెగాక - అన్యుడే మెరుగునో యన్నా ॥ఆత్మ॥
3. పరమగురుడన్న -శ్రీపాపయార్యుండగును- పట్టుగని బ్రతుకరోయన్నా-
విశ్వనాధుండన్న వివరింపనతడేను- శాశ్వతబ్రహ్మమోయన్నా ॥ఆత్మ॥
4. భాసురంబుగ రెడ్డిబ్రహ్మన్న సుతుడ సుబ్రహ్మణ్య నడుగురోయన్నా-
అడిగి తెలిసికొని మీరు - అజలస్థితిని బొంది- ఆనందమొందరోయన్నా ॥ఆత్మ॥

## (152) శ్రీమత్సత్యనారాయణ - శ్రీసత్యానారాయణవ్రతము- రేగుప్తిరాగం అటతాళం

1. సత్యనారాయణవ్రతమూదీని - సారమెరుగరీజనము- సత్యనారాయణయనంగను
సత్యతాత్పర్యంబు దెలియక-నిత్యకర్మలయందు బుద్ధినిల్పినను ఫలమేమి ॥శ్రీమత్సత్య॥
2. మోక్షమునకు దారిలేదు- దీని వీక్షించు వారిలను లేరు-
దీక్షతో సద్గురుని బోధ తెలివీనొంది- సాక్షులై ప్రత్యక్షముగ -
పరమాత్మ పథమును - సూక్ష్మముగ తెలివొందు ॥శ్రీమత్సత్య॥
3. నారాయణన్నాపోజ్యోతి - దానితెలియకరాదు సునీతి -
నారమనగ నుదకమున కర్థసారమై వెలుగొందుచుండగ-
కోరిగురుకృప నొంద జాలని కౄరులకు దొరకదు॥ ॥శ్రీమత్సత్య॥
4. ఎండమావుల నీరుగలదా- మాయరోసి భ్రాంతి విడువవలదా
మండలత్రయంబునకు మీరిన- కుండలాగ్రము నందుజేరి-
యఖండ రూపముగాక పరమాఖండరూపంబైన ॥శ్రీమత్సత్య॥
5. మూడునాడుల యందు తాను- హంసమొరిగేటి నాదంబు- విను-
మూడువేళల యందు గూర్చుని - మదముతో సవికల్పరహిత రూఢి
యోగముగాంచి సతతారూఢమై వెలిగేటి ॥శ్రీమత్సత్య॥





6. చూపుదాపులేని రూపు దానిదెలిసెడి - తెలివియే(ప్రాపు -
పాపపుణ్యరహితమైన- పరముతానై యొప్పుచుండియు-
తాపసులహృదయాంతరంబున- ధామమౌ సంపూర్ణ ॥శ్రీమత్సత్య॥
7. ప్రకృతియందు ముక్తిగలదా- దానివికృతినొందిరోయవలదా -
ప్రకృతి వికృతుల వెంటనంటక- భావమున సందేహమందక-
సుకృతులరిగెడి శుద్ధ పథమై సూరిసేవితమైన దివ్య ॥శ్రీమత్సత్య॥
8. ధరణిలో రెడ్డి బ్రహ్మన్న కూర్మితనయుని- బ్రోచెడియన్న - స్ఫురణ
మరణములకును జెందక- కరుణతో తనదాసవరులను -
పరమపదవిని జేర్చిగాచెడి-పరమ పూరుషుడైన ॥శ్రీమత్సత్య॥

## (153) ఉండేదే బ్రహ్మమొకటి - కృతి

1. ఉండేదే బ్రహ్మమొకటి- ఊరక చెడిపోకెమనసా ॥ఉండేదే॥
2. కుండలాగ్రమందు -సూక్ష్మదొండియందు-వెల్గుచుండేదే బ్రహ్మమొకటి ॥ఊరక॥
3. ఈషణత్రయాదిరహితు - డీశ్వరజీవాత్మరహితుడు- రామనామ ధరుడు
సుబ్బరాయ వరదు డచలుడగుచు -నుండేదే బ్రహ్మమొకటి ॥ఊరక చెడిపోకెమనసా॥

## (154) తానే తాననుచు నీవు - కృతి

1. తానే తాననుచు నీవు తలచవె సతతంబు మనసా-
భానుబింబమధ్యమును -పరభాసమె పరికించి చూచి ॥తానే॥
2. హంసరూపరహితపదము - ఆర్యులు సేవించుపథము-
కుండలీంద్రుడొందు స్థలము కల్యాణము -కమనీయమనుచు ॥తానే॥
3. వాసిమీర సుబ్బరాయవరదుని కృపచేతనొందు- భాసురముగ
పరిపూర్ణ రూపు బయలేనని తెలివి తెలియు తానే ననుచు॥ నీవు తలచవె॥

## (155) చెందేదీ పరమపథము - కృతి

1. చెందేదీ పరమపథము- చేరవె సతతంబు మనసా- కుందనంపు సౌధమందు
నొంది యానందుడగుచు ॥చెందేదీ పరమపథము॥
2. ప్రాపురూపు దాపులేని -పరమాత్మకు బయలురూపె - చూపుచేత
నొందవచ్చు శూన్యమె పరిపూర్ణ మగుచు ॥చెందేదీ పరమపథము॥
3. అడ్డమేమి లేక సూక్ష్మదిడ్డియందు వెల్గుచుండి - రెడ్డిసుబ్బరాయదాసు
లీనదశకు అరిగి ముక్తి ॥చెందేదీ పరమపథము॥

## (156) ఖండంబౌ దృశ్యమంత - కృతి

1. ఖండంబౌ దృశ్యమంత గాంచకుమీ ప్రకృతి పథము ॥ఖండంబౌ॥
2. ఎండమావులుదకమంచు -నెంచినతోయంబుగలదె ॥ఖండంబౌ॥

3. భాసమానమైన పథము- పరిపూర్ణముగాదు చూడు -వాసిగాను
రెడ్డిబ్రహ్మాయాత్మజు దృక్స్పర్శ చేత ॥ఖండంబౌ॥

## (157) శేషంబీ బ్రహ్మపదవి - కృతి

1. శేషంబీ బ్రహ్మపదవి - చెందవె సతతంబు మనసా ॥శేషంబీ బ్రహ్మపదవి॥
2. వాసనత్రయాది రహితవాసము -సుమహోభాసము ॥శేషంబీ బ్రహ్మపదవి॥
3. భాషవేషతోషజితుడు - పరిపూర్ణుడు-సర్వమయుడు- శేషమాంబ
పుత్రహృదయజలజము నందుండి వెల్గు ॥శేషంబీ బ్రహ్మపదవి॥

## (158) అంటుందే అచలమునకు - కృతి

1. అంటుందే అచలమునకు -నైక్యము చెందవె మనసా ॥అంటుందే అచలమునకు॥
2. కుంట మధ్య వెల్గుచున్న కృష్ణుని పథమందుటకును ॥అంటుందే॥
3. భాసమాన రహితమగుచు -పరిపూర్ణము బయలునగుచు -వాసిగాను
సుబ్బరాయదాసుని నిక్షేపపదము ॥అంటుందే॥

## (159) బాగానేయుండె - కృతి- శంకరాభరణము

1. బాగానేయుండె- నా బట్టబయలై - బాగానే యుండె॥
ఓ శిష్యతిలకా నా ముద్దులచిలకా- బాగానే యుండె॥
2. బాగానే యుండెగురుదేవా- మహానుభావా- బాగానే యుండె- రూప
నామ వర్ణరూఢులైనలేక - ప్రాపుదాపులేని -పరిపూర్ణమై-
బయలుబాగానే యుండె ॥ఓ శిష్య తిలకా॥
3. భాసురంబుగ పాపయార్య బోధితమైన ఆశపాశరహిత -
అచలపరబ్రహ్మ ॥బాగానే యుండె॥

## (160) తత్వమసియనుశ్రుతికి - కాంభోజిరాగం

1. తత్వమసియనుశ్రుతికి -తాత్పర్యమరసి -పరతత్వ సిద్ధిని బొందు
మనసా - సత్వగుణరహితత్వ సారరహితముగాక- నిత్య సుఖమును బొందు మనసా॥
2. నీటిబుగ్గలతోటి సాటైన దేహములు- నిల్వబోవని తెలియు మనసా-
మాటికాహంభావ బూటకంబులు జెంది- కాటికరుగనేల మనసా ॥తత్వమసియను శృతికి॥
3. ఇంతకాలము నుండి ఈశ్వరుని దెలియకును - నంతమొందగనేల మనసా-
దారపుత్రాది ధనధాన్యములున్నవని మీరి యుండకు వెర్రి మనసా ॥తత్వమసియను॥
4. కారణాచార్యుల కరుణచే కృపనొంది - కైవల్యమొందవే మనసా-
భాసురంబుగ రెడ్డిబ్రహ్మాయాత్మజుడని -పంకరహితము నొందు మనసా ॥తత్వమసియను॥
5. పంకరహితమున -నిశ్శంకపదవిని జెంది పంకజాక్షుని నమ్ముమనసా ॥తత్వమసియను॥

## Vol.-V-పంచమ సంపుటము

### (161) మురికి దేహమున కెంతో - శుద్ధకాంభోజిరాగము

1. మురికి దేహమున కెంతో మురిపెమొందుచు- హరిని మరచుంటివా మనసా।
గురుకటాక్షము చేత గురుమంత్రమును బొంది పరమందరాదటే మనసా॥ ॥మురికిదేహ॥
2. సారవిరహితమైన సంసారమున జిక్కి- సాక్షినెడబాయకే మనసా
కారుగుణములచేత - మారజనకుని ద్రుంచి నీరుగలియగనేలమనసా ॥మురికిదేహ॥
3. అంతటా తానైన ఆయుక్తి దెలసి యీ అచల మందగరాదె మనసా।
కాంతవలలకు జిక్కి మోక్షములేక కాలుపురికేగకే మనసా॥ ॥మురికిదేహ॥
4. షడ్వర్గయుక్తమౌ షడ్భ్రమలలో బడి చచ్చిపుట్టగ నేలమనసా-
షడ్వారిజములందు సారాంశమైయున్న షడ్వింశకుని బొందు మనసా॥ ॥మురికిదేహ॥
5. దృశ్యమై యుండునది నశ్యమౌనను శ్రుతి -దృఢబుద్ధి నెరుగవే మనసా-
దృశ్యమునకును మరియు దృక్కుకును శేషించు దృక్కుతానవగదే మనసా ॥మురికిదేహ॥
6. భాసురంబుగ రెడ్డిబ్రహ్మన్న తనయు - సుబ్రహ్మణ్యగురునెంచు మనసా
బ్రహ్మముగన్నట్టి యాపరబ్రహ్మమును భావించుచుండవే మనసా ॥మురికిదేహ॥

### (162) నామము ధరించినాము - బిళహరిరాగము

1. నామము ధరించినాము- కర్మ నరకమునకు నేగబోము -
కామాది శత్రుల ఖండించి నుదుట నామాము ధరియించినాము॥
2. లో కామునకు వెరువబోము- ప్రకృతిరోశి బ్రహ్మము నొందినాము
రాకపోకలు లేని రాజ్యమందున నిల్చి - చీకురహిత
పరమసిద్ధమైన దివ్యనామము ధరియించినాము॥
3. నాల్గు రెండు గూర్చినాము- ఆత్మకీల్గన బ్రతికి యున్నాము - వెల్గు
కన్న దిక్కు వేరెవ్వరనుచు నానాల్గు హద్దులపైన నచలమైన
దివ్యనామాము ధరియించినాము ॥
4. సుబ్రహ్మణ్యాఖ్య నొందినాము - పరమసూరి జనపథ మందినాము
అభ్రాంతిరూపమౌ ఆ విద్యకముద్రుంచి - శుభ్రాంశమైనట్టి
శూన్యమౌ సంపూర్ణ నామము ధరియించినాము॥

## (163) నేనే నేననరా - ఓ జీవమా - వరాళిరాగం

1. నేనే నేననరా- ఓ జీవమా - తానే తాననరా- నేనే నేననుచు విజ్ఞా
నార్థబుద్ధిచే తానే తానని హంసం ధానాత్మ జ్ఞప్తిచే ॥నేనే నేననరా॥
2. మేనుపై యాశద్రుంచవు- మీరి ప్రకృతిని జూచా నాణెమైన ముక్తి
నాతి నెఱుంగక - జ్ఞానవార్ధిని మునిగి కడముట్ట వయ్యయ్యో ॥నేనే నేననరా॥
3. అరులనుమీరి - శ్రీసద్గురు చరణము చేరి- పరమ పరిపూర్ణము భావించి
బయలని గురిదప్పకుండ సతతమునూహింపుచు ॥నేనే నేననరా॥
4. ఈషణత్రయము ఎంచక- నిన్ను నీవేకనుగొనుమా - భాషావేషా
రహిత పద్ధతి - తానై సంతోషపరిమిత రహిత నీలతోయద ॥నేనే నేననరా॥
5. అడ్డ మెందుకురా- నినునీవు కనవలె- వొడ్డు రహితమురా- రెడ్డి సుబ్రహ్మణ్యం
రేబవలు చింతింప- గ్రుడ్డునడుమ -నల్ల కుర్రైభాసిల్లగ ॥నేనే నేననరా॥

## (164) సోహమహం భజరే - రేగుప్తి రాగం

సోహమహం భజరే- హేచేతమ - సతతము - సోహమహంభజరే ॥
1. అహమణంచక - అవిద్యయుక్తముగ - మోహవారిధిని- మునుగనేల
॥హంసోహమహంభజరే॥
2. ఈషణత్రయము కిలలోబడి - నీవుమోసమొంది - యిలబుట్టనేల॥
॥హంసోహమహంభజరే॥
3. అండమందు- మార్తాండమధ్య - బ్రహ్మాండనాయకుని బ్రస్తుతించి॥
॥హంసోహమహంభజరే॥
4. బయలులోను నిర్బయలుతానై - బయలురూపు పరిపూర్ణంబని॥
॥హంసోహమహంభజరే॥
5. భాసురమగు రెడ్డిబ్రహ్మయ్యాఖ్య సుతుగాచి బ్రోచు నుపదేశకు కృప॥
॥హంసోహమహంభజరే॥

## (165) అచలపరబ్రహ్మ - అసావేరిరాగం- అటతాళం

అచలపరబ్రహ్మ- అమృతపానముచేత - ఆత్మతృప్తిని జెందవే॥
1. అచలపరమాత్ముని మదిలో ననుదినంబును -మరువకెప్పుడు - ఖచర
విజ్ఞానాను భవమున -నఖండ తత్వము నొంది శుద్ధ ॥అచలపరబ్రహ్మ॥
2. దినదినంబును భక్తి దెలియుచు - ధీరతదేవదేవుని నమ్మవే -
అనుదినంబును భక్తిచే పరమాత్మ తత్వ సారమూర్తిని - ఘనముగా
నేత్ర ద్వయంబున కళలలోపల నిల్పి కృష్ణా ॥అచలపరబ్రహ్మ॥





3. మూడారు వాకిళ్ళు ముకిళించి భ్రూమధ్య మేడలోపల జూడవే-
జోడుగా త్రికూటమధ్యను -జూడవే తేజస్వరూపుని జూడనుమదిలోన
గాంచారూఢ పదతత్త్వైక్యహంస ॥అచలపరబ్రహ్మ॥
4. పదునాల్గులోకాది ప్రభుడైనవానిని పరికించి శోధింపవే- పదియు
నాలుగు లోకములకు ప్రభువుతానై యొప్పుచుండి - పదియు
పదియారెంట పదిటను పరమమై వర్తించు తత్త్వ ॥అచలపరబ్రహ్మ॥
5. సగుణ నిర్గుణములలో సారము గ్రోలుచు సర్వేశ్వరుని నమ్మవే
సగుణ నిర్గుణరూపములు -హృత్సరసిజంబున పూజచేయుచు -
సగుణ నిర్గుణములకు సాక్షై మిగిలినది చైతన్యకంబై ॥అచలపరబ్రహ్మ॥
6. తారకజ్యోతుల ధామము జూచుచు- తత్త్వసిద్ధిని బొందవే
తారకజ్యోతుల నడుమ ధామము చూచుచు- తత్త్వసారము మదిలో
నెఱుంగుచు -సత్స్వరూపము నొందితానై ॥అచలపరబ్రహ్మ॥
7. దేహమే నేనన్న తెలివిద్రుంచుచు మదిలో సోహమహంబనవే దేహ
మహంబని పల్కుద్రుంచకను -దుర్బుద్ధిచేతను - మోహవారిధిలో
మునింగి మోసపోవక ఆత్మతానై ॥అచలపరబ్రహ్మ॥
8. నాసికమందున నడకనెంచి-యోగమున నరహరి కళనొందవే -భాసురంబుగ
నేత్రములలో పావన జ్యోతులనెప్పుడు -వాసిగా సుషిరమున జేర్చి ॥అచలపరబ్రహ్మ॥
9. కోటివిద్యలపైని కోరికాద్రుంచుచు కొల్లాటమున నిల్వవే- కోటివిద్యలు
నేర్చుటలు తనకూటికొరకేగాని - బ్రహ్మబాటజూపవు నామాట నమ్మి
హరిదలంచి ॥అచలపరబ్రహ్మ॥
10. వాసిగా రెడ్డిసుబ్రహ్మణ్యదాస హృద్వారిజమునను నుండినా -
భాసురంబుగ భద్రశైలాధీశుడై నెలకొన్న రామదాసులను రక్షించి
చూచు నుమేశపూజిత దివ్యతత్త్వ ॥అచలపరబ్రహ్మ॥

## (166) దాశరథి మంత్రము - చారువరాగం - అటతాళం

1. దాశరథి మంత్రము -తత్త్వసారంబని- తలపున ధ్యానించవే॥
ఈషణత్రయాదులనెడి యిడుమల జెందక- దాసానుదాసుల దాబ్రోచుచున్న ॥దాశరథి॥
2. అంచిత భక్తితో నానందించుచు - నప్పుడంబు జాక్షుని నమ్మరే॥
పాంచాలి దురవస్థ బాపి రక్షించిన- పంచబాణుని గన్న పరమపురుషుడుశ్రీ ॥దాశరథి॥
3. పాతకవృత్తులు పరిమార్చిగాచు నా పరమేశ్వరుని నమ్మవే-
పూతమౌరెడ్డి విధాతన్న తనయుని పుడమిలోపల గాచి బ్రోచేటి శౌరిశ్రీ ॥దాశరథి॥





## (167) అంతటా పరిపూర్ణమైనది - రేగుప్తి రాగం-అటతాళము

1. అంతటా పరిపూర్ణమైనది బ్రహ్మంబనగ- నంతరాత్మ సూక్ష్మంబైనది
అంతటా పరిపూర్ణమైనది. అంతరాంతర సూత్రమైనది -కాంతులను
వెలిగ్రక్కుచును - తన కన్నులందే వెల్గుచున్నది ॥అంతటాపరిపూర్ణ॥
2. మాయమాలో జిక్కకున్నది - ఆత్మ -కాయమందే వెల్గుచున్నది-
పాయకుండిన పరమభక్త - పాలిటను పరదైవమైనది ॥అంతటా పరిపూర్ణ॥
3. అరివర్గమును కొట్టుమన్నది - లోకమంతట తానై యొప్పుచున్నది
అరులను తెగనరుకు మనుచును- అంతటా తానిండియున్నది
గురుకటాక్షము నందు మన్నది గుట్టు బైలై యొప్పుచున్నది ॥అంతటా పరిపూర్ణ॥
4. మూడు ఆరు గట్టు మన్నది- ఇరుమూడు భ్రమలను గొట్టు మన్నది-
మూడు ఆరును గట్టుమని యిరు- మూడు భ్రమలను గొట్టుమన్నది
రూఢి విజ్ఞానాత్మకుల కారూఢపదమై యెప్పుచున్నది ॥అంతటా పరిపూర్ణ॥
5. అడ్డురహితముగా తానున్నది -సూక్ష్మ దిడ్డి లోపల వెల్గుచున్నది
అడ్డురహితముగాను సూక్ష్మ దిడ్డి లోపల వెల్గుచున్నది
మడ్డివారికి జిక్కనన్నది. రెడ్డి సుబ్రహ్మణ్యుని గన్నది ॥అంతటా పరిపూర్ణ॥

## (168) చూడరా - బ్రహ్మము బైలని - ఆనందభైరవి-అటతాళం

1. చూడరా- బ్రహ్మము బైలని చూడరా
చూడరా- బయలిదె బ్రహ్మము కూడరాసజ్జనుల చెలిమి
వీడరా హంకార వృత్తులు - వేడరా సద్గురుని పదము
॥చూడరా॥
2. సారమూ- జ్ఞానము మదిగోరుము -సారము పరమాత్మ పదమును జేరుమూ - దుర్మార్గలతలను
జీరుము- నేత్రమున జ్యోతిని గోరుమూ- సతతంబునమ్మకు ॥చూడరా॥
3. ఎంచుమీ - గురు మర్మమునులో నుంచు మీ - కాంచనాక్షము నందు
గురులిడు కొంచుయుండుట - మంచిచెడ్డలు -అంచమర్మము- నిశ్చయించిరి
ఇంచుకైనను తెలియదాయెను - ఎంచితెల్లము జేసితినినే ॥చూడరా॥
4. పంచదశి - షోడశి- ద్వాదశి నెంచి తెల్దేటగను జెప్పిరి రోయుమీ -ప్రకృతిని
నరికి- వేయుమీ- బాయకను శ్రీరెడ్డి సుబ్బరాయుని సంపూర్ణ బోధను ॥చూడరా॥





## (169) అచల గురు చరణారవిందం - ముఖారిరాగం

అచల గురు చరణారవిందం - అమృతపానము శాయవే॥
ఈ చలనవిద్యకు జిక్కకను పరమేశుని మదినెంచవే ॥అచలగురు॥

1. జీవుడను - నీశ్వరుడనను గుఱి జిక్కకాత్మను దెలియవే-
భావరహితంబైన బ్రహ్మము బట్ట బయలని దెలియవే ॥అచలగురు॥

2. పాపపుణ్యభ్రాంతి వీడి-పూర్ణతత్వంబౌ - హిరణ్మయాంతరమందు-
నాత్మా- రామ తత్వము గాంచవే ॥అచలగురు॥

3. ప్రణవ ముద్భవమైన చోటను భ్రాంతిలేకను చూడవే - అణు
గతిని చరాచరముగా - నయ్యాత్మను శోధించవే ॥అచలగురు॥

4. పంచదశి షోడశిని దెలసీ - భావమందున నిల్వవే
అంచితంబుగ ద్వాదశాక్షరి నంటితాన్తై యుండవే ॥అచలగురు॥

5. వాసిగా శ్రీపాపయార్యుని పాదముల్ మదినమ్మవే -భాసురంబుగ
రెడ్డి సుబ్బయ దాసుబోధను తెలియవే ॥అచలగురు॥

## (170) ఎంతకాలమునకు దొరకెనూ

ఎంతకాలమునకు దొరకెనూ- నిశ్చింత పదమదెంత కాలమునకు దొరకెనూ
॥ఎంతకాలము॥

1. చింత లెల్లనణచి దృగ్భ్రాంతులైన లేకయుండున -నంతమైన దివ్యవస్తు ॥ఎంతకాలము॥

2. అక్షిపద్మమందు దివ్యసాక్షి రూపమరసి తరచి పచ్చవిత్తనముల
నణచి పరిపూర్ణ మహంబనెడు కోర్కె ॥ఎంతకాలము॥

3. కర్మలెల్ల వదలిముక్తి కాంతతోడ గూడి బొంది ధర్మ-కర్మ
రహిత పరమతత్వము నేననెడు దృఢము ॥ఎంతకాలము॥

4. దృష్టులందు వెల్గుచున్న - దృక్కుమర్మమెల్ల దెలిసి- కష్టసుఖము
లేని దివ్య -నిష్టను - మేన్మరచి యుండు ॥ఎంతకాలము॥

5. పరమపదమును జెందుచుండి - భావమేమి చెదరకుండి
నీవునేను -వారు అనెడి నెరుకను విడనాడియుండు ॥ఎంతకాలము॥

6. నీలతో యదాబ్ధియందు నీలవేణితోడ గూడి - సూక్ష్మ పీఠ
మందు జేరి సుఖముగాంచు భాగ్యమబ్బు ॥ఎంతకాలము॥

7. పాపయార్య కరుణబొంది భవభయంబులెల్ల విడిచి-
రెడ్డి సుబ్బరాయు డిట్లు దొడ్డతనము చూపిచెప్పు ॥ఎంతకాలము॥





## (171) నేను నేనే నేనే – శహనరాగం

1. నేను నేనే నేనే నేనను బ్రహ్మజ్ఞానావృత నిష్ఠధ్యానామృత
భాసంధా నోపద్రష్ట బ్రహ్మము ॥నేను నేనే॥
2. సర్వేదృశ్యాది దృశ్యౌ పూర్వే పూర్వజ్ఞానాధి – నిర్వాణ
పథస్థిత నిండి యుండిన బ్రహ్మము నేనే ॥నేను నేనే॥
3. చూపె పరిపూర్ణజ్ఞప్తి– ప్రాపైవెల్గుచు శుద్ధ. ప్రాపై శ్రీ
సుబ్రహ్మణ్యరూపై వెల్గిన – బ్రహ్మము నేనే ॥నేను నేనే॥

## (172) ఇదిగో నరీక్షించుమీ

ఇదిగో నిరీక్షించుమీ– పరిపూర్ణ బ్రహ్మంబిదుగో నిరీక్షించుమీ
1. ఇదిగో నిరీక్షించు – ముదముతోడుత నీవు– కదలని మదిలోన ఖండపరబ్రహ్మం ॥బిదుగో॥
2. చాలనమ్మికతోను – సత్యమచలామని – ఫాలలోచనుడు – తనభార్యకు చెప్పిన ॥దిదుగో॥
3. సాందీపుడనుముని – సారసాక్షునకును – లేనిదె– పూర్ణంబని లెస్సగా దెల్పిన ॥దిదుగో॥
4. వేదవేదాంతముల – వెదకిన దొరుకక – సాధుసేవితమై–సతతము వెల్గిన ॥దిదుగో॥
5. రేబవలు శోధించు రెడ్డిసుబ్బారాయ– అనుభవరూపమై అచలమై మిగిలిన ॥దిదుగో॥

## (173) కల్లసంసారాబ్ధి

1. కల్ల సంసారాబ్ధి– కడముట్టనీదంగ –కమలసంభవుకైన తరమా–
కరి శిరంబునున్న వరసు మృతము తత్కరి యెరుంగనియట్లు మనసా॥ ॥కల్లసంసారాబ్ధి॥
2. ధరణిలో నరులు తమ– గురుపరాత్పరుడంచు– నెరుగుటకు నలవియే మనసా–
తన మోము సొగసు గన్గొనునె– పుట్టంధుండు దర్పణముచే నుంచుకొన్నన్
అటులె యజ్ఞా నాత్ముడార్య దర్పణములేక ఆత్మగాంచగలేడు మనసా ॥కల్లసంసారాబ్ధి॥
3. సొంపారరతులచే సుఖింపనేర్చునే– షండుండు మరి రంభనరసనున్నన్
ఆరీతి పరమాత్ముడాత్మలోనుండగా నజ్ఞుడై తిరిగితివి మనసా ॥కల్లసంసారాబ్ధి॥
4. దేహాలయములోన దేవుడేలింగమై – తేజరిల్లుచునుండగా
కాశిలోనేగాని గానరాడా శివుడు– కన్నులందున లేడె మనసా ॥కల్లసంసారాబ్ధి॥
5. పిదుదు పొదుగుననుండి – పీల్చు రుధిరముగాని – పాలను గ్రోలునే మనసా
ఆరీతి సన్నిధానాత్మ నెరుగగలేక– అడవిలో దిరుగుదురు మనసా ॥కల్లసంసారాబ్ధి॥
6. వనచరుడు వనకేళి–ఫలముగోరునుగాని –పక్వమును గాంచునే మనసా
ఆరీతిగా కారణాచార్యుడును లేక అఖిలాత్మజూచునే మనసా ॥కల్లసంసారాబ్ధి॥

7. పాలునీరును వేరు-పరుచుటకు క్షితిలోనున్న -పక్షిజాతికి నగునె మనసా
ఆరీతి ప్రకృతి యుక్తావిద్యలకు నాత్మహంస గాంచగలేరు మనసా ॥కల్లసంసారాబ్ధి॥
8. భాసురంబుగ పాపయార్యులే గురుడంచు -పాలించుచుండగా మనసా
వాణీశు లక్ష్మీ శుమేశులంచును వారి వలపు నొందగ నేల మనసా ॥కల్లసంసారాబ్ధి॥

## (174) శరణుబొందుకోరా

1. శరణుబొందుకోరా- గురునదె - వరములందుకోరా- శరణుబొంది -
యేమరవులేక -యీపరము నొందుటకు హరివరశరణము ॥శరణుబొందుకోరా॥
2. కలకలన్ని మాను కనులోపలను, నిన్నుపూను -కలకలణచి
యేపలుకులేనియా- తలపుగల్గి పరతత్వము గనుటకు ॥శరణుబొందుకోరా॥
3. నిన్ను నీవె చూడు - గుణిలో- నున్నకళనుగూడు - నిన్ను
నీవెగన నున్నదిప్రాపై - యెన్నడెరుక లేకున్నది తానై ॥శరణుబొందుకోరా॥
4. నిబ్బరముగ వినుమీ- నిండగు నంబరంబుగనుమీ- ఉబ్బు
మెప్పులను విడిచియు - రెడ్డిసుబ్బారాయుకృప -జూచినస్వామిని ॥శరణుబొందుకోరా॥

## (175) ఉన్నదీయున్నట్టుగానే

1. ఉన్నదీయున్నట్టుగానే - యూహచే శోధించుమీ-
కన్నులందువెల్గు శుద్ధకాంతను బరికించవే ॥ఉన్నదీ॥
2. ముల్లు గ్రుచ్చ సందులేని పూర్ణమేదో చూపుమీ
ఎల్లకాలముండి నిండునెరుక లేనిది దెల్పుమీ ॥ఉన్నదీ॥
3. పంచవన్నె చిలుకలుండే పట్నమేదో చూపుమీ
అంచమంత్రమెంచి చూడనంతటానా పట్నమే ॥ఉన్నదీ॥
4. ఏడు కోటాలకును మీరు నెఱుకయేదో దెల్పవే
ఏడనైనను జూడబైలేయేమి లేదని దెలియుమీ ॥ఉన్నదీ॥
5. మొదట చివర మధ్య లేని - ముక్తికాంతను జూపవే-
మదమణంచే మర్మమెరిగి యిదిగోయిది చూడవే ॥ఉన్నదీ॥
6. ఆరుపువ్వులందు తిరిగే యాతడెవ్వడొ చెప్పవే - ధీరతాతో
హంసుడనుచు -దేవుడనుచు దెలియవే ॥ఉన్నదీ॥
7. నీలమందున వెల్గుచుండా నిష్కళేమో దెల్పవే-
ప్రణవ రూపనాదమనుచును - బ్రీతితోడను తెలియుమీ ॥ఉన్నదీ॥

8. ముద్రవైదిట నుండునట్టి ముఖ్యమేమో దెల్పవే- భద్రమై
యెల్లపుడును - దాబ్రబలుచుండును సుమ్మిదీ ॥ఉన్నదీ॥
9. పరమ గురుడగు పాపయార్యుల భద్రద్రవ్యము సుమ్మిదీ-
రెడ్డి సుబ్బారాయుడందిన దొడ్డపదవని తెలియుమీ ॥ఉన్నదీ॥

## (176) చైతన్యమునకంటె చెప్పుటుకు -వరాళి రాగము -అటతాళము

1. చైతన్యమునకంటె చెప్పుటకు మరిలేదు. ఆపైని నన్నడిగితే బైలేసుమ్మీ ॥చైతన్యము॥
2. తానెతానగు శుద్ధ జ్ఞాన రూపము తా -మానకా చరియించె మనరాని యా ॥చైతన్యము॥
3. పదియేను పదియారు పద్ధతి జూచి తా-పదిరెండు బయలని పరికించునా ॥చైతన్యము॥
4. అయ్యల వంశాబ్ధి కమృతాకారుండు -పాపయార్యులచే సంప్రాప్తమునౌ ॥చైతన్యము॥
5. బ్రహ్మణ్యులకు పూజ పృధివిలో జేసి సుబ్రహ్మణ్యపరబ్రహ్మ గాంచినయా ॥చైతన్యము॥

## (177) ఎఱుకగుర్తు నాకు దెల్పువే

ఎఱుకగుర్తు నాకు దెల్పువే సద్గురు మూర్తీ - ఎఱుకగుర్తు నాకు దెల్పవే ॥
1. ఎఱుకగుర్తు నాకు దెల్పి- ఏమిలేని దెఱుక పరచి -ఎఱుక మరపు లేని
బ్రహ్మము -అచలమేనను రూఢిచేయుచు ॥ఎఱుక॥
2. కంటిమిన్నంటి చూడరా- చూచుచు వెంట జంటనాగస్వరము బట్టరా-
పట్టుచు దీర్ఘ ఘంటానాదము చేసి చూడరా- చూచుచు ప్రకృతి జంటబాసి యుంట మేలురా-
కంటి పాపచేత ముక్కంటి ద్వారము తెరచి చూచి-
దంటతోడ గూడినయా మాయను గెంటి -పదియారింటచూచే ॥ఎఱుక॥
3. ఎఱుక గుర్తునీకు దెల్పెదా ఓ శిష్యతిలకా- ఎఱుక గుర్తు
దెల్పెదనురా -ఎఱుక గుర్తు నీకు దెల్పెద- ఏమఱు పాటింత
లేక వినుము- యంతటా దానై యుండు -నట్టి యచలమైన శుద్ధఎఱుక ॥ఎఱుక॥

## (178) ఓంకారమునకంటె

1. ఓంకారమునకంటె నింక నేమియు లేదు- ఊహించి పరమొందరా -ఒంది
పంకముల జీరరా- జీరి శంకలన్నియు మీరరా- మీరి నిష్కళంకము జేరి-
వంకర ప్రకృతి వీడరా- పంకజాప్తమునందు మెరయు కళంక రహితుని
సేవమరువక - శంకలు మానుకొనిగను - వంకనూ చూచుచును నీవౌ ॥ఓం॥
2. పరమహంస మంత్ర ప్రణవాక్షరంబును- భావించి పలికించరా -పరికించి
భ్రూ సరసిజ మొంది జ్యోతిచూడరా - చూచి స్థిరమును జెందరా -జెందీ




పరమానందము నొందరా- కరుణతో శ్రీగురుకటాక్ష కరుడవై
పరమాత్మనొంది - అరమరలు విడనాడి రెడ్డి సరసిజోద్భవు నమ్మియున్న ॥ఓం॥

## (179) ఆత్మధ్యానముకంటె నవనిలో

1. ఆత్మధ్యానముకంటె నవనిలో లేదని -అనిశముగొని యాడదగున్
ఆత్మానాత్మలు నావిద్యకంబు -మాహాత్ముల కృప కేవలాత్ముడవే ॥ఆత్మ॥
2. ఏమీలేని శుద్ధ అచలము గని గురుస్వామిని మదిలో స్థాపించుచు
పదినేనురీతిని పదియారు చూచుచు- పదిరెండు బయలని పరికించుచు తా
॥ఆత్మధ్యానము॥
3. నిశ్చలమతితో తాస్వేచ్ఛానందుడు పల్కు చాతుర్యామృత వనధిని మధియించుచు
దృశ్యజాలంబెల్ల దృక్కుచె నణగించి రాకపోకలులేని రాజమార్గంబైన ॥ఆత్మధ్యానము॥

## (180) ఏమీలేని వస్తువెటుల (*****)

1. ఏమీలేని వస్తువెటుల చూచెదనయ్య గురుమూర్తీ
ఆనియమము దెల్పవే నాకిపుడు గురుదేవా ॥ఏమీ॥
2. భక్తితో సగుణమాసక్తితో గొనియాడు శిష్యతిలకా-
విరక్తి భావము జెందముక్తికి మార్గమౌ శిష్యతిలకా ॥ఏమీ॥
3. నాదముక్తికి నాధారమేదో గురువర్యా- దానిభేదముదెల్పవే-
వాదములుడిగించి గురువర్యా ॥ఏమీ॥
4. నాదమాత్మయంచు బోధాచార్యుడు చెప్పు శిష్యతిలకా-
చెప్పి నాదములేనట్టి వరపర మందజేయు శిష్యతిలకా ॥ఏమీ॥
5. పరమ కళలు వెలిగే పట్నమేదో చూపుగురువర్యా-
చూపి పరబ్రహ్మ మందా భావము జేర్పవే గురువర్యా ॥ఏమీ॥
6. కన్నులలోపల కాంతులు గలవని శిష్యతిలకా-
నీకు మున్ను నేచూచి కన్నయర్థం బిస్తి శిష్యతిలకా ॥ఏమీ॥
7. కేవలాత్మకు పల్కు భావ మున్నదో లేదో దెల్పుగురువర్యా-
నాకు నీవే తెల్పుము ఇంక నిను నమ్మి యున్నాను గురువర్యా ॥ఏమీ॥
8. బయలు బ్రహ్మంబని భావించి బుధులచే శిష్యతిలకా-
మునునయముతో గురువరులచలము చూపిరి శిష్యతిలకా ॥ఏమీ॥
9. గూఢమైన మంత్ర రూఢిని దెల్పవే గురుమూర్తీ - నాకు రూఢిగా
జెప్పిన -రూఢిగని నినుగొల్తు గురుమూర్తీ ॥ఏమీ॥

10. పదునైదక్షరములు భావించిచూడుము- శిష్యతిలకా-
నీవు పదునారక్షరములు పరికింపువేగమే - శిష్యతిలకా ॥ఏమీ॥

## (181) అహమణంగిన పిమ్మట

1. అహమణంగిన పిమ్మట నీ యఖిలము సున్నైనురా- అఖిలము సున్నైన
పిమ్మట ననాది బ్రహ్మంబౌనురా ॥అహమణంగిన॥
2. దత్తగురువుల మర్మమిదియని -తాల్మితో గనుచుండరా -
రిక్తవాక్యము గాక సునీలదశ ప్రాప్తించురా ॥అహమణంగిన॥
3. అనుచు నస్మద్గురువులిట్లు- ఆనతిచ్చిరి నమ్మరా -
పట్టియుండిన వారికా పరమపదమే నిజమురా ॥అహమణంగిన॥
4. అహహా మాగురిని మహిమ- యెన్ని సన్నుతి సేయగా -
హరిహర బ్రహ్మలకునైన -నలవికాదని తెలియరా ॥అహమణంగిన॥
5. రెడ్డి సుబ్రహమణ్యదాసుడు రేబవలు యోచించగా
అడ్డువొడ్డులేని యీ యచ్యుతము బొందుండెరా ॥అహమణంగిన॥

## (182) ఆత్మానాత్మయుగానిది - యిది

1. ఆత్మానాత్మయుగానిది - యిది యంతటతానైనది -ఇంతయంతని
చెప్పుటకు ననంతమై నిలిచున్నది ॥ఆత్మానాత్మయు॥
2. తరచితరచి చూడగాను తత్వమగుచునున్నది- అరమరలు
విడనాడి చూడగ -నంతటానది యున్నది ॥ఆత్మానాత్మయు॥
3. క్షరము నక్షరములకు రెంటికి- సాక్షితానై యున్నది-
అక్షరాతీతంబునై శ్రీహరియు దానైనది ॥ఆత్మానాత్మయు॥
4. కంటికి మింటికి నడుమయే కారణములేకున్నది-
నన్ను జూచిన జన్మలు సున్నగుచు చనుచున్నది ॥ఆత్మానాత్మయు॥
5. దత్తగురుడు పల్కిన తాత్పర్యమిదియై యున్నది-
ముక్తిబంధము లేకను -సంపూర్ణమై తానున్నది ॥ఆత్మానాత్మయు॥
6. సుమనస్కుడై రెడ్డి వెంకట సుబ్బరాయుండన్నది-
విమలులైన భక్తులకును- వింతగా బల్కిందిది ॥ఆత్మానాత్మయు॥

## (183) అజ్ఞానమైనను విజ్ఞానమైనను

1. అజ్ఞానమైనను విజ్ఞానమైనను ఏకముగ దెలియరోయన్నా-
అజ్ఞానమను పల్కు అణగితే యచలుడో యన్నా ॥అజ్ఞానమైనను॥

2. నీవు నేననుచును తలచేది భ్రాంతిరాయన్నా –
తాను తాననకనూ తలపులన్నియు విడువుమన్నా ॥అజ్ఞానమైనను॥
3. వచ్చింది భ్రాంతిగా నింకేమి లేదనుచు నిశ్చయంబుగ దెలియుమన్నా
నిశ్చయంబైతెనిక నెరుక సున్నైపోయె –నీవేమి తెలియుదోయన్నా ॥అజ్ఞానమైనను॥
4. ఏమనబోక – మరియేమన్నగాని– అది –అంటినను–
భ్రమగెంటుమన్నా– అంటినను భ్రమబడ్డ– అనుమాన
మొందకుము– అదియచల మౌనురాయన్నా ॥అజ్ఞానమైనను॥
5. ఎవ్వరూ పుట్టలేదెవ్వరూ చావలేదేమీలే దూరకుండుమోయన్నా
వూరకుంటే చాలు ఉన్నదే యున్నది– భ్రమలోను బడకురోయన్నా ॥అజ్ఞానమైనను॥
6. సత్తుచిత్తానంద సకలప్రపంచంబు సర్వంబు అచలమోయన్నా
ఇత్తరంగాబ్ధి నుద్భవించిన తరగ లుదకంబు గావటో యన్నా ॥అజ్ఞానమైనను॥
7. ఈరీతిదెలిసితే నెవ్వరైననుగాని –ఎరుకభ్రమజేరి–
సారాసారెకు దీని సారంబన్న సాక్షితత్వాతీతమోయన్నా ॥అజ్ఞానమైనను॥
8. కాయసిద్ధుల చేత కష్టమొందిన భ్రమ కడ దెలియనియ్యరోయన్నా
అష్టకష్టము బడ్డ ఆది ప్రారబ్ధ మనుభవింపక తీరదన్నా ॥అజ్ఞానమైనను॥
9. సకలమంత్రంబులు– సకలతంత్రంబులు –సకలలోకంబులీవన్నా–
అకలంకమైనట్టి అచలమొందుటకు నీకాభ్రాంతి యెందుకోయన్నా ॥అజ్ఞానమైనను॥
10. పంచదశి షోడశీపరికింప– దా భ్రమరూపమేనురో యన్నా అంచితంబుగ
మూడు పలుకులణగితె చాలు– అదియచల స్వానుభవమన్నా ॥అజ్ఞానమైనను॥
11. వాసిగా రెడ్డివెంకటసుబ్బరాయు స్వానుభవమిది చూడుమన్నా
దాసానుదాసుడై దీని యనుభవమునుగన్న –తానయై నిల్చునోయన్నా॥అజ్ఞానమైనను॥

## (184) సంగరహితంబౌ సరణిదెలిసి

1. సంగరహితంబౌ సరణిదెలిసి పరమైక్య మొందవే మనసా– గంగ
యమున సరస్వతులు నుప్పొంగుచూ నొక్కంగూన దాటుచు ॥సంగరహితంబౌ॥
2. నాద భంగముగాని యట్టి పరమున –నిజమైన సద్గురు పాదపద్మము
లందుజేరి – నపార పారావారమౌ నానంద మొందుచు ॥సంగరహితంబౌ॥
3. జ్ఞానమొందగవలెను– దీనవరదుండైన దేశికు పూని సతతము
నాత్మజీరుచు – దేనినంటని దెలివి తెలిసి దేముడూ తానగుచుబైలున ॥సంగరహితంబౌ॥
4. ఎప్పుడో తనువునకు ముప్పు తప్పదనుచును తెలిసి వేగమె
కప్పుకుని యున్నట్టి యవిద్యను చప్పళించి వేసి పిమ్మట
నొప్పుకళలకు నావలుండిన – నచలమొంది– యనాది మాయ ॥సంగరహితంబౌ॥

5. వాసిగా శ్రీరెడ్డి దాసా -వేంకట సుబ్రహ్మణ్యేశుని మదినెంచరా-
భాసురంబుగ పాపయార్యు నుపదేశికుని మదినెంచి కర్మలరోసి-
బ్రహ్మానంద పథమును జూచి పరమును డాసి నెప్పుడు ॥సంగరహితంబౌ॥

## (185) శంభోహమని బల్కవే - శివస్తుతి

పల్లవి : శంభోహమని బల్కవే- మనసా- సదా- శంభోహమని బల్కవే॥

1. శంభోహమనుచు -యా శేషభూషణునెంచి -కుంభినిలో గురుగోప్యమంది శివ ॥శంభో॥
2. ఆరుచక్రములలో నందమైన సాహస్రార చక్రమునందు సంచరించుచు సదా ॥శంభో॥
3. భక్తిభావన తొల్త భంగముగా నీకాసక్తితోడుత స్మరణజేసి తానై సదాశివ ॥శంభో॥
4. డంబములణచి యా యంభోకళానంచ -కుంభరముగ నిల్పి గుట్టు తెలిసితానై॥శంభో॥
5. గడచిన వృత్తికి -గల్గేటి వృత్తికి- నడుమ తానై సదా నవ్యయంబై త ॥శంభో॥
6. ఆదియంతమును రవ్వంతైనా లేకనే బాధలైన లేక పరిపూర్ణమైనట్టి ॥శంభో॥
7. ద్రష్ట దర్శనదృశ్య మంతమైనట్టి - విష్ణుపదము తానై విడువక సతతము ॥శంభో॥
8. నిర్వికల్పయోగనిష్ఠను బొందుచు -సర్వము తానైన సాక్షిని జెందితే ॥శంభో॥
9. నీవునేనను మాట నిరసించివేగామె - భావరహితాత్మ పదమంది తానై తా ॥శంభో॥
10. క్షరము తాగాక -నక్షరమూను తాగాక - మోక్షబంధము లేక మోదరహిత శివ ॥శంభో॥
11. సూదిమోపను సందుసుంతైనా లేకనే గాథలు లేక నాఖండమై వెల్గుత ॥శంభో॥
12. ఏచంచలమునై నానెంచ నచ్చుటలేక - ప్రాచీనబుధులచే ప్రార్థింపబడునట్టి ॥శంభో॥
13. పదియేనురీతిగా -పదియారింటిని గాంచ - పదిరెండు తానై తా పరముడై నిల్చు
శివ త ॥శంభో॥
14. పరమ శ్రీరెడ్డిసుబ్రహ్మణ్యునకు దివ్య -పరమపదమునిచ్చు పరమదేశికరూప ॥శంభో॥

## (186) జో పార్వతీ పుత్ర జోయబ్జ నేత్రా - శ్రీగణాధిపతి జోలపాట

జోపార్వతీ పుత్ర జోయబ్జ నేత్రా - జోప్రమథగణమిత్ర- జోదంత వక్త్రా ॥జో పార్వతీ॥

1. శ్రీగణాధీశాయ సృష్టికర్తాయా- భోగీంద్ర భూషాయ- భూమోదరాయ-నాగేంద్ర వరదాయ-
నళినజపదాయా- రాగాది హరణాయ- రాజతేజాయా ॥జో పార్వతీ॥
2. శ్రీకరంబుగ శివునిచెంతను వసింపా- చేకొంచు భక్తులను- జేరి పాలింపా ప్రాకటంబుగ ప్రమథవరులు
వర్ణింపా- ఏకదంతుడ మాకు నలవియెనుతింపా ॥జో పార్వతీ॥
3. ధాత్రిలో వేదాంత సూత్రమునమించి -శాత్రవ వర్గంబుచే పట్టి ద్రుంచి- శరణన్న
బ్రోతునని- బిరుదు ధరియించి- కరకంఠ సుతుడనా ఘనత వహియించి ॥జో పార్వతీ॥
4. మూడులోకంబులకు మూలమైనావు-మూడు మూర్తులచేత బూజగొన్నావు-
యేడేడు భువనములనేలు చున్నావు- రూఢిపరబ్రహ్మ రూపమైనావు ॥జో పార్వతీ॥

5. చక్రముల రెంటనూ యొప్పియున్నావు-చక్కెలలుంద్రాళ్ళు చేపూనినావు-
ముక్కంటిదేమునకు ముద్దుగా నీవు- కొక్కునెక్కి రవుతుకొట్టుచున్నావు ॥జో పార్వతీ॥
6. దీక్షచే వీభూతి దేహమున దాబూసి -అక్షపటుకములు లక్ష మెడవేసినావు-
అక్షర వరతత్వ మాత్మ దలపోసి - సాక్షిగణపతి నా సన్నుతులు గాంచి ॥జో పార్వతీ॥
7. వక్రతుండంబుచే యొప్పియున్నావు-వక్రతలు మాన్ప సత్ప్రభుడవైనావు-
శక్రాది దివిజులను చేపట్టినావు- చక్కగా శివుభక్తి సలుపుచున్నావు ॥జో పార్వతీ॥
8. నాలుగు దళములా నాధారమునసూ- కీలకంబుతోనీవు సాహస కేళి సలుపగను-
మూలమౌ త్రికూటమధ్యమున పూలవానలజల్లు పొంగి గురియగనూ ॥జో పార్వతీ॥
9. సాహస్రార పురమున సద్గురుని జేరా- యాహంసగమనలతిహాస్య మాడగనూ- మోహం బనెడి
కాంతముక్తి జెందగనూ- సోహమహమస్మియని జూచితిని వత్సా ॥జో పార్వతీ॥
10. వాసిగా రెడ్డి సుబ్రహ్మణ్యదాసా- పోషణజేయు సన్ముని హృదయవాసా-
యీషణత్రయ-నాశ ఈశ పరమేశా వాసకూళ్ళ పురీశజోయబ్జనేత్రా వరభక్త పోషా
॥జో పార్వతీ॥

## (187) యెంత చక్కని బోధ జేసెనే - గురుస్తుతి

యెంత చక్కని బోధ జేసెనే- గురువర్యుడు నాకెంత చక్కని బోధ జేసెనే - అహోహో గురుడెంత చక్కని బోధ చేసెనే- ఓహో సద్గురు డెంత చక్కని బోధ జేసెనే ॥యెంత॥

1. ఇంత చక్కని బోధ మున్నెన్నడెరుగ ననాది మాయ భ్రాంతి యర నిమిషమున
నణగించి - నంత బ్రహ్మమైతి నహహా ॥యెంత॥
2. భక్తి హరి యందుంచుమనియెనే -శ్రీరామమంత్రమాసక్తితో జెపియించుమనియెనే- జిహ్వకు పట్టించుమనియెనే- ఆ పైని తను విరక్తినొందియుంట మంచి మేలనుచు బల్కి
హరిభక్తి తను విరక్తిజెంది శుద్ధమైనముక్తిగేహ -తలుపుతీసి మోక్షకాంతనుగలిపెన హహా
॥యెంత॥
3. కామము ఖండించుమనియెనే - లోజూడ నాత్మాలోకనమదియనుచు బల్కెనే-
కామము ఖండించి -పరంధామునిలో జూడు మనుచును- వేమరు బోధింప-
నా యవివేకమంత బోయె - నహహా ॥యెంత॥
4. సాంఖ్య మంత తేటపరచెనే - ఆపైని తారకమరశి యమనస్కమును బొందుమని యెనే - సాంఖ్య తారకములలోన -సారమంత యరసి చూడ- యమనస్కాను భవమునన ఖండతత్వానందము నొందించె నహహా ॥యెంత॥
5. చిన్మయాత్ముని కళలు జూపెనే - జూచుటకు సాధన షణ్ముఖి ముద్రనుచు జెప్పెనే-
చిన్మయాత్మ జూచుటకును యీషణ్ముఖియే చాలు- దీననె- తన్మయత్వ సిద్ధినొంది-
పరతత్వమెరిగి సుఖించుననియె ॥యెంత॥





6. ఎన్నివింతలు జూపి బ్రోచేనే– ఈకనులకవియు వన్నెదెచ్చి వెల్గుచుండెనే– ఆ వన్నెలన్నియు నెన్నశక్యముగాక యుండెనే యెన్నియెన్నొ వింతలు– లోకనులను జూపించి నాకు యెన్న శక్యముగాని –పరమందునున్న వానినిగా జేసియు ॥యెంత॥

7. చక్రషట్కము జూడుమనియెనే– చక్రాధిపతులను – మక్కువతో పూజించుమనియెనే– ఆపైని వైదళచక్రములో నిల్వమనియెనే– చక్రషట్కేశులను– మక్కువతో పూజించి– నిలిచినంత నాకొక్క– మిగిలిన జ్ఞప్తి భావము. నొప్పుగా– తెల్దేటగా–

తెలియబడియేనే ॥యెంత॥

8. అష్టదిక్పాలకులజూపెనే – వారిని గడునిష్ఠతో నర్చించుమనియెనే – మరివారలకు– గుర్వ్యావిష్ణుడూపద్రష్ట యనియెనే– అష్టదిక్పాలకుల పూజ– నిష్ఠతోడుత సల్పి– పర మోత్కృష్టమై కడుతేజరిల్లెడు –బ్రహ్మము నీవంచు నోహెూ ॥యెంత॥

9. రేచకంబు జేయుమనియెనే – ఆపైని పూరకమంచి వేసి నిల్పుమనియెనే– ఆ కుంభకంబున – హంసతానైయుండుమని యెనే – హంసతానై యున్న మరి. యేహింసలికను నిన్నంటవనియెనే– సంశయంబు సడలిపోతే – దానికి సాక్షి వీవని చెప్పె నహహ ॥యెంత॥

10. దేహమే నేననకు మనియెనే – హంస యెశివం సోహమని – జెపించుమనియెనే– జపియించుచును. దుర్మోహములు ద్రుంచుమనియెనే – దేహమె నేననక యెపుడు– మోహములు దెగద్రుంచి– గరుడవాహనుడుండేటి చోటు వశము జేసెనహహ ॥యెంత॥

11. మాటలన్నియు విడువమనియెనే –ముమ్మాటికిని త్రికూట గుహలో నిలువనియెనే – నిల్చుండి ఆపై మేటి వెల్గు గలియుమనియెనే – మేటివెల్గుగలియ. మధుకైట భారి పదంబదంచు, ఘంటగొట్టిజెప్పి, నాదగు కలుషమణచి నాకు ॥గురు॥ ॥యెంత॥

12. అణువుతానుగ దెలియుమనియెనే– అణువులొ పరమా శ్రయించి యుండుమనియెనే – ఆయాశ్రయంబతి దుర్లభం బది నమ్ముమనియెనే– అణవుతానని చెప్పి బోధజేసి– యఖండ పదమిచ్చి కారణము లేనట్టిదిది యని కన్నులకు బ్రత్యక్షమౌనటులెంత ॥యెంత॥

13. అణువుతానని చెప్పగానె – యఖండతత్వంబైతి– నంతట యండపిండ యజాండములు యిక యెన్న సున్నైపోయె నహహ ॥యెంత॥

14. హాటకాంబర కోట జూపెనే– ఆకోటలో తేల్తేట చుక్కలబోటి చూపెనే– ఆ బోటినేననేటి– ముక్తివధూటిజూపెనే – మాటలు వేయేలనూ– ముమ్మాటికి– యాపదవితోటి –సాటి యావంతైన లేదని– సాటిజెప్పును శ్రుతులటంచును ॥యెంత॥

15. పంచదశివలె జూడుమనియెనే – యీ షోడశిని మరి యెంచి ప్రకృతిద్వయము –ద్రుంచెనే – ద్రుంచుచు ద్వాదశి– ద్వాదశిమించి యున్నదటంచు జెప్పనే – పంచదశివలె షోడశాక్షరి– ॥యెంత॥

16. అడ్డులేని పదవిజూపెనే – ఆ పదవిజూడ – ఒడ్డులేక యనంతమయ్యెనే ॥యెంత॥





## (188) అన్నింటికీ హేతువాత్మే

1. అన్నింటికీ హేతువాత్మే యనుచూగాంచి అనిశము ధ్యానించవే–
ఓ మనసా– అనిశము ధ్యానించవే ॥అన్నింటికీ॥
2. నిన్ను నీవు జూచుటకు –యీ నిఖిల కారణ కార్యములకు –తన్ను
దా దెలియుటకు –పరతత్వ సిద్ధిని బొందుటకు ॥అన్నింటికీ॥
3. మరినన్నిటీ– ఆరుపూల నధిపతులకు– నజపమంత్రార్థమును పంచి
యందు దిరిగెడి యజపమంత్రార్థమును దెలిసి – ధీరుడై యోగంబుచే
సుస్థిరత జెంది సుఖించుటకు మరి ॥అన్నింటికీ॥
4. సగుణరూపంబంది సద్గురు స్వానుభవముజెంది –
సర్వనిగమాంతార్థ మరసి – నిత్యతృప్తిని జెందుటకు మరి ॥అన్నింటికీ॥
5. భూతపంచకమందు నావిర్భూతమౌ– విషయములజెందక
దివ్యజ్యోతియందు నడంచి తనుదాజూచి మోదము నొందుటకు మరి ॥అన్నింటికీ॥
6. శివుని జీవుని దెలియుటకునూ – సిద్ధపంచక మరయుటకునూ
నీ అవగుణంబులు మాని సర్వమచలమని యోచించుటకు మరి ॥అన్నింటికీ॥
7. నిర్వికల్పయోగమును నెరపి – అరివర్గములబాపి–సర్వమూ
తానగుచు నిండి సత్యపదవిని జూచుటకు మరి ॥అన్నింటికీ॥
8. సకలచదువులు చదువుటకునూ – సకల మంత్రజపములకునూ
ప్రకటితముగా పరమపదమె –బ్రహ్మమని యోచించుటకు మరి ॥అన్నింటికీ॥
9. సారరహితంబైన సంస్కృతి చేరకను – సాహస్ర పురమున చేరి
పైనున్నట్టి – కేవలశేష పదవిని పొందుటకు మరి ॥అన్నింటికీ॥
10. గుడ్లు కదపకయుండి– పరమగోప్యము తానైన శ్రీమద్రెడ్డి
సుబ్రహ్మణ్యవరదుని దివ్య పదము నొందుటకు మరి ॥అన్నింటికీ॥

## (189) ఇదియేమి కృష్ణయ్య

1. ఇదియేమి కృష్ణయ్య – ఇంతయాగడము – సాధువులపని యటర సఖియలనుగూడ॥
2. నీలవేణుల యిళ్ళ నీవు చోరుడవై – పాలు పెరుగు నెయ్యి పానంబు సేయా –
రాచ పాడియుగాదు రాజ గోపాలా ॥ఇదియేమి॥
3. తోచదేమిర నీకు తోయజాతాక్షా– చిన్నపనులివి యటర
శ్రీగోపబాలా– మన్నింతురే నిన్ను మదనగోపాలా ॥ఇదియేమి॥
4. శ్రీపార్వతీశాయ – శేషభూషాయా – ఆపన్నివారణాయాది దేవాయ–
శ్రీరామమంత్రజప సిద్ధేశ్వరాయా– మారదర్పహరాయ – మహేశ్వరాయ–

తాపసహృదయాయ తత్వరూపాయా –కాపాడి రక్షించు గరళకంఠాయ–
పామర్తి వాసాయ ఫాలనేత్రాయ –మమ్ములను రక్షించు మల్లేశ్వరాయ ॥ఇదియేమి॥

5. శ్రీరామ రఘుకులక్షీరాబ్ధిధామ– రామతారకనామ రవికోటి ధామ–
పాపాత్మ గజభీమ–రాక్షసవిరామ –సనకాది మునిపాల సన్నుతమునీశా ॥ఇదియేమి॥

6. పతిత పావననామ– భవ్యగుణసీమ– అతులిత గురుసీమ అతిమధురనామ–
శ్రీరామ జయరామ జయజయ సునామా పామర్తి పురధామ– పట్టాభిరామ ॥ఇదియేమి॥

7. దేవకీ పుత్రాయ దేవదేవాయ– భావజ జనకాయ పద్మనాభాయ నారదస్తుత్యాయ –నారాయణాయ–
సారసనేత్రాయ –సార్వభౌమాయ– సత్యాయ– నిత్యాయ సాక్షిరూపాయ– పక్షీంద్రవాహాయ–
బ్రహ్మజనకాయ– రక్షించవయ్య
బలరామానుజాయ ॥ఇదియేమి॥

8. వినరయ్య మారాక వీనులలరగను – మా మనవి చేకొనుమయ్య మర్యాదలతోను–
ఆవూరు నావూరున ఈ తిరుగుటకు భావంబులోపల బహుకష్టమనుచూ–
మీవూరు మర్యాద– మీకీర్తి దెలిసి– యీవిధంబున వస్తి మీ సముఖమునకు
పప్పు బెల్లాలును బాలురకునిచ్చి – గొప్పగా బహుమతుల్ గురునకు నొసంగి–
వేగమే పంపుడీ వెళ్ళి వచ్చెదమూ ॥ఇదియేమి॥

9. శ్రీపాపయార్యుల కృపను–పరమపదమంది – నీ కటాక్షంబున నిన్ను జేరితిని –
శ్రీరెడ్డి కులజుడను – బ్రహ్మయాత్ముడను సుబ్రహ్మణ్యానాముండ –
సుజన జనహితుడా కాపాడి రక్షించు కంజాయతాక్ష ॥ఇదియేమి॥

**(190) ఓం నమః శివాయ అని..... (*****)**

**ఈ కీర్తన గురుదేవులు వ్రాసిన డోలపాట.**

**కీ॥శే॥ శ్రీమతి ఘడియారం వెంకట సూర్యకాంతం గారు ( W/O కీ॥శే॥ శ్రీ ఘడియారం భాస్కర మూర్తి గారు) తమ మనుమడి డోలారోహనమందు పాడిన పాట.**

This Keerthana was sung by Late Smt. Ghadiyaram Suryakantam garu (W/o. Late Sri Ghadiyaram Bhaskara Murthy garu) at the cradle ceremony of their grand son.

1. ఓం నమః శివాయ అని ఆరు అక్షరాలుతోటి ఆరంభమాయనె ఉయ్యాల. రక్షకుడు చిన్మయుడు తొట్టిలోపల తాను ఊగుచు వున్నాడే ఉయ్యాల. ఓంనమః...
2. పంచాక్షరి చుట్టు పంచ బ్రహ్మము గూడి పంచ వేదములాయనే ఉయ్యాల. పంచ కన్యలు గూడి పంచ బ్రహ్మము బట్టి దివి తొట్టి ఊపిరే ఉయ్యాల. ఓంనమః...

3. మన్ను, నీరు, అగ్ని, వాయువుతో నాలుగు కోళ్లు గావించిరె ఉయ్యాల. సృష్టి లోపల నాలుగు దిక్కులు పట్టలై సాగెనె ఉయ్యాల. ఓంనమః...

4. నులక ఇరువది ఐదు బారల తొట్టి అది మనసుతో అల్లిరే ఉయ్యాల. ఉశ్వాస నిశ్వాసములు రెండు త్రాళ్లగ జేసి తొట్టి నిలకట్టిరే ఉయ్యాల. ఓంనమః....

5. అండ పిండములు రెండు
ఆతట్టు ఈతట్టు దిండులను
గావించిరె ఉయ్యాల. రేయిం
బవళ్ళు రొండు స్తంభములుగ జేసి బయలు
దూలము జేసిరె ఉయ్యాల. ఓంనమః..

6. ఆధార స్వాధిష్ఠాన మనిపూర చక్రముల్ ఆ తట్టు
ఊగునే ఉయ్యాల. అనాహత ఆజ్ఞేయ చక్రాల ఈ తట్టు
ఊగునే ఉయ్యాల. ఓంనమః....

7. చూడ చూడంగ చూపులోనే రూపు
చిన్మయుడు ఉన్నాడు ఉయ్యాల. లోచూపు
తాచూపు జగమెల్ల తాచూపు జ్యోతియై
వెలుగునే ఉయ్యాల. ఓం....

8. అందముగ పొన్నూరు బాపనయ్య అని
గురువు ఊగుతూ ఉన్నాడె ఉయ్యాల.
ఊగేటి తొట్టిలో బ్రహ్మ చిన్మాత్రుడై జ్యోతియై
వెలుగునే ఉయ్యాల. ఓం...

ఓం తత్సత్